


ఒళ్లంత.. థ్రిల్లింత

- హిమాలయాల్లో ట్రెకింగ్ ఓ జీవితానుభవం
- భారత సైన్యం త్యాగం తిరుగులేనిది
- భారత్ పాక్ సరిహద్దుల్లో వైహెచ్ఏఐ, ఏపీ ఎన్జీవో సభ్యుల సాహసం
- బెజవాడకు తిరిగి వచ్చిన బృందం

| 7

ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
★★★★★★
20
అమరావతి కృష్ణా
శుక్రవారం 18 ఆగస్టు 2017



బందరు రోడ్డు విస్తరణ
కొత్త మలుపు

- భవనాల తొలగింపుపై హైకోర్టు స్టే
- ఇప్పటికే భవనాల తొలగింపు పరిసమాప్తం
- అధికారులు ఎలా స్పందిస్తారో చూడాలి...
- చట్ట ప్రకారమే తొలగించామంటున్న అధికారులు
- స్టే ఆర్డర్ చూశాక.. ప్రభుత్వానికి నివేదిక

7 లో

పుష్కలం



- డ్వాక్రా మహిళలకు లింకేజి రుణాలు
- గత రెండేళ్లుగా లక్ష్యానికి మించి పంపిణీ
- ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ ముందంజ
- రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం

లింకేజి రుణ పంపిణీలో డ్వాక్రా మహిళలకు ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. మూడేళ్ల నుంచి జిల్లాలో జోరుగా రుణ పంపిణీ జరుగుతోంది. గడచిన రెండేళ్లలో లక్ష్యానికి మించి రుణ పంపిణీ జరగ్గా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ జిల్లా ముందంజలో ఉంది. ఫలితంగా జిల్లాకు రాష్ట్రంలో మొదటి స్థానం దక్కింది. రుణాలు మాత్రం పుష్కలంగా పంపిణీ జరుగుతుండగా ఆమేర వస్తు ఉత్పత్తి కానరాకపోవడం గమనార్హం. మహిళలను ఆ దిశగా చైతన్యపర్చాల్సిన ఆవశ్యకత కనిపిస్తోంది.

9



గ్రామాల్లో మెగా ఇన్‌ఫ్రా

గ్రామాల్లో మెగా ఇన్‌ఫ్రాకు జిల్లా పంచాయతీ రాజ్ శాఖ శ్రీకారం చుట్టింది. సిమెంట్ రోడ్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల భవనాలు, అంగన్‌వాడీ భవనాల నిర్మాణ పనులను రూ.200 కోట్ల వ్యయంతో చేపడుతోంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) నిధులతో భారీ స్థాయిలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు జరుగుతున్నాయి. వచ్చే మార్చి నాటికి వీటన్నింటినీ సాకారం చేయాలని లక్ష్యాన్ని నిర్దేశించారు.

రూ.200 కోట్ల వ్యయంతో పంచాయతీరాజ్ పనులు

8



ఆహారసలహా కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న జడ్పీ చైర్‌పర్సన్ అనురాధ, చిత్రంలో జేసీ చంద్రుడు, ఎమ్మెల్యే కాగిత

అక్రమాలు అరికట్టాలి

- కల్తీని నిరోధించాలి
- అధికారులు అలసత్వాన్ని విడనాడాలి
- ఆహార సలహా కమిటీ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ అనురాధ

12 లో

మోషన్ కంట్రోల్ ఆడియో సిస్టమ్



యంహెచ్‌సి -వి50డి ఆడియో సిస్టమ్

(మధురానగర్)
ప్రముఖ ఎలక్ట్రానిక్స్ కంపెనీ సోనీ నుంచి మోషన్ కంట్రోల్ ఆడియో సిస్టమ్ విడుదలయింది. ఎంహెచ్‌సి-వి50డి పేరిట విడుదలైన ఈ ఆడియో సిస్టమ్ ధర సుమారు రూ.33,990. దీనిలో పాటలను ప్లే చేసుకోవాలంటే రిమోట్‌ను ఆపరేట్ చేయాల్సిన పని లేదు. చేత్తో చేసే మోషన్ కంట్రోల్ చాలు. ఈ ఆడియో సిస్టమ్‌ను బ్లూటూత్ లేదా వైఫై ద్వారా యాప్ సాయంతో మీ ఫోన్‌కు కనెక్ట్ చేసుకుంటే చాలు. ఫోన్‌ను చేత్తో పట్టుకుని షేక్ చేస్తే సౌండ్ సిస్టమ్‌లో మునుపటి ట్రాక్ ప్లే అవుతుంది. దీనితో పాటు ప్లే, పాజ్, వాల్యూమ్ హై, లో వంటి వాటికి కూడా మోషన్ కంట్రోల్‌లో సాధ్యమే. డీవీడీ, సీడీలతో మ్యూజిక్ వినొచ్చు. లేదనుకుంటే యూఎస్‌బీ పోర్టు ద్వారా పెన్ డ్రైవ్‌లను కనెక్ట్ చేసి వినొచ్చు. అందులో ఇన్‌బిల్ట్ ఎఫ్‌ఎం ట్యూనర్ కూడా ఉంది.

గూగుల్ వాయిస్ సెర్చ్ ఇక తెలుగులో కూడా..



గూగుల్ సెర్చ్ ఫీచర్‌కు తెలుగు భాషను యాడ్ చేసింది. దీంతో ఇక తెలుగులో చెబుతూనే కంటెంట్‌ను గూగుల్‌లో సెర్చ్ చేసుకోవచ్చు. ఇంకా ప్రాంతీయ భాషలైన తమిళ, మళయాళ, బెంగాలి, గుజరాతీ, కన్నడ, మరాఠి, ఉర్దూ భాషల్లో కూడా గూగుల్‌ను సెర్చ్ చేయవచ్చు. ఇంతకు ముందు వరకు కేవలం ఇంగ్లీషు, హిందీలో మాత్రమే వాయిస్ సెర్చ్ అందుబాటులో ఉండేది. స్మార్ట్ ఫోన్ యూజర్‌లు తెలుగులో చెబుతూ సెర్చ్‌చేయాలంటే గూగుల్ యాప్‌లోకి వెళ్లి సెట్టింగ్స్‌లో సెర్చ్ లాంగ్వేజ్ ఆప్షన్‌లో ఇంగ్లీషు బదులుగా తెలుగును ఎంపిక చేసుకుంటే సరి.

టెక్ ఫర్ యూ

work smarter.....





సాఫ్ట్‌వేర్ రంగంలో అత్యధిక శాతం మంది వాడుతున్నది విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్. ఈ సిస్టమ్ మనకు కావాల్సిన రీతిలో పనిచేయాలంటే సాఫ్ట్‌వేర్‌తో పాటు కొన్ని రకాల యాప్స్ కూడా ఉపయోగించాల్సి ఉంటుంది. ఇపుడు విండోస్‌స్టోర్‌ల నుంచి అవసరానికి తగిన విధంగా పని చేసే కొన్ని ఉచిత యాప్స్ మీ కోసం....

విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్‌కు ఉచిత యాప్స్

● థండర్ బర్డ్

థండర్ బర్డ్ అనేది ఒక ఈ మెయిల్ క్లయింట్. సైబర్ దాడుల నుంచి సిస్టమ్‌ను రక్షిస్తుంది. బోగస్ వెబ్‌సైట్‌ల నుంచి వచ్చే ఈ మెయిల్స్‌ను గుర్తించి మిమ్మల్ని హెచ్చరిస్తుంది.

● సి- క్లీనర్

సిస్టమ్ వేగంలో తేడా వచ్చిందని గుర్తించారా? అయితే వెంటనే సిస్టమ్‌ను క్లీన్ చేయాలి. అందుకు ఈ సి-క్లీనర్ ఉపయోగ పడుతుంది. ఇది కంప్యూటర్ డ్రైవ్‌కు అవసరం ఉన్న ఫైళ్లను, అనవసరంగా స్టోర్ అయి ఉన్న వాటిని గుర్తిస్తుంది. అనవసరమైన వాటిని తొలగిస్తుంది. మీ డ్రైవ్ సామర్థ్యం పెరుగుతుంది.

● రెక్యూవా



ఇది సీ-క్లీనర్‌కు పూర్తిగా వ్యతిరేకం. ఇది రకవరీ సాఫ్ట్‌వేర్ లాంటిది. అంటే తొలగిచిన ఫైళ్లను స్కాన్ చేసి, యూజర్ వాటిని సేవ్ చేయడానికి అనుమతి అడుగుతుంది.

● టీం వ్యూయర్

రిమోట్ డెస్క్‌టాప్ వీక్షణ కోసం ఇది ఉత్తమ సాఫ్ట్‌వేర్. ఇక్కడ మీరు మీ డెస్క్‌టాప్‌ను వేరే సిస్టమ్ నుంచి అయినా చూడొచ్చు. అంటే ఇంట్లో డెస్క్‌టాప్ మీద ఉన్న ఫైల్స్‌ను ఆఫీసులో ఉన్న డెస్క్‌టాప్ మీద షేర్ చేసుకుని పని చేయవచ్చు.

● సైబర్ గోస్ట్

మీరు మీ అసలు ఐపీ చిరునామా డిస్‌ప్లే కాకుండా వెబ్‌లో బ్రౌజ్ చేయాలనకుంటే ఈ సైబర్ గోస్ట్ వీపీఎన్ ఉపయోగపడుతుంది. దీనిలో ఇతర అనేక ప్రాక్సీస్ సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామ్స్ కూడా ఉంటాయి.

● కీ స్క్రాంబ్లర్

ఇంటర్‌నెట్‌లో కీలాగర్స్ కారణంగా పాస్ వర్డు హ్యాక్ చేయబడిన సందర్భంలో ఇది మీ పాస్ వర్డును వేరు చేస్తుంది. ఒక కీ లాగర్ ఏదో ఒక దాన్ని ఇన్‌స్టాల్ చేసినా కూడా మీ పాస్ వర్డు సురక్షితంగా ఉండేలా చూస్తుంది.

● మాల్వేర్ బైట్

ఈ యాప్ మీ పీసిలోని హానికరమైన ఫైళ్లను తుడిచేస్తుంది. మీ పీసీ తీరును ఆప్టిమైజ్ చేస్తుంది.

● జీఐఎంపీ




ఇదినెట్‌లో ఉచితంగా లభించే ఒక సవరణ సాధనం అనుకోవచ్చు. అడోబ్ ఫొటో షాప్‌కు సమానమైనది.

● అడాసిటీ

ఈ సాఫ్ట్‌వేర్ ఉంటే మీరు సౌండ్స్ రికార్డు చేయొచ్చు. పోడ్కాస్ట్ నుండి ఆన్‌లైన్ సౌండ్ రికార్డు చేస్తుంది. తరువాత రికార్డ్ చేసిన వాటిని వినడానికి ఉపయోగపడుతుంది.


● కె-లైట్ కోడెక్ ప్యాక్



మీరు మీ పీసీ ల్యాప్‌ల్యాప్‌లో మీడియా ఫైల్సును ప్లే చేయాలనుకుంటే అపుడు తప్పని సరిగా డౌన్‌లోడ్ చేసుకోవాలి. ఈ సాఫ్ట్‌వేర్ అన్ని మీడియా ఫైళ్లను సపోర్టు చేస్తుంది.

- మధురానగర్

శ్రీవారి సమాచారం



తిరుమల తిరుపతి శ్రీవారి ఆర్జిత సేవలు వివరాలు టీటీడీ కళ్యాణ మండపంలోని ఈ దర్శనం కౌంటర్‌లో...

ప్రత్యేక దర్శనం : ఆగస్టు 23 నుంచి నవంబరు 30 వరకు అందుబాటులో ఉన్నాయి.


కాటేజీలు : అక్టోబరు 8 నుంచి నవంబరు 30వ తేదీ వరకు అందుబాటులో ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

ఆర్జితం : అక్టోబర్ 16వ తేదీకి కల్యాణోత్సవం, దీపాలంకరణ, ఆర్జిత బ్రహ్మోత్సవం, ఊంజల్‌సేవ విశేష పూజా టిక్కెట్లను శుక్రవారం జారీ చేస్తారు.సెప్టెంబరు 23 నుంచి బ్రహ్మోత్సవాల నేపథ్యంలో గరుడోత్సవం రోజు మినహా మిగిలిన రోజుల్లో అందుబాటులో ఉన్న ప్రకారం 300 టికెట్లను జారీ చేస్తారు.

గమనిక : ఇప్పటి వరకు 60 రోజులు ముందుగా జారీ చేస్తున్న నిజపాదం, సుప్రబాతం, అష్టాదళ పాదపద్మారాధన సేవలు ఈ కౌంటర్‌లలో జారీ చేయటం నిలిపివేశారు.

● రూ.300 టికెట్లు ఒక్కరు ఎంత మందికైనా పొందవచ్చు. సేవా టికెట్లు ఇద్దరికే జారీ చేస్తారు. టికెట్ల కోసం వెళ్ళే భక్తులు తమ గుర్తింపు కార్డును, టికెట్లు ఎవరికి తీసుకుంటు న్నారో వారి గుర్తింపు కార్డులు కూడా తీసుకువెళ్ళాలి. సేవా టికెట్లు 60 రోజులు ముందుగా, ప్రత్యేక దర్శనం టికెట్లు, కాటేజీలు 120 రోజులు ముందు ఖాళీగా ఉన్న ప్రకారం జారీ చేస్తారు.

దుర్గగుడిలో ఆర్జిత సేవలు



- తెల్లవారు జాము 3.00గంటలకు కవాట ఉద్ఘాటన. అనంతరం సుప్రభాత సేవ, ప్రాతఃకాలర్చాన, బాలభోగనివేదన, హారతి
- ఉదయం 6-7, 10.45-11.45, 4.45 నుంచి 5.45 గంటల వరకు త్రికాలార్చన
- 4 గంటలకు సర్వదర్శనం, 5 గంటల వరకు ఖడ్గమాల పూజ
- 6.30గం. అమ్మవారికి నివేదన
- ఉదయం 7 నుంచి తొమ్మిది గంటల మధ్య రుద్రహోమం
- ఉదయం 9 - 12.00 మధ్య లక్ష కుంకుమార్చన, శ్రీచక్రార్చన, చండీహోమం, శాంతి కల్యాణం
- 11 - 12 మధ్య సౌభాగ్య ప్రదాయనీ పూజ
- మధ్యాహ్నం 12 గంటలకు మహానివేదన
- సాయంత్రం 3.30 - 4.30 గంటల మధ్య స్వర్ణపుష్పార్చన
- సాయంత్రం 6- 6.30 పంచహారతులు
- రాత్రి 10 గంటలకు ఆలయం మూసివేత

పాముల్లంకకు జ్వరం

- 200పైగా పీడితులే
- ఒళ్లు నొప్పులు, నీరసం
- పనులకు వెళ్లలేని వైనం
- ప్రత్యేక శిబిరం పత్తాలేదు
- తోట్లవల్లూరు వెళ్లాల్సిందే



ఇంటింటా సర్వే చేస్తున్న ఏఎన్ఎంలు

పాములలంక (తోట్లవల్లూరు) : పాములలంకను విష జ్వరాలు పట్టిపీడిస్తున్నాయి. ప్రతి ఇంటిలో జ్వర బాధితులు ఉన్నారు. ఊరిలో దాదాపు 200 మందిపైగా జ్వరం, ఒళ్లంతా నొప్పులు, నీరసంతో బాధపడుతున్నారు. సాక్షాత్తు డీఎం అండ్ హెచ్‌వో టి.వి.ఎస్.ఎన్.శాస్త్రి ఈ నెల 13న పాములలంక వచ్చి ప్రత్యేక వైద్యశిబిరం ఏర్పా టు చేస్తామని హామి ఇచ్చారు. వైద్యశిబిరం ఏర్పాటు చేయక పోవటంతో తోట్లవల్లూరు పీహెచ్‌సీకి వెళ్ళాల్సి వస్తోందని జ్వర బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎనిమిది రోజుల క్రితం మొదలైన జ్వరాలు తగ్గుము ఖం పట్టక పోగా ఇంటింటికి వ్యాపించాయని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. నొప్పులు విపరీతంగా బాధిస్తుం డడంతో కూలి పనులకు సైతం వెళ్ళలేకపోతున్నామని ప్రజలు చెపుతున్నారు. ఆరోగ్య ఉప కేంద్రంలో ఇద్దరు ఏఎన్ఎంలను పెట్టి పారాసిట్‌మాల్ బిళ్ళలు ఇస్తున్నారని, ఇంజెక్షన్‌లు, సెలైన్ సౌకర్యం లేదంటూ తోట్లవల్లూరు పంపుతున్నారని బాధితులు మండిపడుతున్నారు.

ఐదు రోజులుగా...



ఐదు రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నా. ఒకరోజు ఆటోలో తోట్లవల్లూరు పీహెచ్‌సీకి వెళితే సెలైన్ పెట్టారు. నడవటమే కష్టంగా ఉంటోంది. గ్రామంలోని ఆరోగ్య ఉప కేంద్రంలో డాక్టర్ ఉండి వైద్యసేవలు అందించాలి.

- పిల్లి శారమ్మ

ఊరంతా జ్వరాలే



పాములలంక మొత్తం జ్వరాలు వ్యాపించాయి. ఒక ఇంటి నుంచి మరొకి ఇంటికి సుడిగాలిలా తిప్పేశాయి. ఆరోగ్య ఉప కేంద్రం లో కేవలం పారాసెట్మాల్ బిళ్ళలే ఇస్తున్నారు. ఇవి జ్వరాలను తగ్గించటం లేదు. చాలామంది విజయవాడ, ఉయ్యూరు ప్రైవేటు ఆస్పత్రులకు వెళుతున్నారు. ప్రత్యేక వైద్య శిబిరం పెట్టి మెరుగైన మందులు అందించాలి.

- సోలే చింతయ్య

ప్రత్యేక దృష్టి పెట్టాలి



రవాణా సౌకర్యం లేని పాముల లంకలో ప్రత్యేక వైద్య శిబిరం ఎందుకు పెట్టాలి. పూర్తిగా ఎస్సీ గ్రామం. అందరూ పేదలు. గ్రామంలో చాలా మంది జ్వరంతో బాధపడుతుంటే తోట్లవల్లూరు రావాలని చెప్పటం దారుణం. ఆరోగ్య ఉప కేంద్రం ఉన్నా ఉపయోగం లేకుండా ఉంది.

- చింతగుంట రత్నకమల, 7వ వార్డు సభ్యురాలు

వైద్య సేవల్లో విఫలం



పాములలంక ప్రజలకు వైద్య సేవలు అందించడంలో వైద్యాధికారులు విఫలమయ్యారు. పంచాయితీఅన్ని జాగ్రత్తలు చేపట్టినా జ్వరాలు ఆగలేదు. ఊరంతా చుట్టుముట్టాయి. డీఎం అండ్ హెచ్‌వో శాస్త్రి వచ్చి ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పినా డాక్టర్లు ఒక రోజు మాత్రమే వచ్చి సరిపెట్టారు. పరిశుభ్రమైన పాములలంకలో గతంలో ఎప్పుడు ఇంత స్థాయిలో జ్వరాలు ప్రబలలేదు. మెరుగైన వైద్యం అందించాలి.

- పాముల శ్రీనివాసరావు, సర్పంచ్

13 రోజుల నుంచి జ్వరం



13 రోజుల నుంచి జ్వరంతో బాధపడుతున్నా. రెండు రోజులు మాత్రమే తోట్లవల్లూరు పీహెచ్‌సీకి వెళ్ళగలిగా. ప్రతిరోజు ఆటోలకు కిరాయి పెట్టాలి. వంటి నొప్పులు, నీరసం తగ్గడం లేదు. గ్రామంలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేయాలి.

- మాతంగి ఏసుమ్మ

పీహెచ్‌సీకి రమ్మని చెప్పాం



పాములలంక ఆరోగ్య ఉపకేంద్రానికి రెండురోజులు వెళ్ళి వైద్య సేవలు అందించాం. పీహెచ్‌సీకి ఇతర గ్రామాల రోగుల రాక విపరీతంగా పెరిగింది. 160 మంది రోగులు వస్తుండటంతో పీహెచ్‌సీలో ఉండాల్సి వస్తోంది. పాములలంకకు తోట్లవల్లూరు దగ్గర కావటంతో పీహెచ్‌సీకి రోగులను రమ్మని చెప్పాం. తాము పాముల లంకలో ఉంటే మిగతా గ్రామాల రోగులకు ఇబ్బంది. అవసరమైతే పాములలంకలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహిస్తాం.

- డాక్టర్ గోపాలనాయక్

2.65 లక్షల హెక్టార్లలో వరి నాట్లు పూర్తి

గంపలగూడెం : జిల్లాలో 3.30లక్షల హెక్టార్లకు గాను ఇప్పటి వరకు 2.65 లక్షల హెక్టార్లలో వరి నాట్లు పూర్తి అయ్యాయని జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ నరసింహారావు అన్నారు. గంపలగూడెం వ్యవసాయ శాఖ కార్యాలయంలో గురువారం ఎరువు షాపుల డీలర్లు, పీఏసీఎస్ సొసైటీ కార్యదర్శులకు ఈపోస్ నిర్వహణపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. తూర్పు డెల్టాలో వరినాట్లు మందకొడిగా సాగుతున్నాయన్నారు. సెప్టెంబర్ మొదటి వారంలోగా జిల్లాలో వరినాట్లు పూర్తవుతాయన్నారు. జిల్లాలో రైతులకు 520 ట్రాక్టర్లు మంజూరు కాగా నియోజకవర్గానికి 40 చొప్పున కేటాయించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు 11 దరఖాస్తులు వచ్చాయన్నారు. ట్రాక్టర్లు మంజూరైన రైతులకు రూ.2 లక్షలు సబ్సిడీ వర్తిస్తుందన్నారు. జిల్లాలో 980 లైసెన్సు పొందిన ఎరువు షాపులు ఉన్నాయని, మిర్చి నర్సరీలు పెంపకం చేసే వారు తప్పనిసరిగా ఉద్యానవన శాఖ లైసెన్సు పొందాలన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ నరసింహారావు

అనుమతి లేని వారిపై తగు చర్యలు తీసుకుంటామన్నారు. తిరువూరు ఏడీఏ వెంకటేశ్వరరావు, గంపలగూడెం ఏవో హరీష్ కుమార్, వ్యవసాయ శాఖ కోఆర్డినేటర్ శివప్రసాద్, ఎంపీఈవోలు పాల్గొన్నారు.

లబ్ధిదారుల ఎంపిక పూర్తి చేయండి

మచిలీపట్నం- టౌన్ : ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, ముస్లిం మైనారిటీ, క్రిష్టియన్ మైనారిటీ సంక్షేమ రుణాల దరఖాస్తులను పరిశీలించి లబ్ధిదారుల జాబితాలను బ్యాంకులకు పంపాలని ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎన్.వి.వి సత్యనారాయణ సూచించారు. నెలాఖరునాటికి లబ్ధిదారులకు చెందిన రెండు బ్యాంకు ఖాతాలు ప్రారంభించాలన్నారు. లబ్ధిదారుల ఖాతాలు ఆన్‌లైన్ అయిన వెంటనే సబ్సిడీ విడుదల చేస్తామన్నారు. సెప్టెంబరు 30వ తేదీ నాటికి యూనిట్లు గ్రౌండ్ చేయాలన్నారు.





గ్రూప్- 1 పరీక్షా కేంద్రాలను పరిశీలించిన కలెక్టర్

విజయవాడ : గ్రూప్-1 మెయిన్స్ పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్ బి.లక్ష్మీకాంతం గురువారం పరిశీలించారు. బిషప్ అజరయ్య జూనియర్ కళాశాల పరీక్ష కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు. ఎలాంటి ఆటంకం లేకుండా పరీక్షలు ప్రశాంతంగా ప్రారంభమయ్యాయని తెలిపారు. విజయవాడలోని నాలుగు కళాశాలల్లో పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. మొదటి రోజు పరీక్షకు 902 మంది హాజరవ్వడంతో 66.37 శాతం నమోదు అయిందన్నారు. పరీక్షల నిర్వహణకు జిల్లా యంత్రాంగం పూర్తి ఏర్పాట్లు చేసిందన్నారు. పరీక్షలు ప్రశాంతంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకున్నామన్నారు. పరిశీలనలో ఆర్డీఓ ఎస్.హరీష్, అర్బన్ తాహసీల్దార్ ఆర్.శివరావు ఉన్నారు.

సినిమాలు

చల్లపల్లి: సాగర్: లై, **కోమల:** నేనే రాజు నేనే మంత్రి, **కమల్:** జయ జానకి నాయక, **అవనిగడ్డ: వెంకటేశ్వర:** జయ జానకి నాయక, **రామకృష్ణ:** లై

గ్యాస్ సమాచారం

అవనిగడ్డ: విజయకృష్ణ గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 272381- సరఫరా తేది: ఆగస్టు 21 లోపు, **చల్లపల్లి:** శ్రీ సత్యసాయి గ్యాస్ ఏజెన్సీస్.. ఫోన్ నెం. 223911 -సరఫరా తేది: ఆగస్టు 19న

(ఆగస్టు 18వ తేదీ లోపు ఆన్‌లైన్‌లో బుక్ చేసుకున్న వారికి)

పంచాయతీ భవనానికి భూమిపూజ

తెలుగురావుపాలెం (ఘంటసాల): తెలుగురావుపాలెం పంచాయతీ భవనానికి గురువారం భూమిపూజ చేశారు. సర్పంచ్ ఆరుంబాక రవి ఆధ్వర్యంలో జడ్పీటీసీ సభ్యురాలు తుమ్మల వరలక్ష్మి, ఎంపీపీ అందె సూర్యభవాని, ఏఎంసీ ఛైర్మన్ తుమ్మల చౌదరిబాబు, అందె



భూమిపూజ చేస్తున్న సర్పంచ్ ఆరుంబాక రవి

జగదీష్‌లు తొలుత దేవుని చిత్రపటాల వద్ద ప్రత్యేక పూజలు చేసి భూమిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా చౌదరిబాబు మాట్లాడుతూ పంచాయతీ భవన నిర్మాణానికి 10 శాతం కంట్రిబ్యూషన్ రూ.1.50 లక్షలు సమకూర్చిన దాతలు గుత్తికొండ కళ్యాణ్, రవిలను అభినందించారు. అంతేకాకుండా గ్రామంలో సీసీ రహదారులకు రూ.60 వేలు వారి తండ్రి గుత్తికొండ గురుప్రసాద్ జ్ఞాపకార్థం ఇవ్వటం హర్షించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ్, రవిలను దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. ఎంపీడీవో వి.టి.రామ్‌కుమార్, ఈవోపీఆర్‌డీ సీతారామారావు, కార్యదర్శి నాగమణి, గ్రామస్థులు పాల్గొన్నారు.

కొత్తపల్లి...

కొత్తపల్లి పంచాయతీ భవనానికి భూమిపూజ జరిగింది. రూ.15 లక్షలతో నిర్మించనున్న ఈ భవనానికి పదిశాతం పంచాయతీ నిధులు కేటాయించారు. సర్పంచ్ మూల్పూరి శ్రీదేవి, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

సాగునీరు అందించండి

అవనిగడ్డ రూరల్: సాగునీరు అందించాలంటూ నాగాయలంక సౌత్‌చానల్ పరిధిలోని రైతులు గురువారం ఇరిగేషన్ డీఈ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేశారు. అశ్వారావుపాలెం నుంచి మందపాకల.. వక్కపట్లవారిపాలెం నుంచి పోటుమీదకు వెళ్లే కాలువల ద్వారా బాలస్వామి చానల్ చివరి భూములకు సాగునీరును వెంటనే అందించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. నారుమళ్లకు నీరందడం లేదని అన్నారు. ఈస్ట్‌చానల్ నుంచి 1, 2, 3, 4,5 కాలువల చివరి భూములకు నీరు అందక నారుమడులను కొందరు పోయలేదని తెలిపారు. డీఈని కలసిన వారిలో బీసాబత్తిన ప్రసాద్, ఎస్.శ్రీధర్, బి.శివప్రసాద్, రేమాల నరసింహారావు, సనకా రాంబాబు ఉన్నారు.



డీఈ వేణుగోపాల్‌కు వినతిపత్రం అందజేస్తున్న రైతులు





మేళ్లమర్తిలంక, మందపాకలలో అర్జీలు అందజేస్తున్న గ్రామస్థులు, రైతులు

నిరుపేదలకు నివేశన స్థలాలు పంపిణీ చేయండి

మేళ్లమర్తిలంక (మోపిదేవి): నిరుపేదలకు నివేశనాస్థలాలు పంపిణీ చేయాలని పలువురు గ్రామస్థులు తహసీల్దార్ జె.విమలకుమారికి వినతిపత్రం అందజేశారు. గురువారం మేళ్లమర్తిలంక పంచాయతీ కార్యాలయం వద్ద మీ ఇంటికి మీ భూమి గ్రామసభ సర్పంచ్ కేశన సుదర్శనరావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ, పట్టాదారు పాసుపుస్తకాలు, అడంగల్‌లో పేర్ల నమోదు తదితర సమస్యలను అర్జీ రూపంలో అందజేయాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. గ్రామ రెవెన్యూ పరిధిలో 7 ఎకరాలకుపైగా అసైన్డ్‌భూమి ఖాళీగా ఉందని, అర్హుల జాబితా కూడా సిద్ధం చేశారని, అయితే దానిని ఎప్పుడు పంపిణీ చేస్తారంటూ పలువురు గ్రామస్థులు ఈ సందర్భంగా అధికారులను నిలదీశారు. నాలుగు సంవత్సరాలుగా కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా పట్టించుకోవటం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అర్హులకు మిగులు భూములు పంపిణీ చేయాలని కోరారు. ఎంపీటీసీ సభ్యుడు హనుమాన్‌ప్రసాద్, ఆర్ఐ పి.శ్రీనివాస్, వీఆర్వో మల్లిక్, సర్వేయర్ అప్పారావు, కె.రామకోటేశ్వరరావు పాల్గొన్నారు.

మీ ఇంటికి మీ భూమి గ్రామసభలో గ్రామస్థుల వినతి

గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలి

కోడూరు: గ్రామసభలను సద్వినియోగం చేసుకోవాలని డీఎల్‌పీవో, మండల ప్రత్యేకాధికారి జె.సత్యనారాయణ అన్నారు. గురువారం మందపాకల పంచాయతీ కార్యాలయం వద్ద మీ ఇంటికి మీ భూమి గ్రామసభ జరిగింది. రైతులు 42 అర్జీలను అధికారులకు అందజేశారు. తహసీల్దార్ నారాయణరెడ్డి, డీటీ శ్రీధర్ బాబు, ఆర్ఐ నాగవల్లి, వీఆర్వో ఎన్.సోమేశ్వరరావు పాల్గొన్నారు.

42 అర్జీలు స్వీకరణ

నాగాయలంక: గణపేశ్వరం పంచాయతీ కార్యాలయం వద్ద గురువారం మీ ఇంటికి మీభూమి గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా తహసీల్దార్ ఎస్.నరసింహారావు మాట్లాడుతూ, భూ సమస్యలను రెవెన్యూ సదస్సుల్లో పరిష్కరించుకోవాలని తెలిపారు. రైతుల నుంచి 42 అర్జీలను స్వీకరించినట్లు వీఆర్వో జి.తిరుమలరావు తెలిపారు. ఎమ్మార్వై బి.మంజూష, సర్పంచ్ జీవరత్నం తదితరులు పాల్గొన్నారు.

ఏడో వేతన సవరణ చట్టాన్ని అమలు చేయండి



ధర్నా చేస్తున్న తపాల ఉద్యోగులు


అవనిగడ్డ: ఏడో వేతన సవరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రెండో రోజైన గురువారం కూడా గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు సమ్మె చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ రెగ్యులర్ ఉద్యోగులకు ఇస్తున్న జీత భత్యాలు ఇవ్వాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రిలేదీక్షల్లో పి.వెంకటేశ్వరరావు, ప్రభాకరరావు, జి.ప్రసాద్, ఏ.నాగేశ్వరరావు, సుబ్రహ్మణ్యేశ్వరరావు, విజయలక్ష్మి, టి.మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

రెండో రోజుకు తపాల ఉద్యోగుల సమ్మె

ఉద్యోగుల ధర్నా

కోడూరు: తపాల ఉద్యోగులు చేస్తున్న సమ్మె గురువారానికి రెండో రోజుకు చేరింది. స్థానిక పోస్టాఫీసు వద్ద పలువురు ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని ఈ సందర్భంగా కోరారు. కనీస వేతనాలు అందజేయాలని డిమాండ్ చేశారు. తపాల ఉద్యోగులకు వైసీపీ జిల్లా కార్యవర్గసభ్యులు పూతబోయిన చిన్నవెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు. మద్దాల శ్యామలరాజు, గుడివాక కృష్ణ, విల్సన్, మీనా రామకృష్ణ, టి.వి.వి.ఆచార్యులు పాల్గొన్నారు.

విలువలకు కట్టుబడి పనిచేయాలి



సీనియర్ పాత్రికేయులను సన్మానిస్తున్న డీఎస్పీ ఖాదర్‌బాషా

అవనిగడ్డ: సమస్యలను వెలుగులోకి తీసుకురావటంతోపాటు సమాజంలో విలువలకు కట్టుబడి పనిచేయాలని, అప్పుడే సమాజంలో పాత్రికేయులకు గుర్తింపు లభిస్తుందని డీఎస్పీ ఖాదర్‌బాషా అన్నారు. ఏపీయూడబ్ల్యూజే వజ్రోత్సవ కార్యక్రమం గురువారం స్థానిక తెలుగులోగిలి కార్యాలయంలో జరిగింది. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ, పాత్రికేయులు సమాజానికి మార్గదర్శకంగా ఉండాలన్నారు. వక్రీకరించకుండా వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాల్సిన బాధ్యత పాత్రికేయులపై ఉందన్నారు. తెలుగులోగిలి స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు డా.పి.ఎస్.రావు మాట్లాడుతూ పాత్రికేయ వృత్తి కత్తిమీద సాములాంటిదని, ఎవరికీ భయపడకుండా సమస్యలను, వాస్తవాలను వెలుగులోకి తీసుకొచ్చేందుకు కృషి చేయాలని ఆకాంక్షించారు. వజ్రోత్సవం సందర్భంగా నెలరోజులపాటు పలు సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి అడపా సాయిబాబు పేర్కొన్నారు. సీనియర్ పాత్రికేయుడు డి.ఎస్.అయ్యంగార్, తలశిల నాగేశ్వరరావులను సత్కరించటంతోపాటు ఆరుగురు నిరుపేద పాత్రికేయులకు నిత్యావసర వస్తువులను డీఎస్పీ, పి.ఎస్.రావులు అందజేశారు.

ఏపీయూడబ్ల్యూజే వజ్రోత్సవ కార్యక్రమంలో డీఎస్పీ



రక్తదానం చేస్తున్న దాతలు

రక్తదానంతో ప్రాణదాతలు కావాలి: సీఐ

అవనిగడ్డ: రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న వారికి ప్రాణదానం చేసినవారవుతారని సీఐ మూర్తి అన్నారు. చిరంజీవి 62వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక ఏరియా వైద్యశాలలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు మత్తి శ్రీనివాసరావు అధ్యక్షతన రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ మూడునెలలకొకసారి రక్తదానం చేస్తే మరింత ప్రయోజనం కలుగుతుందన్నారు. దివిసీమ సోషల్ వెల్ఫేర్ అధ్యక్షుడు అన్నపరెడ్డి వెంకటస్వామి, శ్రీరామా వెల్ఫేర్ సొసైటీ కన్వీనర్ తోటశ్యామ్‌కిషోర్‌నాయుడు, చిరంజీవి, పవన్ కళ్యాణ్ అభిమానుల సంఘం జిల్లా అధ్యక్షుడు సుగుణబాబు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు కృష్ణప్రసాద్, అప్పికట్ల తారక మస్తాన్, బాదర్ల లోలాక్షుడు, బచ్చు రఘునాథ్ ప్రసాద్, బండారు చంద్రశేఖర్, గుడివాక రామాంజనేయులు, అశోక్‌నాయుడు ప్రసంగించారు. శిబిరంలో 81 మంది రక్తదానం చేశారు. మచిలీపట్నం ప్రభుత్వ వైద్యశాల వైద్యులు పర్యవేక్షించారు.

ప్రయాణీకుల ఇబ్బందులు పట్టించుకోరా?: జనసేన కార్యకర్త 'రాయపూడి'

పులిగడ్డ (అవనిగడ్డ రూరల్): పులిగడ్డ - పెనుమూడి వారధిపై తరచూ ప్రమాదాలు జరుగుతున్నా...పట్టించుకున్న నాథుడే కరువయ్యాడని జనసేన కార్యకర్త రాయపూడి వేణుగోపాల్ ఆవేదన వ్యక్తం చేశారు. పులిగడ్డ టోల్‌ప్లాజా వద్ద రహదారి నిర్మాణానికి తోలిన మెటీరియల్‌ను, వారధి చెంతన



మెటీరియల్‌ను పరిశీలిస్తున్న రాయపూడి

నిర్మించిన అప్రోచ్ రోడ్డు గుంతలు పడి ఉండటాన్ని గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా రాయపూడి మాట్లాడుతూ, రహదారి నిర్మాణం కోసం నవయుగ ఇంజనీరింగ్ అధికారులు మెటీరియల్ తోలి 15 రోజులు గడిచినా రహదారి నిర్మాణ విషయంలో అశ్రద్ధ చూపుతున్నారని విమర్శించారు. అధికారులు సరైన శ్రద్ధ చూపకపోవటంతో నిత్యం పలువురు ప్రయాణీకులు పడిపోయి గాయాలకు గురవుతున్నారన్నారు. రహదారి నిర్మాణాన్ని పూర్తి చేయించటానికి ఆర్అండ్‌బీ అధికారులు తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

పరిశుభ్రత పాటించండి

చల్లపల్లి: స్వచ్ఛ చల్లపల్లికి ప్రతి ఒక్కరూ సహకరించాలని, పరిశుభ్రత పాటించకుండా రోడ్డుపై విచ్చలవిడిగా చెత్త పారవేస్తే ఊరుకోబోమని కార్యదర్శి బొల్లినేని ప్రసాద్ స్పష్టం చేశారు. గురువారం చల్లపల్లి - నాగాయలంక రోడ్డులో ఆక్రమణలు, అపరిశుభ్రతతో కూడిన దుకాణాలను గుర్తించారు. రోడ్డుపైనే చెత్తపారబోస్తూ డ్రెయినేజీ బయట ఉంచిన ఆయిల్ పీపాలను పారిశుధ్య వాహనంలో తరలించారు. పరిశుభ్రత విషయంలో వ్యాపారులు, ప్రజలు పంచాయతీకి సహకరించాలనీ, చెత్తను రోడ్డుపై పార వేయవద్దని విజ్ఞప్తి చేశారు. శానిటరీ ఇన్‌స్పెక్టర్ పవన్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.



ఆయిల్ పీపాలను వాహనంలోకి ఎక్కిస్తున్న సిబ్బంది

బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ మద్దతు

చల్లపల్లి : బ్యాంక్ ఉద్యోగులు ఈ నెల 22న తలపెట్టిన సమ్మెకు సీఐటీయూ మద్దతునిస్తుందని దివి డివిజన్ కార్యదర్శి శీలం నారాయణరావు తెలిపారు. బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనాలను విరమించాలని, కార్పొరేట్ బాకీల వసూళ్లకు పార్లమెంటరీ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, ఎఫ్ఆర్‌డీఐ బిల్లును ఉపసంహరించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ బ్యాంక్ ఉద్యోగులు యూఎఫ్‌బీయూ నాయకత్వంలో దేశవ్యాప్త సమ్మె చేస్తున్నారని చెప్పారు. సెప్టెంబర్ 15న చలో పార్లమెంట్ నిర్వహిస్తారని, ఈ పోరాటాలకు సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు. బ్యాంకుల పరిరక్షణ ఉద్యమంలో ప్రజలు సైతం భాగస్వామ్యం కావాలన్నారు.



పలు చోట్ల బీటీ రోడ్డుపై ఏర్పడిన ఇసుకమేటలు. కుడివైపుగా వెళ్తున్న వాహనదారులు

డొంక రోడ్డా.. బీటీ రహదారా..!?

కృష్ణా కరకట్ట డొంక రోడ్డా.. బీటీ రహదారా అన్న అనుమానం కలుగుతోంది. ఉచిత ఇసుకే కదా అని ట్రాక్టర్లు అధిక లోడు వేసుకుని రోడ్డుపై పారబోసుకుంటూ వెలుతుండటంతో పలుచోట్ల ఇసుక మేటలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. చాపవేసినట్లుగా రోడ్డంతా ఇసుక పరిచిఉండటంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. ఎక్కడ అదుపుతప్పి ప్రమాదాలకు గురికావాల్సి వస్తుందోనని ద్విచక్ర వాహనదారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు.

- **కరకట్ట రహదారిపై ఇసుకమేటలు**
- **అధిక లోడుతో పారబోసుకుంటూ వెళ్తున్న ట్రాక్టర్లు**
- **భయాందోళనలో వాహనదారులు**
- **పట్టించుకోని అధికారులు**

(నిమ్మగడ్డ-చల్లపల్లి)

చీడేపూడి ఇసుక క్వారీకి వెళ్లే ప్రాంతంలో కరకట్ట రోడ్డంతా పూర్తిగా ఇసుకతో నిండిపోయింది. చీడేపూడి, పాపవినాశనం క్వారీల నుంచి నిత్యం వందలాది ట్రాక్టర్లతో వివిధ ప్రాంతాలకు ఇసుక రవాణా జరుగుతోంది. ట్రక్కు కంటే ఎత్తుగా ఇసుక పోసుకుని పరజాలు కప్పుకుని రవాణా చేస్తుండడంతో స్పీడ్ బ్రేకర్లు వద్ద కరకట్ట ఎక్కేప్రాంతం.. వేగంగా వెళ్లేపుడు ఇసుక రోడ్డుపైకి జారుతూ ఉంటుంది. దీంతో రోడ్డుపై ఇసుక మేటలు ఏర్పడ్డాయి. దీంతో ద్విచక్ర వాహనదారులు రోడ్డుపై ప్రయాణించేందుకు భయాందోళనలకు గురవుతున్నారు. బండి స్కిడ్ అవుతుందేమోనని కుడివైపుగా వెళుతున్నారు. వర్షం పడిన సమయంలో మరింత ప్రమాదకరంగా మారుతోంది. వేగంగా వచ్చే వాహనాలు అదుపుతప్పితే అటు కాలువలోకో..ఇటు కరకట్ట దిగువకో పడిపోయే ప్రమాదముంది.

ప్రమాదకరంగా మారిన ఇసుక మేటలను ఎప్పటికప్పుడు తొలగించేలా అధికారులు తగు చర్యలు తీసుకోవాలని, అధిక లోడును నియంత్రించాలని వాహనదారులు విజ్ఞప్తి చేస్తున్నారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించే కంటే ప్రమాదాలు జరుగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్న అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

ఇసుక మేటలు తొలగించాలి
దోనేపూడి శ్రీనివాస్, పాపవినాశనం



కరకట్ట రోడ్డంతా ఇసుక మేటలతో నిండిపోతోంది. వాహనదారులు ఇసుక మేటల కారణంగా ఇబ్బందులు పడుతున్నారు. వర్షం వస్తే వాహనం నడిపేందుకు భయపడాల్సి వస్తోంది. కరకట్ట రహదారిపై ఇసుక మేటలను తొలగించాలి. ప్రమాదాల నివారణకు అధికారులు తగు చర్యలు తీసుకోవాలి.

మంత్రి ఆదినారాయణపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలి

నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మయ్య

చల్లపల్లి: ఎస్సీ, ఎస్టీల మనోభావాలు దెబ్బతినేలా మంత్రి ఆదినారాయణరెడ్డి మాట్లాడటం శోచనీయమని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్(ఎన్‌టీఎఫ్) జిల్లా ప్రధాన కార్యదర్శి కుంభా లక్ష్మయ్య పేర్కొన్నారు. మంత్రి వ్యాఖ్యలకు నిరసనగా గురువారం అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన వ్యక్తంచేశారు. ఎస్సీ, ఎస్టీలకు మంత్రి బహిరంగ క్షమాపణ చెప్పాలనీ, మంత్రిపై అట్రాసిటీ కేసు నమోదు చేయాలనీ, మంత్రి పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు. నియోజకవర్గ అధ్యక్షుడు దేవరకొండ వసంత్, కుంభా రవి, నాగార్జున, రాంబాబు, భాను, నాగు పాల్గొన్నారు.



అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేస్తున్న ఎన్‌టీఎఫ్ ప్రతినిధులు

ఎమ్మార్పీఎస్ నిరసన..

నాగాయలంక : ఎస్సీ సామాజికవర్గాలపై మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన వ్యాఖ్యలకు గురువారం ఎమ్మార్పీఎస్ మండల నేతలు స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేశారు. మంత్రి తన వ్యాఖ్యలను తక్షణమే ఉపసంహరించుకుని క్షమాపణ చెప్పాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు తానంకి పోతురాజు, కొమ్ముకూరి శేఖర్, బందెల గంగాధర్, కైతేపల్లి సురేష్, కైతేపల్లి అర్జునరావులు డిమాండ్ చేశారు.

చల్లపల్లిలో భారీ వర్షం



కురుస్తున్న వర్షం. (ఇన్‌సెట్) ఈదురుగాలులకు ఊగుతున్న కొబ్బరిచెట్లు

చల్లపల్లి : చల్లపల్లిలో గురువారం సాయంత్రం ఈదురుగాలులతో కూడిన భారీవర్షం కురిసింది. తెల్లవారుజామున ఓ పర్యాయం జల్లులు పడినప్పటికీ సాయంత్రం ఒక్కసారిగా వాతావరణంలో మార్పులు వచ్చాయి. బలమైన ఈదురుగాలులు వీయటంతో రోడ్డుపై నడిచేందుకు ప్రజలు ఇబ్బందులు పడాల్సివచ్చింది. మేఘావృతంగా మారి అరగంట సేపు భారీవర్షం కురిసింది. సాయంత్రం వేళ రద్దీ సమయం కావటంతో ప్రజలు, విద్యార్థులు ఇబ్బందులు పడ్డారు.

చిన్నారులకు తట్టు, పొంగు వ్యాధుల నివారణ టీకాలు

అవనిగడ్డ: స్థానిక నవజీవన్ పాఠశాలకు చెందిన 170 మంది విద్యార్థులకు తట్టు, పొంగు వ్యాధుల నివారణకు ఏఎన్ఎం అమరావతి ఆధ్వర్యంలో గురువారం టీకాలు వేశారు. కరస్పాండెంట్ కొండవీటి ఈశ్వరరావు, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ అన్నపరెడ్డి హిమగిరి ప్రసాద్ పర్యవేక్షించారు.



రైతులతో మాట్లాడుతున్న ఇరిగేషన్ ఏఈ జనార్దన్

చివరి భూములకు సాగునీరు అందిస్తాం

కోసూరువారిపాలెం (మోపిదేవి): మండలంలో 12వ నెంబర్ కాలువ పరిధిలోని కోసూరువారిపాలెం చివరి భూములకు పూర్తిస్థాయిలో సాగునీరు అందేలా చూస్తామని ఇరిగేషన్ ఏఈ జనార్ధన్ చెప్పారు. గురువారం ఉత్తర చిరువోలులంక, కోసూరువారిపాలెం గ్రామాల్లో ఆయన పంటపొలాలను పరిశీలించారు. ఇప్పటివరకు వరినాట్లు వేయలేదని, సాగునీరు ఎప్పుడు అందిస్తారంటూ పలువురు రైతులు ఏఈని ఈ సందర్భంగా నిలదీశారు. నాట్లు పడేవరకు ప్రతి రోజు గ్రామాలను సందర్శిస్తానని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. 10,11, 11/1, కాలువలకు నీటిని కొంతమేర తగ్గించి 12వ నెంబర్‌కు పూర్తిస్థాయిలో విడుదల చేస్తామని ఆయన చెప్పారు.

పారిశుధ్యంపై విద్యార్థుల్లో చైతన్యం కలిగించండి

మోపిదేవి: పాఠశాలలు, పరిసరాల్లో పారిశుధ్యం నిర్వహణపై విద్యార్థుల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపైన ఉందని పారిశుధ్యంపై శిక్షణ సంస్థ ప్రాజెక్టు మేనేజర్ బదరీ నారాయణ అన్నారు. గురువారం స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో కలెక్టివ్ గుడ్ ఫౌండేషన్ సహకారంతో చల్లపల్లి, మోపిదేవి, ఘంటసాల మండలాల పరిధిలో ఉపాధ్యాయులకు పారిశుధ్యంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రాథమికస్థాయి నుంచే విద్యార్థులకు పారిశుధ్యంపై అవగాహన కల్పించటం ద్వారా భవిష్యత్‌లో వారు మెరుగైన సమాజం సాధించేందుకు దోహదపడతారన్నారు. ఉపాధ్యాయులు శిక్షణ ద్వారా నేర్చుకున్న అంశాలను విద్యార్థులకు తెలియజెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఎంఈవో రాజ్‌కుమార్, కమ్యూనిటీ కో-ఆర్డినేటర్స్ సుజాత, కళ్యాణి, రవికుమార్ పాల్గొన్నారు.

నూతన వధూవరులకు అమ్మ కానుకలు

పెదప్రోలు (మోపి దేవి): పెదప్రోలు అద్దంకి నాంచారమ్మ ఆలయంలో వివాహం చేసుకున్న నూ తన వధూవరులకు అమ్మ కానుకలను సర్పంచ్ నాదెళ్ల రమాదేవి అందించారు. ముదినేపల్లి మండలం కాకరవాడకు చెందిన అవ్వారి వెంకటేశ్వరరావు కుమారుడు హేమంత రావు, ఘంటసాల మండ లం తాడేపల్లికి చెందిన వీర వెంకటరాఘవమ్మకు, మోపిదేవి శివారు ప్రజాశక్తి నగర్‌కు చెందిన శివరామ వెంకటప్రసాద్ - చైతన్యల వివాహాలు బుధవారం రాత్రి అమ్మ సన్నిధిలో జరిగాయి. వీరికి ఆలయ అభివృద్ధి కమిటీ కార్యదర్శి కోటేశ్వరరావు బంగారు మంగళసూత్రం, పట్టువస్త్రాలు, కాలిమెట్టెలు, ఇతర సామాగ్రిని సమకూర్చారు.

సమస్యలను ఉన్నతాధికారులకు నివేదిస్తాం

● భావదేవరపల్లిలో పల్లెనిద్ర

భావదేవరపల్లి (నాగాయలంక): భావదేవరపల్లి మత్స్యపాలిటెక్నిక్ కళాశాల వద్ద గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం జరిగింది. డీఈవో పి.దేవానందరెడ్డి, ఇతర శాఖల అధికారులు గ్రామస్థులతో చర్చించారు. ఈ సందర్భంగా గ్రామస్థులు సమస్యలను వారి దృష్టికి తీసుకొచ్చారు. ప్రధాన సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు మండల ప్రత్యేకాధికారి, డీఈవో దేవానందరెడ్డి తెలిపారు. తహసీల్దార్ ఎస్.నరసింహారావు, ఎంపీడీవో ప్రసాద్, ఇన్‌చార్జ్ ఎంఈవో టి.వి.ఎం.రామదాసు, ఉదయభాస్కర్, కార్యదర్శి కె.స్వామి పాల్గొన్నారు.

హంసలదీవి..

హంసలదీవి (కోడూరు): హంసలదీవిలో గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించారు. మండల ప్రత్యేకాధికారి, డీఎల్‌పీవో సత్యనారాయణ గ్రామంలోని సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సమస్యలపై కలెక్టర్ లక్ష్మీకాంతంకు నివేదిక అందజేస్తామని డీఎల్‌పీవో తెలిపారు. తహసీల్దార్ నారాయణరెడ్డి, ఆదిలక్ష్మీ, పృధ్వీరాజ్, రవికుమార్ పాల్గొన్నారు.



మద్యే మార్గం!

- ఇన్నోవేటివ్ పీపీపీ దిశగా 'లైట్‌రైల్'!
- నూతన మెట్రోపాలసీ నేపథ్యంలో.. సరికొత్త ఆలోచన
- సివిల్ నిర్మాణాల బాధ్యత ప్రభుత్వానిది
- ఆపరేషన్స్.. ప్రైవేటుకు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)
విజయవాడ నగరంలో లైట్ రైల్ ప్రాజెక్టును ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో ముందుకు తీసుకు వెళ్లే దిశగా అడుగులు పడుతున్నాయి. కేంద్రప్రభుత్వం ప్రకటించిన నూతన మెట్రో పాలసీ విధానంలో ప్రైవేట్ పబ్లిక్ పార్ట్నర్‌షిప్ (పీపీపీ) విధానాన్ని తప్పనిసరి చేయటంతో.. దీనిపై మదింపు చేసిన అమరావతి మెట్రో రైల్ కార్పొరేషన్ (ఏఎంఆర్‌సీ) విజయవాడ 'లైట్ రైల్' ప్రాజెక్టును ముందుకు తీసుకువెళ్ళటానికి మద్యే మార్గంగా 'ఇన్నోవేటివ్ పీపీపీ' విధానాన్ని ప్రతిపాదించింది. సివిల్ నిర్మాణాలను ప్రభుత్వం సొంతఖర్చుతో చేపట్టి.. లైట్ రైల్ ఆపరేషన్స్‌ను ప్రైవేటు సంస్థ ద్వారా చేపట్టేలా చర్యలు తీసుకోవటమే ఇన్నోవేటివ్ పీపీపీ విధానం. నూతన మెట్రో పాలసీ పేరుతో కేంద్రం ఇచ్చిన షాక్‌తో రాష్ట్ర ప్రభుత్వంపై మోయలేని భారం పడుతోంది. ముందుగా అనుకున్న మెట్రో రైల్ ప్రాజెక్టు విషయానికే వస్తే.. తక్షణం లాభదాయకత ప్రాజెక్టు కాదు. దీనికి సంబంధించిన డీపీఆర్‌లోనే ఈ విషయాన్ని నిర్దేశించటం జరిగింది. కనీసం 15 నుంచి 20 ఏళ్ళపాటు నిర్వహించిన తర్వాతే లాభాలకు అవకాశం ఉంది. ఈ లెక్కన చూస్తే లైట్ రైల్ ప్రాజెక్టు సాకారం కూడా కష్టమే. కేంద్ర ప్రభుత్వ మెట్రో పాలసీని మదింపు చేసిన ఏఎంఆర్‌సీ.. ఇన్నోవేటివ్ పీపీపీ విధానాన్ని ముందుకు తీసుకువచ్చింది. దీనివల్ల సివిల్ నిర్మాణాల పనులన్నింటినీ రాష్ట్ర ప్రభుత్వమే చేపడుతుంది. అప్పుడు ప్రైవేటు సంస్థల మీద పెద్దగా భారం పడదు. కేవలం రైళ్ళ ఆపరేషన్ మాత్రమే సంస్థలు చేపట్టే అవకాశం ఉంటుంది. సివిల్ నిర్మాణాలతో కలిపి నిర్వహణ చేపట్టడం అంటే ఎంతో సాహసంతో కూడుకున్న చర్యే! హైదరాబాద్‌నే ఉదాహరణగా తీసుకుంటే.. సివిల్ నిర్మాణ దశలోనే కాంట్రాక్టు సంస్థ, ప్రభుత్వానికి ఇబ్బందులు తలెత్తాయి. కొద్దిరోజులు ప్రాజెక్టు పనులు నిలిచినా తర్వాత ప్రభుత్వ జోక్యంతో ముందుకు నడుస్తున్నాయి. కాంట్రాక్టు సంస్థలు పనుల కోసం కాంట్రాక్టులను దక్కించుకుని ఆ తర్వాత ఆపరేషన్స్ విషయానికి వచ్చేసరికి వెనక్కుపోతే మొదటికే మోసం వస్తుంది. ఇలాంటి పరిస్థితులలో ఇన్నోవేటివ్ విధానంలో ముందుకు వెళ్ళకపోతే లైట్‌రైల్‌ను ముందుకు తీసుకు వెళ్ళలేమన్న భావనలో ఏఎంఆర్‌సీ ఉంది. రాష్ట్ర ప్రభుత్వ ఆలోచన కూడా ఇదే విధంగా వున్నట్టు తెలుస్తోంది.

రాష్ట్ర ప్రభుత్వంపై భారం

నూతన మెట్రో పాలసీ వల్ల విజయవాడలో లైట్‌రైల్ ప్రాజెక్టును చేపట్టాలంటే రాష్ట్ర ప్రభుత్వంపై మోయలేని భారం పడుతుంది. కేంద్ర ప్రభుత్వం నుంచి 20శాతం గ్రాంటులో 10శాతం కోత పడటంతో పాటు, ఇన్నోవేటివ్ పీపీపీ విధానంలో వెళ్ళటం వల్ల సివిల్ నిర్మాణాల ఖర్చు, భూ సేకరణ వ్యయం అన్నీ తడిసిమోపెడు అవుతుంది. మెట్రోప్రాజెక్టుకు రాష్ట్ర ప్రభుత్వంపై భూసేకరణకు రూ.1000కోట్లు వ్యయం పడుతోంది. లైట్‌రైల్ ప్రాజెక్టుకు కనీసం రూ.750 కోట్లు అయినా అవుతుంది. సివిల్ నిర్మాణాలకు మెట్రో ప్రాజెక్టుకు రూ.1,800 కోట్లతో టెండర్లు పిలిచారు. కనీసం లైట్‌రైల్ ప్రాజెక్టుకు రూ.1,500 కోట్లు అయినా అవుతుంది. ఈ లెక్కన రూ.2,500 కోట్ల మేర రాష్ట్ర ప్రభుత్వంపై భారం పడే అవకాశాలు ఉన్నాయి. మెట్రో ప్రాజెక్టుకు నిధులను సర్దుబాటు చేయటానికే అనేక ఇబ్బందులను ప్రభుత్వం ఎదుర్కొంది. అయితే అప్పట్లో ప్రైవేటు ఆర్థిక సంస్థల నుంచి రుణం తీసుకునే వెసులుబాటు ఉంది. ప్రస్తుతం కూడా రుణం తీసుకునే వెసులుబాటు ఉన్నా.. భవిష్యత్తులో అది గుదిబండగా మారే అవకాశాలు ఉన్నాయి.

సాంకేతిక పరిజ్ఞానంతో విపత్తుల నివారణ

ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్

తాడేపల్లి: రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖలో అతిత్వరలో కెమికల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం ఏర్పాటు చేయనున్నట్టు రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ చెప్పారు. గురువారం తాడేపల్లి మండలం కుంచనపల్లిలోని ఏపీ రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ కార్యాలయానికి విచ్చేసిన నీరబ్‌కుమార్ మాట్లాడుతూ కెమికల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగం ద్వారా రాష్ట్రంలోని ఫ్యాక్టరీల్లో రసాయనాలు, గ్యాస్ వినియోగం, స్టోరేజ్ సమాచారం విపత్తుల శాఖకు నివేదిస్తామని చెప్పారు. రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ మేనేజింగ్ డైరెక్టర్ ఎంవి శేషగిరిబాబు మాట్లాడుతూ కెమికల్ డిజాస్టర్ మేనేజ్‌మెంట్ విభాగంలో మాక్‌డ్రిల్స్, అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని చెప్పారు. ఎన్‌డీఆర్‌ఎఫ్, ఎస్‌డీఆర్‌ఎఫ్, ఫైర్, పోలీసు డిపార్ట్‌మెంట్లకు రసాయన విపత్తుల సమయంలో ఎదుర్కొనేందుకు తగిన శిక్షణ అందించనున్నట్టు చెప్పారు. ముందస్తు జాగ్రత్త చర్యలు, ప్రణాళికల వలన రసాయన ప్రమాదాల స్థాయిని తగ్గించుకోవచ్చన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర విపత్తుల నిర్వహణ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కోట్ల శివశంకరరావు, పరిపాలనాధికారి వివి నాన్‌రాజు, నిపుణులు జీవీ రామా తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న నీరబ్‌కుమార్‌ప్రసాద్ తదితరులు

భవానీ ద్వీపానికి.. న్యూ లుక్

- వినోద, విహార కేంద్రంగా అభివృద్ధి
- పర్యాటక, సాంస్కృతికశాఖ కార్యదర్శి మీనా
- పక్షుల సందర్శన కేంద్రంతోపాటు భవనాలు
- సౌరశక్తి ఆధారిత విద్యుత్ ఉత్పత్తి, వినియోగం

ఆంధ్రజ్యోతి, అమరావతి: వినోద, విహార కేంద్రమైన భవానీ ద్వీపాన్ని మరింత సుందరంగా తీర్చిదిద్దేందుకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం అవుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతికశాఖా కార్యదర్శి ముఖేష్‌కుమార్ మీనా అన్నారు. సహజ సిద్ధమైన ప్రకృతి అందాలకు విఘాతం కలగని రీతిలో ఈ అభివృద్ధి ప్రణాళిక రూపుదిద్దుకోనుందని తెలిపారు. అంతర్జాతీయ స్థాయి హంగులతో ద్వీపాలను పర్యాటక కేంద్రాలుగా తీర్చిదిద్దేందుకు పలు సంస్థలు ముందుకు రాగా, బోస్టన్‌కు చెందిన సిబిటి సంస్థను కన్సల్‌టెంట్‌గా ఎంపిక చేశారు. ఈ సంస్థ దేశానికి చెందిన స్టూడియోపాడ్ సంస్థతో కలిసి బృహత్ ప్రణాళిక సిద్ధం చేయనున్న నేపథ్యంలో గురువారం ఈ అంశంపై ముఖేష్‌కుమార్ మీనా ఉన్నత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఇప్పటికే భవానీ ద్వీపం పర్యాటక కేంద్రంగా విజయవాడ నగర వాసులకు విశేష అనుభూతులను మిగిల్చుతుండగా, భవిష్యత్తులో ఇది జాతీయ స్థాయి వినోద విహార ప్రాకృతిక కేంద్రంగా రూపుదిద్దుకోనుంది. స్థానిక కాలమాన పరిస్థితులకు అనుగుణంగా అప్పటి కప్పుడు తీసుకున్న నిర్ణయాల ఆధారంగా ఇప్పటి వరకు భవానీ ద్వీపాన్ని అభివృద్ధి చేస్తూ రాగా, బృహత్ ప్రణాళిక రూపొందనున్న నేపథ్యంలో ఎప్పుడు ఏ తరహా అభివృద్ధి పనులు చేయాలన్న దానిపై మరింత స్పష్టత రానుందనే అభిప్రాయం సమావేశంలో వ్యక్తమైంది. సమావేశంలో ఆంధ్రప్రదేశ్ పర్యాటక అభివృద్ధి సంస్థ నిర్వాహణా సంచాలకులు హిమాన్షు శుక్లా, సిబిటి తరుపున ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ అర్బన్ డిజైన్ కిషోర్ వారణాసి, తదితరులు పాల్గొన్నారు. స్టూడియో పాడ్ పక్షాన పాల్గొన్న అర్బన్ ప్లానర్ ఎంపి బినీత్ ప్రాథమికంగా బృహత్ ప్రణాళిక ఏలా ఉంటుందో వివరించారు. అనంతరం ముఖేష్‌కుమార్ మీనా మాట్లాడుతూ పట్టణీకరణ కొత్త పుంతలు తొక్కుతున్న నేపథ్యంలో కాంక్రీట్ జంగిల్‌గా విజయవాడ నగరం మారిపోతుందన్నారు. నగర జీవిని అలసట నుంచి దూరం చేసేలా నూతన ప్రణాళిక రూపొందిస్తున్నట్లు ఆయన చెప్పారు. పర్యావరణ సమతౌల్యతకు పెద్దపీట వేస్తూ ప్రకృతిని ఆస్వాదించే విధంగా తీర్చిదిద్దాలన్నదే పర్యాటకశాఖ ఉద్దేశమన్నారు. భవానీ ద్వీపంతోపాటు చిన్న,పెద్ద అన్ని ద్వీపాలను అభివృద్ధి చేస్తామని ఆయన తెలిపారు. అయితే ప్రతి ద్వీపం విస్తీర్ణంలో అది పది శాతానికి మించి ఉండదని ఆయన తెలిపారు. భవానీ ద్వీపం అమరావతి వాసులకు ఒక బ్రీతింగ్ సెంటర్‌గా నిలుస్తుందని ఆయన అన్నారు. వాస్తవికత, సహజత్వం దెబ్బతినకూడదన్నదే తమ ప్రదాన ఉద్దేశమన్నారు. అందులో భాగంగానే ద్వీపంలో సాంప్రదాయేతర ఇంధన వనరులను వినియోగిస్తామన్నారు. సౌరశక్తి ఆధారిత విద్యుత్‌ను ఉత్పత్తి చేసి వినియోగిస్తామని మీనా తెలిపారు.

ఈ అంశాల మేరకే బృహత్ ప్రణాళికను తయారు చేయాలని కన్సల్‌టెంట్‌లకు సూచించినట్లు ఆయన తెలిపారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా భవానీ ద్వీపంలో కళా గ్రామాలు, హస్తకళల కేంద్రాలు, బొటానికల్ గార్డెన్ రూపుదిద్దుకుంటాయని ఆయన వివరించారు. పర్యాటకులు భవానీ ద్వీపంలోకి అడుగు పెట్టిన క్షణం నుంచే ఆహ్లాదం కలిగించే విధంగా జాగ్రత్తలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. పక్షుల సందర్శన కేంద్రానికి కొంత స్థలాన్ని కేటాయిస్తామన్నారు. దిగ్గజ భవనాలను కూడా నిర్మించడానికి ద్వీపంలోనే కొంత ప్రాంతం ఉండేలా బృహత్ ప్రణాళిక రూపుదిద్దుకోనుందని ముఖేష్‌కుమార్ మీనా తెలిపారు. త్వరలోనే దీనిని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లి ఆయన ఆమోదం మేరకు కార్యాచరణలోకి దిగుతామని పర్యాటకశాఖ కార్యదర్శి తెలిపారు.





బందరు రోడ్డు విస్తరణ కొత్త మలుపు

మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారి విస్తరణ వ్యవహారం కొత్త మలుపు తిరుగుతోంది. ప్రభుత్వం ప్రకటించిన పరిహారాన్ని వ్యతిరేకిస్తున్న పోరంకి గ్రామంలోని భవన నిర్మాణ యజమానులు కొందరు కోర్టుకు వెళ్ళి స్టే ఆర్డర్ తెచ్చుకున్నారు. కోర్టు నుంచి స్టే తెచ్చుకునే లోపే జిల్లా అధికార యంత్రాంగం రహదారికి ఇరుపక్కలా ఉన్న భవనాలను కూల్చివేసింది. గృహాల కూల్చివేత నిలిపివేయాలని గురువారం హైకోర్టు ఎన్‌హెచ్‌ఏఐకి ఆదేశాలు జారీ చేయడంతో ఇక ముందు ఏమి జరుగుతుందో వేచి చూడాల్సి ఉంది.

(ఆంధ్రజ్యోతి ప్రతినిధి, విజయవాడ)

మచిలీపట్నం - విజయవాడ జాతీయ రహదారిని కానూరు వరకు నాలుగు లైన్లుగా విస్తరిస్తున్నారు. జాతీయ రహదారుల సంస్థ ఇందుకు అవసరమైన భూమిని ప్రతిపాదించగా.. రెవెన్యూ యంత్రాంగం 49 వేల స్క్వేర్ కిలోమీటర్లు సేకరించింది. రూ.230 కోట్లను కేంద్ర ప్రభుత్వం నిధులు సమకూర్చింది. రోడ్డు విస్తరణ కోసం ఎక్కడ అవసరం అయితే అక్కడ చదరపు మీటరుకు రూ. 41 వేల చొప్పున చెల్లించింది. భూ సేకరణ కోసం 230 మందికి అవార్డును ప్రకటించింది. ఇందులో 190 మంది రూ. 109 కోట్ల పరిహారాన్ని తీసుకున్నారు. సుమారు 70 మంది పరిహారం తీసుకోకుండా మిగిలారు. అవార్డు అయిన తర్వాత బాధితులు తమ పాన్ నెంబర్, బ్యాంకు ఖాతా నెంబర్ లను ప్రభుత్వానికి ఇవ్వాల్సి ఉంది. పోరంకి గ్రామపరిధిలో ఉన్న 71 మంది బాధితులు తమ అక్కౌంట్, పాన్ నెంబర్లను ఇవ్వలేదు. దీంతో వారికి ఇవ్వవలసిన పరిహారాన్ని జమ చేయలేదు. వారికి చెల్లించాల్సిన డబ్బులు ఎన్‌హెచ్ అక్కౌంట్‌లోనే ఉన్నాయి. కోర్టుకు వెళ్ళిన ఈ బాధితులు గత సంవత్సర కాలంగా పరిహారాన్ని పెంచి ఇవ్వవలసిందిగా డిమాండ్ చేస్తున్నారు. కానూరు ప్రాంతానికి చెల్లించిన పరిహారాన్ని తమకు కూడా చెల్లించాలని వీరు డిమాండ్ చేస్తున్నారు. ఒక్కసారి అవార్డు ఇచ్చిన తర్వాత... పరిహారాన్ని పెంపుదల చేయటానికి అధికారం లేదు. స్థానిక ఎమ్మెల్యే బోడె ప్రసాద్ బాధితులను సీఎం చంద్రబాబు దగ్గరకు తీసుకు వెళ్ళి మాట్లాడించారు. ఇది జాతీయ రహదారుల సంస్థకు సంబంధించిన రోడ్డు కనుక భూ సేకరణ పరిహారం విషయంలో రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకుని చేసేదేమీ లేదని ముఖ్యమంత్రి బాధితులకు నచ్చచెప్పే ప్రయత్నాలు చేశారు. దేశవ్యాప్తంగా భూ సేకరణలకు జాతీయ రహదారుల సంస్థ ఒకే విధానాన్ని అమలు చేస్తుందని బాధితులకు సీఎం చంద్రబాబు వివరించారు. దీనిపై బాధితులు సంతృప్తి చెందలేదు. అధికారులను మరో 20 రోజుల సమయం ఇవ్వాలని కోరారు. మచిలీపట్నం నుంచి పోరంకి వరకు జాతీయ రహదారి విస్తరణ పనులు చురుగ్గా జరుగుతున్నాయి. పోరంకి గ్రామ బాధితుల వైఖరితో అక్కడి నుంచి విజయవాడ వరకు పనులు సాగటం లేదు. రోడ్డు విస్తరణ పనులు ఆగిపోవడంతో ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్నాయి. మరో 20 రోజులు సమయం అడిగిన బాధితులు కోర్టుకు వెళుతున్నట్టు తెలుసుకున్న అధికారులు వరస సెలవులు రావడంతో రాత్రికి రాత్రి భవన నిర్మాణాల తొలగింపుచేపట్టారు. విస్తరణకు అవరోధంగా ఉన్న ఇళ్లనే ముందుగా తొలగించారు. ఈ విషయాన్ని బాధితులు హైకోర్టుకు తెలియచేయటంతో గురువారం కోర్టు స్టే మంజూరు చేసింది. కోర్టు స్టే ఇవ్వటంతో అధికారులు దీనిపై ఎలా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

స్టే ఆర్డర్ మాకు ఇంకా రాలేదు.. **హరీష్, సబ్ కలెక్టర్, విజయవాడ**

ఆరేడు నెలలుగా పోరంకి గ్రామ పరిధిలోని కొందరు యజమానులు అధిక రేటు చెల్లించాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన ధర కంటే ఎక్కువ ఇవ్వటం సాధ్యం కాదని చెప్పాము. అయినా వారు వినలేదు. సెక్షన్ 3 ప్రకారం గతంలో వారందరికీ నోటీసులు జారీ చేశాం. ఈ నోటీసులు జారీ అయ్యాక వారి నుంచి బలవంతంగానైనా భూమిని సేకరించే అధికారం కేంద్ర ప్రభుత్వానికి ఉంటుంది. కూల్చివేతలు చేపట్టడానికి మూడు వారాల ముందు బాధితులతో సమావేశం ఏర్పాటు చేస్తే 30 మంది హాజరయ్యారు. వారి ముందు ఉన్న ప్రత్యామ్నాయ మార్గాలు చెప్పాను. కోర్టు అవార్డునైనా క్యాన్సిల్ చేయాలి. లేదా అదనపు జాయింట్ కలెక్టర్ దగ్గర ఆర్బిట్రేషన్‌కు వెళ్ళవచ్చు. దేశ వ్యాప్తంగా ఎక్కడా ఇప్పటి వరకు కోర్టులు అవార్డును రద్దు చేసిన సందర్భాలు లేవు. ఆ విషయం కూడా వారికి అర్ధమయ్యేలా చెప్పాను. ఇప్పటికే పోరంకి నుంచి కానూరు వైపు విస్తరణ పనులు ఆగిపోయాయి. అందుకే విస్తరణకు అవరోధంగా ఉన్న భవనాలను చట్ట ప్రకారం తొలగించాం. స్టే ఆర్డర్ మాకు ఇంకా రాలేదు. వచ్చిన తర్వాత దానిపై ప్రభుత్వానికి నివేదిక పంపుతాం.

ఒళ్లంత... థ్రిల్లింత

ఆంధ్రజ్యోతి, విజయవాడఫీచర్స్ : సరిహద్దు పరిరక్షణలో భారత సైనికుల త్యాగాలు తిరుగులేనివని యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా విజయవాడ శాఖ ఛైర్మన్ విష్ణువర్ధన్ పేర్కొన్నారు. ఏపీ ఎన్జీవో అసోసియేషన్, యూత్‌హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (వైహెచ్‌ఏఐ) విజయవాడ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో 39 మంది సభ్యుల బృందం హిమాలయాల్లో ట్రెక్కింగ్ విజయవంతంగా పూర్తిచేసి గురువారం ఉదయం బెజవాడ చేరుకుంది. హిమాలయాల్లోని సరస్సుల్లో 13 రోజుల పాటు తమ బృందం ట్రెకింగ్ నిర్వహించిందన్నారు. ఈ యాత్ర తమకు జీవిత కాలపు అనుభవాన్ని ఇచ్చిందని బృంద సభ్యులు తెలిపారు. ఈ నెల 5న విజయవాడలో పయనమైన బృందం సభ్యులు కాశ్మీర్ లోయలోని సోనా మార్గ్‌లోని బేస్‌క్యాంప్‌కు చేరుకుంది. అక్కడ రెండు రోజుల పాటు యూత్ హాస్టల్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో ట్రెక్కింగ్ శిక్షణ తీసుకున్నారు. అత్యంత ఎత్తైన ప్రాంతం (14000 అడుగుల ఎత్తు)లో ట్రెక్కింగ్ నిర్వహించడం విశేషం. విష్ణు సర్, కృష్ణసర్, గడ్‌సర్, సత్సర్, గంగాబల్ తదితర సరస్సులు, పలు గ్లేషియర్స్(నదుల పుట్టక స్థానాలు)ను దాటుకుంటూ వెళ్లామని చెప్పారు. ఆరు రోజుల పాటు నిర్వహించిన ట్రెక్కిం గ్‌లో సుమారు వంద కి.మీ ట్రెక్కింగ్ నిర్వహించారు. రోజుకు 16 కి.మీ ట్రెక్ చేసేవారమన్నారు. అత్యంత శీతల వాతావరణం కావడం థ్రిల్లింగ్‌గా ఉం డేదని చెప్పారు. హిమాలయ పర్వత సానువులు, లోయలు, సరస్సుల చుట్టూ సాగిన తమ యాత్ర ఒకింత సాహసోపేతమేనని ఎన్జీవో సంఘం పశ్చిమకృష్ణా శాఖ అధ్యక్షుడు అలపాటి విద్యాసాగర్ పేర్కొన్నారు. నిత్యం ఉద్యోగ ఒత్తిళ్లు, ఇంటి పనులు, కుటుంబ బాధ్యతలతో సతమతమయ్యే ఉద్యోగులకు సాంత్వన చేకూరాలంటే ఇలాంటి యాత్రలు ఏటా ఒకసారైనా చేయాలని అన్నారు. పాక్ ఆక్రమిత కాశ్మీర్ బోర్డర్‌లో భారత సైనికులు తమ పట్ల చూపిన గౌరవమర్యాదలు మరువలేమని బృంద సభ్యులు పేర్కొ న్నారు. ఈనెల 15న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను కార్గిల్ యుద్ధ భూమిలోనే నిర్వహించుకోవడం గర్వకారణంగా ఉందని అన్నారు.

నేటి నుంచి ఏసీకాన్-2017 రాష్ట్ర సదస్సు


● గుంటూరు వైద్య కళాశాలలో భారీగా ఏర్పాట్లు
● మూడు రోజుల సదస్సుకు 800 మంది సర్జన్లు హాజరు



సదస్సుకు వైద్య కళాశాలలో జరుగుతున్న ఏర్పాట్లు

గుంటూరు(మెడికల్): అసోసియేషన్ ఆఫ్ సర్జన్స్ ఆఫ్ ఇండియా (ఏఎస్ఐ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సదస్సు ఏపీ ఎసీకాన్ 2017కు గుంటూరు వైద్య కళాశాల ఆతిథ్యం ఇస్తోంది. జింకానా ఆడిటోరియంలో శుక్ర, శని, ఆదివారాల్లో మూడు రోజుల పాటు సదస్సు నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి చేశారు. సుదీర్ఘకాలం తర్వాత ఏఎస్ఐ రాష్ట్ర సదస్సుకు గుంటూరు ఆతిథ్యం ఇవ్వడంతో దీనిని విజయవంతం చేసేందుకు ఆర్గనైజింగ్ కమిటీ ఛైర్మన్, జీఎంసీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ సుబ్బారావు ఆధ్వర్యంలో విస్తృత ఏర్పాట్లు చేస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 800 మంది సర్జన్లు ఈ సదసుకు హాజరుకానున్నారు. సదస్సులో 40 సైంటిఫిక్ పేపర్లు, మరో 85 పీజీ విద్యార్థుల పోస్టర్ ప్రజెంటేషన్లు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సదస్సులో ప్రధాన ఆకర్షణగా లైవ్ సర్జికల్ వర్క్‌షాప్ నిలవనుంది. ప్రభుత్వాస్పత్రిలోని పొదిల ప్రసాద్ బ్లాక్‌లో మాడ్యులార్ థియేటర్లలో నిర్వహించే పలు శస్త్ర చికిత్సలను 850 సీట్ల సామర్థ్యం గల జింకానా ప్రధాన ఆడిటోరియంలో హైలూమినెంట్ బ్రైట్ ఎల్‌సీడీ ప్రొజెక్టర్ ద్వారా ప్రత్యక్ష ప్రసారం చేసేందుకు ఏర్పాట్లు చేశారు. వీటిని తిలకిస్తూ ఆడిటోరియంలో వైద్యులు అడిగే ప్రశ్నలకు ఆపరేషన్లు చేస్తూనే సర్జన్లు సమాధానం ఇస్తారు. శుక్రవారం సదస్సు ప్రారంభోత్సవానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. తొలుత మంత్రి కామినేని ప్రభుత్వాస్పత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన 20 పడకల నెఫ్రోప్లస్ డయాలసిస్ వార్డును ప్రారంభిస్తారు. ఆర్థోపెడిక్ వార్డును సందర్శించి మోకీలు ఆపరేషన్లు చేయించుకున్న రోగులను పరామర్శిస్తారు. సూపరింటెండెంట్ చాంబర్‌లో ముఖ్యమైన అధికారులతో సమావేశమై జీజీహెచ్/జీఎంసీ అభివృద్ధిపై చర్చిస్తారు.

చంద్రహాసం



● మృత్యుంజయుడికి సీఎం బహుమానం ● బాలుడి పేరుతో రూ.రెండు లక్షల నగదు డిపాజిట్
● వివిధ శాఖల అధిపతులకు సత్కారం ● ఆపరేషన్‌లో పాల్గొన్న వారికి నేడు గుంటూరులో విందు





కలెక్టర్ శశిధర్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడును సత్కరిస్తున్న సీఎం, చిత్రంలో మంత్రులు కామినేని, ప్రత్తిపాటి

ఆంధ్రజ్యోతి, గుంటూరు: ఆ కలయిక అనూహ్యం. మారుమూల కుగ్రామంలో నివసించే ఓ సామాన్య కుటుంబానికి ముఖ్యమంత్రిని కలిసే అవకాశం రావటం. తమ చిన్నారిని ఆ నేత ముద్దాడడం.. పేరు పెట్టి పిలవటం.. అంతేకాదు ఆ బిడ్డకు రూ.2 లక్షల నగదు బహుమతిగా ఇవ్వటం. మరో వైపు వీఐపీ వైద్య సేవలు అందడం.. ఇదంతా ఓ కలా నిజమా అని ఆ కుటుంబీకులు తబ్బిబ్బు అవుతున్నారు. వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామంలో బోరుబావిలో పడి మృత్యుంజయుడిగా తిరిగివచ్చిన చిన్నారి చంద్రశేఖర్ కుటుంబాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు తన వద్దకు పిలిపించుకున్నారు. వారితో కాసేపు గడిపారు. విశేషం ఏమిటంటే ఆ బాలుడి పేరు కూడా చంద్రశేఖర్ కావటమే. అంతకంటే విశేషం ఏమిటంటే బుల్లి చంద్రుడే కాదు పెద్ద చంద్రుడు కూడా మృత్యుంజయుడే. అలిపిరి ఘటన నుంచి ఆ రోజున చంద్రబాబు కూడా ప్రాణాలతో బయటపడి మృత్యుంజయుడుగా కీర్తింపబడ్డారు. చిన్నారి చంద్రశేఖర్, అతని కుటుంబీకులను గురువారం సాయంత్రం మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యమంత్రి చంద్రబాబు వద్దకు తీసుకొని వెళ్లారు. వీరితోపాటు కలెక్టర్ శశిధర్, రూరల్ ఎస్పీ అప్పలనాయుడు, వివిధ శాఖల అధిపతులు ఉన్నారు. ప్రత్యేక వాహనంలో జీజీహెచ్ నుంచి బాలుడు చంద్రశేఖర్‌ను తీసుకొని పీడియాట్రిక్ అస్టింట్ ప్రొఫెసర్ డాక్టర్ కరిముల్లా, తల్లిదండ్రులు మల్లికార్జున, అనూష గురువారం అమరావతిలోని సచివాలయంలో సీఎం చంద్రబాబును కలిశారు. అనంతరం జీజీహెచ్‌కి తరలించారు.

అధికారులకు సత్కారం..

15 అడుగుల లోతులో బోరుబావిలో పడ్డ బాలుడిని ప్రాణాలతో బయటకు తీయటంలో జిల్లా యంత్రాంగం కృషిని చంద్రబాబు ఎంతగానో మెచ్చుకున్నారు. రెస్క్యూటీమ్‌లో పాల్గొన్న పోలీసులు, ఎన్డీఆర్ఎఫ్, రెవెన్యూ తదితర శాఖల ఉన్నతాధికారులను చంద్రబాబు సత్కరించారు.

రెస్క్యూ టీమ్ బాలుడిని సురక్షితంగా ఏ విధంగా బయటకు తీసిందీ కలెక్టర్ కోన శశిధర్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సీఎంకు వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ కామినేని శ్రీనివాస్ పాల్గొన్నారు.

జీజీహెచ్‌లో వైద్యసేవలు..

చిన్నారి చంద్రశేఖర్‌కు జీజీహెచ్‌లో చికిత్సలు అందిస్తున్నారు. సుమారు 12 గంటలపాటు బాలుడు ఆహార, పానీయాలు లేకుండా బోరుబావిలో ఉండటంతో స్వల్పంగా డీహైడ్రేషన్‌కు గురయ్యాడు. ప్రస్తుతం చందూ ఆరోగ్యం నిలకడగా ఉన్నట్లు గుంటూరు సూపరింటెండెంట్ డాక్టర్ డీఎస్ రాజునాయుడు తెలిపారు. గురువారం రాత్రి బాలుడి ఆరోగ్యంపై హెల్త్ బులెటిన్ విడుదల చేశారు. లోతైన బోరుబావిలో పడటంతో ఎడమ కన్ను, కాలు వద్ద కొంత వాపు ఉందని, చిన్నపాటి గాయాలు ఉన్నట్లు ఆయన వివరించారు. చిన్న పిల్లల విభాగంలో రెండో యూనిట్ ప్రొఫెసర్ డాక్టర్ పి.యశోధర పర్యవేక్షణలో చంద్రశేఖర్‌కు చికిత్సలు అందిస్తున్నట్లు తెలిపారు.

నేడు గుంటూరులో కలెక్టర్ విందు

ఆపరేషన్ చందు కార్యక్రమంలో పాల్గొని శ్రమించిన అధికారులు, అనధికారులందరికి గుంటూరులో శుక్రవారం విందు బోజనం ఏర్పాటు చేయాల్సిందిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కలెక్టర్‌కు సూచించారు. బాలుడి ప్రాణాలు కాపాడేందుకు ఎంతో నేర్పుగా చేసిన కృషి ఫలించడంతో అధికారులతో పాటు చంద్రబాబు కూడా ఎంతో ఆనందంతో పొంగిపోయారు. ఈ విందులో మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు, వినుకొండ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు కూడా పాల్గొననున్నారు.

బెజవాడలో...
భూసేకరణ పునరావాస సంస్థ

● కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో కార్యకలాపాలు
● ప్రభుత్వ అతిథి గృహంలో ఏర్పాటు ● ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా రిటైర్డ్ జడ్జి జగన్నాథం

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

అభివృద్ధి కార్యక్రమాల పేరుతో ప్రభుత్వాలు భూ సేకరణ చేస్తుంటాయి. భూ సేకరణ చేసేటపుడు భూ, భవన యజమానులకు నష్టం కలగని రీతిలో ప్రభుత్వాలు వ్యవహరించాలి. అటు అభివృద్ధికి ప్రతిబంధకం కాకుండా.. ఇటు భూ బాధితులకు నష్టం కలగకుండా ఉండేలా అమరావతి రాజధాని ప్రాంతంలో విజయవాడ కేంద్రంగా భూసేకరణ పునరావాస సంస్థ (ల్యాండ్ ఎక్విజిషన్ రీహాబిలిటేషన్) ఏర్పాటవుతోంది. భూ సేకరణ పునరావాస సంస్థ కృష్ణా, గుంటూరు జిల్లాలతో పాటు ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో పనిచేస్తుంది. ఈ నాలుగు జిల్లాల పరిధిలోని భూ బాధితులు, వాటి యజమానులు అథారిటీని సంప్రదించి తమ సమస్యలకు పరిష్కారం పొందవచ్చు. విజయవాడలోని ప్రభుత్వ అతిథి గృహంలో అథారిటీ కార్యాలయం పనిచేస్తుంది. ఈ సంస్థకు ప్రిసైడింగ్ అధికారిగా జిల్లా రిటైర్డ్ జడ్జి జగన్నాథం వ్యవహరిస్తారు.


మరమ్మతు పనులు జరుగుతున్న దృశ్యం

రాష్ట్ర విభజన తర్వాత నవ్యాంధ్రప్రదేశ్‌కు అమరావతి రాజధాని ప్రాంతంగా మారింది. అమరావతితో సమానంగా విజయవాడ, గుంటూరు నగరాల అభివృద్ధితో పాటు, అనేక రంగాల్లో అభివృద్ధిని విస్తరింప చేయాల్సి ఉంటుంది. ప్రధానంగా చేపట్టవలసిన ప్రాథమిక పనులలో మౌలిక రంగం ఒకటి. మౌలిక సదుపాయాల కల్పన అంటేనే భూ సేకరణతో ముడిపడి ఉంటుంది. రోడ్ల విస్తరణ, నూతన రోడ్లు, రైల్వే మార్గాలు, జాతీయ రహదారుల విస్తరణ, ఎన్‌హెచ్ బైపాస్‌లు, గృహ నిర్మాణాలు ఇలా ఎన్నో ఉంటాయి. ఇప్పటికే ఉన్న వ్యవస్థల స్థాయి పెంచాలన్నా భూ సేకరణ తప్పదు. ఈ క్రమంలో భూ సేకరణ నోటిఫికేషన్‌లు వెలువరించటం, భూ బాధితుల నుంచి ప్రతిఘటనలు రావటం జరుగుతున్నాయి. అధికార యంత్రాంగాలు బాధ్యత తీసుకుని రైతులతో చర్చించి వారి సమస్యలను కూడా ప్రామాణికంగా తీసుకున్నచోట భూ సేకరణలు తేలిగ్గానే జరుగుతున్నాయి. అలా జరగని చోట ప్రతిఘటన తప్పడంలేదు. అమరావతి రాజధాని నిర్మాణానికి ప్రభుత్వం భూ సమీకరణ విధానంలో వెళ్లడంతో రైతులకు కూడా ప్రయోజనకరంగా కూడా ఉండటంతో పెద్దగా వ్యతిరేకత లేదు. ఇదే విధానం బందరుపోర్టు విషయంలో అంతగా విజయవంతం కాలేదు. జిల్లాలో విజయవాడ ఎయిర్‌పోర్టుకు సంబంధించి భూ సేకరణ విధానాన్ని (భూమి తీసుకుని నష్టపరిహారం చెల్లించడం) రైతులు వ్యతిరేకించారు. భూ సమీకరణ విధానాన్ని(భూమి తీసుకుని రాజధాని ప్రాంతంలో ప్లాట్ కేటా యింపు)స్వాగతించి భూములు అప్పగించారు. ఏలూరు కాల్వ డైవర్షన్‌కు ఇదే భూ సమీకరణను రైతులు తోసి పుచ్చారు. జిల్లాలో వీరవనేనిగూడెం, మల్లవల్లి ఇండస్ట్రియల్ కారిడార్ కోసం భూ సేకరణ చేపట్టడం ప్రభుత్వాలకు కత్తిమీద సాములా మారింది. పరిహారం పెంచిన తర్వాతే భూములు ఇచ్చారు. కొన్ని సందర్భాల్లో ప్రభుత్వాలు బలవంతపు భూ సేకరణకు కూడా దిగుతాయి. అలాంటప్పుడు భూ, భవన యజమానులు ఎంతో నష్టపోతారు. జాతీయ రహదారి ప్రాజెక్టులు ఈ కోవలోకే వస్తాయి.

అథారిటీ - కార్యాలయం

కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాలకు కేంద్రస్థానంగా ఉన్న విజయవాడలో అథారిటీ ఏర్పాటుకు నిర్ణయించారు. ఈ అథారిటీని ఈ నెలలోనే ప్రారంభించాల్సి ఉంది. ప్రభుత్వ అతిథి గృహంలో దీని కార్యాలయం ఏర్పాటు చేయటానికి ఏర్పాట్లు జరిగాయి. గెస్ట్‌హౌస్‌లో ఒకటి, రెండు గదులను ఈ సంస్థకు కేటాయించారు. జిల్లా జడ్జిగా పదవీ విరమణ చెందిన జగన్నాథంను ప్రిసైడింగ్ అధికారిగా నియమించారు.

రైతులకు దన్నుగా 'భూ సేకరణ చట్టం'

ప్రభుత్వాలు భూ సేకరణలకు, సమీకరణలకు దిగినపుడు రైతుకు దన్నుగా ఉండేందుకు 'భూ సేకరణ చట్టం' సెక్షన్ 52 నిర్దేశించిన ప్రకారం భూ సేకరణ - పునరావాస సంస్థ (ల్యాండ్ ఎక్విజిషన్ రీహాబిలిటేషన్) ఏర్పాటవుతుంది. భూ, భవన యజమానుల పక్షాన ఈ అథారిటీ నిలుస్తాది. భూ సేకరణ చట్టం కల్పించిన ఈ వ్యవస్థలను ఇప్పటి వరకు ఏ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేయలేదు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వం ఈ అథారిటీలను ఏర్పాటు చేయటానికి ఆదేశాలు ఇచ్చింది. రాష్ట్ర వ్యాప్తంగా విజయవాడ, తిరుపతి, విశాఖలలో ఈ అథారిటీలను ఏర్పాటు చేస్తున్నారు. విజయవాడలో ఏర్పాటు చేయనున్న అథారిటీ కృష్ణా, గుంటూరు, ఉభయ గోదావరి జిల్లాల పరిధిలో సేవలు అందిస్తుంది.

అథారిటీ - సేవలు

నాలుగు జిల్లాల పరిధిలో ఎక్కడ ఎలాంటి భూ సేకరణలకు నోటిఫికేషన్‌లను జారీ చేసినా బాధితులు తమ సమస్యలకు సంబంధించి అథారిటీ దృష్టికి తీసుకు రావాల్సి ఉంటుంది. ప్రిసైడింగ్ అధికారి సమస్యను విన్నాక పరిష్కార మార్గాలను సూచిస్తారు. బాధితుల సమస్యలను అథారిటీ ప్రభుత్వం దృష్టికి తీసుకు వచ్చి దానిని ఏ విధంగా పరిష్కరించవచ్చో సూచిస్తుంది. అథారిటీ సూచనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని ఆ సమస్యను పరిష్కరించే ప్రయత్నం చేస్తుంది. ఒకవేళ ప్రభుత్వానికి తనకున్న పరిధిలో ఆ సమస్యను పరిష్కారం చేయలేని పక్షంలో మళ్లీ అథారిటీ సూచనలను తీసుకుని పరిష్కరిస్తుంది. బాధితులకు వారి సమస్యలైన పరిహారం, ఉపాధి, పునరావాసం, మౌలిక సదుపాయాలు, జీవనోపాధి ఇలా తదితరాలకు సంబంధించి సేవలు అందించి వాటిని పరిష్కరించటం అథారిటీ బాధ్యతగా ఉంటుంది.


మాట్లాడుతున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

ఫిర్యాదులపై చర్యలు
వసతి గృహాల అధికారులకు కలెక్టర్ హెచ్చరిక

విజయవాడ: ప్రభుత్వ వసతి గృహాల నిర్వాహణలో భాగంగా సిబ్బందిపై ఫిర్యాదులు వస్తే కఠిన చర్యలు తీసుకుంటామని కలెక్టర్ బి.లక్ష్మీకాంతం హెచ్చరించారు.సబ్‌కలెక్టర్ కార్యాలయంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ వసతి గృహాల అధికారులతో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వసతి గృహ విద్యార్థులకు అనేక సౌకర్యాలను కల్పిస్తోందన్నారు. వసతి గృహాల నిర్వాహకులు బాధ్యతగా పని చేసి విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులకు సూచించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న స్కాలర్‌షిప్, నాణ్యమైన భోజనం, పుస్తకాలు, దుప్పట్లు, కార్పెట్, యూనిఫాం, ప్లేట్లు, గ్లాసులు సక్రమంగా పంపిణీ చేయాలని ఆదేశించారు. మౌలిక వసతుల కల్పన, విద్యార్థులమెరుగైన హాజరు, తల్లిదండ్రులతో సమావేశాలు వంటి అంశాలను ఫొటోలతో ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో సోషల్ వెల్ఫేర్ జేడీ పి.ప్రసాద్, బీసీ వెల్ఫేర్ జేడీ యుగంధర్, ఎస్టీ వెల్ఫేర్ జేడీ పాల్గొన్నారు.

గ్రామాల్లో మెగా ఇన్‌ఫ్రాకు శ్రీకారం
రూ. 200 కోట్ల వ్యయంతో పంచాయతీరాజ్ పనులు

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

గ్రామాలలో మెగా ఇన్‌ఫ్రాకు జిల్లా పంచాయతీ రాజ్ శాఖ శ్రీకారం చుట్టింది. సిమెంట్ రోడ్లు, గ్రామ పంచాయతీ కార్యాలయాల భవనాలు, అంగన్‌వాడీ భవనాలు, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్‌లో భాగంగా మొత్తంగా రూ. 200 కోట్ల వ్యయంతో మౌలిక సదుపాయాల కల్పన చేపడుతోంది. కేంద్ర ప్రభుత్వ నిధులతో పాటు, రాష్ట్ర ప్రభుత్వం సమకూర్చిన స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) నిధులతో భారీ స్థాయిలో నిర్మాణ పనులకు శ్రీకారం చుట్టింది. యుద్ధ ప్రాతిపదికన ఈ పనులు జరుగుతున్నాయి. మార్చి నాటికి వీటన్నింటినీ సాకారం చేయాలన్న లక్ష్యంతో ముందుకు సాగుతోంది.

జిల్లా వ్యాప్తంగా ఈ ఆర్థిక సంవత్సరానికి రూ. 106 కోట్ల వ్యయంతో 594 కిలోమీటర్ల మేర సిమెంట్ రోడ్ల నిర్మాణ పనులను చేపడుతున్నారు. సిమెంట్ రోడ్ల నిర్మాణానికి సంబంధించి ప్రతి నియోజకవర్గానికి రూ. 2 కోట్లను కేటాయించారు. ఆయా నియోజకవర్గాల్లో బడ్జెట్‌కు అనుగుణంగా అవసర ప్రాతిపదికన ఉన్న రోడ్ల పనులకు శ్రీకారం చుట్టారు. జిల్లా వ్యాప్తంగా చూస్తే దాదాపుగా 70 శాతంపైగా పనులు గ్రౌండింగ్ అయ్యాయి. జిల్లాలో చేపడుతున్న రోడ్ల పనులకు సంబంధించి ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన (పీఎంజీఎస్‌వై) పనులతో పాటు, ఎన్‌ఆర్‌ఈజీఎస్ నుంచి కానీ కేంద్ర ప్రభుత్వం ద్వారా 50 శాతం నిధులు సమకూరాయి. రాష్ట్ర ప్రభుత్వం స్పెషల్ డెవలప్‌మెంట్ ఫండ్ (ఎస్‌డీఎఫ్) ఏర్పాటు చేసి నిధులు సమకూర్చింది. దీంతో యుద్ధ ప్రాతిపదికన సిమెంట్ రోడ్ల పనులు చేపట్టారు.

రూ. 19.95 కోట్ల వ్యయంతో నూతనంగా గ్రామ పంచాయతీ కార్యాలయాల నిర్మాణ పనులు చేపట్టారు. జిల్లాలో 970 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇప్పటి వరకు 300 గ్రామాలకు మాత్రమే పంచాయతీ భవనాలు ఉన్నాయి. ప్రతి గ్రామపంచాయతీకి స్థానిక సచివాలయంగా ఒక భవనం ఉండాలన్న ఉద్దేశంతో గ్రామ పంచాయతీలకు శ్రీకారం చుట్టారు. ఒక్కో గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని రూ. 15 లక్షలతో అభివృద్ధి చేపడుతున్నారు. 133 గ్రామ పంచాయతీ కార్యాలయాల నిర్మాణ పనులలో 118 నిర్మాణ పనులు గ్రౌండింగ్ అయ్యాయి. మిగిలిన పనులు త్వరలోనే పూర్తి కానున్నాయి. 120 అంగన్ వాడీ భవనాల నిర్మాణాలకు పంచాయితీరాజ్ శాఖ శ్రీకారం చుట్టింది. ఒక్కో అంగన్‌వాడీ భవనాన్ని రూ. 7 లక్షలతో మొత్తం భవనాలను రూ. 8.4 కోట్ల వ్యయంతో చేపడుతున్నారు. ఇవి కాకుండా ట్రైబల్ సబ్‌ప్లాన్, ఎస్సీ సబ్‌ప్లాన్‌లో భాగంగా రూ.50 కోట్లను మౌలిక సదుపాయాల కల్పన కోసం పంచాయతీరాజ్ ఖర్చు చేస్తోంది. సబ్‌ప్లాన్‌కు సంబంధించి విస్తృతంగా నిర్మాణ పనులు చేపడుతున్నారు. సిమెంట్ రోడ్లు, డ్రైయిన్లు, అప్రోచ్ రోడ్లు చేపడుతున్నారు.

సీడీపీ రోడ్లను ఎస్‌డీఎఫ్ ద్వారా చేయించుటానికి అవకాశం

గత ప్రభుత్వ హయాంలో సీడీపీ (కమ్యూనిటీ డవలప్‌మెంట్ ప్రోగ్రామ్)ద్వారా గ్రామాలలో సిమెంట్ రోడ్ల పనులు చేపట్టడానికి ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. ఆ తర్వాత కొత్తగా వచ్చిన ప్రభుత్వం వాటిని రద్దు చేసింది. నిర్మాణంలో ఉన్న పనులకు సంబంధించి ప్రభుత్వ ఆ తర్వాత గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఇప్పటికీ పనులు ప్రారంభం కానివి, టెండర్లకు నోచుకోనివి మురిగిపోయాయి. అయితే పాత ప్రతిపాదనలకు సంబంధించిప్రస్తుత ఎస్‌డీఎఫ్ (స్పెషల్ డవలప్‌మెంట్ ఫండ్)లో కూడా పెట్టి చేయించుకోవటానికి అవకాశం ఉంది. కలెక్టర్‌ను కానీ, స్థానిక ప్రజాప్రతినిధులు, పంచాయతీరాజ్ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వచ్చి వాటిని ఎస్‌డీఎఫ్‌లో పెట్టించుకోవచ్చు.



లెనిన్ సెంటర్‌లో ధర్నా చేస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

మంత్రి ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలి
● ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ధర్నా

విజయవాడ సెంట్రల్: దళితులను కించపరుస్తూ వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే విధంగా వ్యాఖ్యలు చేసిన రాష్ట్ర మార్కెటింగ్ శాఖ మంత్రి ఆదినారాయణరెడ్డిని తక్షణమే మంత్రి వర్గం నుంచి బర్తరఫ్ చేసి, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) రాష్ట్ర కార్యదర్శి ఎస్.నూర్ మహమ్మద్ డిమాండ్ చేశారు. మంత్రి వ్యాఖ్యల్ని నిరసిస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో లెనిన్ సెంటర్‌లో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నూర్‌మహమ్మద్ మాట్లాడుతూ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ఆదినారాయణరెడ్డిని క్యాబినెట్ నుంచి బర్తరఫ్ చేసి, కేసు నమోదు చేసి అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌కుమార్, నగర నాయకులు సుమంత్, దివ్య, కోటిబాబు, ఏసుబాబు, అనీల్ పాల్గొన్నారు.

'చలో కృష్ణా యూనివర్సిటీ' రేపు

విజయవాడ సెంట్రల్: విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఈ నెల 19వ తేదీన 'చలో కృష్ణా యూనివర్సిటీ' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం. సోమేశ్వరరావు తెలిపారు. చలో యూనివర్సిటీకి సంబంధించిన పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమం గురువారం గవర్నర్‌పేటలో ఎస్ఎఫ్ఐ కార్యాలయంలో జరిగింది. కృష్ణా యూనివర్సిటీని ప్రభుత్వం గాలికి వదిలివేసిందని, నిర్వహణ బాధ్యత నుంచి ప్రభుత్వం తప్పుకోవడానికి రకరకాల ప్రయత్నాలు చేస్తోందన్నారు. యూనివర్సిటీకి తక్షణమే 100 కోట్ల రూపాయలు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు టి. ప్రవీణ్ నాయకులు ఎం. అనీల్, ఏసుబాబు తదితరులు పాల్గొన్నారు.

నిర్వాసిత గ్రామాల్లో బలగాలను ఉపసంహరించుకోవాలి

విజయవాడ సెంట్రల్: వంశధార ప్రాజెక్టు నిర్వాసితులపై పోలీసులు జరిపిన లాఠీచార్జిని అఖిల భారత కిసాన్ సభ ఉపాధ్యక్షుడు రావుల వెంకయ్య, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పి. రామచంద్రయ్య, కెవివి ప్రసాద్‌లు గురువారం ఒక ప్రకటనలో ఖండించారు. ఈ చర్యల వల్ల ఆ ప్రాంతంలో తీవ్ర భయాందోళనలు నెలకొన్నా యన్నారు. నిర్వాసితులకు చెల్లించాల్సిన నష్టపరిహారం చెల్లించకుండా గ్రామాలను ఖాళీ చేయించడాన్ని వారు ఖండించారు. నిర్వాసిత గ్రామాల్లో బలగాలను ఉపసంహరించుకోవాలని, చర్చల ద్వారా సమస్య పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

అంతా పారదర్శకం..

● సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలు 72 గంటల్లోగా అప్‌లోడ్ చేయాలి ● సత్వరమే మేలు జరిగేలా ప్రణాళిక

(ఆంధ్రజ్యోతి, విజయవాడ)

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ, కాపు వర్గాల పేదలకు రుణాలు మంజూరు చేయడంలో ప్రభుత్వం పక్కా విధానాలను అమలు చేస్తోంది. గంటల్లోనే యూనిట్ల మంజూరుకు ఆమోదం తెలియచేయడంతో పాటు, లబ్ధిదారునికి మంజూరైన యూనిట్‌ను గ్రౌండింగ్ చేసేంత వరకు ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటోంది. ఆన్‌లైన్ బెనిఫిషరీ మానిటరింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌ను అమలు చేస్తూ ఆన్‌లైన్ ద్వారానే లావాదేవీలు నిర్వహించడానికి సంబంధిత కార్పొరేషన్లకు ఉత్తర్వులు జారీ చేసింది.

తాజాగా సంక్షేమ పథకాల లబ్ధిదారుల వివరాలను 72 గంటల లోపే అప్‌లోడ్ చేయాలని ప్రభుత్వం ఆదేశించింది. స్క్రీనింగ్, సెలక్షన్ కమిటీ సమావేశం పూర్తయిన 72 గంటల తరువాత ఒబీఎంఎంఎస్ పోర్టల్ మూసివేయబడుతుందని జీవో 72 ద్వారా స్పష్టం చేసింది.

ఆర్థిక సహాయ పథకాలకు కామన్ యాక్షన్ ప్లాన్‌ను అమలు చేయడానికి సాంఘిక సంక్షేమశాఖ ఇటీవలే విధివిధానాలను జారీ చేసింది. లబ్ధిదారులకు సత్వరమే మేలు జరిగేలా, లబ్ధిదారుల వివరాలను ప్రభుత్వ పోర్టల్‌కు అనుసంధానం చేయడంలో వివిధ సంస్థలు పాటించాల్సిన విధి విధానాలపై ఇప్పటికే శిక్షణ ఇచ్చారు.

యూనిట్లకు జియో ట్యాగింగ్

బ్యాంకులు ఆమోదం తెలిపి లబ్ధిదారునికి రుణం మంజూరు చేస్తాయి. రుణం పొందిన లబ్ధిదారుడు సంబంబంధిత యూనిట్‌కు జియో ట్యాగింగ్ చేయాల్సి ఉంటుంది. జియోట్యాగింగ్ ప్రకారం, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి, ఎంపీడీవో, బ్యాంకు అధికారుల బృందం యూనిట్‌ను పరిశీలించి సర్టిఫై చేయాల్సి ఉంటుంది.

యూనిట్‌కు సంబంధించి ఫొటోలు

లబ్ధిదారునికి మంజూరైన యూనిట్‌కు సబ్సిడీ మంజూరు చేసిన తరువాత బ్యాంక్ మేనేజర్ యూనిట్‌ను గ్రౌండ్ చేయిస్తారు. ఇదే సమయంలో సంబంధిత కార్పొరేషన్(ఎస్సీ, బీసీ వంటివి) అధికారి, ఎంపీడీవో, మునిసిపల్ కమిషనర్ తదితరులకు తెలియచేయాల్సి ఉంటుంది. ఆ తరువాత అధికారులు పరిశీలించిన తరువాత యూనిట్ గ్రౌండింగ్ చేసిన ఫొటోలు, వినియోగ పత్రం అన్నిటిని కలిపి బ్యాంక్ మేనేజర్ ఆన్‌లైన్ బెనిఫిషరీ మానిటరింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్(ఒబీఎంఎంఎస్)కు లాగిన్ అయి అప్‌లోడు చేయాల్సి ఉంటుంది. ఈ విధంగా చేయకపోతే యూనిట్ గ్రౌండ్ కాలేదని ఒబీఎంఎంఎస్‌లో తెలుస్తుంది.

యూనిట్ల గ్రౌండింగ్..

రుణం తీసుకున్న లబ్ధిదారుల ఖాతాలకు ఆన్‌లైన్ ద్వారా సంబందిత కార్పొరేషన్ సబ్సిడీ విడుదల చేస్తుంది. కార్పొరేషన్ విడుదల చేసిన సబ్సిడీ, 40 శాతం బ్యాంక్ రుణంతో బ్యాకెన్డ్ సబ్సిడీ విధానంలో యూనిట్‌ను గ్రౌండ్ చేయాల్సి ఉంటుంది. యూనిట్‌ను స్థాపించిన తేదీ నుంచి లబ్ధిదారునికి రెండేళ్ల వరకు సబ్సిడీని టర్మ్ డిపాజిట్ చేస్తారు. రెండేళ్ల తరువాత యూనిట్‌ను బ్యాంక్ మేనేజర్ పరిశీలిస్తారు. యూనిట్ యధాతదంగా కొనసాగుతున్నట్లు బ్యాంక్ మేనేజర్ సంతృప్తి చెందితే లబ్ధిదారుడికి కార్పొరేషన్ మంజూరు చేసిన సబ్సిడీని లబ్ధిదారుడి రుణ ఖాతాలోకి జమ చేస్తారు.

బ్యాంకు రుణం చెల్లించే విధానం..

యూనిట్ కాస్ట్ రూ.50 వేలు లోపు మాత్రమే అయితే 35 వాయిదాలలో చెల్లించాల్సి ఉంటుంది. రూ. 50 వేలకు పైగా ఉంటే 60 వాయిదాలలో చెల్లించాలి. అయినా సబ్సిడీ మొత్తం లబ్ధిదారుని పేరున టర్మ్‌డిపాజిట్ కిందే ఉంటుంది. రెండేళ్ల తరువాత యూనిట్ సక్రమంగా ఉన్నట్లు బ్యాంక్ మేనేజర్ సంతృప్తి చెందాల్సి ఉంటుంది. టర్మ్ డిపాజిట్‌పై వడ్డీని బ్యాంక్ వారు చెల్లించనవసరం లేదు. అలాగే బ్యాంకులు లబ్ధిదారుడి నుంచి రుణం మొత్తాన్ని వసూలు చేసే సందర్భంలో కూడా వడ్డీ చెల్లించక్కర్లేదు.

సబ్సిడీ ఇలా..

ఎస్సీ, ఎస్టీలకు ఆమోదం పొందిన ఒక్కో యూనిట్‌కు లక్షకు మించకుండా, 60 శాతం మేర సబ్సిడీ విడుదల చేస్తారు. బీసీ, మైనార్టీ, కాపులకు 50 శాతం సబ్సిడీ విడుదల చేస్తారు. నేరుగా ఆన్‌లైన్‌లో లబ్ధిదారుని ఖాతాకు సబ్సిడీ మొత్తాన్ని జమ చేస్తారు.

రెండు ఖాతాలు తెరవాలి..

బ్యాంకు మేనేజర్ రుణం ఇవ్వడానికి అంగీకరిస్తే లబ్ధిదారుడు లోన్ అకౌంట్, నాన్ ఆపరేటివ్ సేవింగ్స్ అకౌంట్లను తెరవాల్సి ఉంటుంది. ఈ వివరాలను బ్యాంక్ మేనేజర్, ఎంపీడీవో లేదా మునిసిపల్ కమిషనర్‌లు ఎవరికి అనుసంధానం చేయాలో వారికి లాగిన్ అవ్వాల్సి ఉంటుంది. ఆ తరువాత లబ్ధిదారుని వివరాలను సంబంధిత సంక్షేమ కార్పొరేషన్‌కు హార్డ్ కాపీలతో సహా పంపిస్తారు. దీంతో కలెక్టర్ లేదా కమిటీకి అధ్యక్షత వహించిన ఉన్నతాధికారి ఆమోదం తీసుకుని రుణం మంజూరుకు చర్యలు తీసుకుంటారు.

నెలకు కనీసం రూ.10 వేల ఆదాయం

ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.10 వేలు ఆదాయం వచ్చేలా రుణాలు మంజూరు చేసి, యూనిట్లను నెలకొల్పేందుకు సహకరిస్తారు. ఇందులో లావాదేవీలన్నీ ఆన్‌లైన్ ద్వారా నిర్వహిస్తుండడంతో దళారుల ప్రమేయం ఉండదని అధికారులు చెబుతున్నారు. రుణానికి దరఖాస్తు చేసుకున్నప్పటి నుంచి యూనిట్ గ్రౌండింగ్ వరకు లబ్ధిదారుని పాత్ర చాలా ముఖ్యమైనది.

ఎవరు అర్హులు?

21 నుంచి 50 ఏళ్ల మధ్య ఉన్న వ్యక్తులకు మాత్రమే నిబంధనలు అనుసరించి రుణాలు మంజూరు చేస్తారు. తెల్లరేషన్ కార్డు, చదవడం, రాయడం తెలిసి ఉండాలి. రేషన్‌కార్డు, ఆధార్ కార్డు, కుల ధృవీకరణ, శాశ్వత నివాసం ప్రధానం. మీ సేవా కేంద్రంలో ఒబీఎంఎంఎస్ ఏపీఒబీఎంఎంఎస్.సీజీ జీ.జీవోవీ.ఇన్ వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మండల కమిటీలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షుడు, ఒక జడ్పీటీసీ సభ్యుడు, ఇద్దరు ఎంపీటీసీ సభ్యులు, ముగ్గురు సర్పంచ్‌లు, ముగ్గురు సామాజిక సేవకులు ఉంటారు. దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న ఎస్టీ, ఎస్సీ, బీసీ, మైనార్టీ, కాపులకు చెందిన వారిలో ఐదేళ్లుగా ఎటువంటి రుణం పొందనట్లయితే ఏపీ ఒబీఎంఎంఎస్ ద్వారా వారి పేర్లను నమోదు చేసుకోవచ్చు.

మేము సైతం..

● అంగన్‌వాడీ భవనాలకు రూ.60 లక్షలు
● స్వయం సహాయక సంఘాల వితరణ



సంఘ సభ్యులను అభినందిస్తున్న కలెక్టర్ లక్ష్మీకాంతం

పటమట: మేము సైతం అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు అడుగులు కలిపాం.. అంటూ స్వయం సహాయక సంఘం సభ్యులు ముందుకు వచ్చారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో ఉన్న 6 లక్షల మంది స్వయం సహాయక సంఘ సభ్యులలో ఒక్కొక్క సభ్యుడు రూ.10 చొప్పున రూ.60 లక్షల విరాళాన్ని అంగన్ వాడీ కేంద్ర భవన నిర్మాణాలకు అందించడానికి స్వచ్ఛందంగా ముందుకు కదిలారు. కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో బుధవారం డీఆర్‌డీఏ ప్రాజెక్టు డైరెక్టర్ డి.చంద్రశేఖర్ రాజు ఆధ్వర్యంలో అంగీకార పత్రాన్ని అందచేయడంతో కలెక్టర్ వారిని ప్రత్యేకంగా ప్రశంసించారు. ఇటీవల గొల్లపూడిలో జరిగిన జిల్లా సమాఖ్య సమావేశంలో స్వయం సహాయక సంఘ సభ్యులు ఒక్కొక్కరు రూ.10 చొప్పున విరాళం అందించి అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణానికి సహకారం అందిస్తామని తీర్మానం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్వయం సహాయక సంఘాలు అందించనున్న రూ.60 లక్షల విరాళాన్ని అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలకు ఖర్చు చేస్తామన్నారు. దాతల సహకారంతో స్వీకారం కార్యక్రమం ద్వారా వసతి గృహాల్లో మౌళిక వసతులు కల్పించామన్నారు. రూ.60 లక్షల విరాళాన్ని అందిస్తున్న స్వయం సహాయక సభ్యులను ప్రతి ఒక్కరినీ అభినందిస్తున్నట్లు కలెక్టర్ లక్ష్మీకాంతం పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆర్డీవో ఎస్.హరీష్, ఐసీడీఎస్‌పీడీ కె.కృష్ణకుమారి, గనుల శాఖ ఏడీ సుబ్రమణేశ్వరరావు పాల్గొన్నారు.

గుట్కా వ్యాపారి కిషోర్ జిల్లా బహిష్కరణ



కిషోర్‌ను జిల్లా నుంచి బహిష్కరిస్తున్నట్లు ప్రకటిస్తున్న జేసీ చంద్రుడు



గుట్కా హోల్‌సేల్ వ్యాపారి జెల్లి కిషోర్

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

నిషేధిత గుట్కా వ్యాపారం చేస్తున్న జెల్లి కిషోర్‌ను జిల్లా నుంచి బహిష్కరిస్తూ జాయింట్ కలెక్టర్ గంధం చంద్రుడు గురువారం ఆదేశాలు జారీ చేశారు. స్థానిక కలెక్టరేట్‌లో గురువారం నిర్వహించిన జిల్లా ఆహార సలహా కమిటీ సమావేశంలో ఈ మేరకు జేసీ ప్రకటన చేశారు. మచిలీపట్నంకు చెందిన వ్యాపారి జెల్లి కిషోర్‌పై విజిలెన్సు అధికారులు పలుమార్లు చేసిన దాడుల్లో లక్షలాది రూపాయల విలువ గల నిషేధిత గుట్కా, ఖైనీ, పాన్‌పరాగ్ తదితర ప్యాకెట్లు పట్టుబడ్డాయి. వాటిని స్వాధీనం చేసుకున్న అధికారులు కిషోర్‌పై కేసులు నమోదు చేస్తూ వచ్చారు. అయినప్పటికీ మార్పు రాకపోవడంతో కలెక్టర్ లక్ష్మీకాంతం ఆదేశాలు మేరకు నిషేధ ఆజ్ఞలు అమలు చేశారు. ఆరు నెలల పాటు జిల్లా బహిష్కరణ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. గుట్కా అమ్మకాలు నిర్వహించే వారికి కిషోర్‌కు విధించిన శిక్ష గుణపాఠం కావాలని జేసీ చంద్రుడు ఈ సందర్భంగా పేర్కొన్నారు. సమావేశంలో జడ్పీ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, జేసీ-2 మార్కండేయులు పాల్గొన్నారు.

పుష్కలంగా.. రుణాలు

● డ్వాక్రా మహిళలకు జోరుగా పంపిణీ
● రెండేళ్లుగా లక్ష్యానికి మించి మంజూరు
● రాష్ట్రంలో జిల్లాకు మొదటి స్థానం

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)

డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం తోడ్పాటునందిస్తోంది. బ్యాంకు లింకేజి రుణాలు ఇందుకు నిదర్శనంగా ఉన్నాయి. చాలా బ్యాంకులు డ్వాక్రా మహిళలకు నిలయాలుగా మారిపోయాయి. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకునే వారు, చెల్లింపులు చేసే వారితో నిత్యం సందడిగా కనిపిస్తున్నాయి. బ్యాంకు లావాదేవీలు నిర్వహించే మహిళల సంఖ్య గణనీయంగా పెరిగింది. ముఖ్యంగా సామాన్య మహిళలు ఆర్థిక నిర్వాహణ చేస్తుండటం గమనార్హం. మహిళల్లో వచ్చిన ఈ చైతన్యానికి తగట్టుగానే ప్రభుత్వం వ్యవహరిస్తోంది. డ్వాక్రా మహిళలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తోడ్పాటునందిస్తోంది. జిల్లాలో 58 వేల స్వయం సహాయక సంఘాలుండగా, సంఘాలలో ఆరు లక్షలకు పైగా సభ్యులుగా ఉన్నారు. వీటిలో సక్రమంగా పనిచేస్తున్న గ్రూపులకు లింకేజీ రుణ పంపిణీ పుష్కలంగా జరుగుతోంది.

లక్ష్యానికి మించి పంపిణీ...

బ్యాంకు రుణాలు జిల్లాలో లక్ష్యానికి మించి జరుగుతున్నాయి. రెండేళ్ల నుంచి జిల్లా ముందంజలో ఉంది. 2015-16లో జిల్లా స్వయం సహాయక సంఘాలకు లింకేజీ రుణ లక్ష్యం రూ.705 కోట్లు కాగా రూ.1206 కోట్లు పంపిణీ జరిగింది. 2016-17లో రూ.1036 కోట్లకు గాను రూ.1339 కోట్లు పంపిణీ చేశారు. ఈ ఏడాది లక్ష్యం రూ.950 కోట్లు కాగా ఇప్పటికి రూ.210 కోట్ల వరకు పంపిణీ జరిగింది. రుణాల పంపిణీలో జిల్లా రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచినట్లు కలెక్టర్ లక్ష్మీకాంతం ఇటీవల ప్రకటించారు. లింకేజి రుణ పంపిణీలో ముందంజలో ఉన్న జిల్లా స్త్రీ నిధి రుణ పంపిణీలో మాత్రం మూడో స్థానంలో నిలిచింది. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.75 కోట్ల స్త్రీ నిధి రుణ పంపిణీ లక్ష్యం కాగా రూ.35 కోట్ల పంపిణీతో మూడో స్థానం దక్కింది. 89 వేల మందికి స్త్రీ నిధి రుణ పంపిణీ చేశారు. గ్రూపులోని పది మంది సభ్యులు సమ్మతిస్తేనే స్త్రీ నిధి రుణ పంపిణీకి ఆస్కారం ఉంటుంది. దీంతో ఆ రుణ పంపిణీ వెనుకంజలో కనిపిస్తోంది. అదే లింకేజి రుణాలైతే ఆయా గ్రూపుల పనితీరును బట్టి రుణాల మంజూరు చేస్తారు. గ్రూపుల సీనియారిటీ, పొదుపు, రికార్డుల నిర్వాహణ, రుణ చెల్లింపుల తీరును పరిగణలోకి తీసుకుని లింకేజీ రుణాలు మంజూరు ఉంటుంది. ఈ రుణాలు అధిక సంఖ్యలో జరుగుతున్నాయంటే జిల్లాలో స్వయం సహాయక సంఘాల పనితీరు మెరుగ్గానే ఉన్నట్లు లెక్క.

ఫలితం అంతంతమాత్రమే..

డ్వాక్రా మహిళలకు పెద్ద ఎత్తున బ్యాంకుల నుంచి రుణాలు పంపిణీ చేస్తున్నప్పటికీ లక్ష్య సాధనలో ఫలితాలు కానరావడం లేదు. ఏడాదికి దాదాపు రూ.1500 కోట్ల రుణాలు పంపిణీ జరుగుతోంది. అందుకు తగ్గ వస్తు ఉత్పత్తి జరగడం లేదు. ఈ రుణాలతో మహిళలు చిన్నతరహా పరిశ్రమలు నెలకొల్పి వస్తు ఉత్పత్తికి దోహదపడితే అభివృద్ధికి ఆస్కారం ఉంటుందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. అలా కాకుండా లింకేజీ రుణాలతో కుటుంబ అవసరాలు తీర్చుకోవడం, పాడి పంటలకు పరిమితం కావడంతో ఆయా కుటుంబాలు ఆర్థిక పురోగతి సాధించలేక పోతున్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. మహిళలకు ఇచ్చే లింకేజీ రుణాలకు బ్యాంకు వడ్డీ ప్రభుత్వమే చెల్లిస్తోంది. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని చిన్న తరహాలో మంచి మంచి యూనిట్లు స్థాపించుకుంటే వస్తు ఉత్పత్తి జరుగుతుంది.

జిల్లాలో అనేక గ్రూపులు ఇప్పటికి పదిసార్లు లింకేజి రుణాలు పొందిన గ్రూపులున్నాయి. కానీ వస్తు ఉత్పత్తిపై దృష్టి సారించిన గ్రూపులు నామమాత్రం కావడం గమనార్హం. బ్యాంకుల నుంచి రుణాలు తీసుకోవడంతో పాటు చెల్లింపులు సక్రమంగానే జరుగుతున్నాయి. జిల్లాలో రికవరి 97 శాతంగా ఉండడం ఇందుకు నిదర్శనం.

ఈ ఏడాదీ లక్ష్యాన్ని అధిగమిస్తాం

ఈ ఏడాది కూడా లింకేజీ రుణాల లక్ష్యాన్ని అధిగమిస్తాం. ఈ ఏడాది రుణ లక్ష్యం రూ.950 కోట్లు కాగా ఇప్పటికి రూ.210 కోట్ల పంపిణీ జరిగింది. జిల్లాకు రాష్ట్రంలో మొదటి స్థానం దక్కింది. పింఛన్ల పంపిణీలోను జిల్లా ముందంజలోనే ఉంది. జిల్లాలో 3.56 లక్షల మందికి సామాజిక పింఛన్లు పంపిణీ జరుగుతుండగా 99 శాతం మేర పూర్తి చేసి రాష్ట్రంలోనే అగ్ర స్థానంలో నిలిచాం. పింఛన్ల పంపిణీలో అక్కడక్కడా ఎదురవుతున్న సమస్యలను అధిగమిస్తాం. అదే విధంగా స్వయం సహాయక సంఘాలు వస్తు ఉత్పత్తి సాధించేలా అవగాహన కల్పిస్తాం.

- చంద్రశేఖరరాజు, పీడీ, డీఆర్‌డీఏ



బాహ్య ప్రపంచంలో క్లిక్.. క్లిక్..

పెళ్లి.. ప్రతి మనిషి జీవితంలో ఓ మధుర ఘట్టం. ఆ సమయంలో జరిగే ప్రతి సంఘటన చిరకాలం గుర్తుంచుకునేలా చేసేది, నాటి తీపి జ్ఞాపకాలను ఎల్లవేళలా పదిలంగా ఉంచేవి ఫొటోలు, వీడియోలే. శుభకార్యాల్లో అంతటి ప్రాముఖ్యత కలిగిన ఈ రంగం విభిన్నత వైపు అడుగులు వేస్తోంది. సోషల్ మీడియా పుణ్యమా అని ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లు పెరగడంతో ఈ రంగంలో కూడా క్వాలిటీ, క్లారిటీ, విభిన్నతకు ఆస్కారమేర్పడింది. గత కొన్నేళ్లుగా శుభకార్యాల్లో ఔట్‌డోర్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీకి పెరుగుతున్న ప్రాధాన్యత దృష్ట్యా 'ఆంధ్రజ్యోతి' అందిస్తున్న ప్రత్యేక కథనం.



ఫంక్షనేదైనా ఫొటో తప్పనిసరి. సోషల్ మీడియా పుణ్యమాని ఫొటోలకు పెరిగిన క్రేజ్ అంతా ఇంతా కాదు. దీంతో ప్రొఫెషనల్ ఫొటోగ్రాఫర్లకు అంతేస్థాయిలో డిమాండ్ ఏర్పడింది. ఈ మధ్యకాలంలో ఔట్‌డోర్ ఫొటోగ్రఫీకి మరింత క్రేజ్ పెరిగింది. పెళ్లి, పుట్టినరోజు.. శుభకార్యమేదైనా అందుకు తగ్గట్టుగా విభిన్నమైన ఫొటోలతో ఆకట్టుకునేందుకు అధిక శాతం మంది ప్రాధాన్యమిస్తున్నారు. స్థాయి, క్వాలిటీని బట్టి ఔట్‌డోర్ ఫొటో షూటింగ్‌కు ఖర్చు ఉంటుంది.

కేండిడ్ ఫొటోగ్రఫీ

ఇది ప్రస్తుతం ఫొటోగ్రఫీలో అధికంగా వినిపిస్తున్న పేరు. ముఖ్యంగా పెళ్లిళ్ల సమయంలో అధిక శాతం మంది ఆసక్తి చూపిస్తున్నది కూడా దీని మీదే. రొటీన్‌కు భిన్నంగా ఉండడంతోపాటు ఎక్స్‌క్లూజివ్‌గా ఉంటాయి. నేచురల్‌గా ఉన్న అందాలనే ఫొటోల్లో చూపించడం దీని ప్రత్యేకత. ముఖ్యంగా ఔట్‌డోర్‌లో ఈ ఫొటోగ్రఫీకి అధిక ప్రాధాన్యమిస్తున్నారు. సినిమాలు, సోషల్ మీడియా ప్రభావం ఎక్కువవుతున్న కొద్దీ ఈ ట్రెండ్ మనవైపు కూడా వచ్చింది. సినిమా, సీరియల్ స్టైల్‌లో ఫొటోలు ఉండాలన్న ఏకైక కోరిక చాలా మందిలో పెరగడంతో దీనికి డిమాండ్ పెరుగుతోంది.



రెండు రకాలు

కేండిడ్ ఫొటోగ్రఫీలో వెడ్డింగ్‌కు సంబంధించి రెండు రకాలున్నాయి. అందులో మొదటిది ప్రీ వెడ్డింగ్, రెండోది పోస్ట్ వెడ్డింగ్‌గా చెప్పాలి. పెళ్లికి వెళ్లే ముందు వధూవరులిద్దరినీ బయటకు తీసుకెళ్లి విభిన్నమైన స్టైల్స్‌లో ఫొటోలు తీస్తారు. ఇందుకోసం అందమైన లొకేషన్‌లను ఎంచుకుంటారు. ఈ సమయంలో తీసిన ఫొటోలన్నీ పెళ్లి రోజు డిస్‌ప్లే చేస్తారు. పెళ్లి తరువాత తీసే ఫొటోలను పోస్ట్ వెడ్డింగ్ ఫొటోగ్రఫీ అంటారు. పెళ్లి తరువాత వధూవరులిద్దరిలోనూ షైఫీలింగ్స్ పోయి నేచురాలిటీకి ఎక్కువ అవకాశముంటుంది. కేండిడ్ ఫొటోగ్రఫీలో ఫొటోలకే పరిమితం కాకుండా వీడియోగ్రఫీ కూడా ఉంటుంది. వధూవరుల డిఫరెంట్ స్టిల్స్‌లో ఫొటోలు, స్టెప్పులతో కూడిన డ్యాన్స్‌లతో వీడియోగ్రఫీ ఉంటుంది.



అనుకూల ప్రదేశాలు..

కేండిడ్ ఫొటో/వీడియోగ్రఫీకి జిల్లాలో అనుకూలమైన ప్రాంతాలు ఉన్నాయి. ముఖ్యంగా దీనికి కావాల్సినదల్లా ఆహ్లాదకరమైన, డిఫరెంట్ వాతావరణం. తొట్లకొండ, బీచ్‌రోడ్, రెడ్ హిల్స్, భోగాపురంలోని సన్‌రైజ్ విలేజ్, కైలాసగిరి, ఏపీ టూరిజం గెస్ట్‌హౌస్, రామాద్రి, అరకు వంటి ప్రాంతాలు దీనికి అనుకూలంగా ఉన్నాయి.

టైమింగ్స్‌ను బట్టి స్టిల్స్

కేండిడ్ ఫొటోగ్రఫీలో సమయాన్ని బట్టి కూడా డిఫరెంట్ స్టిల్స్‌కు అవకాశముంటుంది. నేచురల్ వాతావరణంలో ఫొటోలను తీసేటప్పుడు కొన్ని రకాల ఇబ్బందులుంటాయి. కాబట్టి ఎప్పుడైనా ఫొటోలు తీసేందుకు అవకాశముండదు. కొన్ని సమయాల్లో మాత్రమే ఆకర్షించే ఫొటోలను తీసేందుకు అవకాశముంటుందని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా ఎర్లీ మార్నింగ్, ఈవినింగ్, అదే సమయంలో నైట్ ఫొటోగ్రఫీ కూడా కొంతమంది చేస్తున్నారు. ఈ ఫొటోగ్రఫీ కోసం ఎక్కువగా ఉదయం 6-10, మధ్యాహ్నం 4-6 మధ్య సమయాన్నే ఎంచుకుంటున్నారు.

కపుల్స్ మానియా


ఔట్‌డోర్ కేండిడ్ ఫొటోగ్రఫీ ఇప్పుడో మానియాగా మారింది. ఇది వెడ్డింగ్‌కు మాత్రమే పరిమితం కాకుండా లవర్స్, ఇతర శుభకార్యాలకు కూడా విస్తరించింది. ఇందులోనే కిడ్స్, పెళ్లి సంబంధాల ప్రొఫైల్ పిక్స్ కోసం, హాఫ్ శారీ ఫంక్షన్స్, పుట్టినరోజు.. ఇలా పలు ఈ వెంట్‌ల్లోకి విస్తరించింది. ఇటువంటి వాటికి ఖర్చు కూడా భారీగానే ఉంటుంది. ఒకసారి బయటకు వెళ్లిన తరువాత వందల స్టిల్స్‌కు అవకాశం ఉంటుంది.



- ఔట్‌డోర్ ఫొటో షూట్‌లకు పెరిగిన ప్రాధాన్యం
- కేండిడ్ ఫొటోగ్రఫీతో ఫొటోలకు సరికొత్త అందాలు
- ఆసక్తి చూపిస్తున్న నేటితరం యువత..
- ప్రీ, పోస్ట్ వెడ్డింగ్ ఫొటోలతో డిఫరెంట్ కల్చర్
- ఫొటోల్లో అందం, ఆకర్షణే ప్రధానం
- రోజురోజుకూ పెరుగుతున్న డిమాండ్

క్వాలిటీని పెంచేందుకు..

కేండిడ్ ఫొటోగ్రఫీలో ఫొటోల క్వాలిటీ కోసం కొన్ని రకాల పరికరాలను కూడా వినియోగిస్తుంటారు. వాటిలో ప్రధానంగా స్కిమ్మర్. ఇది హార్స్‌గా వచ్చే సూర్య కిరణాలను స్మూత్‌గా చేసి ఫొటో క్వాలిటీని పెంచేలా చేస్తుంది. సూర్యరశ్మి ఒకవైపు అధికంగా ఉండి మరోవైపు డల్‌గా ఉంటే దానిని మేనేజ్ చేసేందుకు రిఫ్లెక్టర్‌ను వినియోగిస్తారు. ఇది ఒకవైపుకే పరిమితమైన లైటింగ్‌ను రెండో వైపునకు కూడా అదేస్థాయిలో వెళ్లేలా చేస్తుంది. అదే విధంగా కోలరైజ్డ్ ఫిల్టర్స్, సర్క్యులర్ వంటివి కూడా వినియోగిస్తారు. కేండిడ్‌లో రాత్రి సమయంలో ఫొటోలు తీస్తుంటారు. ఇందుకోసం వైర్ లెస్ హెచ్ఎస్ఎస్ స్పీడ్‌లైట్స్‌ను, డీసీ ల్యాంప్‌లను వినియోగిస్తున్నారు.








వెడ్డింగ్ ఇన్విటేషన్స్‌కూ ప్రత్యేకం

వెడ్డింగ్ ఇన్విటేషన్స్‌కు కూడా ప్రత్యేకంగా వీడియోను ప్రస్తుతం షూట్ చేస్తున్నారు. దానినే సోషల్ మీడియా ద్వారా తమ బంధువులకు, ఇతరులకు తెలియజేస్తున్నారు. ప్రత్యేకంగా రూపొందించిన సాంగ్‌తో వధూవరులిద్దరి డిఫరెంట్ స్టిల్స్‌తో, పెళ్లికి సంబంధించి వివరాలు, ప్రత్యేకమైన సాంగ్‌తో వెడ్డింగ్ ఇన్విటేషన్‌ను వీడియో రూపంలో రూపొందించి బంధువులకు, ఇతరులకు పంపిస్తున్నారు. ఇది కూడా ప్రీ వెడ్డింగ్ ప్రక్రియలో భాగంగా జరుగుతోంది. ఈ మధ్యకాలంలో దీనికి అధిక శాతం మంది ప్రాధాన్యమిస్తున్నారు.

క్వాలిటీ ఫస్ట్

ఈ ఫొటోగ్రఫీ భారీ ఖర్చుతో కూడుకున్నది కాబట్టి అందుకు అనుగుణంగానే క్వాలిటీ ఉండేందుకు అధునాతన టెక్నాలజీని వినియోగిస్తున్నారు. ఇందుకోసం డ్రోన్ కెమెరాలను కూడా వినియోగిస్తుంటారు. క్వాలిటీ కలిగిన అధునాతన కెమెరాలను ఇందుకోసం వినియోగిస్తున్నారు.



మొక్కల విశేషాలను నమోదు చేసుకుంటున్న విద్యార్థులు

సేంద్రీయ సాగే లాభం

- అంతర్జాతీయ విపణిలో నాణ్యతపై అవగాహన
- ఆర్గానిక్ ఫార్మింగ్ పాలసీ తీసుకురావాలి
- రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోలో వక్తల ఉద్ఘాటన
- ఉద్యాన ఉత్పత్తులకు మూడో రోజూ తగ్గని ఆకర్షణ
- అపురూప ఫల, పుష్ప జాతుల వీక్షణకు తరలివచ్చిన విద్యార్థిలోకం

ఆంధ్రజ్యోతి, విజయవాడ ఫీచర్స్ : చేనుకు చేవ, రైతన్నకు గిట్టుబాటు, అందరికీ ఆరోగ్యం లక్ష్యాలు సాకారం కావాలంటే సేంద్రీయ వ్యవసాయ విధానమే శరణ్యమంటూ శాస్త్రవేత్తలు, వ్యవసాయ, ఉద్యానవన శాఖాధికారులు, ఆదర్శ రైతులు ఉద్బోధించారు. రాష్ట్రస్థాయి ప్రథమ సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోలో భాగంగా గురువారం ఉదయం నుంచి సాయంత్రం వరకూ సేంద్రీయ వ్యవసాయం, నర్సరీల పెంపకంపై నిర్వహించిన సదస్సుల్లో పలువురు వక్తలు మాట్లాడుతూ మొత్తం సాగు విస్తీర్ణంలో సేంద్రీయ వాటా పెరగాలంటే రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ప్రత్యేక ప్రోత్సాహకాలతో కూడిన పథకాన్ని ప్రవేశపెట్టాలని సూచించారు. రాష్ట్ర ఉద్యానవన శాఖ, సీఐఐ, ఇంటర్నేషనల్ కాంపిటెన్స్ సెంటర్ ఫర్ ఆర్గానిక్ అగ్రికల్చర్ (ఐసిసిఓఏ) సంయుక్త ఆధ్వర్యంలో నగరంలోని సిద్ధార్థ హోటల్ మేనేజ్‌మెంట్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి ప్రథమ సేంద్రీయ వ్యవసాయం, నర్సరీ ఎక్స్‌పో సందర్శకులను కట్టిపడేస్తోంది. కొనుగోలుదారుల్లో ప్రపంచ ప్రఖ్యాత సంస్థల ప్రతినిధులు పాల్గొనడం విశేషం. నర్సరీలపై నిర్వహించిన కార్యశాలలో ఔషధ మొక్కల పెంపకంలో నర్సరీల పాత్రపై ఆయుర్వేద వైద్యుడు డాక్టర్ ఆత్రేయ అవగాహన కల్పించారు. సేంద్రీయ సాగులో వాడాల్సిన పదార్థాలపై అగ్రిలైఫ్ ఎం.డి డాక్టర్ వెంకటేష్ దేవనార్, సేంద్రీయ సాగులో ఉత్తమ పనివిధానాలపై డాక్టర్ హెచ్.బాబ్లాడ్, ఆర్గానిక్ ఫుడ్ గొలుసుకట్టు చర్యలపై బెంగళూరుకు చెందిన హెచ్.ఆర్.జయరామ్ ప్రసంగించారు. వేదిక్ ఆర్గానిక్ సర్టిఫికెట్ ఏజెన్సీ అధినేత డాక్టర్ ఎం.ఉష ఆర్గానిక్ సర్టిఫికేషన్‌పై అవగాహన కల్పించారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలైన టెర్రా ఆర్గానిక్స్, బిగ్ బాస్కెట్, యూనియన్ స్పైసెస్, ప్రతినిధులు తాము కొనే ఉత్పత్తుల నాణ్యత ఎలా ఉండాలో రైతులకు విశదీకరించారు. సాగులో సమాఖ్య తత్వం, లాభాలపై అక్షయకల్ప వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ జి.ఎన్.ఎస్.రెడ్డి అవగాహన కల్పించారు. ఉద్యానవన శాఖ రాష్ట్ర కమిషనర్ చిరంజీవిచౌదరి, సీఐఐ ఏపీ హెడ్, డైరెక్టర్ ఎస్.జ్యోతికుమార్, ఐసిసిఓఏ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మనోజ్‌కుమార్‌మీనన్, ఎక్స్‌పో కన్వీనర్ సీఐఐ విజయవాడ రీజియన్ అధ్యక్షుడు జి.వెంకటేశ్వరరావు, ఎక్స్‌పో కో కన్వీనర్ ఎఫ్‌ట్రానిక్స్ అధినేత దాసరి రామకృష్ణ, మిషన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్‌మెంట్ ఆఫ్ హార్టీకల్చర్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు పావులూరి విజయలక్ష్మి, హార్టీకల్చర్ శాఖ డిప్యూటి డైరెక్టర్ పి.హనుమంతరావు, డిడీహెచ్‌లు ధర్మజ, రామమోహన్‌రావు, విజయవాడ ఏడీహెచ్ వి.సుజాత, ఏపీ మైక్రోఇరిగేషన్ రాష్ట్ర ప్రాజెక్ట్ ఆఫీసర్ సూర్యప్రకాశరావు తదితరులు ఎక్స్‌పోను పర్యవేక్షించారు.

● ప్రకృతికాంత పరవశం

ప్రకృతి కాంత పరవశించేలా రకరకాల జాతులకు చెందిన పుష్పాలు, ఫలాలు, ధాన్యాలు వర్ణ రంజితం కావించాయి. ఆకర్షణీయంగా ముస్తాబైన సేంద్రీయ ఉత్పత్తుల సోయగం చూపరులకు కనువిందు చేసింది. పూలు, ఫలాల పెంపకంపై సహజంగానే ఆసక్తి చూపే విజయవాడవాసులకు దేశంలోనే పేరెన్నికగన్న నర్సరీలే తమ చెంత ప్రదర్శన ఏర్పాటు చేయడంతో వారి ఆనందానికి అవధులు లేకుండా పోయింది.

ఇంటి ఆలంకరణకు వాడే ఎడీనియం, జెర్మేనియం, లక్కీ ప్లాంట్, డాలర్ ప్లాంట్ తదితరాలు ఎక్స్‌పోలో కొలువు దీరడంతో వాటిని పెంచే విధానాలను ఆసక్తిగా తెలుసుకుని కుండీలు తీసుకెళ్లారు. పలు పాఠశాలలు, కళాశాలల విద్యార్థులు పెద్దఎత్తున తరలివచ్చి వృక్ష శాస్త్ర విశ్వరూపాన్ని చూసి అచ్చెరువొందారు. విభిన్న రంగుల్లో పూసిన పూలను చిగురింపచేయడానికి అంటుకట్టించే విధానాలను నిపుణులు వారికి విశదీకరించారు. పర్యావరణాన్ని కాలుష్యం బారి నుంచి కాపాడే చిట్టి మొక్కల గట్టి మేలును తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎక్స్‌పోకు విచ్చేసిన రైతులు, శాస్త్రవేత్తలు, నిపుణులు ఆంధ్రజ్యోతితో తమ అనుభవాలు పంచుకున్నారు. వారేమన్నారంటే...



ఎక్స్‌పోను తిలకించేందుకు బారులు తీరిన వివిధ పాఠశాలల విద్యార్థులు

పాలేకర్, బయోడైనమిక్స్ పద్ధతుల్లో ప్రకృతి సాగు



ప్రకృతి విధానాలతోనే వ్యవసాయం చేస్తాను. సుభాష్ పాలేకర్ పద్ధతి, బయోడైనమిక్స్ పద్ధతి రెండూ కలిపి నాదైన ప్రత్యేకశైలి సర్య రక్షణ విధానాలు సృష్టించాను. సేంద్రీయ ఉత్పత్తులకు మెట్రోనగరాల్లో మంచి డిమాండ్ ఉంది. 40 రకాల పండ్లు, తొమ్మిది రకాల ధాన్యాలు పండిస్తా. మాది గుంటూరు జిల్లా తెనాలి. కర్నాటకలోని హోసూరు తాలూకాలో సెటిలయ్యాను. అక్కడే 35 ఎకరాల్లో సాగు చేపట్టాను.

డి.వి.శేఖర్, ఆర్గానిక్ రైతు, హోసూరు, కర్నాటక.

విశ్వవిపణిలో మన ఉత్పత్తులకు డిమాండ్



కర్నూలు జిల్లాలో 400 ఎకరాలకు ఆర్గానిక్ సర్టిఫికేషన్ చేయించి నాలుగేళ్లుగా రైతులకు మెరుగైన లాభాలు అందిస్తున్నా. తమిళనాడులోని కాంచీపురం, తిరువణ్ణామలై ప్రాంతాల్లో 1223 ఎకరాలను ఆర్గానిక్ పద్ధతిలోకి మార్చి సర్టిఫై చేయించాం. ప్రస్తుతం అంతర్జాతీయంగా మన దేశంలో తయారయ్యే ఆర్గానిక్ ఉత్పత్తులకు మంచి మార్కెట్ ఉంది. మా అమ్మ పద్మజతో కలసి నిర్వహిస్తున్నా.

ఎం.లిఖితభాను, వ్యవస్థాపకురాలు, టెర్రాగ్రీన్స్

సేంద్రీయ బాట పట్టిన తర్వాతే లాభాలు



నాకు 16 ఎకరాల పొలం ఉంది. సాధారణ పద్ధతులతో సాగు చేపడితే నష్టాలు వచ్చాయి. ఆరేళ్లుగా సేంద్రీయ సాగు విధానాలు పాటిస్తున్నాను. ధాన్యం కుప్పల మీద నా ఉత్పత్తులు కొనడానికి వస్తుంటారు. వరి, కంది, మినప, పెసర, అలసంద, వంటి ధాన్యాలు పండిస్తున్నా, నన్ను చూసి నాతో పాటు మరో 17 మంది సేంద్రీయ పద్ధతిలోకి మారారు. అందరం కలిసి ఎక్స్‌పోకు వచ్చాం.

బాచిన రామారావు, ఆర్గానిక్ ఫార్మర్, కె.అన్నసముద్రం, ప్రకాశం జిల్లా

నాలుగేళ్లలో రెట్టింపు ఉత్పాదకత సాధ్యమే



సేంద్రీయ ఉత్పత్తులు మన దేశంలో ప్రస్తుతం రూ.4వేల కోట్లు ఉన్నాయి. వచ్చే నాలుగేళ్లలో అవి ఖచ్చితంగా రూ.8వేల కోట్లకు చేరుతాయి. పదేళ్ల క్రితం కేవలం రూ.75 కోట్లు మాత్రమే ఉత్పత్తి ఉండేది. సేంద్రీయ వ్యవసాయదారులు మనదేశంలోనే ఎక్కువగా ఉన్నారు. ప్రపంచ వాటాలో మన ఉత్పత్తుల వాటా కేవలం ఒక శాతం మాత్రమే. ఇండియాలో కేవలం ఆరు లక్షల హెక్టార్లలోనే సేంద్రీయ సాగు చేపట్టారు. పరిశోధనలు జరగాల్సి ఉంది.

మనోజ్‌కుమార్ మీనన్, ఈడీ, ఐసీసీఓఏ

పూర్వీకుల బాటలోకి వెళ్లే ప్రయత్నమే



మన పూర్వీకుల వ్యవసాయ విధానానికి మళ్లీ వెళ్లే ప్రయత్నమే ఇదంతా. నేల ఆరోగ్యంపైనే నీరు, ఆహారాల నాణ్యత ఆధారపడి ఉంటుంది. మన దేశంలో సేంద్రీయ పద్ధతుల్లో పంటలు పండించిన వారికి సరైన రిటైల్ మార్కెటింగ్ వ్యవస్థ లేకపోవడం సమస్యగా తయారైంది.

డాక్టర్ ఎం.ఉమాదేవి, శాస్త్రవేత్త, ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాలయం

ఆన్‌లైన్లో అమ్ముకునే వెసులుబాటు



ఏపీలో సేంద్రీయ పద్ధతిలో సాగు చేసే మామిడి, బొప్పాయి, జామ, వేరుశెనగ, శెనగలు, అటవీ ఉత్పత్తులు, వరి, ఆముదం పంటలకు ప్రపంచ స్థాయిలో మంచి డిమాండ్ ఉంది. నాణ్యత పరమైన ధ్రువీకరణ ఉంటే రైతులే సంఘాలుగా ఏర్పడి ఆన్‌లైన్‌లో తమ ఉత్పత్తులను అమ్ముకునే వీలవుతుంది.

బి. పురుషోత్తమ్, ఆర్గానిక్ సర్టిఫికేషన్ నిపుణుడు

శిక్షణ, సాంకేతిక సహకారాలతో అద్భుతాలు



వచ్చే ఐదేళ్లలో రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే క్రమంలో ఎక్స్‌పో నిర్వహిస్తున్నాం. తొలి ప్రయత్నమే విజయవంతమైంది. మన రాష్ట్రంలో ప్రస్తుతం 7750 ఎకరాల్లో సేంద్రీయ సాగు అమల్లో ఉంది. రాష్ట్రంలో 106 నర్సరీలున్నాయి. ఉద్యాన శాఖ అధీనంలో 20 ఉండగా, ప్రైవేటు వ్యక్తుల అధీనంలో 86 ఉన్నాయి. ఎలాంటి సాంకేతిక తోడ్పాటు లేకుండా చేసిన ఉత్పత్తులకే అంతర్జాతీయంగా డిమాండ్ ఉంటే అన్ని రకాల మౌలిక సదుపాయాలతో సేంద్రీయ సాగు చేపడితే రాష్ట్ర వ్యవసాయ రంగ ముఖచిత్రమే మారిపోతుంది. శిక్షణ, సాంకేతిక హంగు తోడైతే మన రైతులు అద్భుతాలు చేస్తారు.

పి.హనుమంతరావు, డిప్యూటీ డైరెక్టర్, ఉద్యానవనశాఖ

అక్రమాలు అరికట్టాలి

● కల్తీని నిరోధించాలి ● అధికారులు అలసత్వాన్ని విడనాడాలి
● ఆహార సలహా కమిటీ సమావేశంలో జడ్పీ చైర్‌పర్సన్ అనురాధ

(ఆంధ్రజ్యోతి-మచిలీపట్నం)
నిత్యావసర వస్తువుల విషయంలో అక్రమాలు అరికట్టాలని, కల్తీని నిరోధించాలని జడ్పీ చైర్‌పర్సన్, జిల్లా ఆహార సలహా కమిటీ కో చైర్మన్ గద్దె అనురాధ అన్నారు. ఆహార సలహా కమిటీ సమావేశం గురువారం కలెక్టరేట్‌లోని సమావేశపు హాలులో జరిగింది. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ, ప్రజల ఆహార, ఆరోగ్య విషయాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. అలసత్వాన్ని విడనాడి చిత్తశుద్ధితో పనిచేయాలని సూచించారు. కేసులు నమోదు చేసి చేతులు దులుపుకోకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలన్నారు. తూనికలు, కొలతలు సక్రమంగా అమలు జరగడం లేదన్నారు. కల్తీని అరికట్టే విధంగా చర్యలు తీసుకోలేకపోవడం బాధాకరమన్నారు. షాపింగ్‌మాల్స్, బస్టాండ్‌లు, సినిమాథియేటర్లలో తినుబండరాలు, శీతల పానీయాలు ఇష్టం వచ్చిన రీతిలో అమ్మకాలు జరుగుతున్నా ఆయా చోట్ల ప్రభుత్వ నిబంధనలు ఏమాత్రం పనిచేయడం లేదన్నారు. వీటిపై అధికారులు ఎందుకు తగిన రీతిలో స్పందించడం లేదో అర్థం కావడం లేదని ఆమె అన్నారు. ఇకనైనా ఇలాంటి వాటిపై ఖరాకండిగా వ్యవహరించాలని హెచ్చరించారు. తనిఖీలు ముమ్మరం చేయాలన్నారు. అలాగే పండ్లు, కూరగాయల్లో కెమికల్స్, పెస్టిసైడ్స్ ఎక్కువగా వాడటం వల్ల ప్రజలు వ్యాధుల పాలవుతున్నారన్నారు. మధ్యాహ్నభోజన పథకం, హాస్టళ్లకు నాణ్యమైన బియ్యం పంపిణీ చేయాలన్నారు.

క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహించాలి
పెడన ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు

ఆహార సలహా కమిటీ సమావేశాలు క్రమంతప్పకుండా నిర్వహించాలని పెడన ఎమ్మెల్యే కాగిత వెంకట్రావు అన్నారు. సమావేశాలు ప్రతి రెండు నెలల కొకసారి నిర్వహించడం వల్ల అనేక సమస్యలు పరిష్కారమవుతాయన్నారు. ఆహార కల్తీలపై అధికారులు ఎక్కువశ్రద్ధపెట్టాలన్నారు.

సభ్యుల సూచనలు - సలహాలు...

కమిటీ సమావేశంలో వివిధ అంశాలపై పలువురు సభ్యులు అనేక సూచనలు, సలహాలు చేశారు. అవనిగడ్డ జడ్పీటీసీ సభ్యుడు కొల్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ, లంక మాన్యంలో కొత్తగా రేషన్‌షాపు ఏర్పాటు చేయాలని కోరారు. పట్టణానికి దూరంగా అక్కడ నివాసం ఉంటున్న వందలాది కుటుంబాలు ఇతర షాపులకు వెళ్ళి రేషన్ సరుకులు తీసుకోవాల్సి వస్తోందన్నారు. ప్రముఖ న్యాయవాది లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ, కల్తీ అమ్మకాలను అరికట్టాలన్నారు. నకిలీ చాక్లెట్లు, పాల అమ్మకాలు కల్తీమయం అవుతున్నాయన్నారు. పెట్రోలు బంకులలో సక్రమమైన కొలతలు అమలు జరగడం లేదన్నారు. మచిలీపట్నం మునిసిపాలిటీలో శానిటరీ ఇన్‌స్పెక్టర్‌ను తక్షణం నియమించాలని సూచించారు.

ముదినేపల్లి జడ్పీటీసీ సభ్యురాలు నాగమణి మాట్లాడుతూ, ఉల్లి ధరలు తగ్గింపునకు చర్యలు తీసుకోవాలని కోరారు. మధ్యాహ్న భోజనం పథకానికి నాసిరకం బియ్యం పంపిణీ చేస్తున్నారని, దానిని నివారించాలని కమిటీ సభ్యులు దాసరి కామేశ్వరరావు సూచించారు. టీడీపీ ప్రతినిధి సైకం భాస్కరరావు మాట్లాడుతూ, జిల్లాలో ఆహార తనిఖీ అధికారుల ఖాళీలు భర్తీ చేయాలని సూచించారు. ఎల్‌పిజి గ్యాస్ సిలెండర్లపై బీమా ఉంటుందన్న సమాచారం వినియోగదారులకు తెలిసే విధంగా ప్రచారం నిర్వహించాలన్నారు. సీపీఎం ప్రతినిధి మాగంటి హరిబాబు మాట్లాడుతూ, జిల్లాలో ఈపోస్ విధానం అమలులోకి వచ్చినప్పటి నుంచి మచిలీపట్నంకు చెందిన నూజివీడు బేబికి రేషన్ సరుకులు అందడం లేదన్నారు. వేలిముద్రలు పడని కారణంగా ఏడాదికిపైగా ఆమె రేషన్ పొందడం లేదన్నారు. అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదన్నారు. దీనిపై తక్షణం స్పందించిన జేసీ చంద్రుడు సెప్టెంబరు నుంచి బేబికి రేషన్ సరుకులు సరఫరా చేయాలని అధికారులను ఆదేశించారు. బీజేపీ ప్రతినిధి పంతం గజేంద్ర మాట్లాడుతూ, పీడీఎస్ బియ్యం నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. జేసీ-2 మార్కండేయులు, డీఎస్‌వో నాగేశ్వరరావు, ఆర్డీవోలు సిహెచ్.రంగయ్య, సాయిబాబు, చక్రపాణి పాల్గొన్నారు.

జీఎస్‌టీ ప్రయోజనాన్ని తెలియజెప్పాలి
జేసీ గంధం చంద్రుడు

జిఎస్‌టీ ప్రభావంతో తగ్గిన నిత్యావసర వస్తువుల ధరల గురించి ప్రజలకు తెలియజేయాలని, ఆ ప్రయోజనాన్ని సామాన్యులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్, జిల్లా ఆహార సలహా కమిటీ వైస్ చైర్మన్ గంధం చంద్రుడు అన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన చంద్రుడు మాట్లాడుతూ, ప్రజాపంపిణీ వ్యవస్థ, ఈ-పోస్ అమలు, ఆహార కల్తీ, నిత్యావసర సరుకుల ధరలు, నియంత్రణ చర్యలు, తదితర అంశాలపై చర్చించారు. జిఎస్‌టీ వల్ల అనేక నిత్యావసర వస్తువుల ధరలు 12 శాతం నుంచి 5 శాతానికి తగ్గాయన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులకు చెప్పకుండా అనేక చోట్ల వ్యాపారులు పాత రేట్లకే సరుకులు విక్రయిస్తున్నారన్నారు. ఫలితంగా జిఎస్‌టీ ప్రయోజనం ప్రజలకు దక్కడం లేదన్నారు. దీనిపై పెద్ద ఎత్తున ప్రచారం నిర్వహించి తగ్గిన ధరలు వినియోగదారులకు తెలిసే విధంగా చర్యలు చేపట్టాలన్నారు. రేషన్ పంపిణీలో అక్రమాలు అరికట్టేందుకు ఈ-పోస్ విధానం ప్రవేశపెట్టడం జరిగిందన్నారు. జిల్లాలో ప్రవేశపెట్టిన ఈ విధానం దేశానికే ఆదర్శంగా నిలిచిందన్నారు. ఈపోస్ విధానం వల్ల రేషన్‌షాపుల్లో అక్రమాలు అరికట్టామన్నారు. ఎంఎల్ఎస్ పాయింట్లలో ఎలక్ట్రానిక్ కాటాలు ప్రయోగాత్మకంగా జిల్లాలో ప్రవేశపెడుతున్నట్లు జేసీ తెలిపారు. జిల్లాలో అందరికీ గ్యాస్ కనెక్షన్లు పంపిణీ చేసి జిల్లాను పొగరహిత జిల్లాగా సీఎం ప్రకటించిన విషయం విదితమేనన్నారు. రైతుబజార్లను ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్నామన్నారు. గత ఖరీఫ్‌లో 10.68 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రైతుల నుంచి సేకరించి 45 వేల మంది రైతులకు గాను రూ.1500 కోట్లు పంపిణీ చేశామన్నారు.

ఆరుగొలనుపేట దళితవాడలో
బాలుడికి డెంగ్యూ?

నివారణ చర్యలు చేపట్టిన అధికార యంత్రాంగం



బాలుడి కుటుంబసభ్యులతో మాట్లాడుతున్న అధికారులు

చాట్రాయి: మండలంలో ఆరుగొలనుపేట తూర్పుదళిత వాడలో మోనూరు శ్రీనివాసరావు (15) అనే బాలుడికి డెంగ్యూ సోకడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమై నివారణ చర్యలు చేపట్టింది. దళితవాడలో పలువురికి సీజనల్ జ్వరాలు సోకడంతో ఆరోగ్యశాఖ సిబ్బంది ఇంటింటి సర్వే జరిపి దోమల నివారణ, పారిశుద్ధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు. గురువారం ఎమ్పీవో నాగేశ్వరరావు, పీహెచ్‌సీ వైద్య అధికారి నాగమల్లిక దళితవాడలో పర్యటించి నివారణ చర్యలను పర్యవేక్షించారు. ఎమ్పీవో, వైద్యాధికారి మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమతెరలు వాడాలని, కాచిచల్లార్చిన నీటిని తాగాలని, వేడి ఆహార పదార్థాలు మాత్రమే భుజించాలని సూచించారు. ఎవరికైనా జ్వర లక్షణాలు కనిపిస్తే వెంటనే పీహెచ్‌సీకి వచ్చి వైద్యం చేయించుకోవాలన్నారు. అవసరమైతే విజయవాడ ప్రభుత్వ సుపత్రికి పంపి ఉచిత వైద్యం అందించటం జరుగుతుందని అన్నారు. ప్రైవేట్ వైద్యులను ఆశ్రయించి నష్టపోవద్దని హితవుపలికారు. జన్మభూమి కమిటీ సభ్యుడు యిజ్జిగాని వెంకటేశ్వరరావు, హెల్త్ సూపర్‌వైజర్లు కృష్ణారావు, నాగేశ్వరరావు, రంగారావు, కార్యదర్శులు కుమారస్వామి, కరుణాకర్, ఎఎన్ఎమ్‌లు పాల్గొన్నారు.

గృహాల కూల్చివేత ఆపండి

● ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు హైకోర్టు ఆదేశం

(ఆంధ్రజ్యోతి, హైదరాబాద్)
పోరంకి-మచిలీపట్నం మధ్య జాతీయ రహదారి (ఎన్‌హెచ్-65) విస్తరణకు సేకరించిన భూముల నుంచి నిర్వాసితులను ఖాళీ చేయించవద్దని, వారి గృహాల కూల్చివేత నిలిపి వేయాలని హైకోర్టు ఎన్‌హెచ్ఏఐను ఆదేశించింది. భూసేకరణకు సంబంధించిన అన్ని రికార్డులను కోర్టు పరిశీలనకు ఇవ్వాలని స్పష్టం చేసింది. తదుపరి విచారణను సెప్టెంబర్ 4వ తేదీకి వాయిదా వేసింది. ఈమేరకు హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎ.రామలింగేశ్వర రావు గురువారం ఆదేశాలు జారీచేశారు.

పోరంకి-మచిలీపట్నం మధ్య జాతీయ రహదారి-65 విస్తరణ కోసం ఎన్‌హెచ్ఏఐ 2009లో నోటిఫికేషన్ జారీచేసింది. అయితే నిర్వాసితులకు ఇంతవరకు ఎటువంటి పరిహారం చెల్లించలేదు. రహదారి విస్తరణలో ఇళ్లు, భూములు కోల్పోతున్న బాధితులు కె.రమేష్ మరో 71 మంది హైకోర్టును ఆశ్రయించారు. పిటిషనర్ల తరపున న్యాయవాది బి. రచనారెడ్డి వాదించారు. ఎన్‌హెచ్ఏఐ యాక్టు-1956 ప్రకారం భూసేకరణ నోటిఫికేషన్ జారీచేసి ఇక్కడ భూములు సేకరించినట్లు కోర్టుకు తెలిపారు. భూసేకరణ నోటిఫికేషన్‌పై కేవియట్ దాఖలు చేసిన అధికారులు వరుస సెలవులను దృష్టిలో పెట్టుకుని నిర్వాసితుల ఇళ్లను కూల్చివేస్తూ రోడ్డు విస్తరణ పనులు చేపట్టినట్లు తెలిపారు.

నిర్వాసితులకు ఇంతవరకు ఎటువంటి పరిహారం చెల్లించలేదన్నారు. రోడ్డు విస్తరణలో భూములు కోల్పోతున్న వారికి 2013 భూసేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని కోరారు. ఈ వాదనలు విన్న హైకోర్టు ఎన్‌హెచ్-65 విస్తరణ కోసం సేకరించిన భూముల్లోని నిర్మాణాలు కూల్చివేతలు ఆపాలని ఆదేశించింది. భూసేకరణకు సంబంధించిన పూర్తి రికార్డులు కోర్టు పరిశీలనకు ఇవ్వాలని ఆదేశించిన కోర్టు తదుపరి విచారణను సెప్టెంబర్ 4కు వాయిదా వేశారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి

ఒకరి పరిస్థితి విషమం

ఉప్పులూరు (కంకిపాడు): ఉప్పులూరులో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇద్దరు మృతి చెందగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉంది. పోలీసుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన కుంచపు భీమయ్య, పీట్ల లక్ష్మణరావు, వీరాస్వామి మోటార్ సైకిల్‌పై కంకిపాడు వెళ్తున్నారు. ఉప్పులూరు సెంటర్‌లో ఆర్టీసీ బస్సును తప్పించే క్రమంలో ఎదురుగా కంకిపాడు వైపు నుంచి ఉప్పులూరు వస్తున్న లారీ వెనక భాగం ఢీ కొంది. ఈ ప్రమాదంలో కుంచపు భీమయ్య (55) అక్కడిక్కడే మృతి చెందాడు. లక్ష్మణరావు (45), వీరాస్వామి (25)కి తీవ్రగాయాలయ్యాయి. హుటాహుటిన 108లో వారిని విజయవాడ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. అయితే అప్పటికే లక్ష్మణరావు మృతి చెందినట్లు వైద్యులు ధ్రువీకరించారు. తూర్పు జోన్ ఏసీపీ విజయభాస్కర్, సీఐ కె.శ్రీధర్ కుమార్, ఎస్సై హనీష్ బాబు సంఘటనా స్థలానికి చేరుకొని స్థానికుల నుం చి వివరాలు సేకరించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కంకిపాడు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుంచపు భీమయ్య, పీట్ల లక్ష్మణరావు

జంబ్లింగ్ వర్డ్స్

1. BONB ▸......................
2. YABB ▸......................
3. TOAC ▸......................
4. CHIR ▸......................
5. ICNH ▸......................

జంతర్‌మంతర్

1. ర్ధయంని ▸......................
2. భఅయం ▸......................
3. దులుస్తు ▸......................
4. రోపక్షం ▸......................
5. యికిరా ▸......................

చెప్పగలరా?

విసుగులో ఉన్నా కానీ
ముసుగులో లేను
జేబులో ఉన్నా కానీ జాబులో లేను
గీతలో ఉన్నా కానీ గీటులో లేను
అయితే ఇంతకీ నేనెవర్నో చెప్పగలరా?

సూక్తి

సమస్త తప్పిదాలకూ కారణం మనసు. దాన్ని సరిగ్గా ఉంచుకుంటే ఎప్పటికీ తప్పులు చేయవు.

- గౌతమ బుద్ధుడు

'ఐక్యూ'లో ఐన్‌స్టీన్‌ను దాటేశాడు!



ఇప్పుడు ప్రపంచవ్యాప్తంగా రాహుల్ అనే కుర్రాడి ఐక్యూ (ఇంటెలిజెంట్ కోషంట్) గురించి గూగుల్‌ను ఎక్కువ శాతం అడుగుతున్నారట. బ్రిటన్‌లోని చానెల్ 4 టీవీలో 'చైల్డ్ జీనియస్' కార్యక్రమం ప్రారంభమైంది. తొలి రౌండ్‌లోనే గట్టోడు అనిపించుకున్న రాహుల్ ఓవర్‌నైట్ హీరో అయ్యాడు. ఈ బుడతడు భారత సంతతికి చెందినవాడు కావటం మరో విశేషం.

రాహుల్ కుటుంబం ఉత్తర లండన్‌లోని బార్నెట్ ప్రాంతంలో నివసిస్తోంది. రాహుల్ తండ్రి మనీష్ ఐటి కంపెనీలో మేనేజర్‌గా పని చేస్తున్నాడు. తల్లి కోమల్ ఫార్మసిస్ట్. రాహుల్ వయసు పన్నెండేళ్లు. బ్రిటన్‌లోని 4 చానల్‌లో ఓ వారం పాటు జరిగిన 'చైల్డ్ జీనియస్' కార్యక్రమంలో రాహుల్ పాల్గొంటున్నాడు. ఈ పోటీ కోసం సదరు కార్యక్రమ నిర్వాహకులు 8-12 ఏళ్లలోపు వయసున్న 20 మందిని ఎంపిక చేశారు. వారే పోటీలో పాల్గొంటారు. తొలి రౌండ్‌లోనే రాహుల్ కత్తిలాంటి కుర్రాడనిపించుకున్నాడు. స్పెల్లింగ్ టెస్ట్‌లో పూర్తి మార్కులు పొందాడు. జ్ఞాపకశక్తి పరీక్షలో 15 ప్రశ్నలకు గానూ 14 ప్రశ్నలకు సరైన సమాధానాలిచ్చాడు. అతని ఐక్యూ లెవల్‌ను 162గా నిర్ధారించారు. ఇది ఐన్‌స్టీన్, స్టీఫెన్ హాకింగ్ ఐక్యూ లెవల్ కంటే ఎక్కువ కావటంతో రాహుల్ మోస్ట్ పాపులరయ్యాడు. ఇక తదుపరి పరీక్షల తర్వాత ఈ వీకెండ్‌లో విజేతను ప్రకటిస్తారు.



4 చానల్ 'చైల్డ్ జీనియస్' కార్యక్రమానికి హాజరైన చిన్నారులు

లాటిన్ భాషపై ప్రేమ..

"మ్యాథ్స్, జీకే అంటే ఇష్టం. నా ఫేవరేట్ భాష లాటిన్. నాకు తెలిసి నేను మేధావి అనుకుంటా. ఏ విషయాన్నైనా సులువుగా గుర్తుంచుకుంటాను. ఎప్పుడూ అందరికంటే ది బెస్ట్ ఉండాలి.. అనుకునే మెంటాలిటీ నాది" అంటూ రాహుల్ చెప్పుకొచ్చాడు. ఏదైనా రివైజ్ చేసుకోలేకపోతే రాహుల్ బాధపడిపోతాడట. ఆటలాడుకునే ఆడుకునే ఎక్స్ బాక్స్ తన దగ్గర ఉంటే తెగ హ్యాపీగా ఫీలవుతాడట ఈ బాల మేధావి.

మా వాడే విజేత

రాహుల్ జ్ఞాపకశక్తి భేష్ అంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ ఎక్కువగా కనిపిస్తున్నాయి. అన్నట్లు విశేషమేంటంటే రాహుల్ శిక్షణ తీసుకుంది స్వయాన తన తండ్రి దగ్గరే. మొత్తానికి రాహుల్ తలితండ్రులు మాత్రం ఈ పోటీలో తమ కొడుకు విజేతగా నిలుస్తాడని నమ్మకంగా చెబుతున్నారు. ఈ వారాంతంలో జరిగే ఫైనల్‌లో రాహుల్ విజేత కావాలని మనమూ కోరుకుందాం!


టంగ్ ట్విస్టర్స్

1. Who ever slit the sheets is a good sheet slitter.
2. Crush grapes, grapes crush, crush grapes.
3. There was a minimum of cinnamon in the aluminum pan
5. A black bloke's back brake-block broke.


ఔనా!

ఎక్కువ ఐక్యూ (ఇంటెలిజెంట్) ఉన్న వాళ్లకు బ్రెయిన్ యాక్టివిటీ కూడా ఎక్కువే! ఆ కారణంగా వీళ్ల డిప్రెషన్‌కు గురైతే ఆ ప్రభావం మిగతా వాళ్లకంటే వీళ్లపై 3 రెట్లు ఎక్కువగా ఉంటుంది.

బొమ్మ గీయండి



రంగులు వేయండి



జత పరచండి




చుక్కలు కలపండి



నవ్వుల్ నవ్వుల్

టీచర్ : రోహిత్ కళ్లు మూసుకుని రాస్తున్నావేంటి?
రోహిత్ : పరీక్షల్లో చూసి రాయకూడదని మా అమ్మ చెప్పింది టీచర్.
టీచర్ : !!!

దారి కనుక్కోండి



జవాబులు

జంబ్లింగ్ వర్డ్స్ : 1. NOBB 2. BABY 3. COAT 4. RICH 5. CHIN **జంతర్‌మంతర్** : 1. నిర్ణయం 2. అభయం 3. దుస్తులు 4. పరోక్షం 5. కిరాయి **చెప్పగలరా?** : విజేత

అక్రమంగా తరలిపోతున్న ఇసుక

- విచ్చలవిడిగా ఉచిత ఇసుక పర్మిట్లను ఇస్తున్న అధికారులు
- ఒక పర్మిట్‌పై పది ట్రాక్టర్లలో తరలిస్తున్న అక్రమార్కులు

జగ్గయ్యపేటరూరల్: శాఖల మధ్య సమన్వయ లోపం అక్రమార్కుల పాలిట వరంగా మారింది. ప్రభుత్వం అందచేస్తున్న ఉచిత ఇసుక అక్రమంగా తరలిపోతోంది. లబ్ధిదారుల పేరిట ట్రాక్టర్ యజమానులు మండల కార్యాలయంలో అనుమతి పత్రాలను తీసుకుని ఒక పర్మిట్‌పై పది బండ్లకు పైగా తరలించేస్తున్నారు. గురువారం అధికారుల దాడులలో ఇలాంటి సంఘటన వెలుగుచూసింది. వేదాద్రి - రావిరాల ఇసుక క్వారీ నుంచి నిబంధలనకు విరుద్ధంగా తెల్లవారుజాము నుంచే ఇసుక అక్రమ రవాణ జరుగుతోందన్న సమాచారం తెలుసుకున్న తహసీల్దారు చంద్రశేఖర్, వీఆర్వోలతో కలసి దాడులు నిర్వహించారు. ఎటువంటి అనుమతి పత్రాలు లేని ఐదు ట్రాక్టర్లను స్వాధీనం చేసుకుని తహసీల్దారు కార్యాలయానికి తరలించారు. ట్రాక్టర్ డ్రైవర్లు చెప్పే పొంతనలేని సమాధానంతో ఈ ఇసుక బయటకు తరలించేందుకే తీసుకువెళుతున్నట్లు నిర్ధారణకు వచ్చారు. కొద్దిరోజులుగా మండల అధికారులు అడిగిన వారికల్లా లేదనకుండా ఉచిత ఇసుక కోసం పర్మిట్‌లను విచ్చలవిడిగా ఇస్తున్నారు. అక్రమార్కులు దీన్ని అదునుగా తీసుకుని పక్క రాష్ట్రానికి ఇసుక తరలిస్తున్నారు. ఈ పర్మిట్‌ల వెనుక పెద్ద మొత్తంలో నగదు చేతులు మారుతోందన్న ఆరోపణలు వెలువడుతున్నాయి. లబ్ధిదారులు మాత్రం వేలాది రూపాయలు వెచ్చించి ఇసుకను కొనుగోలు చేసుకోవాల్సి వస్తోంది. ఉన్నతస్థాయి అధికారులు వేదాద్రి, రావిరాల ఇసుక క్వారీపై సక్రమమైన విధివిధానాలను ఏర్పరచకపోతే లక్షలాది రూపాయల విలువైన ఇసుక అక్రమమార్గంలో తరలిపోయే ప్రమాదం ఉంది.



అక్రమంగా ఇసుక తరలిస్తూ పట్టుబడ్డ ట్రాక్టర్లు



ఆటపాకలో లారీ ఢీకొని మృతిచెందిన మేఘన (ఇన్‌సెట్‌లో) మేఘన పాతచిత్రం

లారీ ఢీకొని ఇంటర్ విద్యార్థిని దుర్మరణం

కైకలూరు: పామర్రు - దిగమర్రు జాతీయ రహదారిపై జరిగిన రోడ్డు ప్రమాదంలో ఇంటర్ విద్యార్థిని దుర్మరణం చెందింది. కైకలూరు మండలం ఆటపాక గ్రామానికి చెందిన యానాల మేఘన కైకలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఎంపీసీ ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతోంది. గురువారం ఆమె కళాశాలకు వెళ్లి సాయంత్రం 4.30 గంటలకు సైకిల్‌పై ఇంటికి తిరిగి వెళుతుండగా ఆటపాక గ్రామంలోని జాన్‌పేట చర్చి వద్ద గుడివాడ నుంచి ఆకివీడు వెళుతున్న తవుడు లోడు లారీ వేగంగా వెనుక నుంచి ఢీకొట్టింది. మేఘన అక్కడికక్కడే మృతి చెందింది. ప్రమాద సమాచారం తెలుసుకున్న కైకలూరు టౌన్ ఎస్సై షబ్బీర్‌ఆహ్మద్ వచ్చి సంఘటనాస్థలాన్ని పరిశీలించారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కొరకు తరలించి, లారీ డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని కేసు నమోదు చేశారు. గ్రామస్థులు, బంధువులు పెద్దఎత్తున సంఘటనా స్థలానికి చేరుకున్నారు. మృతదేహాన్ని చూసి బంధువులు, తల్లిదండ్రులు బోరున విలపించారు.

తల్లీ కొడుకుల హత్యలో మరో మలుపు

ఇంటి పక్క ఉంటున్న వ్యక్తే సూత్రధారి

విజయవాడ/గన్నవరం: తెంపల్లి గ్రామంలో జరిగిన తల్లీకొడుకుల హత్య కేసు మరో మలుపు తిరిగింది. ఇప్పటి వరకు జొన్నలగడ్డ శ్రీనివాసరావు చిన్నాన్న వడ్డీకాసులు, మరో చిన్నాన్న కోటేశ్వరరావు కుమారులే ఈ ఘాతుకానికి ఒడిగట్టారని భావిస్తుండగా, కొత్తగా అదే వీధిలో ఉంటున్న గొంగటి బసవేశ్వరరావు పేరు వెలుగులోకి వచ్చింది. కృష్ణాష్టమి ఉత్సవాల ముగింపు సందర్భంగా బుధవారం రాత్రి నిర్వహించిన ఊరేగింపులో జొన్నలగడ్డ నాగలక్ష్మి, కుమారుడు ఆకాశ్‌ను కత్తులతో గొంతు కోసి దారుణంగా హత్య చేసిన విషయం తెలిసిందే. ఆస్తి తగాదాల కారణంగా జొన్నలగడ్డ వడ్డీకాసులు, శివశంకర్, నాగబాబు ఈ పని చేశారని నాగలక్ష్మి భర్త శ్రీనివాసరావు ఆరోపించాడు. రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు మొదలుపెట్టగా గొంగటి బసవేశ్వరరావు పాత్ర బయటకొస్తోంది. ఘటన జరిగిన తర్వాత అతడు అజ్ఞాతంలోకి వెళ్లిపోవడం దీనికి బలం చేకూర్చుతున్నది. బసవేశ్వరరావు కుమారుడు దినేష్‌కుమార్ 2016 జనవరిలో గ్రామంలో నీటి శుద్ధి యూనిట్‌లో పడి చనిపోయాడు. శ్రీనివాసరావే అతడ్ని చంపేసి చెరువులో పడేశాడని గ్రామంలో పుకార్లు రేగాయి. అల్లారు ముద్దుగా పెంచుకున్న కొడుకుని చంపేశాడన్న కోపంతో శ్రీనివాసరావుపై ప్రతీకారం తీర్చుకోవాలనుకున్నాడు. ఊరేగింపు సందర్భంగా మద్యం తాగిన బసవేశ్వరరావు ముందుగా ఉత్సవ నిర్వాహకులతో గొడవ పడ్డాడు. చుట్టుపక్కల వాళ్లు సర్దిచెప్పి అక్కడి నుంచి పంపేశారు. శ్రీనివాసరావు ఇంటికి పక్కనే బసవేశ్వరరావు ఉంటున్నాడు. ఉత్సవంలో శ్రీకృష్ణుడికి హారతులు ఇవ్వడానికి శ్రీనివాసరావు భార్య నాగలక్ష్మి, కుమారులు అవినాష్, ఆకాశ్ ఇంటి నుంచి బయటకు వచ్చారు. దీన్ని గమనించిన అతడు ఇంటి నుంచి కత్తి తీసుకుని వచ్చి నాగలక్ష్మి, ఆకాశ్ గొంతు కోసేశాడు. ఆ సమయంలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలగడం యాదృచ్ఛికంగా జరిగిందని పోలీసులు చెబుతున్నారు. కోటేశ్వరరావు కుమారులు, వడ్డీకాసులకు శ్రీనివాసరావు కుటుంబంతో ఆస్తి తగదాలు ఉన్నందున వారూ బసవేశ్వరరావుతో చేతులు కలిపారన్న అనుమానం వ్యక్తమవుతోంది. వాళ్లంతా గ్రామంలోనే ఉండడంతో పోలీసులు దృష్టంతా బసవేశ్వరరావుపై ఉంది. అతడి భార్య నాగమల్లేశ్వరితో పాటు వడ్డీకాసులు, శివశంకర్‌ను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు. ఘటనా స్థలాన్ని ఉపకమిషనర్ గజరావు భూపాల్ గురువారం పరిశీలించారు. దాడిలో గాయపడిన పెద్ద కుమారుడు అవినాష్ విజయవాడలోని ఓ ప్రైవేటు ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నాడు. పోలీసులు గ్రామంలో పికెట్‌ను కొనసాగిస్తున్నారు.



సర్వే చేయనున్న విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డీటీసీ మీరాప్రసాద్

రోడ్డు ప్రమాదాలపై విద్యార్థుల సర్వే

- 65వ నెంబర్ జాతీయ రహదారి దొనబండ నుంచి గరికపాడు వరకు సర్వే
- ఏఏ ప్రాంతాల్లో ప్రమాదాలు జరుగుతున్నది, నివారణపై పరిశీలన

కంచికచర్ల: రోడ్డు ప్రమాదాలపై అమ్రిత సాయి ఇంజనీరింగ్ కళాశాలకు చెందిన సివిల్ విభాగం విద్యార్థులు సర్వే చేస్తున్నారు. రోడ్డు ప్రమాదాలను నివారించేందుకు తీసుకోవల్సిన చర్యలు గురించి సూచించేందుకు రవాణాశాఖ, నేషనల్ హైవే ఆథారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సర్వే చేస్తున్నారు. 65వ నెంబర్ జాతీయ రహదారి దొనబండ నుంచి గరికపాడు వరకు 80 కిలోమీటర్లు మేర మూడు వారాల్లో సర్వే చేయనున్నారు. ఈ సందర్భంగా గురువారం కళాశాలలో జరిగిన ఒక కార్యక్రమంలో డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్ మీరా ప్రసాద్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్దేశాలు, సర్వేలో గమనించాల్సిన అంశాలు గురించి వివరించారు. ఈ సర్వే వల్ల విద్యార్థులు కూడా పాఠ్యాంశాలను ప్రయోగాత్మకంగా నేర్చుకుంటారని చెప్పారు. ఇండియన్ రోడ్డు కాంగ్రెస్ గైడ్‌లైన్స్ ఆధారంగా సర్వే జరుగుతుందన్నారు. సర్వే వల్ల తరుచుగా ఏయే ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నది, ప్రమాదాలు జరగకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలి, ప్రమాదాలు జరగ్గానే క్షతగాత్రులకు అందవల్సిన వైద్య సదుపాయాలు గురించి తెలుస్తుందని, తద్వారా తగిన చర్యలు తీసుకోవటానికి వీలు పడుతుందని చెప్పారు. కళాశాల సీఈఓ డాక్టర్ సాయిమనోజ్ మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ సర్వేలో అమ్రిత సాయి కళాశాల విద్యార్థులు భాగస్వామ్యం కావటం గొప్ప అవకాశంగా భావిస్తున్నామన్నారు. ఎంవీఐలు ఎస్.ఎస్. నాయక్, శ్రీనివాస్, ఎన్‌హెచ్‌ఏఐ కన్సల్టెంట్ శ్రీధర్, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శశిధర్, అకడమిక్ డైరెక్టర్ డాక్టర్ పి.చిరంజీవి పాల్గొన్నారు.

కట్టుబాట్ల పేరుతో వేధించే గ్రామపెద్దలపై చర్యలు

మండవల్లి (పెనుమాకలంక): కొల్లేటిలంక గ్రామాల్లో కుల, గ్రామ కట్టుబాట్ల పేరుతో పేదలపై కక్షసాధిపు, వేధింపులకు పాల్పడితే గ్రామపెద్దలపై కఠిన చర్యలు తీసుకుంటామని మండవల్లి ఎస్సై మణికుమార్ హెచ్చరించారు. మండవల్లి మండలం పెనుమాకలంక గ్రామంలో గురువారం సాయంత్రం గ్రామ పెద్దలతో ఆయన ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. గ్రామ కట్టుబాట్ల పేరుతో శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని, చట్టాన్ని ఎవరు చేతిలోకి తీసుకున్నా సహించేది లేదని మణికుమార్ హెచ్చరించారు. పెనుమాకలంక గ్రామంలో కొన్ని వివాదాస్పదమైన సంఘటనలు ప్రస్తావిస్తూ ఇరువర్గాలతో చర్చించి న్యాయం చేస్తామన్నారు. పెద్దల పెత్తనానికి అడ్డుకట్ట వేయవలసిన అవసరం ఉందని, ప్రజలు చైతన్యం అవుతున్నారని, పెద్దల తీరు మారకుంటే శిక్షలకు గురవుతారని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పెనుమాకలంక సర్పంచ్ వెంకటరాజు, గ్రామపెద్దలు పాల్గొన్నారు.



పెనుమాకలంక గ్రామస్థులతో మాట్లాడుతున్న మండవల్లి ఎస్సై మణికుమార్

విద్యుత్ వైర్లు తెగిపడి ఏడు గొర్రెలు మృతి

చందర్లపాడు: మండల కేంద్రమైన చందర్లపాడులో విద్యుదాఘాతంతో ఏడు గొర్రెలు మృతి చెందాయి. గ్రామానికి చెందిన కాటిబోయిన బాబు గొర్రెల మంద గురువారం మేతకు వెళుతుండగా విద్యుత్ వైర్లు తెగిపడటంతో ఏడు గొర్రెలు మృతి చెందాయి. లక్ష రూపాయల మేర నష్టం జరిగినట్లు బాధితుడు వాపోయాడు.

బెల్టుషాపుల నిర్వాహకుల బైండోవర్

చల్లపల్లి: మండలంలోని గ్రామాల్లో గురువారం ఎక్సైజ్ పోలీసులు జరిపిన ఆకస్మిక తనిఖీల్లో 16 మంది బెల్టుషాపులు నిర్వహిస్తూ పట్టుబడ్డారు. వారిని తహసీల్దారు భిక్షారావు సమక్షంలో బైండోవర్ చేశారు. డీటీ సతీష్, వీఆర్వో కృష్ణమోహన్ పాల్గొన్నారు.

ట్రాక్టర్ బోల్తాపడి యువకుడి మృతి

గూడూరు: స్నేహితుడి పెళ్లి కావడంతో అతని బదులు చేను దున్నడానికి వెళ్లిన యువకుడు ట్రాక్టర్ బోల్తా పడి మృతి చెందాడు. ఈ సంఘటన మండల పరిధిలోని తుమ్మలపాలెంలో బుధవారం సాయంత్రం జరిగింది. కమ్మెల గోపీనాథ్(27) స్నేహితుడు అడ్డాల నవీన్‌కు సొంత ట్రాక్టర్ ఉంది. ప్రస్తుతం ఖరీఫ్ వ్యవసాయ సీజన్ కావడంతో పొలాలు దుక్కి దున్నే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. నవీన్ పెళ్లి ద్వారకా తిరుమలలో గురువారం తెల్లవారుజామున జరగాల్సి ఉంది. అతను ద్వారకా తిరుమల వెళుతూ, ట్రాక్టర్ నడపటంలో అనుభవం ఉన్న గోపీనాథ్‌ను తాను వచ్చే వరకు నాలుగు ఎకరాలు దుక్కి చేయాల్సిందిగా కోరాడు. సరేనని గోపీనాథ్ బుధవారం ట్రాక్టర్‌తో దుక్కి దున్నుతున్న సమయంలో ట్రాక్టర్ అదుపు తప్పి బోల్తాకొట్టింది. ట్రాక్టర్ కింద పడి గోపీనాథ్ తీవ్రంగా గాయపడ్డాడు. ట్రాక్టర్ బోల్తాపడటాన్ని గమనించిన పరిసర ప్రాంత రైతులు హుటాహుటిన వచ్చి ట్రాక్టర్‌ను పక్కకు లాగి బురదలో ఉన్న గోపీనాథ్‌ను తీసి ఆసుపత్రికి తీసుకెళ్ళారు. అయితే అప్పటికే మృతి చెందాడని వైద్యులు తెలిపారు. గ్రామంలో ఉన్న గోపీనాథ్ తండ్రి వీరరాఘవరావు దంపతులకు విషయం తెలియడంతో కన్నీరు మున్నీరయ్యారు. ఒక్కడే మగపిల్లాడు కావడంతో అల్లారు ముద్దుగా పెంచుకున్నారు. పనిపాటల్లో చురుగ్గా ఉండే గోపీనాథ్ మృతిచెందడంతో గ్రామస్థులు విషాదంలో మునిగారు.



గోపీనాథ్ (పాతచిత్రం)

Who can approach Insurance Ombudsman?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. What is PMVVY? Give details.
a) Pradhan MantriVayaVandanaYojana (PMVVY)
b) The scheme is open to people aged 60 years and above
c) For monthly pension, the minimum amount to be invested is Rs.1.5 lakhs and the maximum is Rs.7.5 lakhs. LIC has been given mandate to operate the scheme
d) The scheme is exempt from GST
e) All the above

2. When currency notes of denominations of Rs. 1000 and Rs. 500 (specified bank notes or SBNs), valued at Rs. 15.4 trillion and constituting 86.9 percent of the value of total notes in circulation, were demonetized?
a) 2015 b) November 8, 2016
c) 2014 d) 2012 e) 2011

3. MSM releases will also feature salient facts, data and tables that are germane to the topic. What is MSM (in RBI)?
a) Money Street Memos
b) Mint Street Memos
c) Many Street Memos
d) Most Stressed Memos
e) None of these

4. Current Account and Saving Account (CASA) deposits are called as what?
a) High cost deposits b) Costly deposits
c) Low cost deposits d) Fixed deposits
e) None of these

5. Pradhan Mantri Jan-DhanYojana (PMJDY) accounts can be linked with which of the following?
a) Aadhar card number and mobile phone number
b) PMSBY or PMJJBY c) APY
d) All the above e) None of these

6. A significant amount of Specified Bank Notes (SBNs) viz., Rs.500 (old) & Rs. 1000 (old) flowed into which of the following special types of accounts in 2016?
a) Basic Saving Bank Deposit Account (BSBDA);
b) PMJDY Accounts; Kisan Credit Card (KCC);
c) Dormant or inoperative accounts; co-operative banks' accounts with SCBs;
d) Bullion trader/jewellers' accounts; and loan accounts.
e) All the above

7. About 85 per cent of the total collections by LIC of India in November 2016 were under which of the following?
a) The 'single premium' policies, which are paid in lump sum
b) Monthly c) Quarterly
d) Annually e) None of these

8. The Reserve Bank's Central Board, at its meeting held recently, approved the transfer of surplus to the Government of India amounting to Rs. 306.59 billion for the year ended________ .
a) June 30, 2017 b) December 2016
c) March 31, 2017 d) April 30, 2017
e) None of these

9. Which type of General Insurance Policies can be purchased online?
a) Motor (2-wheeler & Private car)
b) Health/ Personal Accident/
c) Overseas Mediclaim/ Householder/
d) Shopkeeper/ Pravasi Bhartiya Bima Yojana
e) All the above

10. When a person can renew his general insurance policy?
a) Only from 30 days before the expiry date of policy till the date of expiry
b) Within one year from the date of expiry
c) Within 2 years from the date of expiry
d) Within 5 years from the date of expiry
e) None of these

11. Who are entitled to join PRADHAN MANTRI SURAKSHA BIMA YOJANA?
a) All savings bank account holders in the age 18 to 70 years in participating banks
b) Below 5 years of age
c) Below 10 years of age
d) Below 12 years of age
e) None of these

12. What is the premium per member under PMSBY?
a) Rs.12/- per annum per member
b) Rs.100/- c) Rs.150/-
d) Rs.250/- e) None of these

13. Who is the Master Policy Holder for PMSBY?
a) LIC b) RBI
c) Participating Bank will be the Master policy holder on behalf of the participating subscribers
d) NABARD e) None of these

BANK PO/ CLERKS EXAM SPECIAL

14. What is "Group insurance"?
a) Insurance for only one person
b) Insurance cover obtained by a group of individuals, either through an employer or otherwise, under a single contract;
c) Insurance for a married couple only
d) Insurance only for unmarried person
e) None of these

15. What is the method of Appropriation of Premium in PMSBY?
a) Insurance Premium to Insurance Company: Rs.10/- per annum per member
b) Reimbursement of Expenses to BC/ Micro/Corporate/Agent : Rs.1/- per annum per member
c) Reimbursement of Administrative expenses to participating Bank: Rs.1/- per annum per member
d) All the above e) None of these

16. Insurance Ombudsmen are appointed by the Governing Body and are empowered to entertain which type of complaints in respect of personal line insurances?
a) any partial or total repudiation of claims by an insurer
b) Any dispute in regard to premium paid or payable in terms of the policy
c) any dispute on the legal construction of the policies in so far as such disputes relate to claims
d) delay in settlement of claims; and non-issue of any insurance document to customers after receipt of premium
e) All the above

17. Who can approach Insurance Ombudsman?
a) Any aggrieved individual who has taken an insurance policy on persona lines
b) if deceased the legal heir(s) under such policy
c) Both (a) and (b) d) Supreme Court
e) None of these

18. Is there any time limit to approach the insurance ombudsman?
a) Within one year of the rejection by the insurer of the representation of the complaint or the insurer's final reply to the representation
b) Within 2 years c) Within 4 years
d) Within 5 years e) None of these

19. When the accident cover for the member shall terminateand nobenefit will be payable, under PMSBY?
a) On attaining the age of 50 years
b) On attaining age 70 years (age nearest birth day).
c) On attaining the age of 40 years
d) On attaining the age of 30 years
e) None of these

20. Aninsurance Ombudsman shall be appointed for a term of how many years? Give details?
a) 3 years
b) Shall be eligible for reappointment provided that no person shall hold office as an Ombudsman after he has attained the age of seventy years.
c) Both (a) and (b)
d) After the age of 75 years
e) None of these

21. "Health insurance business" means the effecting of contracts for which of the following ?
a) For sickness benefits
b) Medical, surgical or hospital expense benefits, whether in-patient or out-patient travel cover and
c) Personal accident cover
d) All the above e) None of these

22. No policy of life insurance shall be called in question on any ground whatsoever after the expiry of how many years from the date of the policy? (i.e., from the date of issuance of the policy or the date of commencement of risk)
a) three years b) 4 years c) 5 years
d) 6 years e) None of these

23. A contract of marine insurance is an agreement whereby the insurer undertakes to indemnify the assured, in the manner and to the extent thereby agreed, against which of the following?
a) Marine losses, that is to say, the losses incidental to marine adventure
b) Air cargo c) Railway transport
d) Road transport e) None of these

24. State Bank of India (SBI) has informed that it has introduced 'Work from Home Policy' for whom? Give details?
a) Permanent Officers in the Bank.
b) The facility can be availed occasionally up to 5 days a month or for a longer duration
c) It is subject to approval by the Competent Authority not less than officers in the grade of TEGS-VI i.e. Deputy General Manager/TEGSS-I i.e. Chief General Manager
d) All the above e) None of these

25. Which bank has launched a facility where by its existing customers can avail personal loansupto Rs.15 lakhs at its ATMs?
a) ICICI Bank b) Citi Bank
c) American Express d) SBI
e) None of these

26. The second life insurer in India to go public soonis?
a) SBI Life b) LIC
c) New India Insurance
d) United India Insurance
e) Oriental Insurance

Praturi Potayya Sarma

ANSWERS					
		7) a	12) a	17) c	22) a
1) e	4) c	8) a	13) c	18) a	23) a
2) b	5) d	9) e	14) b	19) b	24) d
3) b	6) e	10) a	15) d	20) c	25) a
		11) a	16) e	21) d	26) a

ఉద్యోగాలు

బిఎంఆర్‌సిఎల్

బెంగళూరు మెట్రో రైల్ కార్పొరేషన్ లిమిటెడ్ (బిఎంఆర్‌సిఎల్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సెక్షన్ ఇంజనీర్ పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు: 20**

కాంట్రాక్ట్ వ్యవధి: మూడేళ్లు

విభాగాలు - ఖాళీలు: టెలికం 2, ట్రాక్షన్ 2, ఎఎఫ్‌సి 2, సిగ్నలింగ్ 1, సివిల్ / ఆర్ఎస్ఎస్ 2, సిస్టం డిజైన్ 2, ఇ & ఎం లిఫ్ట్స్ & ఎస్కలేటర్స్ 3, టివిఎస్ & ఇసిఎస్ 2, డిపో 2

వేతనం: నెలకు రూ.35910 + ఇతర అలవెన్సులు

అర్హత: (డిప్లొమా/ బిఇ/ బిటెక్)(మెకానికల్/ ఎలక్ట్రికల్ & ఎలక్ట్రానిక్స్/ ఎలక్ట్రానిక్స్ & కమ్యూనికేషన్స్/ మెకట్రానిక్స్/ ఎలక్ట్రికల్ పవర్ సిస్టమ్స్/ ఇండస్ట్రియల్ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్/ ఇండస్ట్రియల్ కంట్రోల్/ టెలి కమ్యూనికేషన్/ అప్లయిడ్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ సైన్స్/ డిజిటల్ ఎలక్ట్రానిక్స్/ కంప్యూటర్ నెట్ వర్కింగ్/ పవర్ ఎలక్ట్రానిక్స్/ సివిల్ ఇంజనీరింగ్) ఉత్తీర్ణులై ఉండాలి.

వయసు: 35 ఏళ్లు మించరాదు

ఎంపిక: ఇంటర్వ్యూ ద్వారా

అభ్యర్థులు ముందుగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకొని దాని హార్డు కాపీని కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 26

చిరునామా: General Manager(HR), Bangalore Metro Rail Corporation Limited, III Floor, BMTC Complex, K.H.Road, Shanthinagar, Bangalore 560027

వెబ్‌సైట్: www.kannada.bmrc.co.in

అడ్మిషన్స్

ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు

హైదరాబాద్‌లోని శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వ విద్యాలయం (ఎస్‌కెఎల్‌టిఎస్‌హెచ్‌యు)- ఉద్యాన **బిఎస్సీ (ఆనర్స్)**లో ప్రవేశానికి ఉద్దేశించిన **హార్టిసెట్ 2017**కు దరఖాస్తులు కోరుతోంది.

దరఖాస్తు స్వీకరణకు ఆఖరు తేదీ: ఆగస్టు 31

దరఖాస్తు పంపాల్సిన చిరునామా: ద రిజిస్ట్రార్, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం, రాజేంద్ర నగర్, హైదరాబాద్ - 500030

వెబ్‌సైట్: www.skltshu.ac.in

ఐఐఎఎస్

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ అడ్వాన్స్‌డ్ స్టడీ (ఐఐఎఎస్)- కింద పేర్కొన్న రీసెర్చ్ విభాగాల్లో **ఫెలోషిప్**లకోసం దరఖాస్తులు కోరుతోంది

రీసెర్చ్ విభాగాలు: సోషల్/ పొలిటికల్ అండ్ ఎకనామిక్ ఫిలాసఫీ/ కంపేరటివ్ ఇండియన్ లిటరేచర్ (యాన్షెంట్/ మెడ్‌లెవల్/మోడ్రన్/ ఫోక్/ ట్రైబల్)/ కంపేరటివ్ స్టడీస్(ఫిలాసఫీ/ రెలిజియన్/ హిస్టరీ-హిస్టరియోగ్రఫీ, ఫిలాసఫీ ఆఫ్ హిస్టరీ)/ ఎడ్యుకేషన్/ కల్చర్/ ఆర్ట్స్ - పర్ఫార్మింగ్ ఆర్ట్స్, క్రాఫ్ట్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్రాబ్లమ్స్ ఆఫ్ లాజిక్ అండ్ మేథమెటిక్స్/ ఫండమెంటల్ కాన్సెప్ట్స్ అండ్ ప్లాబ్లమ్స్ ఆఫ్ నేచురల్ అండ్ లైఫ్ సైన్సెస్/ స్టడీస్ ఇన్ ఎన్విరాన్‌మెంట్/ ఇండియన్ సివిలైజేషన్ ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ ఏషియన్ నైబర్స్/ ప్రాబ్లమ్స్ ఆఫ్ కాంటెంపరరీ ఇండియా ఇన్ ద కాంటెస్ట్ ఆఫ్ నేషనల్ ఇంటిగ్రేషన్ అండ్ నేషన్ బిల్డింగ్

ఆసక్తిగల అభ్యర్థులు వెబ్‌సైట్ నుంచి దరఖాస్తు ఫారాన్ని డౌన్‌లోడ్ చేసుకొని నింపి కింది చిరునామాకు పంపుకోవాలి.

దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 30

చిరునామా: Secretary, Indian Institute of Advanced Study, Shimla- 171005

వెబ్‌సైట్: www.iias.ac.in

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కెటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
సి) మెర్కెటర్ డి) హెకాటియస్
9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టోగ్రఫి
సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యుయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యుయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) ఆండ్రోమెడా డి) బెటిర్‌గ్లిక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ప్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సుమెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సుమైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హాకిన్స్ డి) ఆల్ఫ్‌వెస్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ఫ్రోటోస్ఫియర్ బి) కరోనా
సి) క్రోమోస్ఫియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్ఫియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

		13) బి	20) సి	27) ఎ	34) ఎ
1) సి	7) ఎ	14) బి	21) డి	28) డి	35) సి
2) బి	8) బి	15) డి	22) ఎ	29) సి	36) సి
3) సి	9) సి	16) ఎ	23) బి	30) ఎ	37) బి
4) ఎ	10) ఎ	17) సి	24) సి	31) బి	38) ఎ
5) బి	11) డి	18) డి	25) బి	32) ఎ	39) సి
6) డి	12) ఎ	19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur- 613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్‌ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాధం
రామరాజు	: టాయ్‌లెట్

గుడారాలే ఆవాసం

ఏళ్ల తరబడి నాగులేటి ఒడ్డున నివాసం ● కూలీనాలీ చేసుకుని జీవనం సాగిస్తున్న ఎస్టీ కుటుంబాలు



నాగులేటి ఒడ్డున వేసుకున్న గుడారాలు

మచిలీపట్నం-టౌన్: ఏళ్ల తరబడి గుడారాల్లోనే వీరి నివాసం. కూలీ నాలీ చేసుకుని జీవించే ఎస్టీ వర్గాలకు చెందిన ఈ బడుగు జీవులు స్థానిక నాగులేటి ఒడ్డున గుడారాలు వేసుకుని జీవిస్తున్నారు. వర్షం వచ్చినా, వడగాల్పులు వీచినా, చలేసినా ఇవే వీరి ఆవాసం. దాదాపు 13 కుటుంబాలు ఈ గుడారాల్లో ఉంటున్నాయి. అక్కడ వంటా వార్పు, పడక. శివరాత్రి వస్తే పురపాలక సంఘ అధికారులు గుడారాలు తీసేస్తారు. అప్పుడు నాలుగైదు రోజులపాటు చెట్ల కింద, దేవాలయాల్లో తల దాచుకుంటారు. వీరి గురి ంచి పట్టించుకుని సమస్యలు తీర్చే వారే లేరు.

ఇళ్ల స్థలాలు ఇవ్వండి



శీలం జ్యోతి

మాకూ ఓట్లు ఉన్నాయి. ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇస్తే ఒక గూడు అమరిందనుకుంటాం. నాగులేటి ఒడ్డున దోమలు, పాముల మధ్య జీవితం గడుపుతున్నాం. మండే ఎండలకు, వర్షాలకు ఇబ్బందులు పడుతున్నాం. పాలకులపై గంపెడంత ఆశపెట్టుకున్నాం.

ఎవరూ పట్టించుకోవడం లేదు



మేడా పైడమ్మ

మా కష్ట సుఖాలు పట్టించుకునే నాధుడే లేడు. కనీసం అధికారులు కాని, ప్రజాప్రతినిధులు కాని ఎవరూ మా మొహం చూడటం లేదు. మాలో కొందరు వ్యవసాయ పనులు, కొందరు తాపీ పనికి వెళుతున్నారు. మానవతా దృక్పథంతో మమ్మల్ని ఆదుకోవాలి.





గుడారం బయట ఎండలోనే పిల్లల ఆట, పెద్దల నిద్ర



రైతులకు పాసు పుస్తకాలు అందిస్తున్న తహసీల్దారు నారదముని, ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ, సర్పంచ్ గడిదేశి సంధ్య

పెదపట్నంకు సాగునీరు ఇవ్వండి

మచిలీపట్నం-రూరల్: గత మూడేళ్లుగా పంటలు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలకు నీరిచ్చి ఆదుకోవాలని పెదపట్నం రైతులు తహసీల్దారు నారదమునికి విన్నవించారు. గురువారం పెదపట్నంలో జరిగిన మీ ఇంటికి - మీ భూమి గ్రామసభలో రైతులు ఈ మేరకు అర్జీ సమర్పించారు. దీనిపై తహసీల్దారు మాట్లాడుతూ, బంటుమిల్లి ఛానల్ ద్వారా సాగునీరు వెంటనే విడుదల అయ్యేలా ఉన్నతాధికారులను కోరనున్నట్టు చెప్పారు. ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, రైతు సమస్యలు సత్వరమే పరిష్కరించడానికి గ్రామ సభలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం అందించే

గ్రామసభలో రైతుల వినతి

రాయితీలు, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు పొందేందుకు గ్రామసభలు దోహద పడతాయన్నారు. అనంతరం కానూరులో మీ ఇంటికి - మీ భూమి సర్పంచ్ గోపు వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పెదపట్నం, కానూరులో 13 అర్జీలను గ్రామస్థులు అందజేశారు. రెండో విడత రెవెన్యూ గ్రామసభల్లో అర్జీ చేసుకున్న వారికి పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సభల్లో పెదపట్నం గ్రామసర్పంచ్ గడిదేశి సంధ్య, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ మీనవల్లి నాగేశ్వరరావు, చేబోయిన సత్యనారాయణ, ఆర్ఐ బొర్రా అనురాధ, వీఆర్వో దివ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందుకున్న జూనియర్ లెక్చరర్ నాగమణి



విజయవాడ రీజినల్ ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.నాగమణి ఉత్తమ సేవలకు గాను స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రశంసాపత్రం అందజేశారు. ఆగస్టు 15న బందరులో జరిగిన వేడుకలకు ఆమె రాలేక పోవడంతో ప్రశంసాపత్రంను జిల్లాపరిషత్ ఛైర్‌పర్సన్ గద్దె అనురాధ, జేసీ గంధం చంద్రుడు చేతుల మీదుగా గురువారం కలెక్టరేట్‌లో అందుకున్నారు

- మచిలీపట్నం-టౌన్

నడిరోడ్డుపై విద్యుత్ స్తంభాలు

మచిలీపట్నం-టౌన్: బందరు పోర్టు రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు విస్తరణ చేసిన సమయంలో విద్యుత్ స్తంభాలను తొలగించకపోవడంతో రోడ్డు మధ్యలో అలానే ఉండిపోయాయి. విద్యుత్ స్తంభాలకు రెండో వైపున కార్లు పార్కింగ్ చేసుకుంటున్నారు. ఇలా వెడల్పాటి రోడ్డు స్తంభాల కారణంగా ఇరుకుగా మారింది. అధికారులు స్పందించి స్తంభాలను తొలగించి రోడ్డు పక్క వేయాలని ప్రజలు కోరుతున్నారు.



పోర్టు రోడ్డులో ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలు



ఎమ్పీడీవో సూర్యనారాయణను సత్కరిస్తున్న చిన్నాపురం పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు విట్టంశెట్టి వెంకయ్య, గోవాడ కృష్ణ

ఎమ్పీడీవో సూర్యనారాయణకు సత్కారం

మచిలీపట్నం-రూరల్: బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ పలువురు జిల్లా కలెక్టర్ల నుంచి 25 సార్లు ఉత్తమ అవార్డులు పొందిన బందరు మండల ప్రజా పరిషత్ అధికారి జి.వి.సూర్యనారాయణను గురువారం ఆయన కార్యాలయంలో చిన్నాపురం పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు విట్టంశెట్టి వెంకయ్య, గోవాడ కృష్ణ సత్కరించారు. పనితీరుతో ప్రజల మన్నన పొందడం, ప్రభుత్వాలు ఇచ్చిన లక్ష్యాలను సాధించడంతో ఉన్నతాధికారులు మంచి గుర్తింపు ఇచ్చారని ఎమ్పీడీవో అన్నారు.

పంటకాల్వ, డ్రెయిన్‌లో దట్టంగా గుర్రపుడెక్క

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణం నుంచి బందరుకోటకు వెళ్లే దారిలో ఉన్న పంట కాల్వలోనే కాకుండా డ్రెయిన్‌లో కూడా తూటుకాడ, గుర్రపుడెక్క దట్టంగా పెరిగిపోయింది. ఆగస్టు నెల మూడో వారం ప్రవేశించినా ఇంకా సాగునీరు సరిగా అందడం లేదని

పొలాలకు అందని సాగునీరు

రైతులు అల్లాడుతున్నారు. పంట కాల్వల్లో గుర్రపుడెక్క దట్టంగా పెరగడంతో పొలాలకు నీరు సరిగా అందడం లేదు. బందరుకోటకు వెళ్లే దారిలో రోడ్డు కిరువైపులా ఒక పక్క పంట కాల్వలో, మరొక పక్క డ్రెయిన్‌లో గుర్రపుడెక్క పచ్చటి తివాచీ పరిచినట్టుగా ఉంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ఇంకా గుర్రపుడెక్క తొలగించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.





బందరు కోటకు వెళ్లే దారిలో గుర్రపుడెక్కతో నిండిన డ్రెయిన్, పంట కాలువ

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. విద్యా సంస్థల్లో ప్రవేశానికి అనుకూలం. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం. కుటుంబసభ్యుల వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): కాంట్రాక్టులు, అగ్రిమెంట్లు, రిజిస్ట్రేషన్లకు అనుకూలం. సోదరీసోదరుల విషయాల్లో శుభపరిణామాలు సంభవం. ఇంటికి అవసరమైన వస్తువులు సమకూర్చుకుంటారు. చర్చలు, ప్రయాణాలు లాభిస్తాయి.

మిథునరాశి: (మే21-జూన్21): బిల్లులు, చెక్కులు అందుకుంటారు. సన్నిహితుల సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. విద్య, ప్రయాణాలకు అవసరమైన నిధులు సర్దుబాటవుతాయి. ఆర్థిక పరిస్థితి ప్రోత్సాహకరం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఆర్థిక విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఈ విషయాల్లో కొత్త ఆలోచనలు అమలు చేసేందుకు తగిన సమయం. వ్యక్తిగత సౌకర్యాల కోసం ఖర్చు చేస్తారు. బహుమతులు ఇచ్చిపుచ్చుకుంటారు.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): సినీ, రాజకీయ రంగాల వారు లక్ష్యాలు సాధిస్తారు. దీర్ఘకాలంగా వాయిదాపడుతున్న పనులు పట్టుదలతో పూర్తి చేస్తారు. అలజడి తగ్గి మనశ్శాంతి లభిస్తుంది. ఆధ్యాత్మిక దృక్పథం పెరుగుతుంది.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాలు, ప్రదర్శనలకు ఏర్పాట్లు చేస్తారు. ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశం కోసం చేసే ప్రయత్నాలు ఫలిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులకు అనుకూలం.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. సమావేశాల్లో ప్రముఖులను కలుసుకుంటారు. పెద్దల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. న్యాయ, బోధన, రక్షణ రంగాల వారు గౌరవ పదవులు అందుకుంటారు.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): రాజకీయ, బోధన, న్యాయ, రక్షణ రంగాల వారు ఉన్నత పదవులు అందుకుంటారు. పెద్దల సహకారం లభిస్తుంది. విద్యాసంస్థల్లో ప్రవేశం అందుకుంటారు. సంకల్పం నెరవేరుతుంది.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): రుణ ప్రయత్నాలు ఫలిస్తాయి. బీమా, గ్రాట్యుటీ, పింఛన్, మ్యూచువల్ ఫండ్ వ్యవహారాలకు అనుకూలం. షాపింగ్ ఉల్లాసం కలిగిస్తుంది. ఆర్థిక వ్యవహారాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): స్పెక్యులేషన్లు, పెట్టుబడులపై మంచి ప్రతిఫలాలు అందుకుంటారు. శ్రీవారు, శ్రీమతి సహకారంతో ఆర్థికపరమైన లక్ష్యాలు సాధిస్తారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): వృత్తిపరమైన సమావేశాలు ఫలిస్తాయి. వృత్తి, వ్యాపారాల్లో భాగస్వామి సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. విందులు, వేడుకలు ఉల్లాసం కలిగిస్తాయి. సన్నిహితుల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): సృజనాత్మకంగా వ్యవహరించి వృత్తి, వ్యాపారాల్లో లక్ష్యాలు సాధిస్తారు. ప్రేమానుబంధాలు బలపడతాయి. వైద్య, ఇంజనీరింగ్ విద్యార్థులకు శుభప్రదం. చిన్నారులు, ప్రియతముల ఆరోగ్యం మెరుగుపడుతుంది.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

బ్రాయిలర్ ధరలు

అమరావతి	(రూ.లలో)
బ్రాయిలర్ బర్డ్	86, 93, 103
చికెన్ విత్ స్కిన్	166
చికెన్ స్కిన్‌లెస్	176

బ్రాయిలర్ ధరలు

వెన్‌కాబ్	(రూ.లలో)
ఫారం ధర	80
రిటైల్ ధర	94
చికెన్ విత్ స్కిన్	132
చికెన్ స్కిన్‌లెస్	155

బులియన్

బిస్కెట్ (100 గ్రా)బిస్కెట్ బంగారం	రూ.3,01,000
22 క్యారెట్లు (10 గ్రా)	రూ.28,000
వెండి (కిలో)	రూ40,500
వెండి (10 గ్రా)	రూ.405

గన్నవరం నుంచి విమాన వేళలు

ఎయిరిండియా	సమయం
ఢిల్లీ	9.05 (మంగళవారం మినహా)
	17.20, 20.40(ప్రతిరోజూ)
హైదరాబాద్	12.10 (బుధవారం)
	17.20 (ప్రతిరోజూ)
విశాఖపట్నం	10.55(బుధవారం మినహా)
	15.35 (బుధవారం)
తిరుపతి	7.55(బుధవారం మినహా)
స్పైస్‌జెట్	
హైదరాబాద్	9.35 (ప్రతిరోజూ)
	17.35 (ప్రతిరోజూ)
చెన్నై	14.00 (మంగళవారం)
	17.20 (మంగళ మినహా)
బెంగళూర్	14.00 (మంగళ మినహా)
	20.00 (ప్రతిరోజూ)
ట్రూజెట్	
హైదరాబాద్	21.55 (ప్రతిరోజూ)
చెన్నై	7.55 (ప్రతిరోజూ)
	17.15 (మంగళ,బుధ, గురు)

నెక్ కోడిగుడ్డు ధర

విజయవాడ జోన్ రైతు ధర రూ. 3.59

మిషన్ అంత్యోదయ గ్రామాల్లో మౌలిక వసతులు

జడ్పీ సీఈవో సత్యనారాయణ



బంటుమిల్లి : జిల్లాలో 194 గ్రామాలను మిషన్ అంత్యోదయ గ్రామాలుగా గుర్తించినట్టు జడ్పీ సీఈవో సత్యనారాయణ తెలిపారు. బంటుమిల్లి మండల పరిషత్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పారిశుధ్యం మెరుగు, మౌలిక వసతుల కల్పనకు ప్రభుత్వం మిషన్ అంత్యోదయ పథకం ఏర్పాటు చేసిందన్నారు. ఈ పథకంలో భాగంగా మండలంలోని నాలుగు గ్రామాలను ఎంపిక చేసినట్టు ఆయన పేర్కొన్నారు. ప్రతి మండల పరిషత్ కార్యాలయంలో ఈ-ఆఫీస్ విధానాన్ని అమలులోకి తీసుకొస్తున్నామన్నారు. ప్రతి కార్యాలయంలో ప్రతి ఫైలు ను స్కాన్ చేసి రికార్డు చేయడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. మీ కోసం, జన్మభూమి తదితర కార్యక్రమాల ద్వారా వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరిస్తున్నామన్నారు. ఉపాధి హామీ పథకంలో గ్రామంలో కనీసం ఐదు పంట కుంటలు తవ్వాలని నిర్దేశించామన్నారు. జిల్లాలో ప్రతి శ్మశాన వాటికకు సదుపాయాలను కల్పిస్తున్నామని, ఒక్కొక్క దానికి రూ.8 లక్షలు మంజూరు చేశామన్నారు. బంటుమిల్లి మండలంలోని 19 గ్రామ పంచాయతీల్లో శ్మశానాలు బాగు చేశామన్నారు. వ్యర్థ పదార్థాల నుంచి సంపద సృష్టిలో భాగంగా గ్రామంలో పది సెంట్ల స్థలాన్ని రెవెన్యూ కేటాయించాల్సి ఉందన్నారు. జిల్లాపరిషత్ భూములను వెబ్‌ల్యాండ్ ద్వారా జియోటాగింగ్ చేస్తున్నామని తెలిపారు. వివిధ కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు ముగిసిన నేపథ్యంలో ఎంపిక చేసిన అభ్యర్థులను 50 గంటల లోపు బ్యాంకర్లు ఆన్‌లైన్ చేసి ఉండాలని, లేనిపక్షంలో కంప్యూటర్లు తిరస్కరిస్తాయన్నారు. లబ్ధిదారులు రుణాలు పొందిన తరువాత యూనిట్‌ను జియోటాగింగ్ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్పీడీవో కళావతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన కృష్ణాష్టమి వేడుకలు

నందిగామ: నందిగామ సీతారామాంజనేయస్వామి ఆలయంలో మూడు రోజులుగా జరుగతున్న కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా ముగిశాయి. గురువారం భక్తులు పెద్దయెత్తున శ్రీకృష్ణునికి పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకుడు దివి పార్థసారథాచార్యుల ఆధ్వర్యంలో శ్రీకృష్ణ ఉత్సవమూర్తికి పుష్పార్చన, విశేష పూజలు జరిగాయి. ఆండాల్ గోష్ఠి సభ్యులు తిరుప్పావ్, విష్ణుసహస్రనామ పారాయణం చేశారు.



పుష్పాలంకరణలో శ్రీకృష్ణుడు

పైడమ్మతల్లికి స్వర్ణకిరీట అలంకారోత్సవం నేడు

పెడన : ప్రసిద్ధి చెందిన పెడన పైడమ్మతల్లికి స్వర్ణకిరీట అలంకారోత్సవం శుక్రవారం జరుగుతుంది. భక్తులు విరాళంగా అందజేసిన 25 లక్షల రూపాయలతో పైడమ్మ దేవస్థానం ట్రస్టుబోర్డు, అభివృద్ధి కమిటీల సంయుక్త ఆధ్వర్యంలో అమ్మవారికి స్వర్ణకిరీటం చేయించారు. ఈ స్వర్ణకిరీటాన్ని శుక్రవారం ఉదయం 10.55 గంటలకు పైడమ్మతల్లికి అలంకరిస్తారు. అలంకరణకు ముందు కిరీటాన్ని పురవీధుల్లో ఊరేగిస్తారు. ఈస్వర్ణ కిరీట అలంకరణోత్సవానికి ట్రస్టు బోర్డు అభివృద్ధి కమిటీల ఆధ్వర్యంలో భారీ ఏర్పాట్లు చేశారు.

జయ జానకి నాయక విజయోత్సవ సభకు ఏర్పాట్లు

కోడూరు: మండలంలోని హంసలదీవి గ్రామ సమీపంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతున్న కృష్ణాసాగర సంగమ ప్రదేశం వద్ద శుక్రవారం సాయంత్రం 3 గంటలకు జరిగే జయజానకి నాయక చిత్ర విజయోత్సవ సభ ఏర్పాట్లను చిత్రయూనిట్, వివిధ శాఖల అధికారులు పూర్తి చేస్తున్నారు. సాగరసంగమం వద్ద చిత్రంలోని కొన్ని సన్నివేశాలను చిత్రీకరించగా, ఈ చిత్రం విజయం సాధించటంతో సాగర సంగ మం వద్దే విజయోత్సవ వేడుకలను నిర్వహించాలని చిత్ర దర్శకుడు బోయపాటి శ్రీనివాస్,నిర్మాత మిర్యాల రవీంద్రనాథ్ రెడ్డి సూచించినట్లు చిత్రయూనిట్ వర్గాలు తెలిపాయి. గురువారం డీఎల్‌పీవో జె .సత్యనారాయణ, తహసీల్దార్ కె.ఎ.నారాయణరెడ్డిల పర్యవేక్షణలో అవనిగడ్డ, చల్లపల్లి శానిటరీ ఇన్స్‌పెక్టర్‌లు సుధాకర్, పవన్‌కుమార్, పారిశుధ్య సిబ్బంది ఏర్పాట్లను పూర్తి చేశారు.



సాగరసంగమ ప్రాంతంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న అధికారులు

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

నాగాయలంక మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఉపసభాపతి బుద్ధప్రసాద్

నాగాయలంక : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు చిత్తశుద్ధితో పనిచేస్తుందని ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని కమ్మనమోలు గ్రామంలో ఉపాధి పథకం, ఐసీడీఎస్ నిధులు రూ.7 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని, నంగేగడ్డలో రూ.7 లక్షలతో నూతనంగా నిర్మించిన అంగన్‌వాడీ భవనాన్ని, నంగేగడ్డలో ప్రపంచ బ్యాంక్ నిధులు రూ.1.20 కోట్లతో నూతనంగా నిర్మించిన మండలి వెంకటకృష్ణారావు రింగ్‌రోడ్డును, గ్రామంలో ఉపాధి పథకం, పంచాయతీ నిధులు రూ.6 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా నంగేగడ్డ గ్రామపంచాయతీ కార్యాలయంలో జరిగిన సభలో ఉపసభాపతి పాల్గొని మాట్లాడారు. గ్రామీణ అభివృద్ధి శాఖామాత్యులు నారా లోకేష్ పదవీ బాధ్యతలు చేపట్టాక రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో రోడ్ల నిర్మాణాలు, మౌలిక వసతుల కల్పనకు అధిక ప్రాధాన్యతనిస్తున్నారన్నారు. మహిళా సర్పంచ్ బావిరెడ్డి వెంకట నాగశ్రీలక్ష్మీ గ్రామాభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆమెను ప్రత్యేకంగా అభినందించారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సర్పంచ్ బావిరెడ్డి వెంకట నాగశ్రీలక్ష్మీ మాట్లాడుతూ గ్రామాభివృద్ధి కోసం ఎక్కువ నిధులు మంజూరు చే సినందుకు ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఆయన ఇచ్చిన పిలుపుతో గ్రామంలో స్వచ్ఛ కార్యక్రమాలు నిర్వహిస్తూ గ్రామాన్ని స్వచ్ఛతగా ఉంచే ప్రయత్నాలు చేస్తున్నామన్నారు.

అనంతరం ఉపసభాపతి బుద్ధప్రసాద్, ఎంపీపీ సజ్జా గోపాలకృష్ణ, అధికారులను సర్పంచ్ నాగశ్రీలక్ష్మీ, ఎంపీటీసీ బావిరెడ్డి వెంకటేశ్వరరావులు ఘనంగా సత్కరించారు. మండవ బాలవర్థిరావు, తలశిల స్వర్ణలత, తుంగల కోటేశ్వరరావు, కోలా హరిశ్చంద్రుడు, బొండాడ గణపతిరావు, మండలి ఉదయభాస్కర్, డీసీ ఛైర్మన్ అంబటి లక్ష్మణప్రసాద్, మోకా బుచ్చిబాబు, కొక్కిలిగడ్డ వెంకట్రాది, డీఈవో డి.దేవానందరెడ్డి, ఎంపీడీవో ఏ.ప్రసాద్, ఎంఈవో టి.రామదాసు, కార్యదర్శి కె.స్వామి, ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అపరంజి జ్యోత్స్న, పంచాయతీ రాజ్ శాఖాధికారులు పాల్గొన్నారు.



నంగేగడ్డలో రింగ్‌రోడ్డును ప్రారంభిస్తున్న ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్

స్వచ్ఛ కార్యక్రమాలు అభినందనీయం

స్వచ్ఛ కార్యక్రమాలను అవనిగడ్డ నియోజకవర్గంలో నిర్విఘ్నంగా నిర్వహించి రాష్ట్రంలోని పలు గ్రామాలకు ఆదర్శప్రాయంగా కార్యకర్తలు నిలిపారని మండలి బుద్ధప్రసాద్ అన్నారు. నంగేగడ్డలో స్వచ్ఛ కార్యక్రమాలు ప్రారంభించి 199 రోజులు పూర్తైన సందర్భంగా స్వచ్ఛ నంగేగడ్డ ఆధ్వర్యంలో పంచాయతీ కార్యాలయం వద్ద విజయోత్సవ సభ జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండలి మాట్లాడుతూ సర్పంచ్, ఎంపీటీసీలు, గ్రామస్థులతో కలసి ఇన్నిరోజులపాటు నిర్వహించటం హర్షణీయమన్నారు. చల్లపల్లి, నాగాయలంక గ్రామాల స్ఫూర్తితో స్వచ్ఛ నంగేగడ్డలో గ్రామస్థులతో కలసి కార్యక్రమాలను కొనసాగిస్తామన్నారు.

అన్న అమృతహస్తం అపహాస్యం


మీర్జాపురం రెండో సెంటర్లో అరకొరగా గర్భిణిలు


చాలీచాలని వంటగదుల్లోనే సరుకుల నిల్వ, వంటావార్పు


ప్రైవేట్ భవనంలో అంగన్‌వాడీకేంద్రం నిర్వహణ

నూజివీడు రూరల్: మహిళా శిశు సంక్షేమశాఖ పరిధిలో అన్న అమృతహస్తం పథకం అధికారుల తీరుతో అపహాస్యం పాలవుతోంది. పౌష్టికాహారం సరఫరా అంటూ ముక్కుపట్టిన బియ్యం సరఫరా చేస్తుండటంతో అన్నఅమృతహస్తానికి హాజరయ్యేందుకు గర్భవతులు, బాలింతలు విముఖత చూపుతున్నారు. ఇక పసికందులు మాట్లాడలేరని ఆ వచ్చిన బియ్యాన్నే సిబ్బంది వండి వార్చుతుండటం నూజివీడు మండలం మీర్జాపురం గ్రామంలో గురువారం ఆంధ్రజ్యోతి కంటపడింది. మండలపరిధిలోని మీర్జాపురం గ్రామంలో నాలుగు అంగన్‌వాడీకేంద్రాలు ఉండగా, ఒక్కచోటమినహా గర్భవతులు, బాలింతలు అన్న అమృతహస్తాన్ని వినియోగించుకుంటున్న దాఖలా కనిపించలేదు. వాటర్‌ట్యాంకు సమీపంలోని అంగన్‌వాడీకేంద్రంలో మెనూను పాటిస్తున్న దాఖలా లేదు. ఇక్కడ పాలు విరిగిపోయి అన్నం కాస్త చిమిడిపోయి కనిపించింది. ఇక్కడ గర్భవతులు, బాలింతలు హాజరు కాలేదు. 20 మంది పిల్లలకు 10 మంది మాత్రమే హాజరయ్యారు. కండ్రిక, గొల్లగూడెం సెంటర్లోమాత్రం పూర్తిస్థాయిలో హాజరు కనిపించగా వసతుల లేమి మాత్రం కొట్టొచ్చినట్లు కనిపించింది. అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించి మౌలిక సదుపాయాల కల్పన ఇటీవల ప్రభుత్వం గ్రామపంచాయతీలకు అప్పగించగా అవి అమలవుతున్న దాఖలా కనిపించలేదు. అంగన్‌వాడీకేంద్రాల్లో విద్యుత్‌బిల్లులు చెల్లించకపోవడంతో విద్యుత్ సరఫరాను ట్రాన్స్‌కో సిబ్బంది నిలిపివేయటం విశేషం. దీంతో బాలింతలు, గర్భిణిలు, చిన్నారులు తీవ్ర ఇక్కట్లను ఎదుర్కోవాల్సిన పరిస్థితి నెలకొంటోంది. ఇక కొన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో ఒక గదే ఉండటంతో సరుకుల నిల్వ, వంటావార్పు అక్కడే కొనసాగుతుండటం సైతం లబ్ధిదారులకు ఇబ్బందికరంగా మారింది.

- ముక్కుపట్టిన బియ్యమే పౌష్టికాహారం
- విముఖత చూపుతున్న గర్భిణిలు, బాలింతలు
- పిల్లల హాజరు అంతంత మాత్రమే

సెలవులో ఉన్నాను... రాగానే చర్యలు

నూజివీడు సీడీపీవో మంగమ్మ అంగన్‌వాడీ కేంద్రాల దుస్థితిపై వివరణ కోరగా కుటుంబసభ్యులు చనిపోవడంతో సెలవులో ఉన్నాను. రాగానే అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి చర్యలు చేపడతానని పేర్కొన్నారు.

భూగర్భ డ్రెయినేజి పైపుల ఏర్పాటు సక్రమంగా ఉండాలి

పంచాయితీరాజ్ ఇన్‌చార్జి ఎస్ఈ అశోక్‌కుమార్


సూచనలిస్తున్న ఇన్‌చార్జి ఎస్ఈ అశోక్‌కుమార్

పామర్రు : భూగర్భ డ్రెయినేజి పైపుల ఏర్పాటు లెవెల్స్‌ను సక్రమంగా పాటించాలని పంచాయితీరాజ్ ఇన్‌చార్జి ఎస్ఈ పి.అశోక్‌కుమార్ అన్నారు. నిమ్మకూరులో రూ. 2.5 కోట్ల వ్యయంతో జరుగుతున్న భూగర్భ డ్రెయినేజి పనులను గురువారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ సంస్థ సాంకేతిక నిపుణులతో ఆయన పలు విషయాలపై చర్చించారు. లెవెల్స్ సక్రమంగా ఉండాలని, పైపుల ఏర్పాటులో నిర్ధేశిత నాణ్యతా ప్రమాణాలను పాటించాలని, అవుట్‌లెట్‌ల ఏర్పాటులో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. కొత్తనిమ్మకూరు, పాత నిమ్మకూరు, ఎస్సీ కాలనీలను మూడు జోన్లుగా విభజించి పనులు నిర్వహిస్తున్నట్లు పీఆర్ డీఈఈ గొట్టాపు రఘురామ్ వివరించారు. 10.3 కిలోమీటర్ల పొడవునా డ్రెయినేజి ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఎస్ఎన్ పీవీసీ పైపులు సబ్‌లైన్లకు 160 మిల్లీమీటర్లు, మెయిన్‌లైన్లకు 200 మిల్లీమీటర్లు, గృహాలలోంచి డ్రెయిన్‌లో నీరు కలిపేందుకు 110 మిల్లీమీటర్లు డయా పైపులను వాడుతున్నామన్నారు.

పాత నిమ్మకూరులో 2, కొత్త నిమ్మకూరులో 5, ఎస్సీ కాలనీలో 1 అవుట్‌లెట్‌లను ఏర్పాటు చేస్తున్నామని, తొలుత పనులు ఎస్సీ కాలనీనుంచి ప్రారంభించామన్నారు. ఎఈఈలు బి. రామారావు, కిరణ్, సర్పంచ్ జంపాని వెంకటేశ్వరరావు, తెలుగుదేశం మండలాధ్యక్షుడు కుదరవల్లి ప్రవీణ్‌చంద్ర, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలకు వాణిజ్య విద్యుత్ బిల్లులా?


- వేలల్లో బిల్లులు వస్తున్నాయి
- విద్యార్థుల సౌకర్యాన్ని వాణిజ్యం కింద ఎలా లెక్కిస్తారు
- ఉపాధ్యాయుల ఆందోళన

తోట్లవల్లూరు : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం ఏర్పాటు చేసిన విద్యుత్ మీటర్లను కేటగిరి-2(వాణిజ్యం) కింద చేర్చి బిల్లులు ఇస్తున్న తీరు ఉపాధ్యాయులను అందోళనకు గురిచేస్తున్నాయి. వేలల్లో బిల్లులు వస్తుంటే ఎక్కడి నుంచి చెల్లించాలని ఉపాధ్యాయులు ప్రశ్నిస్తున్నారు. మండలంలోని అన్ని పాఠశాలలకు విద్యుత్ సౌకర్యం కల్పించారు. దాతల సహాయంతో తరగతి గదుల్లో ఫ్యాన్‌లు ఏర్పాటు చేశారు.


Cust.Chg: 45.0
Ele.Duty: 3.4
Fuel Charges: 0.0
Add.Surchage: 157.2
ED.Int: 0.0
Other Charges: 0.0
Loss/Gain: -0.17
Bill Amount: 783.0
Arrears.......
AR UPTO 31 MAR: 0.00
AR FROM 01 APR: 1627.00
Total.Amt: 783.00
Adj.Amount: - 0.00
Subsidy.Amt: - 0.00
NET AMT: 2410.00
SD Available: 315.00
ACD.Due: 490.00
Due Date: 31/08/2017
Disc Date: 16/09/2017
LP Amt: 436.00

విద్యుత్‌శాఖ ఇచ్చిన రూ.2410 బిల్లు

విద్యార్థులు ఫ్యాన్ గాలికింద కూర్చుని చదువుకుంటున్నప్పటికీ నెలాఖరుకి వచ్చే విద్యుత్ బిల్లు ఉపాధ్యాయులను ఖంగుతినిపిస్తోంది. మండలంలోని భద్రిరాజుపాలెం ఎంపీయూపీ పాఠశాలలో ఆగస్టు నెలలో రూ. 2410 బిల్లు వచ్చింది. మూడు నెలల బిల్లు కలిపి రూ.2410 వచ్చిందని ఉపాధ్యాయులు తెలిపారు. విద్యార్థులకు ఫ్యాన్‌లతో పాటు కంప్యూటర్‌లకు విద్యుత్ వినియోగించాల్సి వస్తోందని చెపుతున్నారు. వాణిజ్య అవసరాలకు వినియోగించే విద్యుత్‌కి కేటగిరి -2 కింద బిల్లులు ఇస్తారు. అదే గృహావసరాలకైతే కేటగిరి-1 కింద బిల్లు ఇస్తారు. పాఠశాలలో ఎలాంటి వ్యాపారాలు లేకున్నా వాణిజ్య బిల్లులు ఇవ్వటం శోచనీయమని పాఠశాలల ఉపాధ్యాయులు అంటున్నారు. గృహావసరాల విద్యుత్ రేట్ల పరిధిలోకి పాఠశాల విద్యుత్ మీటర్లను చేర్చాలని ఉపాధ్యాయులు కోరుతున్నారు.


భద్రిరాజుపాలెం ఎంపీయూపీ పాఠశాలలోని విద్యుత్ మీటర్

ఇది ప్రభుత్వ నిర్ణయం

ట్రాన్స్‌కో ఇన్‌చార్జి ఏఈ సుందరరావు

ఈ విషయమై మండల ట్రాన్‌కో ఇన్‌చార్జి ఏఈ సుందరరావుని వివరణ కోరగా రాష్ట్రమంతా ఇదే పాలసీ అమలవుతోందని, ఇక్కడ ఒక్కచోటే కాదన్నారు. ఉపాధ్యాయులందరూ ఒక వినతి పత్రం ఇస్తే ప్రభుత్వానికి పంపుతామని అన్నారు.

రాష్ట్రస్థాయి టెన్నికాయిట్ పోటీలకు బిళ్ళపాడు విద్యార్థులు



రాష్ట్రస్థాయిలో టెన్నికాయిట్‌కు ఎన్నికైన విద్యార్థులతో ఉపాధ్యాయులు

గుడివాడ రూరల్ : గుడివాడ రూరల్ మండలం బిళ్ళపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి టెన్నీకాయిట్ పోటీలకు ఎంపికైనట్టు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేష్ గురువారం తెలిపారు. ఈ నెల 16వ తేదీన నూజివీడు ఎస్ఆర్ఆర్ బాయ్స్ హైస్కూల్‌లో అండర్-14 సబ్ జూనియర్ టెన్నీకాయిట్ పోటీలు నిర్వహించారని, ఈ పోటీల్లో తమ పాఠశాల విజయం సాధించిందని చెప్పారు. ఈ నెల 19, 20, 21 తేదీలలో అనంత పురం జిల్లా కదిరిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు తమ విద్యార్థులు ఎంపికయ్యారని చెప్పారు. బాలుర విభాగంలో పి.రవికుమార్, టి. శ్రీనివాస్, బాలికల విభాగంలో టి.కావ్య, కె.హరిత, ఎం.సునంద, వి.రవళిక లు ఎంపికయ్యారని చెప్పారు. ఈ నెలలో జరిగే పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో విజయం సాధిస్తారని ఆశిస్తున్నానన్నారు. గ్రామ సర్పంచ్ అవ్వారు రేణుకాదేవి, గ్రామ పెద్దలు ఉపద్రష్ట రామశాస్త్రి, కో ఆప్షన్ సభ్యుడు కారే జోసఫ్, వ్యాయామ ఉపాధ్యాయులు ఎం వెంకటేశ్వరరావు, కృష్ణ తదితరులు విద్యార్థులను అభినందించారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌కు ముప్పాళ్ల విద్యార్థులు




చందర్లపాడు: మండలంలోని ముప్పాళ్ల జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన జిల్లా స్థాయి అథ్లెటిక్ పోటీల్లో వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శన కనపరిచారు. దీంతో వీరిని ఈనెల 19 నుంచి 21 వరకూ కడపజిల్లా ప్రొద్దుటూరులో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారిని సర్పంచ్ పంది సత్యావతి, ఉప సర్పంచ్ రాయిడి పోలయ్య, హెచ్ఎం ఎం ప్రసాద్, పీడీ గురునాథం అభినందించారు..

ముత్యాలమ్మకి చందనోత్సవం



జగ్గయ్యపేట: పట్టణంలో ముత్యాలమ్మ దేవస్థానంలో శ్రావ ణ మాస ఉత్సవాల్లో బాగంగా గురువారం అమ్మవారికి చందనోత్సవం నిర్వహించారు. అమ్మవారి ఉత్సవ, మూల విరాట్‌లను చందనంతో లేపనం చేశారు. అంతకుముందు ప్రత్యేక పూజలు, అభిషేకాలను దేవస్థానం చైర్మన్ అప్పన మణికుమార్ పర్యవేక్షణలో అర్చకులు మార్తి సాంబశివశాస్త్రి నిర్వహించారు. ప్రైవేట్ ఇంప్రూవ్‌మెంట్ కమిటీ సభ్యులు కొత్తా రమేష్, యర్రా శ్రీనివాసరావు, నోముల శివకుమార్ తదితరులు భక్తుల సందర్శనకు ఏర్పాట్లు చేశారు.



ఆకర్షిస్తున్న 12 అడుగుల విగ్రహం



శివపార్వతుల నడుమ కొలువైన గణనాథుడు



గణనాథులు ముస్తాబు

కూచిపూడి : వినాయక చవితి వేడుకలకు గణనాథులు ముస్తాబవుతున్నారు. రాజస్థాన్‌కు చెందిన కళాకారులు వివిధ ఆకృతుల్లో గణనాథుని ప్రతిమలు అందంగా, చూడముచ్చటగా తీర్చిదిద్దుతున్నారు. చిన్నసైజు విగ్రహాల నుంచి 12 అడుగుల విగ్రహాల వరకు తయారు చేసి భక్తులను ఆకట్టుకునే రీతిలో రంగులు అద్ది ముస్తాబు చేస్తున్నారు. ఈ విగ్రహాల తయారీలో ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కొబ్బరిపీచు, కర్రముక్కలు, రంగులు వినియోగిస్తారు. ఇప్పటికే గ్రామాల నుంచి వచ్చే భక్తులు తమకు నచ్చిన విగ్రహాలను ఎంపిక చేసుకుంటున్నారు. గడిచిన ఐదు సంవత్సరాల నుంచి తాము ఇదే రీతిలో కొనసాగుతున్నట్లు కళాకారులు తెలిపారు. ధర విషయంలో లాభార్జన కాకుండా కూలీ గిట్టే విధంగా చూసుకుని విగ్రహాలను విక్రయిస్తున్నట్లు తెలిపారు. పెరిగిన ఖర్చులతో కూలీ కూడా గిట్టడం లేదని కళాకారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వినాయక విగ్రహాల అమ్మకం అనంతరం షోకేసుల్లో పెట్టేకునే బొమ్మలు, ఇతర దేవుని విగ్రహాలు తయారు చేసి అమ్ముకుంటూ జీవనం సాగిస్తున్నామని తెలిపారు.

మట్టి విగ్రహాలే మేలు

కాలుష్యాన్ని నివారించేందుకు మట్టి విగ్రహాలు మేలన్న విషయాన్ని ప్రజల్లో చైతన్యం కలిగించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. రంగులు, ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్ తదితర పదార్థాలతో తయారు చేసిన విగ్రహాల కారణంగా నీటి, వాయు కాలుష్యం ఏర్పడి పర్యావరణానికి నష్టం జరిగే ప్రమాదముంది. కాలుష్య నివారణకు అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యాసంస్థలు ర్యాలీలు చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పించినట్లైతే కాలుష్యాన్ని కొంతవరకు నివారించవచ్చు.

కార్మికుల మోముల్లో కానరాని కళ

నూజివీడు టౌన్: మరో పదిరోజుల్లో గణపతి నవరాత్రులు ప్రారంభం కానుండటంతో రాజస్థాన్ నుంచి వచ్చిన కళాకారులు గణనాథుల విగ్రహాలను అందంగా తయారుచేస్తున్నారు. అయితే విగ్రహాల్లో వున్న రంగుల కళ కార్మికుల మోముల్లోమాత్రం కానరావడం లేదని విగ్రహాల రూపకర్త రామ్‌జీ రాథోడ్ ఆవేదన వ్యక్తం చేశారు. సుదూరప్రాంతాల నుంచి వచ్చి నెలలతరబడి విగ్రహాల రూపకల్పనలో నిమగ్నమవుతుండగా పెరిగిన ప్లాస్టర్ ఆఫ్ ప్యారిస్, కూలీల ఖర్చుల నేపథ్యంలో ఏ మాత్రం మిగిలే పరిస్థితి కనిపించటం లేదని అతడు పేర్కొంటున్నాడు. గత సంవత్సరాలతో పోలిస్తే ముడిసరుకు ధర విపరీతంగా పెరిగిందని, ఒక్కో విగ్రహం తయారీకి రూ.3 వేల నుంచి రూ.25వేల వరకు ఖర్చవుతోందని రామ్‌జీ రాథోడ్ పేర్కొన్నాడు. ఏదిఏమైనా విఘ్నాల అధిపతి వినాయకచవితి అందరి విఘ్నాలను తొలగించి వారి మోముల్లో ఆనందం తెప్పించాలని కోరుకుందాం.





విగ్రహాలకు రంగులు అద్దుతున్న రామ్‌జీ రాథోడ్

సినిమాలు

నటరాజ్	: రతీమన్మధులు
రేవతి	: గౌతమ్‌నంద
మినీ రేవతి	: నిన్నుకోరి
వినాయక్	: జయజానకినాయక
సిరికృష్ణ	: లై
సిరి వెంకట్	: ఫిదా
వెంకటేశ్వర	: నేనే రాజు నేనే మంత్రి
రామ్‌శాంతి	: నక్షత్రం
బృందావన్	: దువ్వాడ జగన్నాధం
రామరాజు	: టాయ్‌లెట్



నాగులేటి ఒడ్డున వేసుకున్న గుడారాలు

గుడారాలే ఆవాసం

ఏళ్ల తరబడి నాగులేటి ఒడ్డున నివాసం ● కూలీనాలీ చేసుకుని జీవనం సాగిస్తున్న ఎస్టీ కుటుంబాలు

మచిలీపట్నం-టౌన్: ఏళ్ల తరబడి గుడారాల్లోనే వీరి నివాసం. కూలీ నాలీ చేసుకుని జీవించే ఎస్టీ వర్గాలకు చెందిన ఈ బడుగు జీవులు స్థానిక నాగులేటి ఒడ్డున గుడారాలు వేసుకుని జీవిస్తున్నారు. వర్షం వచ్చినా, వడ గాల్పులు వీచినా, చలేసినా ఇవే వీరి ఆవాసం. దాదాపు 13 కుటుంబాలు ఈ గుడారాల్లో ఉంటున్నాయి. అక్కడ వంటా వార్పు, పడక. శివరాత్రి వస్తే పురపాలక సంఘ అధికారులు గుడారాలు తీసేస్తారు. అప్పుడు నాలుగైదు రోజులపాటు చెట్ల కింద, దేవాలయాల్లో తల దాచుకుంటారు. వీరి గురి ంచి పట్టించుకుని సమస్యలు తీర్చే వారే లేరు.



ఇళ్ల స్థలాలు ఇవ్వండి

శీలం జ్యోతి

మాకూ ఓట్లు ఉన్నాయి. ఇళ్ల స్థలాలు, ఇళ్లు ఇస్తే ఒక గూడు అమరిందనుకుంటాం. నాగులేటి ఒడ్డున దోమలు, పాముల మధ్య జీవితం గడుపుతున్నాం. మండే ఎండలకు, వర్షాలకు ఇబ్బందులు పడుతున్నాం. పాలకులపై గంపెడంత ఆశపెట్టుకున్నాం.



ఎవరూ పట్టించుకోవడం లేదు

మేడా పైడమ్మ

మా కష్ట సుఖాలు పట్టించుకునే నాధుడే లేడు. కనీసం అధికారులు కాని, ప్రజాప్రతినిధులు కాని ఎవరూ మా మొహం చూడటం లేదు. మాలో కొందరు వ్యవసాయ పనులు, కొందరు తాపీ పనికి వెళుతున్నారు. మానవతా దృక్పథంతో మమ్మల్ని ఆదుకోవాలి.




గుడారం బయట ఎండలోనే పిల్లల ఆట, పెద్దల నిద్ర



రైతులకు పాసు పుస్తకాలు అందిస్తున్న తహసీల్దారు నారదముని, ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ, సర్పంచ్ గడిదేశి సంధ్య

పెదపట్నంకు సాగునీరు ఇవ్వండి

గ్రామసభలో రైతుల వినతి

మచిలీపట్నం-రూరల్: గత మూడేళ్లుగా పంటలు లేక చాలా ఇబ్బంది పడుతున్నామని, ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలకు నీరిచ్చి ఆదుకోవాలని పెదపట్నం రైతులు తహసీల్దారు నారదమునికి విన్నవించారు. గురువారం పెదపట్నంలో జరిగిన మీ ఇంటికి - మీ భూమి గ్రామసభలో రైతులు ఈ మేరకు అర్జీ సమర్పించారు. దీనిపై తహసీల్దారు మాట్లాడుతూ, బంటుమిల్లి ఛానల్ ద్వారా సాగునీరు వెంటనే విడుదల అయ్యేలా ఉన్నతాధికారులను కోరనున్నట్టు చెప్పారు. ఏఎంసీ చైర్మన్ గోపు సత్యనారాయణ మాట్లాడుతూ, రైతు సమస్యలు సత్వరమే పరిష్కరించడానికి గ్రామ సభలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. ప్రతి రైతు ప్రభుత్వం అందించే రాయితీలు, సబ్సిడీ ఎరువులు, విత్తనాలు పొందేందుకు గ్రామసభలు దోహద పడతాయన్నారు. అనంతరం కానూరులో మీ ఇంటికి - మీ భూమి సర్పంచ్ గోపు వెంకటేశ్వరమ్మ ఆధ్వర్యంలో నిర్వహించారు. పెదపట్నం, కానూరులో 13 అర్జీలను గ్రామస్థులు అందజేశారు. రెండో విడత రెవెన్యూ గ్రామసభల్లో అర్జీ చేసుకున్న వారికి పాసు పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సభల్లో పెదపట్నం గ్రామసర్పంచ్ గడిదేశి సంధ్య, అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ మీనవల్లి నాగేశ్వరరావు, చేబోయిన సత్యనారాయణ, ఆర్ఐ బొర్రా అనురాధ, వీఆర్వో దివ్య, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ప్రశంసాపత్రం అందుకున్న జూనియర్ లెక్చరర్ నాగమణి



విజయవాడ రీజినల్ ఇంటర్మీడియట్ అధికారి కార్యాలయంలో జూనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న కె.నాగమణి ఉత్తమ సేవలకు గాను స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రశంసాపత్రం అందజేశారు. ఆగస్టు 15న బందరులో జరిగిన వేడుకలకు ఆమె రాలేక పోవడంతో ప్రశంసాపత్రంను జిల్లాపరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ, జేసీ గంధం చంద్రుడు చేతుల మీదుగా గురువారం కలెక్టరేట్‌లో అందుకున్నారు

- మచిలీపట్నం-టౌన్

నడిరోడ్డుపై విద్యుత్ స్తంభాలు

మచిలీపట్నం-టౌన్: బందరు పోర్టు రోడ్డు మధ్యలో విద్యుత్ స్తంభాలు ఉండటంతో వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఎదురవుతున్నాయి. రోడ్డు విస్తరణ చేసిన సమయంలో విద్యుత్ స్తంభాలను తొలగించకపోవడంతో రోడ్డు మధ్యలో అలానే ఉండిపోయాయి. విద్యుత్ స్తంభాలకు రెండో వైపున కార్లు పార్కింగ్ చేసుకుంటున్నారు. ఇలా వెడల్పాటి రోడ్డు స్తంభాల కారణంగా ఇరుకుగా మారింది. అధికారులు స్పందించి స్తంభాలను తొలగించి రోడ్డు పక్క వేయాలని ప్రజలు కోరుతున్నారు.



పోర్టు రోడ్డులో ఆటంకంగా ఉన్న విద్యుత్ స్తంభాలు



ఎమ్పీడీవో సూర్యనారాయణను సత్కరిస్తున్న చిన్నాపురం పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు విట్టంశెట్టి వెంకయ్య, గోవాడ కృష్ణ

ఎమ్పీడీవో సూర్యనారాయణకు సత్కారం

మచిలీపట్నం-రూరల్: బాధ్యతగా విధులు నిర్వర్తిస్తూ సంక్షేమ పథకాలను ప్రజలకు అందిస్తూ పలువురు జిల్లా కలెక్టర్ల నుంచి 25 సార్లు ఉత్తమ అవార్డులు పొందిన బందరు మండల ప్రజా పరిషత్ అధికారి జి.వి.సూర్యనారాయణను గురువారం ఆయన కార్యాలయంలో చిన్నాపురం పీఏసీఎస్ ఉపాధ్యక్షుడు విట్టంశెట్టి వెంకయ్య, గోవాడ కృష్ణ సత్కరించారు. పనితీరుతో ప్రజల మన్నన పొందడం, ప్రభుత్వాలు ఇచ్చిన లక్ష్యాలను సాధించడంతో ఉన్నతాధికారులు మంచి గుర్తింపు ఇచ్చారని ఎమ్పీడీవో అన్నారు.

పంటకాల్వ, డ్రెయిన్‌లో దట్టంగా గుర్రపుడెక్క

పొలాలకు అందని సాగునీరు

మచిలీపట్నం-టౌన్: బందరు పట్టణం నుంచి బందరుకోటకు వెళ్లే దారిలో ఉన్న పంట కాల్వలోనే కాకుండా డ్రెయిన్‌లో కూడా తూటుకాడ, గుర్రపుడెక్క దట్టంగా పెరిగిపోయింది. ఆగస్టు నెల మూడో వారం ప్రవేశించినా ఇంకా సాగునీరు సరిగా అందడం లేదని రైతులు అల్లాడుతున్నారు. పంట కాల్వల్లో గుర్రపుడెక్క దట్టంగా పెరగడంతో పొలాలకు నీరు సరిగా అందడం లేదు. బందరుకోటకు వెళ్లే దారిలో రోడ్డు కిరువైపులా ఒక పక్క పంట కాల్వలో, మరొక పక్క డ్రెయిన్‌లో గుర్రపుడెక్క పచ్చటి తివాచీ పరిచినట్టుగా ఉంది. ఖరీఫ్ సీజన్ ప్రారంభమైనప్పటికీ ఇంకా గుర్రపుడెక్క తొలగించలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.




బందరు కోటకు వెళ్లే దారిలో గుర్రపుడెక్కతో నిండిన డ్రెయిన్, పంట కాలువ

ఎల్‌హెచ్‌ఎంఎస్‌పై అవగాహన సదస్సు

మచిలీపట్నం-టౌన్: దొంగతనాలను అరికట్టేందుకు పోలీసుశాఖ ప్రవేశపెట్టిన లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టం (ఎల్‌హెచ్‌ఎంఎస్) ఎంతో దోహదపడుతుందని ఆర్‌పేట సీఐ వాసవి అన్నారు.

స్థానిక లేడీయాంప్తిల్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం విద్యార్థినులకు పోలీసుశాఖ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు యాప్ ఎలా డౌన్‌లోడ్ చేయాలో వివరించారు.

ఈ కార్యక్రమంలో సీఐతో పాటు ఎస్సై ఎండి.హబీబ్ భాషా, ప్రిన్సిపాల్ టి.దామోదర్, హరిబాబు తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు మిఠాయిలు పంపిణీ చేస్తున్న చైర్మన్ బాబాప్రసాద్

పాత్రికేయ వృత్తి పవిత్రమైనది

మునిసిపల్ చైర్మన్ బాబాప్రసాద్

మచిలీపట్నం-టౌన్: పాత్రికేయ వృత్తి ఎంతో పవిత్రమైనదని, ఈ వృత్తిలో ఉండి సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం ముదావహమని మునిసిపల్ చైర్మన్ మోటమర్రి బాబా ప్రసాద్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు 60వ వసంత వేడుకలు గురువారం స్థానిక కృష్ణవేణి ఐటీఐలో జరిగాయి. వేడుకల్లో బాబాప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం అన్నపూర్ణ వృద్ధాశ్రమంలో వృద్ధులకు పళ్ళు, మిఠాయిలు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీయూడబ్ల్యుజే రాష్ట్ర శాఖ కోశాధికారి ఎ.వి. శ్రీనివాసరావు, జిల్లా ఉపాధ్యక్షుడు పి.అశోక్‌కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా విభాగం జిల్లా అధ్యక్షుడు ఎన్.బాబు, కార్యవర్గ సభ్యులు జయకర్‌బాబు, కృష్ణచైతన్య, గిరి, అన్నపూర్ణ వృద్ధాశ్రమ వ్యవస్థాపకురాలు కరెడ్ల సుశీల, జిల్లా రచయితల సంఘం అధ్యక్షుడు గుత్తికొండ సుబ్బారావు, కృష్ణవేణి ఐటీఐ ప్రిన్సిపాల్ కొత్తగుండు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

కొన్ని ముందంజ.. కొన్నింటిలో వెనుకంజ

- ప్రభుత్వం నిర్దేశించిన 11 అభివృద్ధి కార్యక్రమాలపై ర్యాంకింగ్
- తాగునీరు, వీధి దీపాల్లో బందరు మునిసిపాలిటీ వెనుకంజ
- టౌన్‌ప్లానింగ్ విభాగానికి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం

మచిలీపట్నం-టౌన్: బందరు పురపాలక సంఘంలో ప్రభుత్వం నిర్దేశించిన 11 అభివృద్ధి కార్యక్రమాల్లో కొన్ని ముందంజలో ఉండగా, మరికొన్ని వెనుకంజలో ఉన్నాయి. స్పెషల్ గ్రేడు మునిసిపాలిటీ అయిన బందరులో అత్యవసరంగా ప్రజలకు కావాల్సిన వాటిలో తాగునీరు, వీధి దీపాలు వంటివి ఆశించిన విధంగా లేవని ప్రభుత్వం తేల్చింది. లక్షా 80 వేల జనాభా ఉన్న పురపాలక సంఘంలో 40 వేల వరకు తాగునీటి కుళాయిలు ఉన్నాయి. తాగునీరు అందించడంలో కొంత మేర వెనుకంజలో ఉంది. రాష్ట్రంలో చిన్న, పెద్ద మునిసిపాలిటీలు 110 ఉన్నాయి. వీటిలో 11 అభివృద్ధి కార్యక్రమాలకు ప్రభుత్వం ర్యాంకింగ్ ఇచ్చింది.

టౌన్‌ప్లానింగ్, సాలిడ్‌వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ప్రథమం

కొత్త ఇళ్ల కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసిన వెంటనే ఇవ్వడంలో మునిసిపల్ టౌన్ ప్లానింగ్ విభాగం రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానంలో నిలిచింది. చెత్తను ఎత్తే కార్యక్రమంలో కూడా ప్రథమ స్థానంలో నిలిచింది. చెత్తను ఎప్పటికప్పుడు ఎత్తేందుకు కావాల్సిన ట్రాక్టర్లు, పారిశుధ్య కార్మికులు సరిపడా ఉన్నారు. దీంతో సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్‌లో ప్రథమస్థానంలో నిలిచింది. త్వరితగతిన సామాజిక పెన్షన్లు మంజూరు చేయడంలో ఆరో స్థానంలో నిలిచింది.

తాగునీటి సరఫరాలో వెనుకంజ

తాగునీటి సరఫరాలో బందరు మునిసిపాలిటీ 101వ స్థానంతో దాదాపు చివరలో ఉంది. అడిగిన వారందరికీ కుళాయిలు ఇవ్వలేక పోవడం, తాగునీరు సక్రమంగా అందించలేక పోవడం ఇందుకు కారణం. గ్రీనరీ బాగానే పెంచుతున్నప్పటికీ తాజా గణాంక వివరాలు అందించడంలో సిబ్బంది వెనుకంజలో ఉండటంతో గ్రీనరీలో ర్యాంకు 78వ స్థానానికి పడి పోయింది.

వీధి దీపాలు కొన్ని ప్రాంతాలలో సక్రమంగా వెలగక పోవడంతో 63వ స్థానంలో నిలిచింది. ప్రజల భాగస్వామ్యంతో నిర్వహించే అభివృద్ధి కార్యక్రమాల్లో 51వ స్థానంలో నిలిచింది. స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో 32వ స్థానంలో ఉంది. ప్రజల నుంచి అందే ఫిర్యాదుల పరిష్కారంలో 17వ స్థానంలో నిలిచింది. పురసేవ యాప్‌లో అందిన సమస్యలను పరిష్కరించడంలో 16వ స్థానంలో నిలిచింది.

రాష్ట్ర స్థాయిలో నిర్దేశించిన 11 కార్యక్రమాల్లో రెండింటిలో ప్రథమస్థానంలో నిలవడం విశేషమయితే, మరికొన్నింటిలో వెనుకంజలో ఉండటానికి సిబ్బంది కొరత కారణంగా భావిస్తున్నారు. ఏది ఏమయినా గతంలో కన్నా బందరు పట్టణం అభివృద్ధి పథంలో సాగుతోంది.

సమిష్టి కృషితో అభివృద్ధి సాధిస్తున్నాం

ఎం.జస్వంతరావు, మునిసిపల్ కమిషనర్



రెండేళ్లుగా బందరు పట్టణంలో ఆశించిన విధంగా అభివృద్ధి కార్యక్రమాలు జరుపుతున్నాం. గతంలో కన్నా ఉద్యోగులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు జరుపుతున్నారు. అభివృద్ధి కార్యక్రమాలు రికార్డు చేసి పైకి పంపించడంలో సిబ్బంది ఆలస్యం చేస్తున్నారు. ఏది ఏమయినా గ్రీనరీ, వీధి దీపాలు, పురసేవలో రానున్న నెలల్లో బందరు ముందడుగున ఉంటుంది. ఇప్పటికే సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్, టౌన్‌ప్లానింగ్‌లో రాష్ట్రస్థాయిలో ప్రథమస్థానంలో ఉంది.

ఏడో వేతన సవరణ చట్టాన్ని అమలు చేయండి

అవనిగడ్డ: ఏడో వేతన సవరణ చట్టాన్ని అమలు చేయాలని డిమాండ్ చేస్తూ రెండో రోజైన గురువారం గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు సమ్మె చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, రెగ్యులర్ ఉద్యోగులకు ఇస్తున్న జీత భత్యాలు ఇవ్వాలని, ఖాళీ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

ఉద్యోగుల ధర్నా

కోడూరు: తపాల ఉద్యోగులు చేస్తున్న సమ్మె గురువారానికి రెండో రోజుకు చేరింది. స్థానిక పోస్టాఫీసు వద్ద ఉద్యోగులు ధర్నా నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే తమ డిమాండ్లను పరిష్కరించాలని కోరారు. కనీస వేతనాలు అందజేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగులకు వైసీపీ జిల్లా కార్యవర్గసభ్యులు పూతబోయిన చిన్నవెంకటేశ్వరరావు మద్దతు తెలిపారు.

విద్యార్థులకు టీకాలు

అవనిగడ్డ: స్థానిక నవజీవన్ పాఠశాలకు చెందిన 170 మంది విద్యార్థులకు తట్టు, పొంగు వ్యాధుల నివారణకు గురువారం వైద్య సిబ్బంది టీకాలు వేశారు.



బ్రాహ్మణ సంఘటన కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న కో-ఆర్డినేటర్ ఫణికుమార్. చిత్రంలో బోడవరపు ప్రసూన, మోపర్తి సుబ్రమణ్యం, తదితరులు

బ్రాహ్మణులు పెన్షన్ కోసం దరఖాస్తు చేయండి

కో-ఆర్డినేటర్ ఫణికుమార్

మచిలీపట్నం-రూరల్: బ్రాహ్మణులు పెన్షన్ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాలని బ్రాహ్మణ కార్పొరేషన్ కో-ఆర్డినేటర్ పి.వి.ఫణికుమార్ అన్నారు. స్థానిక రామానాయుడుపేటలోని బ్రాహ్మణ సంఘటన కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. 60 సంవత్సరాలు పైబడి, వార్షిక ఆదాయం 75 వేల రూపాయల కన్నా తక్కువ ఉంటే కాశ్యప పెన్షన్ స్కీమ్ ద్వారా కార్పొరేషన్‌కు ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలన్నారు. పేద బ్రాహ్మణ విద్యార్థులు బ్రాహ్మణ వెల్‌ఫేర్ కార్పొరేషన్ గాయత్రి విద్యా ప్రశస్తి పథకం ద్వారా దరఖాస్తును ఆగష్టు 31 లోగా చేసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో బ్రాహ్మణ కార్పొరేషన్ వాలంటీర్ చోడవరపు ప్రసూన, రాష్ట్రీయ బ్రాహ్మణ సంఘటన జిల్లా అధ్యక్షుడు మోపర్తి సుబ్రమణ్యం, ఎం.శోభనాద్రి, టి.వి.రాజారావు తదితరులు పాల్గొన్నారు.

గ్యాస్ సమాచారం

- నవ్య భారత్ ఎంటర్ ప్రైజెస్ గ్యాస్ సరఫరా తేదీ 17 వరకు, ఫోన్:254399, 254377, ఆన్‌లైన్ బుకింగ్ నెం.9440156789
- శ్రావ్య ఇండేన్ గ్యాస్ (బెల్ ఎదురు) 17 వరకు, ఫోన్: 224559, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- సోమేశ్వర ఎంటర్‌ప్రైజెస్ (ఇండేన్, సుకర్లాబాద్) 17 వరకు, ఫోన్:222828, 223536, ఆన్‌లైన్ బుకింగ్ 9848824365
- వరదరాజులు అండ్ సన్స్(రాజా సెంటర్) హెచ్‌పి గ్యాస్,ఏ రోజుకారోజు ఫోన్: 222726, 223131, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- విజేత ఎంటర్ ప్రైజెస్ చెమ్మనగిరిపేట (హెచ్‌పి), 17 వరకు, ఫోన్:222277, 223377, ఆన్‌లైన్ బుకింగ్ 9666023456
- లలిత భారత్‌గ్యాస్ ఏజన్సీస్, టౌన్‌హాలు ఎదురుగా, ఏ రోజుకా రోజు సరఫరా, ఫోన్: 222345, ఆన్‌లైన్ బుకింగ్ 9440156789

ఏవైనా సమస్యలు ఉంటే పౌరసరఫరాల డిప్యూటీ తహసీల్దారు 9642036773కు ఫోన్ చేయాలి

నంద్యాలలో భూమా గెలుపు తథ్యం

మచిలీపట్నం - టౌన్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానంద రెడ్డి గెలుపు తథ్యమని టీడీపీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ సులేమాన్ అన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో ఐదు రోజుల పాటు పాల్గొని వచ్చిన సులేమాన్ బుట్టాయిపేటలోని పార్టీ కార్యాలయంలో గురువారం జరిగిన సమావేశంలో మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. నంద్యాల ఓటర్లు తెలుగుదేశం ప్రభుత్వంపై పూర్తి విశ్వాసంతో ఉన్నారన్నారు. నంద్యాల ఎన్నికల ప్రచారంలో మంత్రి కొల్లు రవీంద్ర, ఎమ్మెల్సీ ఫరూక్ తదితరులు పాల్గొన్నారన్నారు.

ఈ సమావేశంలో పార్టీ నాయకులు షేక్ మౌలాలి, కాపుగంటి గోపీ, అల్లాభక్షు తదితరులు పాల్గొన్నారు.



టీడీపీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న పార్టీ రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి మహమ్మద్ సులేమాన్

బ్యాంకు ఉద్యోగుల సమ్మెకు సీఐటీయూ మద్దతు

చల్లపల్లి : బ్యాంక్ ఉద్యోగులు ఈ నెల 22న తలపెట్టిన సమ్మెకు సీఐటీయూ మద్దతునిస్తుందని దివి డివిజన్ కార్యదర్శి శీలం నారాయణరావు తెలిపారు. బ్యాంకుల ప్రైవేటీకరణ, విలీనాలను విరమించాలని, కార్పొరేట్ బాకీల వసూళ్లకు పార్లమెంటరీ కమిటీ సిఫార్సులు అమలు చేయాలని, ఎఫ్‌ఆర్‌డీఐ బిల్లును ఉపసంహరించాలని తదితర డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఉద్యోగులు యూఎఫ్‌బీయూ నాయకత్వంలో దేశవ్యాప్త సమ్మె చేస్తున్నారని చెప్పారు. సెప్టెంబర్ 15న చలో పార్లమెంట్ నిర్వహిస్తారని, సీఐటీయూ సంపూర్ణ మద్దతు తెలియజేస్తుందన్నారు.

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్‌ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కేటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్‌ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కేటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్‌ఇద్రిసి
సి) మెర్కేటర్ డి) హెకాటియస్
9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కార్టోగ్రఫి
సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకాశం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యూయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యూయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) అండ్రోమెడా డి) బెటిర్‌గ్లిక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ఫ్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సుమెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సుమైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హకిన్స్ డి) ఆల్ఫ్‌వెస్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ఫ్రోటోస్ఫియర్ బి) కరోనా
సి) క్రోమోస్ఫియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్ఫియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

1) సి	7) ఎ	13) బి	20) సి	27) ఎ	34) ఎ
2) బి	8) బి	14) బి	21) డి	28) డి	35) సి
3) సి	9) సి	15) డి	22) ఎ	29) సి	36) సి
4) ఎ	10) ఎ	16) ఎ	23) బి	30) ఎ	37) బి
5) బి	11) డి	17) సి	24) సి	31) బి	38) ఎ
6) డి	12) ఎ	18) డి	25) బి	32) ఎ	39) సి
		19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur- 613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్‌ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & ఛైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

ప్రతిఒక్కరూ అక్షర జ్ఞానం కలిగివుండాలి

పెడన-రూరల్ : ప్రతిఒక్కరూ అక్షరజ్ఞానం కలిగి ఉండాలని అక్షరకృష్ణ డీడీ ఎస్.సలీం అన్నారు. గురువారం కాకర్లమూడి యూపీ పాఠశాలలో సలీం విద్యార్థులతో ముచ్చటించారు. విద్యార్థుల హాజరు పరిశీలించారు. వనం-మనం కార్యక్రమంలో విద్యార్థులు భాగ స్వాములు కావాలని, విద్యతో పాటు పర్యావరణ పరిరక్షణ కోసం అందరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దంశెట్టి వాకాలరావు, హెచ్ఎం వక్కలంక రామకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'మీఇంటికి మీభూమి'ని సద్వినియోగం చేసుకోండి


రైతులతో మాట్లాడుతున్న తహసీల్దార్ భరత్‌రెడ్డి

కృత్తివెన్ను: భూ సమస్యలను పరిష్కరించుకొనేందుకు మీఇంటికి మీభూమి కార్యక్రమం రైతులకు చక్కటి అవకాశమని తహసీల్దార్ భరత్‌రెడ్డి అన్నారు. గురువారం కృత్తివెన్ను పంచాయతీలో మీఇంటికి మీభూమి కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు మీఇంటికి మీభూమిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనంతరం రైతుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ తమ్ము లక్ష్మీ, ఆర్ఐ త్రినాథ్, వీఆర్వో కుమార్, తదితరులు పాల్గొన్నారు.

● **పెడన-రూరల్:** మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం పేరుతో అధికారులే గ్రామాలకు వచ్చి ప్రజల సమస్యలు పరిష్కరిస్తున్నారని తహసీల్దార్ ఎం.వి.సత్య నారాయణ అన్నారు. గురువారం మీ ఇంటికి మీభూమి కార్యక్రమంలో భాగంగా పుల్లపాడు, దేవరపల్లి, రెవెన్యూ గ్రామాల్లో సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరికముక్కు జోజిబాబు, ఆర్ఐ అనిల్‌కుమార్, సర్వేయర్ పర్వీన్‌సుల్తానా, వీఆర్వో, కార్యదర్శులు పాల్గొన్నారు.


దరఖాస్తులు స్వీకరిస్తున్న మునిసిపల్ ఉద్యోగులు

కార్పొరేషన్‌కు రుణాలకు దరఖాస్తుల స్వీకరణ

పెడన : ఎస్సీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా రుణాలు మంజూరు చేసేందుకు గాను గురువారం మునిసిపల్ కార్యాలయంలో దరఖాస్తులు స్వీకరించారు. గత జూన్‌లో ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారి నుంచి గురువారం ఆఫ్‌లైన్ కాపీలు స్వీకరించారు. బీసీ, కాపులు, ఎస్సీలు, మైనార్టీలు కలిపి మొత్తం 197 మందికి 4 కోట్ల 32 లక్షల రూపాయల మేరకు రుణాలు మంజూరు చేస్తారు. కాగా, దరఖాస్తుదారులకు శనివారం ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు.

విద్యార్థులకు టీకాలు

పెడన-రూరల్ : చిన్నారుల్లో తట్టు, పొంగు నివారణ కోసం రూబెల్ల ఇంజక్షన్లు అందిస్తున్నారని నందమూరు హైస్కూల్ ప్రధానో పాధ్యాయురాలు రజనీకుమారి అన్నారు. గురువారం నందమూరు ప్రాథమిక హైస్కూల్ పాఠశాలలో చదువుతున్న 120 మంది విద్యార్థులకు పెడన పీహెచ్‌సీ వైద్య సిబ్బంది హెల్త్ సూపర్ వైజర్ పి.ఆచార్య నేతృత్వంలో విద్యార్థులు ఇంజక్షన్లు అందించారు. ఈ కార్యక్రమంలో ఎఎన్ఎం కె.ఉమాదేవి, లక్ష్మీ కాంతం, వీరమ్మ, నరసమ్మ పాల్గొన్నారు.

డ్రెయిన్ల పరిశీలన

పెడన : బీజేపీ నాయకులు గురువారం పట్టణంలో పర్యటించి డ్రెయిన్లను పరిశీలించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్తంగా ఉందన్నారు. డ్రెయిన్లలో సిల్టు తీయకపోవడంతో మురుగు పారుదల కావడం లేదన్నారు. పరిశుభ్రం చేయకపోవడంతో డ్రెయిన్లు దోమలకు నిలయాలుగా మారాయన్నారు. ఈకార్యక్రమంలో బీజేపీ నాయకులు వాకా వాసుదేవరావు, సురేష్ కుమార్, బేగం తదితరులు పాల్గొన్నారు.

క్యాంపస్ ఇంటర్వ్యూలు

పెడన-రూరల్ : నందమూరు శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం హైదరాబాద్‌కు చెందిన ఎరోస్ కంపెనీకి చెందిన హెచ్ఆర్ మమత సింగ్ ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈసీ, సీఎస్ఈ, ఈఈఈ, మెకానికల్, సివిల్ చదువుతున్న 170 మంది విద్యార్థులు ఇంటర్వ్యూల్లో పాల్గొన్నారు. విద్యార్థులకు ఆన్‌లైన్ ద్వారా ఇంటర్వ్యూలు నిర్వహించారు. వీటి ఫలితాలు వచ్చిన తరువాత రెండు మూడు రోజులలో మరోసారి ఇంటర్వ్యూలు నిర్వహించి తుది జాబితా విడుదల చేస్తారని ప్లేస్‌మెంట్ అధికారి ఆదిత్యకుమార్ తెలిపారు. విద్యా రంగంలో మక్కువ వున్న విద్యార్థులకు క్యాంపస్ ద్వారా ఉద్యోగ అవకాశాలు లభిస్తాయన్నారు.

కార్పొరేషన్‌కు రుణాలకు ఇంటర్వ్యూలు

పెడన-రూరల్ : మండలంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల ద్వారా రుణాలు కోసం దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండల రుణ కమిటీ నేతృత్వంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎస్సీ కార్పొరేషన్ నుంచి మండలానికి 38 యూనిట్లకు గాను 93.21 లక్షల రూపాయలు మంజూరు కాగా, 102 మంది అభ్యర్థులు హాజరయ్యారు. ఎంపీడీవో కె.వి.రామకృష్ణ, ఈవోఆర్డీ హరనాథ్‌బాబు, జడ్పీటీసీ సభ్యులు బుంగా నాగశ్రీనుబాబు, మార్కెట్ యార్డు ఛైర్మన్ గుడిసేవ రామారావు, సర్పంచ్‌లు శలపాటి ప్రసాద్, గరికముక్కు జోజిబాబు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

భూ సమస్యల పరిష్కారానికే మీ ఇంటికి మీభూమి

గూడూరు : భూ సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం మీ ఇంటికి మీభూమి కార్యక్రమం నిర్వహిస్తోందని తహసీల్దార్ రోజా అన్నారు. మండల పరిధిలోని ఆకులమన్నాడు, పోసినవారిపాలెం, లేళ్ళ గరువు గ్రామాల్లో గురువారం గ్రామసభ నిర్వహించారు. ఈసందర్భంగా ఆయా గ్రామాల్లోని రైతులు తమ పొలాలకు సంబంధించి ఆన్‌లైన్‌లో పట్టాదారు పాసు పుస్తకాల కోసం అర్జీలు అందజేశారు. ఆకులమన్నాడు, లేళ్ళగరవు సభల్లో సర్పంచ్‌లు పుప్పాల రాంబాబు, పుప్పాల రామ్మోహనరావు, ఎంపీటీసీ సభ్యులు రియాజిల్ రహమాన్, వీఆర్వో ప్రసాద్, బషీర్, పాల్గొన్నారు.


మీ ఇంటికి మీభూమిలో సమస్యలు అడిగి తెలుసుకుంటున్న తహసీల్దార్ రోజా

గ్రామ సమస్యలు తెలుసుకునేందుకే పల్లెనిద్ర

గూడూరు : గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న సమస్యలను పరిష్కరించే ఉద్దేశంతోనే కలెక్టర్ లక్ష్మీకాంతం పల్లెనిద్ర కార్యక్రమాన్ని ప్రవేశపెట్టారని జిల్లా ముఖ్య ప్రణాళికాధికారి బి.వెంకటేశ్వర్లు అన్నారు. గురువారం రాత్రి ఏడు గంటలకు మండల పరిధిలోని ఐదుగుళ్ళపల్లి గ్రామానికి పల్లె నిద్ర నిమిత్తం సీపీవో విచ్చేశారు. ఉన్నతాధికారుల దృష్టికి రాని అంతర్గత సమస్యలు పేరుకుపోయి ఇబ్బందులు పడుతున్న గ్రామీణ ప్రాంత సమస్యలను గుర్తించి ప్రజలకు మరింత సేవలు అందించేందుకే ఈ పల్లెనిద్ర ఉద్దేశమన్నారు. గూడూరు మండల పరిషత్ అధ్యక్షుడు కాసగాని శ్రీనివాసరావు, గ్రామ సర్పంచ్ రవికుమార్, ఎంపీటీసీ దారపురెడ్డి సత్యనారాయణ, ఇతర గ్రామ అధికారులతో కలసి వీధుల్లో పర్యటించారు. ఈ సందర్భంగా స్థానికులు తమ సమస్యలు ఏకరవు పెట్టారు. ఎల్ఈడీ బల్బులు ఏర్పాటుచేయాలని, ఇళ్ళ స్థలాలు పేదలకు కేటాయించాలని, మురుగు రోడ్లపైకి రాకుండా డ్రైనేజీలు నిర్మించాలని, తాగునీటి పైపు లైను అన్ని ప్రాంతాలలో ఏర్పాటు చేయాలని తదితర సమస్యలు ఏకరవు పెట్టారు. సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు కృషి చేస్తానని సీపీవో హామీ ఇచ్చారు. అనంతరం ఎంపీపీ కాసగానితో కలసి గ్రామంలో పల్లెనిద్ర చేశారు. కార్యక్రమంలో మండల ఏఎస్‌వో డి.శ్రీదీప్తి, వీఆర్వో రాజమోహన్, ప్రత్యేక కార్యదర్శి సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు వెలుగులోకి తేవడంలో పాత్రికేయులు కీలకపాత్ర

బంటుమిల్లి : ప్రజా సమస్యలు వెలుగులోకి తెచ్చి పరిష్కార మార్గం చూపడంలో పాత్రికేయులు కీలకపాత్ర పోషిస్తారని బంటుమిల్లి ఎస్సై డి.దుర్గా మహేశ్వరరావు అన్నారు. బంటుమిల్లి పంచాయతీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ సంఘానికి 60 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా అభినందనలు తెలు పుతూ కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో బంటుమిల్లి మం డల పాత్రికేయులు పాల్గొన్నారు.

గంగానమ్మ, పాలమ్మ విగ్రహ ప్రతిష్ఠ

బంటుమిల్లి : మండల పరిధిలోని మణిమేశ్వరం గ్రామంలో గ్రామ దేవతలైన గంగానమ్మ, పాలమ్మ దేవతల ప్రతిష్ఠా మహోత్సవాలు అనంతరం గురువారం భక్తులు చలి నైవేద్యాలు సమర్పించారు. ఉదయం గ్రామ పొలిమేరల్లో ఆన కట్టిన తరువాత గ్రామ పురవీధుల్లో ఊరేగింపు నిర్వహించారు. ఈనెల 20వ తేదీ వరకు జాతర మహోత్సవాలు జరుపుతున్నట్టు భక్త కమిటీ పేర్కొంది.

రామకోటేశ్వరరావుకు పీహెచ్‌డీ


రామకోటేశ్వరరావు

పెడన-రూరల్ : నందమూరు శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్న పి.రామకోటేశ్వర రావుకు ఆంధ్ర యూనివర్శిటీ పీహెచ్‌డీ ప్రదానం చేసింది. వ్యక్తి స్వరం ఆధారంగా వ్యక్తులను గుర్తించడం, వివిధ రకాల ప్రయోగాలతో పరిశోధన చేసి నివేదించడం వల్ల పీహెచ్‌డీ అందించారన్నారు. నందమూరు శ్రీ వాసవి ఇంజనీరింగ్ కళాశాలలో ఈసీఈ విభాగంలో అసోసియేట్ ప్రొఫెసర్‌గా పనిచేస్తూ ఆంధ్ర యూనివర్శిటీ ప్రొఫెసర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు సలహా మేరకు ఎనిమిది సంవత్సరాల పరిశోధనా ఫలితంగా పీహెచ్‌డీ అందుకున్నానన్నారు. కళాశాల కరస్పాండెంట్ కాకి కుమార్‌బాబు, డైరెక్టర్లు తమ్మన సాయి, బాబా, ప్రిన్సిపాల్ శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావును అభినందించారు.


తహసీల్దార్‌తో కలిసి కేక్‌ను కట్ చేస్తున్న ప్రెస్‌క్లబ్ సభ్యులు

ఘనంగా ఏపీయూడబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలు

కృత్తివెన్ను: ఏపీయూడబ్ల్యూజే వజ్రోత్సవ వేడుకలను గురువారం మండలంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్‌ల సంఘ 60వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని, కృత్తివెన్ను ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో పాత్రికేయులు వేడుకలను జరిపారు. కృత్తివెన్నులో తహసీల్దార్ భరత్‌రెడ్డితో కలిసి కేక్‌ను కట్ చేశారు. పాత్రికేయులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈకార్యక్రమంలో కృత్తివెన్ను సర్పంచ్ తమ్ము లక్ష్మీ, ఆర్.త్రినాథ్, జిల్లా కార్యవర్గ సభ్యులు పులగం కేశవులు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షులు ఈద శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

భారతమాతకు పూజలు

నందివాడ : దేశంలోనే అరుదుగా ఉన్న దేవాలయంగా ప్రసిద్ధిగాంచి మండలంలోని పోలుకొండ శివారు నాగ భూషణపురంలో ఉన్న శ్రీ భారతమాత మందిర విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. ప్రతిఏడాది అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వ హిస్తూ వస్తున్నారు. దేవాలయం శిథిలావస్థకు చేర డంతో జీర్ణోద్ధరణకు గ్రామస్తులు నడుంబిగించారు. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

చినఎరుకపాడులో పశువైద్య శిబిరం

గుడివాడ రూరల్ : ప్రభుత్వం పశు సంపదను కాపాడడానికి కృతనిశ్చయంతో ఉందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం బిళ్లపాడు గ్రామ పరిధిలో ఉన్న చిన ఎరుకపాడులో లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రగతి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా వైద్య శిబిరాలు నిర్వహించి ముందస్తుగా టీకాలు వేస్తున్నా మన్నారు. లయన్స్ క్లబ్, ప్రగతి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటుచేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రగతి అధ్యక్షుడు ఉప్పద్రష్ట రాంబాబు, కార్యదర్శి లోయ ఈశ్వరవెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రయోజనం 'మీ ఇంటికి మీ భూమి'

నందివాడ : మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంతో మం డలంలోని రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందని తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మీ ఇంటికి మీ భూమి ముగింపు గ్రామ సదస్సు గురువారం జరిగింది. తహసీల్దార్ మాట్లా డుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన మీ ఇంటికి మీ భూమితో రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. నగదు రహిత రేషన్‌లో లక్కీడ్రాప్ ద్వారా స్మార్ట్ ఫోన్ గెలుచుకున్న మహిళకు స్మార్ట్‌ఫోన్ అందచేశారు.ఈ కార్యక్రమంలో డీటీ కిషోర్, ఆర్ఐ ప్రసాద్, సర్వేయర్ శేషగిరిరావు, గ్రామ సర్పంచ్ తాడికొండ సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో రికార్డుల తనిఖీ



ఎరువుల విక్రయాల్లో ఈపాస్ వినియోగించకపోతే చర్యలు తీసు కుంటామని ఏవో శ్యామల అన్నారు. స్మార్ట్ విలేజ్ కార్య క్రమంలో భాగంగా జనార్ధన పురం గ్రామంలో గురువారం ఆమె పర్యటించారు. ఎరువుల దుకా ణాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. తప్పనిసరిగా ఎరువుల విక్రయాల్లో ఈపోస్ వినియోగించాలన్నారు. రైతులకు అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సువర్ణరాజు, తమిరిశలో ఈవోపీఆర్డీ నాగిరెడ్డిలు పర్యటించారు. - నందివాడ



చెక్కులను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

గుడివాడ రూరల్ : ప్రజందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం దొండపాడు గ్రామంలో కగ్గా రామకృష్ణకు రూ. 71 వేల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక రకాలుగా చేయూతనిచ్చి తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గోర్ల సత్యనారాయణ, టీడీపీ నాయకుడు అంగడాల సతీష్, దొండపాడు మాజీ సర్పంచ్ అడుసుమిల్లి వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.



పైపులైన్ కోసం తవ్విన గుంత వద్ద పైకిలేచిన చువ్వలు



పేరుకుపోయిన చెత్త

ప్రాణాంతకంగా ఎస్ఆర్ఎంటీ రోడ్డు

● బాలాజీ ఎన్‌క్లేవ్ సమీపంలో పైపులైన్ కోసం భారీ గోతులు ● అధికారుల నిర్లక్ష్యంతో స్థానికుల ఇక్కట్లు

గుడివాడ (రాజేంద్రనగర్) : గుడివాడ సత్యనారాయణపురంలోని ఎస్ ఆర్ఎంటీ రోడ్డులో పైపులైన్ల నిమిత్తం తవ్విన గుంతలు రెండు నెలలు కావస్తున్నా పూడ్చకపోవడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. ఎస్ఆర్ఎంటీ రోడ్డులో బాలాజీ ఎన్‌క్లేవ్ సమీపంలో రహదారి అస్తవ్యస్తంగా ఉండడం వలన రహదారిపై నీరు నిలిచి తటాకంలా కనిపిస్తుంది. రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రెయిన్ల నిర్మాణం చేపట్టారు. అయితే పైపులైన్ల కోసం రహదారిని లోతుగా తవ్వి పూడ్చకపోవడం వల్ల ఆ గుంతల్లో పలువురు పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా పైపులైన్ల కోసం తవ్విన ఈ గుంతలలోని ఐరన్ పైపులు పైకిలేచి ఉండడం ప్రమాదభరితంగా మారింది. వర్షాకాలం కావడం వల్ల గుంతల్లో నీరుచేరి ఉంది. ఏ క్షణాన ఏ చిన్నారి ఈ గుంతల బారిన పడతారోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తక్షణం అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

వాహనాలు వెళ్ళే పరిస్థితి లేదు



ఎస్‌వి వెంకటేశ్వరరావు

ఈ రహదారిలో రెండు నెలల క్రితం పైపులైన్ కోసం తవ్విన గుంతలు పూడ్చకపోవడం వలన కనీసం ద్విచక్ర వాహనం కూడా వెళ్లలేని పరిస్థితి నెలకొంది. చుట్టూ తిరిగి రావాల్సి వస్తుంది.

గోతులు పూడ్చాలి



బచ్చు పాండురంగారావు

ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయంగా ఉంది. చిన్న పిల్లలు వర్షంలో బయటకువస్తే జారి ఏ గుంతలో పడతారో, ఏ పైపు గుచ్చుకొని గాయా లవుతాయోనని భయంగా ఉంది. అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలి.

మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం

గుడివాడ టౌన్ : పురపాలక సంఘంలో ఔట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న నీలాపు నాగరాజు ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందాడు. ఈసందర్భంగా మున్సిపల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు తమ వేతనాలలో ఒకరోజు జీతం రూ. 42 వేలు నగదును స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో గురువారం చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కమిషనర్ ఎన్.ప్రమోద్‌కుమార్ చేతులమీదుగా మృతుని భార్య దుర్గకు అంద జేశారు. చైర్మన్ యలవర్తి మాట్లాడుతూ తోటి కార్మికుడు మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా నిలబడి ఆర్థికసహాయం అందించిన కార్మికులకు అభినందనలు అన్నారు. కార్మికులు ఐక్యతతో పనిచేసి ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు సహాయ సహకారాలు అందించుకోవాలన్నారు. మున్సిపాలిటీపరంగా వచ్చే బెనిఫిట్స్ ఏమైనా ఉంటే మృతుడి కుటుంబానికి అందిస్తామన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు చంద్రన్న బీమా ఒక వరంలాంటిదని, సహజ మరణానికి రూ. 2 లక్షలు, ప్రమాదంలో మృతిచెందితే రూ. 5 లక్షలు, చంద్రన్న బీమా ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ప్రతి అసంఘటిత కార్మికుడు రూ. 15 లు చెల్లించి చంద్రన్న బీమాలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి వెంకటకృష్ణారావు, శొంఠి రామకృష్ణ, బాజీబాషా, కాటి విశాలి, యూనియన్ నాయకులు వడ్డాది నాగరాజు, మాదుగుల రేణు శివకుమార్, ఏఐటీయూసీ నాయకుడు గూడపాటి ప్రకాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.



కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న తోటి కార్మికులు, చైర్మన్ యలవర్తి, కమిషనర్ ప్రమోద్‌కుమార్

రైతు రెవెన్యూ సభకు అపూర్వ స్పందన

గుడ్లవల్లేరు : రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామగ్రామాన నిర్వహిస్తున్న సదస్సులకు మంచి స్పందన లభి స్తుందని తహసీల్దార్ స్వర్ణమేరి అన్నారు. ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న ఎన్నో పాస్ పుస్తకాలకు సంబంధించిన సమ స్యలు ఈ సదస్సుల ద్వారా వెంటనే పరిష్కారమవుతున్నాయన్నారు. గురు వారం మామిడి కోళ్ళ రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ కార్య క్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కనక దుర్గ, జిల్లా టీడీపీ మహిళా కార్యదర్శి తోట రాధిక, మండల తెలుగు రైతు మాజీ అధ్యక్షులు తోట మల్లికార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	38	క్యారెట్	56	దోస	12	కంద	24
వంకాయ	24	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	22	బీట్‌రూట్	22
బీర	12	ఉల్లిపాయలు	20	చేమదుంప	25	కీరదోస	18
బెండ	20	గోరుచిక్కుడు	18	క్యాబేజి	18	బీన్స్	56
దొండ	15					కాప్సికం	46
కాకర	12						
మిర్చి	18						

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
● విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
● అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
● సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
● పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

సినిమాలు

భాస్కర్ 70ఎంఎం :	లై
భాస్కర్ 35 ఎంఎం :	జయ జానకి నాయక
శ్రీరామ్ :	ప్రతిక్షణం
శ్రీలక్ష్మి :	ఆన్‌బెల్
శ్రీ బ్రహ్మ :	గ్రీన్‌కార్డు
శ్రీ బాలాజీ :	ఇదేం దెయ్యం
ఆనంద్ (ఏసీ) :	డీజె
సింధూర(జి3) :	ఆనందోబ్రహ్మ
బొమ్మరిల్లు 70 ఎంఎం :	నేనే రాజు నేనే మంత్రి
మినీ బొమ్మరిల్లు :	జయ జానకి నాయక

శరవేగంగా అభివృద్ధి పనులు జరగాలి

● అధికారులకు మున్సిపల్ చైర్మన్ ఆదేశం ● సమస్యలపై కౌన్సిలర్లతో సమావేశం

గుడివాడ టౌన్ : పురపాలక సంఘంలోని 36 వార్డుల్లో చేపట్టిన అభివృద్ధి పనులు ఏమాత్రం అలసత్వం వహించకుండా శరవేగంగా జరగాలని అధికారులను మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆదేశించారు. చైర్మన్ చాంబర్‌లో గురువారం పట్టణాభివృద్ధిపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డుల్లో కోట్లాది రూపాయలతో సీసీ రోడ్లు, డ్రెయిన్లు, కల్వర్టులు, కమ్యూనిటీ హాల్స్ నిర్మాణాలకు శంకుస్థాపన చేశామన్నారు. కొన్ని పూర్తికాగా మరికొన్ని నిర్మాణ పనులు ప్రారంభించలేదని, ఎందుకు అడ్డంకులు వస్తున్నాయని అధికారులను ప్రశ్నించారు. సంబంధిత కాంట్రాక్టర్లు త్వరితగతిన పనులు పూర్తిచేసేందుకు ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఏ వార్డులో కూడా అభివృద్ధి పనులు ఆగడానికి వీలులేదన్నారు. శంకుస్థాపనలు చేసినప్పటికీ పనులు ప్రారంభించడం లేదంటూ పలువురు కౌన్సిలర్లు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు. ఇప్పటికైనా అధికారులు అలసత్వం వీడి అభివృద్ధి పనులు శరవేగంతో పూర్తిచేయాలని హెచ్చరించారు. సమావేశంలో పాల్గొన్న 9 మంది కౌన్సిలర్లు తమ తమ వార్డుల్లో ఉన్న సమస్యలను చైర్మన్‌కు వివరించారు. వార్డుల్లో ఆక్రమణలకు పెరిగిపోతున్నాయని, టౌన్ ప్లానింగ్ సిబ్బంది పట్టించుకోవడంలేదని ఆరోపించారు. టౌన్‌ప్లానింగ్ అధికారులు కూడా ఫీల్డ్ వర్క్‌లోకి వెళితే సమస్యలు అర్ధమవుతాయన్నారు. బంటుమిల్లిరోడ్డు విస్తరణ పనులు శరవేగంగా పూర్తి చేయాలన్నారు. విద్యుత్ స్థంభాలను త్వరితగతిన ఏర్పాటుచేయాలని ఎలక్ట్రికల్ ఏఈని కోరారు. తమ వార్డుల్లో శానిటేషన్‌పై అస్తవ్యస్తంగా ఉందని దృష్టి సారించాలని కౌన్సిలర్లు కోరారు. పట్టణంలో వైరల్ ఫీవర్‌తో అధిక శాతం మంది ఇబ్బందులు పడుతున్నారని, దోమలు విజృంభించకుండా స్ప్రేయింగ్, ఫాగింగ్ చేయించాలని చైర్మన్‌ను కోరారు. వర్షాకాలం వల్ల వైరల్ ఫీవర్ విజృంభిస్తున్నాయని, ఎక్కడా చెత్తగుట్టలు ఉండకూడదని, పూర్తిగా కాలువలు పూడికతీత పనులు చేయాలని, ఎప్పటి చెత్త అప్పుడు తొలగించాలని శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు.

అధికారులు ఫీల్డ్ వర్క్ చేయాలని, పేపర్ వర్క్‌పై దృష్టి వదులుకోవాలని చైర్మన్ సూచించారు. సమావేశంలో మున్సిపల్ కమీషనర్ ఎన్ ప్రమోద్ కుమార్, కౌన్సిలర్లు పొట్లూరి వెంకటకృష్ణారావు, వసంతవాడ దుర్గారావు, శొంఠి రామకృష్ణ, వెంపల హైమావతి, కుడకా రామలింగేశ్వరరావు, మున్సిపల్ ఎంఈ చౌదరి, డీఈ కుబియా, ఏఈ ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.


సమ్మెలో పాల్గొన్న డాక్ సేవక్ ఉద్యోగులు

కొనసాగుతున్న గ్రామీణ డాక్ సేవకుల సమ్మె

గుడివాడ టౌన్ : గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ స్థానిక హెడ్‌పోస్టాఫీసు వద్ద గురువారం సమ్మె నిర్వహించారు. డాక్ సేవక్ ఉద్యోగుల సంఘం యూనియన్ అధ్యక్ష, కార్యదర్శులు సిహెచ్.వి.ప్రసాద్, ఎస్.శివప్రసాద్ మాట్లాడుతూ జీడీఎస్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని, 8 గంటల పనిదినాలను కల్పించి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, పెన్షన్ సౌకర్యం, పిల్లలకు విద్య సౌకర్యం, ఉద్యోగులకు వైద్య సౌకర్యాలు కల్పించాలని కోరుతూ దేశ వ్యాప్తంగా 2.67 లక్షల మంది ఉద్యోగులు నిరవధిక సమ్మె చేపట్టినట్టు వారు తెలిపారు. గ్రామీణ డాక్ సేవక్ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించుకుంటే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు పి.జాన్‌కోటయ్య, ఎన్.ఈశ్వరకుమార్, జి.రూబెన్, పి.రమేష్, కృష్ణారావు, కృష్ణప్రసాద్, రావి తదితరులు పాల్గొన్నారు.

మల్లాయిపాలెంలో విష జ్వరాలు : ఎంపీడీవో

గుడివాడ రూరల్ : మల్లాయిపాలెం గ్రామంలో వైరల్ ఫీవర్‌లు ఉన్నాయని ఎంపీడీవో కె జ్యోతి అన్నారు. గురువారం మల్లాయిపాలెంలో వైరల్ ఫీవర్‌లు ఉన్నాయని ఎంపీడీవో, తహసీల్దార్, వైద్య బృందం ఇంటింటికి తిరిగి ఎంతమందికి వైరల్ ఫీవర్‌లు ఉన్నాయో వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ మల్లాయిపాలెంలో 9 మందికి వైరల్ ఫీవర్‌లు వచ్చాయని అధికారికంగా తెలిసిందన్నారు. వారికి సరైన చికిత్స చేయడానికి తమ వైద్య సిబ్బంది కృషి చేస్తున్నారన్నారు. తహసీల్దార్ అబ్దుల్ రెహమాన్ మస్తాన మాట్లాడుతూ ప్రతి వ్యక్తి కాచి చల్లార్చిన నీటిని తాగాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ అట్లూరి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రక్షిత తాగునీటి పైపులైన్‌లు క్లీన్ చేయిస్తాయని చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సాబెరుల్లాబేగ్, గ్రామస్థులు, వివిధ శాఖల అధికారులు, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది, కార్యదర్శి రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.


సత్కారం అందుకుంటున్న సువిశేశ్వరరావు

సీనియర్ జర్నలిస్టు 'గూడపాటి'కి ఘన సత్కారం

గుడివాడ టౌన్ : ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు (ఏపీయూడబ్ల్యుజె) 60వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా సీనియర్ జర్నలిస్టు గూడపాటి సువిశేశ్వరరావును పెదఎరుకపాడులోని ఆయన స్వగృహంలో గురువారం యూనియన్ జిల్లా కార్యవర్గ సభ్యుడు గూడపాటి రాజు ఆధ్వర్యంలో పలువురు పాత్రికేయులు దుశ్శాలువా, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. ఈసందర్భంగా సత్కార గ్రహీత మాట్లాడుతూ ప్రజా సమస్యలు వెలికి తీసేందుకు పాత్రికేయులు చిత్తశుద్ధితో పనిచేయాలన్నారు. విలువలతో కూడిన జర్నలిజాన్ని అందించేందుకు పాత్రికేయులు కృషి చేయాలని కోరారు.

మౌలిక వసతుల ఏర్పాటుకు కృషి చేయాలి


సర్పంచ్‌తో మాట్లాడుతున్న మండల ప్రత్యేక అధికారి డ్రైనేజీ ఈఈ చంద్రశేఖర్‌నాయుడు

గుడివాడ రూరల్ : గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పాటు చేయడానికి స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు కృషి చేయాలని మండల ప్రత్యేకాధికారి, డ్రైనేజీ ఈఈ చంద్రశేఖర్ నాయుడు అన్నారు. గురువారం స్మార్ట్ విలేజ్ ప్రోగ్రాం సందర్భంగా ఆయన రామనపూడిని సందర్శించారు. పంచాయతీ కార్యాలయాన్ని అంగన్ వాడీ, పాఠశాలలను సందర్శించి పరిశీలించి సూచనలు, సలహాలు అందించారు. ఆయన మాట్లాడుతూ తాగునీటి విషయంలో గ్రామస్థులకు స్వచ్ఛమైన నీటిని అందించడానికి పంచాయతీ కార్య వర్గం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈవోపీఆర్డీ శైలజ, సర్పంచ్ మసిముక్కు గోపాలకృష్ణ, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.


నినాదాలు చేస్తున్న సీపీఎస్ ఉద్యోగులు

మిలియన్ మార్చ్‌ను విజయవంతం చేయండి

గుడివాడ టౌన్ : సీపీఎస్ ఉద్యోగుల సమస్య పరిష్కారం కోసం సెప్టెంబర్ 1వ తేదీన విజయవాడలో శాంతియుతంగా జరిపే మిలియన్ మార్చ్‌లో గుడివాడ సబ్ డివిజన్‌లోని ప్రభుత్వ ఉద్యోగులందరూ పాల్గొని విజయవంతం చేయాలని సీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సిఎం దాస్ కోరారు. స్థానిక ఎన్జీవో హోంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్డీవో, ఆర్టీవో, సబ్‌రిజిస్ట్రార్, ప్రభుత్వాసుపత్రి, ఫైర్ ఉద్యోగులు, జ్యూడిషియల్, ఆర్‌అండ్‌బీ, ఎంఆర్‌వో తదితర ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న సీపీఎస్ ఉద్యోగులందరూ సమస్యల పరిష్కారం కోసం శాంతియుతంగా నిర్వహించే మిలయన్‌మార్చ్‌లో పాల్గొనాలని కోరారు. ర్యాలీ అనంతరం విజయవాడలోని బిషప్ అజరయ్యా స్కూల్‌లో జరిగే రాష్ట్ర మహాసభలో కూడా పాల్గొనాలని కోరారు. సీపీఎస్ రద్దు కోసం జరిగే మిలియన్ మార్చ్‌లో డివిజన్‌లోని పెదపారుపూడి, నందివాడ, పామర్రు, గుడ్లవల్లేరు, మండవల్లి, కైకలూరు, కలిదిండి, ముదినేపల్లి మండలాలలో పనిచేస్తున్న ప్రతి సీపీఎస్ ఉద్యోగి క్యాజువల్ లీవ్ పెట్టి సీపీఎస్ రద్దు కోసం జరిగే మిలియన్ మార్చ్‌లో పాల్గొనాలని, ఏపీ సీపీఎస్ ఈఏ జిల్లా అధ్యక్షుడు సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమంలో గుడివాడ శాఖ కార్యవర్గ సభ్యుడు బి.వి.రావు, దాసరి అర్చన, బి.శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షుడు కె.నాంచారయ్య, జిల్లా కౌన్సిలర్ కె.శివరామ్ ప్రసాద్, వై సురేష్, బి.వి.ఎస్.ప్రకాష్, కె.శ్రీమన్నారాయణ, విజయవాడ నగర శాఖ సభ్యులు, కట్టా హరీష్, సిహెచ్ నరసింహారావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాగంటి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పశువుల యజమానులతో సమావేశం నేడు

గుడివాడ టౌన్ : పట్టణంలో ప్రధాన రహదారుల్లో పశువులు సంచరిస్తూ వాహనచోదకులను, పాదచారులను భయబ్రాంతులకు గురిచేస్తున్నాయని, వాటి నియంత్రణకు పశువుల యజమానులతో శుక్రవారం సమావేశం నిర్వహిస్తున్నట్లు మున్సిపల్ కమిషనర్ ఎన్.ప్రమోద్‌కుమార్ గురువారం తెలిపారు. పట్టణంలో డివైడర్‌లపై పచ్చదనం కోసం మొక్కలు నాటడం జరుగుతుందన్నారు. గతంలో నాటిన మొక్కలకు పశువులు తినడం వల్ల మొక్కలు ఎదగలేదని, పర్యావరణానికి కూడా హాని జరిగిందన్నారు. ముఖ్యంగా అధిక జనసంచారం ఉన్న ప్రదేశాలలో పశువులు యథేచ్ఛగా రోడ్డుపై పడుకొని ట్రాఫిక్‌కు అంతరాయం కలిగించడంతో ప్రజలు ప్రమాదాల బారిన పడడం జరిగిందన్నారు. పశువుల నియంత్రణకు మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పశువుల యజమానులతో శుక్రవారం సాయంత్రం 4 గంటలకు సమావేశం నిర్వహిస్తామన్నారు. పట్ణణంలోని పశువుల యజమానులు, ఎన్జీవోలు సదస్సుకు హాజరు కావాలన్నారు.



ధర్నాకు బయలుదేరిన మున్సిపల్ ఉపాధ్యాయులు

సమస్యలు పరిష్కరించే వరకు ఉద్యమం ఆగదు

గుడివాడ (రాజేంద్రనగర్) : మున్సిపల్ ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారమయ్యే వరకు ఉద్యమం కొనసాగుతుందని ఎస్‌టీయూ జిల్లా .నాయకుడు డి.చంద్రశేఖర్ అన్నారు. గుడివాడ పురపాలక సంఘంలోని ఉపాధ్యాయులు మున్సిపల్ పాఠశాల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయుల సమాఖ్య ఆధ్వర్యంలో గురువారం గుంటూరు డీఎంఏ కార్యాలయం వద్ద జరిగే మహాధర్నాకు ఎస్‌టీయూ నాయకులు బయలుదేరారు. ఆయన మాట్లాడుతూ ఫ్యాప్టో ఆధ్వర్యంలో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 3 నుంచి రాష్ట్రంలోని మున్సిపల్ కార్యాలయం వద్ద ధర్నాలు చేశామన్నారు. అయినా స్పందన లేకపోవడంతో డీఎంఏ కార్యాలయం వద్ద మహాధర్నాకు పిలుపునిచ్చాన్నారు. ఈ ధర్నాకు ఎస్‌టీయూ నాయకులు పరసా శ్రీను, పి.వి.ఎన్.డి.ప్రసాద్, పూజేశ్వరరావు, మోహన్‌రావు, మడకా ప్రసాద్, ప్రకాష్‌బాబు, పాల్గొన్నారు.

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
   ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
   సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
   ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
   సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
   ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
   సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
   ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
   సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
   ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
   సి) హెకాటియస్ డి) మెర్కెటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
   ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
   సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
   ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
   సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
   ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
   సి) మెర్కెటర్ డి) హెకాటియస్
9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
   ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టొగ్రఫి
   సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
    ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
    ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
    ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
    సి) డోలనా సిద్ధాంతం
    డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
    ఎ) జార్జ్ అబ్జెలియోటర్
    బి) అలెన్‌శాండెజ్
    సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
    ఎ) లాప్లాస్ బి) ఇమాన్యూయెల్ కాంట్
    సి) చాంబర్లీన్ & మౌల్టాన్
    డి) రస్సెల్స్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
    ఎ) ఇమాన్యూయెల్ కాంట్ బి) లాప్లాస్
    సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



    ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
    సి) దుమ్ముధూళి కణాలను
    డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
    ఎ) హైడ్రా బి) క్లెస్టర్
    సి) అంఢ్రొమెడా డి) బెటిర్‌గ్లిక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
    ఎ) సూర్యుడు బి) సిరియాస్
    సి) ఫ్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
    ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
    సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
    ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
    సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km
21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
    ఎ) ఉర్సుమెజర్ బి) గ్రెట్‌బేర్
    సి) సప్తర్షి మండలం డి) ఉర్సుమైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
    ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
    ఎ) చైనా బి) గ్రీక్
    సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
    ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
    సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
    ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
    సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
    ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
    సి) స్టీఫెన్ హాకిన్స్ డి) ఆల్ఫ్‌వెస్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
    ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
    సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
    సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
    ఎ) హీలియం బి) నైట్రోజన్
    సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
    ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
    సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ఫ్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
    ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
    ఎ) 250 కాంతి సంవత్సరాలు
    బి) 250 మిలియన్ సంవత్సరాలు
    సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
    ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
    సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
    ఎ) ప్రోటోస్పియర్ బి) కరోనా
    సి) క్రోమోస్పియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
    ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
    సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
    ఎ) 147 మిలియన్ కి.మీ.
    బి) 149.5 మిలియన్ కి.మీ.
    సి) 152 మిలియన్ కి.మీ.
    డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
    ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
    సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
    ఎ) క్రోమోస్పియర్ బి) సూర్యాంకాలు
    సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
    ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
    ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
    సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
    ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
    సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

1) సి	7) ఎ	13) బి	20) సి	27) ఎ	34) ఎ
2) బి	8) బి	14) బి	21) డి	28) డి	35) సి
3) సి	9) సి	15) డి	22) ఎ	29) సి	36) సి
4) ఎ	10) ఎ	16) ఎ	23) బి	30) ఎ	37) బి
5) బి	11) డి	17) సి	24) సి	31) బి	38) ఎ
6) డి	12) ఎ	18) డి	25) బి	32) ఎ	39) సి
		19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్‌ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్‌ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

వసతిగృహాలను ఆహ్లాదకరంగా ఉంచండి

● పల్లెనిద్రలో డ్వామా పీడీ రాజగోపాలరావు

ముదినేపల్లి: ప్రభుత్వ వసతిగృహాల్లో విద్యార్థులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ, మండల ప్రత్యేక అధికారి రాజగోపాలరావు అధికారులకు సూచించారు. పల్లెనిద్రలో భాగంగా స్థానిక బీసీ బాలుర వసతిగృహంలో గురువారం రాత్రి నిద్రచేశారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందుతున్న సేవలు, కల్పిస్తున్న సదుపాయాలను ఎంపీడీవో మణికుమార్‌తో చర్చించారు. స్టడీ రూమ్‌లో విద్యుత్ సదుపాయాన్ని మెరుగుపరచాలని, ఫ్యాన్‌ల సౌకర్యం పెంచాలని, హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ సురేష్‌బాబును ఆదేశించారు. చదువుకునే గదిలో ఆహ్లాదకర వాతావరణం కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. కుకింగ్ రూమ్, ఆవరణ, మరుగుదొడ్లను ఆయన పరిశీలించారు. విద్యార్థుల్లో నైపుణ్యాలను పీడీ పరిశీలించారు. భోజన సదుపాయం ఎలా ఉంటుందని ప్రశ్నించగా బాగానే ఉంటుందని విద్యార్థులు తెలిపారు. దాతల సహకారంతో మరిన్ని సదుపాయాలను పెంచాలని ఆయన సూచించారు. ఉపాధి హామీ ఏపీవో పి రాంప్రసాద్, పంచాయతీ ఈవో చిరంజీవి పాల్గొన్నారు.

మత్స్యకారులకు ప్రత్యేక రుణాలు పంపిణీ చేయండి

● అధికారులకు గ్రామస్థుల వినతి



చటాకాయలో మాట్లాడుతున్న ఆనందబాబు

కైకలూరు: జిల్లా పంచాయతీ, కోఆపరేటివ్ అధికారి ఎన్.వి. ఆనందబాబు గురువారం రాత్రి మండలం లోని చటాకాయ గ్రామంలో పల్లెనిద్ర చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలపై గ్రామస్థులతో చర్చించారు. ప్రభుత్వ పథకాలు అమలవుతున్న తీరు, రేషన్, పెన్షన్లు, పావలావడ్డీ రుణాలు, తాగునీరు, రహదారులు సమస్యలపై ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ప్రజలు కొల్లేరు మత్స్యకారులకు ప్రత్యేక రుణాలు పంపిణీ చేయడంతో పాటు, ఉపాధి పనులను కల్పించాలని కోరారు. కొల్లేరు అభయారణ్య పరిధిలో ఉండడం వలన ఉపాధి పనులు చేసేందుకు అటవీశాఖ అధికారులు ఆంక్షలు విధిస్తున్నారని, వాటన్నిటిని అధిగమించి పని దినాలను కల్పించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు వివరించారు. దీనిపై ఎన్నో సంవత్సరాలుగా అధికారులు, ప్రజా ప్రతినిధుల దృష్టికి తీసుకువెళ్ళినప్పటికి పరిష్కారం కాలేదని ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. జాతీయ రహదారి నుంచి గ్రామంలోకి వచ్చే రహదారికి రెండు కిలోమీటర్ల మేర వీధి లైట్లు లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, రాత్రి సమయంలో మహిళలు, విద్యార్థులు తీవ్ర అవస్తలు పడుతున్నట్టు చెప్పారు. ఎంపీపీ బండి సత్యవతి, ఎమ్డీవో ఆర్. దివాకర్, ఈవోపీఆర్‌డి జి. అరుణ్‌కుమార్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ కృష్ణారావు, అంగన్‌వాడీ సిబ్బంది, ఏఎన్ఎంలు, డ్వాక్రా సీసీలు, సర్పంచ్ ఘంటసాల వెంకటసుబ్బరాజు, తదితరులు పాల్గొన్నారు.


కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

సామూహిక కుంకుమ పూజలు

కైకలూరు: స్థానిక శ్యామలాంబ ఆలయంలో గురువారం సామూహిక కుంకుమ పూజలను అత్యంత వైభవోపేతంగా నిర్వహించారు. పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన సుమారు 300 మంది మహిళలతో అర్చకుడు రుద్రపాక భీమ్‌కిషోర్‌శర్మ శాస్త్రోక్తంగా పూజలు జరిపించారు. అమ్మరజిత అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ మేనేజర్ శింగనపల్లి శ్రీనివాసరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ జంపన రామలింగరాజు, కెకెబాబు పర్యవేక్షించారు. ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు, పలువురు ప్రముఖులు పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.

ప్రాకార మండపానికి శంకుస్థాపన

కలిదిండి : కలిదిండిలో వేంచేసి ఉన్న పాతాళ భోగేశ్వరస్వామి ఆలయ ఆవరణలో రూ. 30 లక్షలతో నిర్మించే ప్రాకార మండపానికి ఆలయ మేనేజర్ సింగనపల్లి శ్రీనివాసరావు గురువారం శంకుస్థాపన


శంకుస్థాపన చేస్తున్న ఆలయ మేనేజర్ సింగనపల్లి శ్రీనివాసరావు

చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దాతల విరాళాలతో ప్రాకార మండపాన్ని నిర్మిస్తున్నామన్నారు. ఆలయ చైర్మన్ అడివి వెంకట గంగాధర శర్మ, మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ తాడినాడ బాబు, ఎంపీటీసీ సభ్యుడు రత్నారావు, నీటి సంఘం అధ్యక్షుడు పేకేటి సత్యనారాయణ, నంబూరి నాగబాబు, శ్రీరామమూర్తి, చిట్టూరి నాగేశ్వరరావు, శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

గంగానమ్మ జాతర ప్రారంభం


కైకలూరులో జాతరను ప్రారంభిస్తున్న మాజీ ఎమ్మెల్యే జయమంగళ

కైకలూరు: కైకలూరులో వేంచేసియున్న గంగానమ్మ ఆలయంలో గురువారం మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ విశేష పూజలు నిర్వహించి జాతర మహోత్సవాలను ప్రారంభించారు. ఉత్సవాలను ఈ నెల 20 వరకు నిర్వహిస్తారు. అమ్మవారికి కైకలూరుకు చెందిన కెవిఎన్ఎం నాయుడు, జెట్టి శ్యామ్‌కుమార్, తెలగంశెట్టి శ్రీనివాసరావు పట్టువస్త్రాలను సమర్పించారు. ఈ సందర్భంగా జయమంగళ మాట్లాడుతూ, గ్రామ ఇలవేల్పుగా వెలుగొందుతున్న గంగానమ్మ జాతరను భక్తిశ్రద్ధలతో జరుపుకోవాలని అన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు బొమ్మనబోయిన విజయలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ సామర్ల శివకృష్ణ, బీజేపీ మండల అధ్యక్షుడు అడవి వెంకటకృష్ణ, ఎంపీటీసీ సభ్యుడు పైడిమర్రి రాధాకృష్ణ, వైసీపీ నియోజకవర్గ కన్వీనర్ దూలం నాగేశ్వరరావు, ఆలయ కమిటీ సభ్యులు తులసి పూర్ణ, పిచ్చుకుల సుబ్బారావు, శ్యామ్, కర్రేటి ఫణి పాల్గొన్నారు.

మండవల్లిలో ఘనంగా అమ్మవారి జాతర

మండవల్లి: మండవల్లిలో యాదవ్‌ల ఆధ్వర్యంలో గంగానమ్మజాతర మహోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. సంప్రదాయబద్ధంగా దేవతమూర్తులకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. డప్పుల వాయిద్యాలు, యువత చిందులు, కేరింతల మధ్య అమ్మను ప్రధాన వీధుల్లో ఊరేగించారు. ఉదయాన్నే పుంతలో ముసలమ్మగా కొలిసే ప్రదేశంలోనూ, గంగానమ్మ దేవస్థానంలోని మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. సాయంత్రం పండివంటకాలతో అమ్మవారికి పూజకార్యక్రమాన్ని నిర్వహించారు. యాదవ్ యూత్ నాయకులు చేబోయిన వెంకటేశ్, బొమ్మనబోయిన రాజేష్, మసిముక్కల వెంకటేశ్వరరావు, తదితరులు పాలొల్గొన్నారు.


మండవల్లిలో దేవతామూర్తులకుపూజలు చేస్తున్న భక్తులు

కొల్లేరు ఆక్రమణలపై అధికారుల బృందం పరిశీలన

కైకలూరు: కొల్లేరు అభయారణ్య పరిధిలో ఆక్రమణలపై అధికారులు ఆరా తీశారు. గురువారం రెవెన్యూ, ఆటవీశాఖ అధికారులు సంయుక్తంగా క్షేత్రస్థాయిలో ఆక్రమణలను పరిశీలించారు. ఇటీవల జరిగిన సమావేశంలో కలెక్టర్ లక్ష్మీకాంతం.. కొల్లేరు అభయారణ్య పరిధిలో ఆక్రమణలు, అక్రమ చేపల సాగుపై పరిశీలన చేసి సక్రమమైన నివేదికను అందజేయాలని గుడివాడ ఆర్డీవో చక్రపాణిని ఆదేశించారు. ఈ నేపథ్యంలో అధికారుల బృందం కైకలూరు మండలం వడ్లకూటితిప్ప, కొల్లేటికోట, మండవల్లి మండలంలోని పలు గ్రామాల్లో ఆక్రమణకు గురైన ప్రదేశాలను పరిశీలన చేశారు. ఎన్ని ఎకరాల్లో భూమి సాగు చేస్తున్నది, ఇటీవల నూతనంగా గట్ల నిర్మాణం చేసిన చెరువులను గుర్తించి కలెక్టర్‌కు నివేదిక అందచేయనున్నారు. స్పెషల్ డీఎఫ్‌వో బెనర్జీ, ఏలూరు డీఎఫ్‌వో సాయిబాబు, ఏసీఎఫ్ ఎన్. రామచంద్రరావు, రేంజర్ బి. విజయ, రెవెన్యూ అధికారులు బృందంగా పర్యటించారు.

మరుగుదొడ్ల నిర్మాణం పూర్తిచేయాలి

కైకలూరు: మరుగుదొడ్ల నిర్మాణంలో నిర్ధేశించిన లక్ష్యాలను పూర్తి చేయాలని జిల్లా కోఆపరేటివ్ అధికారి ఎన్.వి ఆనందబాబు అన్నారు. స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం వివిధ శాఖ అధికారులతో ఆయన సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆనందబాబు మాట్లాడుతూ, అన్ని గ్రామాల్లోనూ మరుగుదొడ్ల నిర్మాణాన్ని పూర్తి చేయడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ ప్రసంశపత్రాన్ని అందుకున్న ఆనందబాబును ఎమ్డీవో ఆర్. దివాకర్ వివిధ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ఘనంగా సన్మానించారు.

ఎంఆర్ వ్యాక్సిన్ సద్వినియోగం చేసుకోవాలి

కైకలూరు: తట్టు, పొంగు నివారణకు ప్రభుత్వం ఎంఆర్ టీకాలను ప్రవేశపెట్టిందని వీటిని సద్వినియోగం చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే జయమంగళ వెంకటరమణ అన్నారు. గురువారం ఆటపాక శ్రీ చైతన్య స్కూల్‌లో రూబెల్లా, మిజిల్స్ వ్యాక్సినేషన్ కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా జయమంగళ మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాల లోపు కలిగిన పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్‌ను తప్పని సరిగా వేయించాలని అన్నారు. గతంలో ఈ వ్యాక్సిన్‌కు ప్రజలు వేలాది రూపాయిలు ఖర్చు చేసి పిల్లలకు అందించే వారని, ప్రభుత్వం ఉచితంగా ఈ టీకాలను అందిస్తుందని, అవగాహనతో పిల్లల తల్లిదండ్రులు ప్రతి ఒక్కరికి టీకాలు వేయించాలన్నారు. జడ్పీటీసీ సభ్యురాలు విజయలక్ష్మి, ప్రిన్సిపాల్ పి. బలరామ్, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

చిత్తశుద్ధితో సంక్షేమ పథకాలు అమలు చేయాలి

డ్వామా పీడీ రాజగోపాలరావు

ముదినేపల్లి: ప్రభుత్వ పథకాల అమలుకు వివిధ శాఖల అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని, అర్హులైన ప్రతి వ్యక్తి పథకాల ఫలితాలు పొందే విధంగా చర్యలు తీసుకోవాలని డ్వామా పీడీ రాజగోపాలరావు ఆదేశించారు. స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం సాయంత్రం స్థానిక పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ విన్నకోటి శ్రీహరిరావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పీడీ మాట్లాడుతూ, వివిధ శాఖల అధికారులు తమ శాఖల ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవాలని, లేకుంటే లబ్ధిదారులకు పథకాల ఫలితాలు సక్రమంగా అందే అవకాశం ఉండదని పేర్కొన్నారు. గృహనిర్మాణం, పెన్షన్‌ల పంపిణీ, స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమాలకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. గ్రామంలో పెన్షన్‌లు అందుతున్న తీరు తదితర అంశాలపై అధికారులతో చర్చించారు. పలువురు పెన్షన్‌లను, గృహాల మంజూరును పెంచాలని కోరారు. ఎంపీడీవో మణికుమార్, పంచాయతీ కార్యదర్శి చిరంజీవి, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ షహనాజ్, డీపీవో రాంప్రసాద్ అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు పెంచాలి

మండవల్లి(ప్రత్తిపాడు): మొక్కల పెంపకంతోనే భావితరాల భవిష్యత్‌కు బంగారు పునాది వేసిన మహనీయులవుతారని, అందరూ ఆదర్శప్రాయంగా, సేవధృక్పథంతో ముందుకు వచ్చి మొక్కలను పెంచేందుకు చొరవ చూపాలని తహసిల్దార్ మధుసుధనరావు సూచించారు. ప్రత్తిపాడులో గురువారం తహసిల్దార్, ఎంపీపీ సాకే జెసింత మొక్కలు నాటారు. సర్పంచ్ తేరా చంద్రకాంతం, ఆర్ఐ చేబోయిన ఆంజనేయులు, పంచాయితీ అధికారి ధర్మాయ్య పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలకు వంటసామాగ్రి


వంటసామాగ్రి పంపిణీ చేస్తున్న భాస్కరరాజు

మండవలి (భైరవపట్నం): భైరవపట్నం పరిధిలోని అంగన్‌వాడీ కేంద్రాలకు పంచాయతీ నిధులతో కొనుగోలు చేసిన వంటసామాగ్రిని గురువారం కృష్ణా జిల్లా చేపల రైతుల అసోసియేషన్ కార్యదర్శి గాదిరాజు భాస్కరరాజు పంపిణీ చేశారు. పంచాయతీ కార్యాలయం వద్ద జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో శోభనాద్రిపురం అగ్రహారం, నీలగిరిపట్నం, భైరవపట్నం అంగన్‌వాడీ కేంద్రాలకు వంటసామాగ్రిని అందజేశారు. టీడీపీ గ్రామ అధ్యక్షుడు సత్యనారాయణ పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి పరీక్షలు

పామర్రు : కురుమద్దాలి ఎస్‌వీఎస్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులకు, స్థానికులకు గురువారం కంటి పరీక్షలు నిర్వహించారు. గుంటూరు మెడికల్ కళాశాల ప్రొఫెసర్ కోలా విజయశేఖర్ ఆధ్వర్యంలోని బృందం పాఠశాలలోని 82 మంది విద్యార్థులకు, 31 మంది స్థానికులకు పరీక్షలు నిర్వహించారు. నలుగురు విద్యార్థులకు చూపు సమస్య ఉందని గుర్తించారు. తగు సూచనలు చేశారు. మందులు ఉచితంగా అందజేశారు. ఆకుకూరలు, పండ్లు అధికంగా తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లంకపల్లి శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది నాగమణి, శ్యామలరావు, ఉపాధ్యాయులు అనూరాధ, సౌజన్య, శిరీష తదితరులు పాల్గొన్నారు.

ఎన్నాళ్ల కెన్నాళ్లకు..



ఉప్పోడి చెరువుకు జలకళ

(పమిడిముక్కల)

మూడు సంవత్సరాల నుంచి చుక్క నీరులేకుండా ఎండిపోయిన ఉప్పోడి చెరువు జలకళను సంతరించుకొంది. మేడూరు శివారు మంటాడ-లంకపల్లి ఆర్‌అండ్‌బీ రోడ్డు పక్కన ఉన్న ఈ చెరువు ద్వారా గతంలో పంచాయతీకి ఆదాయం సమకూరేది. మూడు సంవత్సరాలుగా నీరు లేకపోవడంతో ఆదాయం వేలల్లో కోల్పోవాల్సి వచ్చింది. ఇటీవల కాలంలో అప్పుడప్పుడూ కురిసిన వర్షాలకు నీరు చెరువులోకి చేరటం.. ఆ తర్వాత ఎండిపోవడం షరామామూలుగా మారింది. వారం కింద కురిసిన వర్షానికి చెరువులో అడుగులోతు మేరకు నీరు చేరగా మూడు రోజులుగా పెద్దగా వర్షం కురవటంతో చెరువులోకి నీరు వచ్చి చేరింది. గతంలో చెరువును లీజుకు తీసుకున్న పాటదారుడు చెరువు ఎండిపోవటంతో మినుము సాగు చేయటం విశేషం. చెరువులో పశువులను దింపి మేపుకొంటున్నారు. పశుకాపరులు. మరింత వర్షం కురిస్తే చెరువు పూర్తి స్థాయిలో నిండుతుంది. దాంతో తిరిగి చేపల పెంపకం ద్వారా పంచాయతీకి ఆదాయాన్ని సమకూర్చే అవకాశం ఉందని అంటున్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమిపూజ

పామర్రు : ఉపాధి హామీ, 14వ ఆర్థిక సంఘం నిధులతో 11వ వార్డులో నిర్మిస్తున్న సీసీరోడ్డుకు గురువారం భూమిపూజ చేశారు. విజయవాడ రోడ్డులోని ప్రసన్న కళాశాల సమీపంలో రూ. 6.50 లక్షలతో రహదారిని నిర్మిస్తున్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఆరేపల్లి శ్రీనివాసరావు, పంచాయతీ సభ్యురాలు ఎం.రమాదేవి, కార్యదర్శి ఈడే వీరహనుమాన్‌గౌడ్, ప్రిన్సిపాల్ సంగెపు వెంకట్రామయ్య, పూడి అప్పారావు పాల్గొన్నారు.



భూమిపూజలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు 21, 22న

పామర్రు : ఎస్సీ, ఎస్టీ, బీసీ, కాపు, మైనార్టీ, క్రిస్టియన్ మైనార్టీ రుణాలకు ఈ నెల 21, 22తేదీల్లో బ్యాంకర్లతో పామర్రు మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో జానకిదేవి తెలిపారు. ఇండియన్ ఓవర్సీస్ బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, ఎస్‌బీఐ, సప్తగిరి గ్రామీణ, కేడీసీసీ తదితర బ్యాంకు అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారు. దరఖాస్తుదార్లు అప్లికేషన్, అర్హత ధ్రువీకరణ పత్రాలు, రేషన్, ఆధార్‌లతో హాజరు కావాలన్నారు.

93 శాతం ఎంఆర్ వ్యాక్సిన్ పూర్తి

తోట్లవల్లూరు : మండలంలో జరుగుతున్న ఎంఆర్ టీకాల కార్యక్రమాన్ని గురువారం వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ మానిటరింగ్ ఆఫీసర్ డాక్టర్ వంశీకృష్ణ పరిశీలించారు. తోట్లవల్లూరులో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, వల్లూరుపాలెం, గరికపర్రు గ్రామాల్లో పాఠశాలల్లో టీకాలను పరిశీలించారు. ఇప్పటికి 93 శాతం పూర్తయిందని వైద్య సిబ్బంది తెలిపారు. నెలాఖరుకు వందశాతం పూర్తి చేయాలని, ఎవరైన మిగిలిపోతే సెప్టెంబరు8వ తేదీలోపు అంతపూర్తి చేయాలని వంశీకృష్ణ సూచించారు.

అందరి సహకారంతో గ్రామాభివృద్ధి

ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన

గోపువానిపాలెం (పమిడిముక్కల): దాతలు, గ్రామస్థులు సమన్వయంతో పనిచేస్తే గ్రామాల్లో మౌలిక వసతులు ఏర్పడి, అభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అన్నారు. గోపువానిపాలెంలో గురువారం ఎమ్మెల్యే మాట్లాడుతూ తాళ్ళచెరువును గ్రామస్థుల సహకారంతో అభివృద్ధిచేసి, తద్వారా వచ్చిన విరాళం రూ. 6లక్షలుతో ఉపాధి హామీ పథకంలో రూ. 60 లక్షలకు 1200 మీటర్ల సిమెంట్ రోడ్డు వేసుకునేందుకు నిధులు సమకూరటం అభినందనీయమన్నారు. గోపువానిపాలెం ప్రజలను స్ఫూర్తిగా ఇతర మైనర్ పంచాయతీలు ప్రతిపాదనలతో ముందుకు వస్తే తమ వంతు సహకారం అందజేస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మెరసనమెట్ల దుర్గమ్మ, సర్పంచ్ యార్లగడ్డ శివరామకృష్ణ, తాడంకి మాజీ సర్పంచ్ జక్కా శ్రీనివాసరావు, ఎంపీడీవో తుంగల స్వర్ణలత, ఈవోపీఆర్డీ విద్యాధరి తదితరులు పాల్గొన్నారు.



విరాళం అందజేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

పంచాయతీకి రూ. 6లక్షల విరాళం అందజేత

గ్రామపెద్దలు యార్లగడ్డ వీరభద్రరావు, శివరామకృష్ణ చెరువు తాలూకు పంచాయతీకి విరాళంగా రూ.6 లక్షలు ఎమ్మెల్యే కల్పన ద్వారా సర్పంచ్, కార్యదర్శులకు అందజేశారు.

మద్దివాడలో ఇటీవల మృతి చెందిన పార్టీ కార్యకర్త నందిపు దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కల్పన పరామర్శించారు. ప్రసాద్ చిత్రపటానికి పూలమాల వేసిన నివాళులర్పించారు.

అస్సెస్సీలో కృష్ణాష్టమి వేడుకలు

పామర్రు : అస్సెస్సీ ఇంగ్లీషు మీడియం ఉన్నత పాఠశాలలో కృష్ణాష్టమి వేడుకలను గురువారం వైభవంగా నిర్వహించారు. చిన్నారి బాలలు కృష్ణులు, గోపికల వేషధారణతో సందడి సృష్టించారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉట్టి కొట్టి తల్లిదండ్రుల సమక్షంలో ఆటపాటలు ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు సిస్టర్ సునీచాకో, అసిస్టెంట్ ప్రధానోపాధ్యాయురాలు యానియమ్మ, కల్పన, మెర్సీ, స్టాఫ్ ప్రెసిడెంట్ రవి, పీఈటీలు మట్టా గ్లాడిసన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



బాలకృష్ణులు, గోపికల వేషధారణలో చిన్నారులు

భూ సమస్యలు పరిష్కరించుకోండి

'మీ ఇంటికి మీ భూమి' గ్రామసభలో తహసీల్దార్ పద్మాకుమారి

పామర్రు : రెవెన్యూ శాఖ గురువారం రాపర్లలో మీ ఇంటికి మీ భూమి గ్రామసభ నిర్వహించింది. తహసీల్దార్ ఎం. పద్మా కుమారి మాట్లాడుతూ భూ సంబంధిత పత్రాల సమస్యల పరిష్కారానికి ఈ కార్యక్ర మాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అడంగళ్లలో మార్పుల కోసం సరైన ఆధారా లను సమర్పిస్తే, వెంటనే పరిష్కరిస్తా మన్నారు. పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేశారు. నగదు రహిత వినియోగానికి ప్రోత్సాహకంగా ప్రభుత్వం అందజేసిన స్మార్ట్ ఫోన్లు పంపిణీలో సర్పంచ్ పోతన కమలకుమారి, సూపరింటెండెంట్ నాగ భూషణం, ఆర్ఐ ఆనంద్‌కుమార్, వీఆర్వోలు కానుకొల్లు రామారావు, సరోజిని, శివ, రాంబాబు, సురేష్, టీడీపీ సీనియర్ నాయ కుడు పోతన భోగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు. జమీదగ్గుమిల్లిలో మీ ఇంటికి మీ భూమి నిర్వహించారు.



రాపర్లలో పాస్‌బుక్ అంజేస్తున్న తహసీల్దార్ పద్మాకుమారి

వల్లూరుపాలెంలో 9 అర్జీలు

వల్లూరుపాలెం(తోట్లవల్లూరు) : వల్లూరుపాలెంలో గురువారం మీ ఇంటికి మీ భూమి గ్రామసభ జరిగింది. రైతులు వివిధ సమస్యలపై 9 అర్జీలు అందజేశారని తహసీల్దార్ జి.భద్రు తెలిపారు. సర్పంచ్ మాదల రంగారావు, వీఆర్వోలు గోపాలకృష్ణ, సూరిబాబు, కార్యదర్శి గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.



అర్చన చేస్తున్న అర్చకుడు

శ్రీమహాలక్ష్మికి కుంకుమ పూజ

మంటాడ (పమిడిముక్కల): మంటాడలో శ్రీమహాలక్ష్మి అమ్మవారికి లక్షకుంకుమార్చన అత్యంత వైభవంగా జరిగింది. శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో అమ్మవారికి లక్షకుంకుమార్చన జరిగింది. గతనెల 31నుంచి మహోత్సవాలు జరుగుతున్నాయి. ఉత్సవాలు ముగింపు సందర్భంగా గురువారం అమ్మవారికి దివ్యపంచామృతస్నపన, సమష్టి లక్షకుంకుమార్చన తదితర విశేషపూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రహదారుల వెంట చెత్త తొలగింపు

పాములలంక(తోట్లవల్లూరు) : పాములలంకలో జ్వరాల విజృంభిస్తుండడంతో గురువారం పంచాయతీ సిబ్బంది రహదారుల వెంట పెంటపోగులు, మట్టిని తొలగించారు. జేసీబీ, ట్రాక్టర్ ఏర్పాటే చేసి సిమెంటు రహదారులపై పెంటపోగులను తొలగించి ఊరి చివరకు తరలిస్తున్నారు. రామాలయం ముందు సిమెంటు రోడ్డుపై రెండువైపులా మట్టి పెద్దఎత్తున ఉండటంతో వర్షం వస్తే రోడ్డు బురదగా తయారవుతోంది. ఈవోపీఆర్డీ ఎ.అరుణకుమారి, కార్యదర్శి అశోక్, చాగంటిపాడు కార్యదర్శి రంగారావు పనులను పర్యవేక్షించారు.



గ్రామం చివరకు ట్రాక్టర్‌తో పెంటకుంపుల తరలింపు

పామర్రులో సినిమాలు

శివరామ: జయ జానకిరామ
గగన్‌మహల్: నేనేరాజు.. నేనే మంత్రి

గ్యాస్ సమాచారం

శ్రీ ప్రియ ఇండేన్, పామర్రు
ఏరోజుకారోజు, ఫోన్:254333
సెల్ నెం. 98488 24365

పామర్రు రైతుబజారు ధరలు

టమాట 39.00, వంగ 24.00, బెండ 18.00, పచ్చిమిర్చి 26.00, కాకర 15.00, బీర 12.00, కాలిఫ్లవర్ 10/12.00, క్యాబేజి 20.00, క్యారెట్ 57.00, దొండ 16.00, బంగాళాదుంప 14.00, ఉల్లిపాయలు 20.00, గోరుచిక్కుళ్ళు 18.00, దోస 14.00, సొర 6/5.00, పొట్ల 12/10.00, అరటి 8/7.00, చిక్కుళ్లు హైబ్రిడ్ 22.00, చామదుంప 27.00, మునగ 6/5, కంద 25.00, బీట్‌రూట్ 25.00, కీర దోస 20.00, బీన్స్ 48.00, కాప్సికం 48.00, నిమ్మకాయలు (12)12/10.00, కొత్తి మీర 10/5, పొదీన 8/4, ముల్లంగి 6.00, చిలకడదుంప 17.00.

జనరిక్ మందులు అందుబాటులో ఉంచండి

● దుకాణాన్ని తక్షణం తిరిగి ప్రారంభించాలి ● ఆహార సలహా సంఘ సమావేశంలో ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన

పామర్రు : తక్కువ ధరలో మందులు అందరికి అందుబాట్లో ఉండేలా స్థానిక జనరిక్ మందుల దుకాణాన్ని సక్రమంగా నిర్వహించాలని ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన అధికార్లను ఆదేశించారు. దుకాణాన్ని సత్వరమే తిరిగి ప్రారంభించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రెవెన్యూ కార్యాలయంలో గురువారం మండల స్థాయి ఆహార సలహా సంఘ సమావేశం జరిగింది. సంఘ సభ్యుడు పి.ఎం.ఎస్. ప్రసాద్ మాట్లాడుతూ పామర్రులో ఏర్పాటుచేసిన జనరిక్ మందుల దుకాణం నిర్వహణ సక్రమంగా లేదు. ఎప్పుడూ మూసే ఉండడంతో పేదలకు ప్రయోజనం చేకూరడంలేదన్నారు. మధ్యాహ్న భోజన పథకంలో ప్రభుత్వ మెనూ ప్రకారం గుడ్లు, నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. జిల్లాను పొగరహితంగా ప్రకటించినప్పటికి మండలంలో ఇంకా 471 మందికి గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాల్సి ఉందన్నారు. వారు కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నా ఫలితం ఉండడంలేదన్నారు.

ఎమ్మెల్యే కల్పన మాట్లాడుతూ జనరిక్ మందుల దుకాణం సక్రమంగా నిర్వహించకపోవడంపై సంబంధిత అధికార్లను ప్రశ్నించారు. నిర్వహణ సక్రమంగా లేకపోతే ఇతరులకు కేటాయించే



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కల్పన

అవకాశాన్ని పరిశీలించాలని ఏపీఎంకు సూచించారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం సక్రమంగా నిర్వహించేలా ఉపాధ్యాయులు చొరవ చూపాలన్నారు. నెల వ్యవధిలో అందరికీ గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని ఏజెన్సీ నిర్వాహకులను ఆదేశించారు. సలహా సంఘ సభ్యులు పలువురు మాట్లాడుతూ కిరాణా షాపుల్లో ధరల బోర్డులు, రైతుబజార్లో ధరలు తెలుపుతూ డిజిటల్ బోర్డులు ఏర్పాటు చేయాలని, పురుషుల పేరుతో గ్యాస్ కనెక్షన్లు ఇవ్వాలని, రేషన్ కార్డులపై గతంలో ఇచ్చిన విధంగా కిరోసిన్, పంచదార, పామాయిల్ వంటి నిత్యావసరాలు ఇవ్వాలని, రైతుబజార్లో ఖాళీ స్టాల్స్‌ను అర్హులతో భర్తీ చేయాలని కోరారు. ప్రతి 3నెలలకు జరిగే సలహా సంఘ సమావేశంపై ముందస్తు సమాచారం ఇవ్వాలన్నారు. సమావేశంలో తహసీల్దార్ ఎం.పద్మా కుమారి, ఎంపీపీ దగ్గుపాటి ఉష, జడ్పీటీసీ సభ్యురాలు పొట్లూరి శశి, ఎంపీడీవో జానకిదేవి తదితరులు పాల్గొన్నారు.

మొవ్వ పీహెచ్‌సీలో డీఎంఅండ్‌హెచ్‌వో

మొవ్వ (కూచిపూడి): మొవ్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎం అండ్ హెచ్‌వో ఎన్.వి.ఎస్.శాస్త్రి గురువారం ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా రోగులకు అందుతున్న వైద్యసేవల గురించి వైద్యాధికారి శివరామకృష్ణారావును అడిగి తెలుసుకున్నారు. వైద్యశాల శిథిలావస్థకు చేరిన విషయాన్ని విలేకర్లు ఆయన దృష్టికి తీసుకెళ్లగా, అంచనాలు రూపొందించి ప్రతిపాదనలు పంపినట్లైతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. సిబ్బంది కొరత గురించి శివరామకృష్ణారావు డీఎం అండ్ హెచ్‌వో దృష్టికి తీసుకెళ్లగా సమస్య పరిష్కారానికి కృషి చేస్తానన్నారు.



వైద్యశాల పరిసరాలను పరిశీలిస్తున్న శాస్త్రి

పచ్చదనంతో పర్యావరణ పరిరక్షణ

మొవ్వ (కూచిపూడి): వాతావరణ కాలుష్య నివారణకు, పర్యావరణ పరిరక్షణకు మొక్కలు ఎంతగానో దోహదం చేస్తాయని మొవ్వ వీఎస్‌ఆర్ ప్రభుత్వ డిగ్రీ, పీజీ కళాశాలకు చెందిన ఎస్‌సీసీ ప్రోగ్రామ్ అధికారి డాక్టర్ రజనీకాంత్ అన్నారు. ఎన్‌సీసీ క్యాడెట్లుతో కలసి కళాశాల ఆవరణలో 50 మొక్కలు నాటించారు.



కళాశాలలో మొక్కలు నాటుతున్న ఎస్‌సీసీ క్యాడెట్లు



ఉపాధ్యాయులకు క్రీడా సామగ్రి అందజేస్తున్న ప్రసాద్‌బాబు

విద్యతోపాటు క్రీడలపై ఆసక్తి కల్పించాలి

● మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌బాబు

పెదపారుపూడి: విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించాలని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌బాబు అన్నారు. విద్యా వనరుల కేంద్రంలో ప్రభుత్వం అందజేసిన క్రీడా సామగ్రిని మండలంలోని 41 పాఠశాలలకు గురువారం ఆయన ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ప్రసాద్‌బాబు మాట్లాడుతూ స్కూల్ కాంప్లెక్స్‌లను బలోపేతం చేయాలన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో విద్యాబోధనచేయాలన్నారు. అలాగే ఆయా పాఠశాలల్లో మంచి క్రీడాకారులను త యారుచేసి జిల్లా, రాష్ట్రస్థాయిలో ప్రతిభ చూపే విధంగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి : హరీష

పెదపారుపూడి : పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని జడ్పీటీసీ సభ్యురాలు మూల్పూరి హరీష అన్నారు. దోసపాడులో డీఆర్‌డీఏ ఆధ్వర్యంలో పంపిణీ చేసిన మొక్కలను గురువారం ఆమె పంచాయతీ కార్యాలయం వద్ద నాటారు. అనంతరం మాట్లాడుతూ నాటిన ప్రతి మొక్కకు జియోటాగింగ్ చేయడం జరుగుతుందన్నారు. మూడు సంవత్సరాల పాటు మొక్క పూర్తి బాధ్యతలు డ్వాక్రా మహిళలు తీసుకుంటారన్నారు. మొక్కలు పర్యవేక్షించినందుకు డ్వాక్రా మహిళలకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ వేతనాలు ఇవ్వడం జరుగుతుందన్నారు.

సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కుల అందజేత

కూచిపూడి: పెదపూడి గ్రామానికి చెందిన ఇద్దరి మహిళలకు వైద్యఖర్చుల నిమిత్తం సీఎం రిలీఫ్‌ఫండ్ చెక్కులను ఎమ్మెల్యే ఉప్పులేటి కల్పన గురువారం అందజేశారు. పెదపూడికి చెందిన తాతా విజయలక్ష్మికి మోకాళ్ల శస్త్రచికిత్స కోసం రూ.67,400, కనజం నాగజ్యోతికి వైద్యఖర్చుల నిమిత్తం రూ.1,32,000 చెక్కులను అందజేశారు. కార్యక్రమంలో తాతా దుర్గాప్రసాద్, యనమదల రామ్మోహనరావు, పర్చూరి లాల్ కిషోర్, జోగి శ్రీనివాసరావు, తాతా శివాజి పాల్గొన్నారు.

గుట్కాలు, పాన్‌పరాగ్ విక్రయిస్తే చర్యలు : ఎస్సై

పెదపారుపూడి : బడ్డీలు, చిల్లర దుకాణాల్లో గుట్కాలు, పాన్‌పరాగ్‌లు విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్సై డి.సందీప్ దుకాణదారులను హెచ్చరించారు. పోలీస్‌స్టేషన్‌లో గురువారం వారితో సమావేశం నిర్వహించారు. బడ్డీల వద్ద మద్యం తాగినా, గొడవలు చేసినా సమాచారం అందించాలన్నారు. రోడ్లపై మద్యంతాగిన వారిపై కేసులు నమోదు చేస్తామన్నారు. లా అండ్ ఆర్డర్ విషయంలో ప్రజలు సహకరిస్తే శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా ఉంటుందన్నారు.

పల్లెనిద్రను విజయవంతం చేయాలి

పెదపారుపూడి : పల్లెల్లో సమస్యలు తెలుసుకోవడానికి నిర్వహించే పల్లెనిద్ర కార్యక్రమాన్ని అధికారులు విజయవంతం చేయాలని మండల ప్రత్యేక అధికారి ప్రసాద్‌బాబు అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో గురువారం స్మార్ట్‌విలేజ్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబంధించి రివ్యూ నిర్వహించారు. గ్రామాల్లో మరుగుదొడ్ల నిర్మాణాలను వేగవంతం చేసి త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఆదిల్, ఎంఈవో నిమ్మగడ్డ సింహాద్రి, పీఆర్‌ఏఈ రాఘవరావు, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రోహిత్‌కుమార్, ఆర్‌ఐ రాజేశ్వరి పాల్గొన్నారు.

బహిరంగ మలవిసర్జన చేయని గ్రామాలుగా చేద్దాం

ఆరుబయట మల విసర్జన చేయని గ్రామాలుగా తయారుచేయడంలో ప్రజలందరూ సహకారం అందించాలని తహసీల్దార్ ఆదిల్ అన్నారు. వెంట్రప్రగడలో స్మార్ట్‌విలేజ్‌లో భాగంగా గురువారం పర్యటించారు. అంగన్‌వాడీ, పాఠశాలలు, రేషన్ దుకాణాలను, పీహెచ్‌సీలను పరిశీలించారు.

సమస్యలు పరిష్కరించేందుకే పల్లెనిద్ర

● జాయింట్ కలెక్టర్-2 మార్కండేయులు

పమిడిముక్కల: గ్రామాల్లో సమస్యలు, ప్రజల ఇబ్బందులు క్షేత్రస్థాయిలో పరిశీలించి వాటిని సత్వరమే పరిష్కరించేందుకు ప్రభుత్వం పల్లెనిద్ర చేపట్టినట్లు జాయింట్ కలెక్టర్-2 మార్కండేలు తెలిపారు. పమిడిముక్కలలో గురువారం రాత్రి ఆయన బస చేశారు. పంచాయతీ కార్యాలయంలో అధికారులతో కలిసి ప్రజల నుంచి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఒక్కో శాఖకు చెందిన సమస్యలను అధికారులు, ప్రజలతో చర్చించారు. మండల రెవెన్యూ కార్యాలయంలో మాట్లాడుతూ కొన్ని సమస్యల గురించి ఆయన వివరించారు. కొంత మందికి రేషన్ అందటం లేదని ఫిర్యాదులొచ్చాయన్నారు. ఇళ్ల నిర్మాణం చేపట్టిన వారికి బిల్లులు రాలేదనే సమస్య వచ్చిందన్నారు. దీనిపై మాట్లాడి పరిష్కరిస్తామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలు బాగానే ఉన్నాయని, పాఠశాలకు ప్రహరీ లేదన్నారు. ఉదయం ప్రజల సమస్యలు మరిన్ని తెలుసుకునే ప్రయత్నం చేస్తానని జేసీ తెలిపారు. మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు, తహసీల్దార్ జి.విక్టర్‌బాబు, ఎంపీడీవో తుంగల స్వర్ణలత, ఎంపీటీసీ సభ్యురాలు చిమటా ఉమాదేవి, మండల టీడీపీ అధ్యక్షుడు, కృష్ణాపురం డీసీ చైర్మన్ మైనేని వెంకటనరేంద్ర, నాదెళ్ల సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
   ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
   సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
   ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
   సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
   ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
   సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
   ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
   సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
   ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
   సి) హెకాటియస్ డి) మెర్కెటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
   ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
   సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
   ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
   సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
   ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
   సి) మెర్కెటర్ డి) హెకాటియస్
9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
   ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టొగ్రఫి
   సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
    ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
    ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
    ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
    సి) డోలనా సిద్ధాంతం
    డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
    ఎ) జార్జ్ అబ్జెలియోటర్
    బి) అలెన్‌శాండెజ్
    సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
    ఎ) లాప్లాస్ బి) ఇమాన్యూయెల్ కాంట్
    సి) చాంబర్లీన్ & మౌల్టాన్
    డి) రస్సెల్స్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
    ఎ) ఇమాన్యూయెల్ కాంట్ బి) లాప్లాస్
    సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



    ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
    సి) దుమ్ముధూళి కణాలను
    డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
    ఎ) హైడ్రా బి) క్లైస్టర్
    సి) అండ్రోమెడా డి) బెటిర్‌గ్లిక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
    ఎ) సూర్యుడు బి) సిరియాస్
    సి) ఫ్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
    ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
    సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
    ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
    సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
    ఎ) ఉర్సామెజర్ బి) గ్రెట్‌బేర్
    సి) సప్తర్షి మండలం డి) ఉర్సామైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
    ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
    ఎ) చైనా బి) గ్రీక్
    సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
    ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
    సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
    ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
    సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
    ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
    సి) స్టీఫెన్ హకిన్స్ డి) ఆల్ఫ్‌వెస్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
    ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
    సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
    సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
    ఎ) హీలియం బి) నైట్రోజన్
    సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
    ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
    సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ఫ్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
    ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
    ఎ) 250 కాంతి సంవత్సరాలు
    బి) 250 మిలియన్ సంవత్సరాలు
    సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
    ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
    సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
    ఎ) ప్రోటోస్పియర్ బి) కరోనా
    సి) క్రోమోస్పియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
    ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
    సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
    ఎ) 147 మిలియన్ కి.మీ.
    బి) 149.5 మిలియన్ కి.మీ.
    సి) 152 మిలియన్ కి.మీ.
    డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
    ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
    సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
    ఎ) క్రోమోస్పియర్ బి) సూర్యాంకాలు
    సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
    ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
    ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
    సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
    ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
    సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

		13) బి	20) సి	27) ఎ	34) ఎ
1) సి	7) ఎ	14) బి	21) డి	28) డి	35) సి
2) బి	8) బి	15) డి	22) ఎ	29) సి	36) సి
3) సి	9) సి	16) ఎ	23) బి	30) ఎ	37) బి
4) ఎ	10) ఎ	17) సి	24) సి	31) బి	38) ఎ
5) బి	11) డి	18) డి	25) బి	32) ఎ	39) సి
6) డి	12) ఎ	19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్‌ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

భారతమాతకు పూజలు

నందివాడ : దేశంలోనే అరుదుగా ఉన్న దేవాలయంగా ప్రసిద్ధిగాంచి మండలంలోని పోలుకొండ శివారు నాగ భూషణపురంలో ఉన్న శ్రీ భారతమాత మందిర విగ్రహ పునఃప్రతిష్ఠా మహోత్సవాలు గురువారం వైభవంగా జరిగాయి. ప్రతిఏడాది అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వ హిస్తూ వస్తున్నారు. దేవాలయం శిథిలావస్థకు చేర డంతో జీర్ణోద్ధరణకు గ్రామస్థులు నడుంబిగించారు. ఈ కార్యక్రమంలో దేశం నలుమూలల నుంచి భక్తులు వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

చినఎరుకపాడులో పశువైద్య శిబిరం

గుడివాడ రూరల్ : ప్రభుత్వం పశు సంపదను కాపాడడానికి కృతనిత్యంతో ఉందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం బిళ్లపాడు గ్రామ పరిధిలో ఉన్న చిన ఎరుకపాడులో లయన్స్ క్లబ్ ఆఫ్ ప్రగతి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం డాక్టర్ రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగింది. పశువైద్య శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ పశువులకు వ్యాధులు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా వైద్య శిబిరాలు నిర్వహించి ముందస్తుగా టీకాలు వేస్తున్నా మన్నారు. లయన్స్ క్లబ్, ప్రగతి ఆధ్వర్యంలో పశువైద్య శిబిరం ఏర్పాటుచేయడం సంతోషకరమన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ ప్రగతి అధ్యక్షుడు ఉపద్రష్ట రాంబాబు, కార్యదర్శి లోయ ఈశ్వరవెంకటేశ్వరావు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు ప్రయోజనం 'మీ ఇంటికి మీ భూమి'

నందివాడ : మీ ఇంటికి మీ భూమి కార్యక్రమంతో మం డలంలోని రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందని తహసీల్దార్ శ్రీనివాస్ నాయక్ అన్నారు. స్థానిక పంచాయతీ కార్యాలయం వద్ద మీ ఇంటికి మీ భూమి ముగింపు గ్రామ సదస్సు గురువారం జరిగింది. తహసీల్దార్ మాట్లా డుతూ ప్రభుత్వం ఏర్పాటుచేసిన మీ ఇంటికి మీ భూమితో రైతులకు ఎంతో ప్రయోజనం కలిగిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన విజ్ఞప్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరిస్తామన్నారు. నగదు రహిత రేషన్‌లో లక్కీడ్రాప్ ద్వారా స్మార్ట్ ఫోన్ గెలిచుకున్న మహిళకు స్మార్ట్‌ఫోన్ అందచేశారు.ఈ కార్యక్రమంలో డీటీ కిషోర్, ఆర్‌ఐ ప్రసాద్, సర్వేయర్ శేషగిరిరావు, గ్రామ సర్పంచ్ తాడికొండ సుబ్బలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

ఎరువుల దుకాణాల్లో రికార్డుల తనిఖీ



ఎరువుల విక్రయాల్లో ఈపాస్ వినియోగించకపోతే చర్యలు తీసు కుంటామని ఏవో శ్యామల అన్నారు. స్మార్ట్ విలేజ్ కార్య క్రమంలో భాగంగా జనార్ధన పురం గ్రామంలో గురువారం ఆమె పర్యటించారు. ఎరువుల దుకాణాన్ని తనిఖీ చేశారు. రికార్డులను పరిశీలించారు. తప్పనిసరిగా ఎరువుల విక్రయాల్లో ఈపోస్ వినియోగించాలన్నారు. రైతులకు అధిక ధరలకు ఎరువులను విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సువర్ణరాజు, తమిరిశలో ఈవోపీఆర్డీ నాగిరెడ్డిలు పర్యటించారు. - **నందివాడ**



చెక్కులను పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేత

గుడివాడ రూరల్ : ప్రజందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రభుత్వం అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలుచేస్తుందని మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం దొండపాడు గ్రామంలో కగ్గా రామకృష్ణకు రూ. 71 వేల విలువగల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అనేక రకాలుగా చేయూతనిచ్చి తమ ప్రభుత్వం అన్ని రకాలుగా ఆదుకుంటుందన్నారు. ఈ కార్యక్రమంలో తూర్పుకృష్ణా డెల్టా ప్రాజెక్ట్ కమిటీ చైర్మన్ గుత్తా శివరామకృష్ణ, పట్టణ టీడీపీ అధ్యక్షుడు గోర్జి సత్యనారాయణ; టీడీపీ నాయకుడు అంగడాల సతీష్, దొండపాడు మాజీ సర్పంచ్ అడుసుమిల్లి వెంకటరత్నం, తదితరులు పాల్గొన్నారు.



పైపులైన్ కోసం తవ్విన గుంత వద్ద పైకిలేచిన చువ్వలు



పేరుకుపోయిన చెత్త

ప్రాణాంతకంగా ఎస్‌ఆర్‌ఎంటీ రోడ్డు

● బాలాజి ఎన్‌క్లేవ్ సమీపంలో పైపులైన్ కోసం భారీ గోతులు ● అధికారుల నిర్లక్ష్యంతో స్థానికుల ఇక్కట్లు

గుడివాడ (రాజేంద్రనగర్) : గుడివాడ సత్యనారాయణపురంలోని ఎస్ ఆర్‌ఎంటీ రోడ్డులో పైపులైన్ల నిమిత్తం తవ్విన గుంతలు రెండు నెలలు కావస్తున్నా పూడ్చకపోవడంతో స్థానికులు నానా అవస్థలు పడుతున్నారు. ఎస్‌ఆర్‌ఎంటీ రోడ్డులో బాలాజి ఎన్‌క్లేవ్ సమీపంలో రహదారి అస్తవ్యస్తంగా ఉండడం వలన రహదారిపై నీరు నిలిచి తటాకంలా కనిపిస్తుంది. రోడ్డు అభివృద్ధి పనుల్లో భాగంగా డ్రెయిన్ల నిర్మాణం చేపట్టారు. అయితే పైపులైన్ల కోసం రహదారిని లోతుగా తవ్వి పూడ్చకపోవడం వల్ల ఆ గుంతల్లో పలువురు పడి ప్రమాదాలకు గురవుతున్నారు. ముఖ్యంగా పైపులైన్ల కోసం తవ్విన ఈ గుంతలలోని ఐరన్ పైపులు పైకిలేచి ఉండడం ప్రమాదభరితంగా మారింది. వర్షాకాలం కావడం వల్ల గుంతల్లో నీరుచేరి ఉంది. ఏ క్షణాన ఏ చిన్నారి ఈ గుంతల బారిన పడతారోనని స్థానికులు ఆందోళన చెందుతున్నారు. తక్షణం అధికారులు స్పందించి గుంతలను పూడ్చాలని కోరుతున్నారు.

వాహనాలు వెళ్ళే పరిస్థితి లేదు



ఎస్‌వి వెంకటేశ్వరరావు

ఈ రహదారిలో రెండు నెలల క్రితం పైపులైన్ కోసం తవ్విన గుంతలు పూడ్చకపోవడం వలన కనీసం ద్విచక్ర వాహనం కూడా వెళ్ళలేని పరిస్థితి నెలకొంది. చుట్టూ తిరిగి రావాల్సి వస్తుంది.

గోతులు పూడ్చాలి



బచ్చు పాండురంగారావు

ఇంట్లో నుంచి బయటకు రావాలంటే భయంగా ఉంది. చిన్న పిల్లలు వర్షంలో బయటకువస్తే జారి ఏ గుంతలో పడతారో, ఏ పైపు గుచ్చుకొని గాయా లవుతాయోనని భయంగా ఉంది. అధికారులు స్పందించి గుంతలు పూడ్చాలి.

మున్సిపల్ ఔట్‌సోర్సింగ్ కార్మికుని కుటుబానికి ఆర్థిక సాయం



కార్మికుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న తోట కార్మికులు, చైర్మన్ యలవర్తి, కమిషనర్ ప్రమోద్‌కుమార్

గుడివాడ టౌన్ : పురపాలక సంఘంలో ఔట్‌సోర్సింగ్ పారిశుధ్య కార్మికుడిగా పనిచేస్తున్న నీలాపు నాగరాజు ప్రమాదవశాత్తు ఇటీవల మృతి చెందాడు. ఈసందర్భంగా మున్సిపల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు తమ వేతనాలలో ఒకరోజు జీతం రూ. 42 వేలు నగదును స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్‌లో గురువారం చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు, కమిషనర్ ఎన్.ప్రమోద్‌కుమార్ చేతులమీదుగా మృతుని భార్య దుర్గకు అంద జేశారు. చైర్మన్ యలవర్తి మాట్లాడుతూ తోటి కార్మికుడు మృతి చెందడంతో ఆయన కుటుంబానికి అండగా నిలబడి ఆర్థికసహాయం అందించిన కార్మికులకు అభినందనలు అన్నారు. కార్మికలు ఐక్యతతో పనిచేసి ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు సహాయ సహకారాలు అందించుకోవాలన్నారు. మున్సిపాలిటీపరంగా వచ్చే బెనిఫిట్స్ ఏమైనా ఉంటే మృతుడి కుటుంబానికి అందిస్తామన్నారు. అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు చంద్రన్న బీమా ఒక వరంలాంటిదని, సహజ మరణానికి రూ. 2 లక్షలు, ప్రమాదంలో మృతిచెందితే రూ. 5 లక్షలు, చంద్రన్న బీమా ద్వారా అందించడం జరుగుతుందన్నారు. ప్రతి అసంఘటిత కార్మికుడు రూ. 15 లు చెల్లించి చంద్రన్న భీమాలో సభ్యులుగా చేరాలని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వసంతవాడ దుర్గారావు, పొట్లూరి వెంకటకృష్ణారావు, శొంఠి రామకృష్ణ, బాజిబాషా, కాటి విశాలి, యూనియన్ నాయకులు వడ్డాది నాగరాజు, మాడుగుల రేణు శివకుమార్, ఏఐటీయూసీ నాయకుడు గూడపాటి ప్రకాష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు రెవెన్యూ సభకు అపూర్వ స్పందన

గుడ్లవల్లేరు : రైతు సేవలో రెవెన్యూ శాఖ గ్రామగ్రామాన నిర్వహిస్తున్న సదస్సులకు మంచి స్పందన లభిస్తుందని తహసీల్దార్ స్వర్ణమేరి అన్నారు. ఏళ్ళ తరబడి పెండింగ్‌లో ఉన్న ఎన్నో పాస్ పుస్తకాలకు సంబంధించిన సమస్యలు ఈ సదస్సుల ద్వారా వెంటనే పరిష్కారమవుతున్నాయన్నారు. గురువారం మామిడి కోళ్ళ రైతుసేవలో రెవెన్యూ శాఖ కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ కనక దుర్గ, జిల్లా టీడీపీ మహిళా కార్యదర్శి తోట రాధిక, మండల తెలుగు రైతు మాజీ అధ్యక్షులు తోట మల్లిఖార్జునరావు, తదితరులు పాల్గొన్నారు.

కూరగాయల ధరలు

టమోట	38					కంద	24
వంకాయ	24					బీట్‌రూట్	22
బీర	12					కీరదోస	18
బెండ	20	క్యారెట్	56	దోస	12	బీన్స్	56
దొండ	15	బంగాళాదుంప	13	చిక్కుళ్ళు	22	కాప్సికం	46
కాకర	12	ఉల్లిపాయలు	20	చేమదుంప	25		
మిర్చి	18	గోరుచిక్కుడు	18	క్యాబేజి	18		

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
విజయ్ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	243398	9666023456
అయ్యప్ప ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	244345	9666023456
సాయిసువర్ణ ఎంటర్ ప్రైజెస్	ఏరోజుకారోజు	247888	9848824365
పద్మనాభ ఎంటర్ ప్రైజెస్	2లేక 3రోజులకు	243558	9848824365

ఆంధ్రజ్యోతి

4

జగ్గయ్యపేట

కృష్ణా ● శుక్రవారం 18 ఆగస్టు, 2017

జగ్గయ్యపేట । పెనుగంచిప్రోలు । వత్సవాయి

సినిమాలు

కమల	: జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ	: లై
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,950 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,554 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,200 (కేజీ)

స్నేహం ఆహ్వానించేదిగా ఉండాలి

యాంటీర్యాగింగ్‌పై అవగాహన సదస్సులో సీఐ నాయుడు

జగ్గయ్యపేట : చట్ట ప్రకారం ర్యాగింగ్ నేరమని, కఠిన శిక్షలు ఉన్నాయని జగ్గయ్యపేట శాంతిభద్రతల సీఐ వి.వి.వి. ఎల్.నాయుడు అన్నారు. స్నేహం కోసం చేసే ఆట వికృత రూపం దాల్చ కూడదన్నారు. ధనంబోడులోని మండవ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో విద్యార్థులకు యాంటీర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ స్నేహాన్ని ఆహ్వానించేలా సీనియర్లు, జూనియర్ల బంధం ఉండాలని భయపడేస్థితిలో ఉండకూడదన్నారు. ఇళ్ల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఎల్‌హెచ్ఎంఎస్ యాప్ విశేషాలను వివరించారు. పట్టణ ఎస్సై వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.



ధనంబోడులోని మైట్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీర్యాగింగ్‌పై అవగాహన సదస్సులో విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతున్న సీఐ నాయుడు


బాధితులకు చెక్కులను అందజేస్తున్న శ్రీరాం చినబాబు

ఇద్దరికి సీఎం సహాయనిధి చెక్కులు

వత్సవాయి: మంగొల్లు గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సోదరుడు, ప్రముఖ వ్యాపార వేత్త చినబాబు గురువారం అందజేశారు. గ్రామానికి చెందిన అనుమోలు కోటేశ్వరరావుకు రూ.25వేలు, ఎస్కె దర్గాబికి 20వేల రూపాయలు మంజూరు అయ్యాయి. గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మన్నె నారాయణ, బొల్లం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవం

ఏపీయుడబ్ల్యుజే వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యూనియన్ నాయకులు పేదలకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు వై.జి.ఎస్. నాయుడు, పులికొండ సాంబశివరావు, ప్రెస్‌క్లబ్ సభ్యులు రామిశెట్టి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.
(పెనుగంచిప్రోలు)



ఫొటోగ్రఫీ దినోత్సవం రేపు

జగ్గయ్యపేట : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జగ్గయ్యపేటలోని ముక్త్యాల రోడ్డులో 19వ తేదీన నిర్వహిస్తున్న జగ్గయ్యపేట ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యదర్శి కోట రాజా తెలిపారు. ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ జయంతిని కూడా నిర్వహిస్తామన్నారు. ఫోటోగ్రాఫర్స్ అంతా పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.


విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందిస్తున్న కె.వై.ఎన్ శర్మ

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ వితరణ

వత్సవాయి : మక్కపేట ఎంపీయూపీ పాఠశాలకు చెందిన 210 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన ఆంధ్ర రాష్ట్రీయ ఆది శైవ అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లిపర యజ్ఞనారాయణ శర్మ గురువారం వాటర్ బాటిల్స్, గ్లాసులను పంపిణీ చేశారు. శర్మ మా ట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం జి. కృష్ణయ్య, ఉపాధ్యాయులు ఎస్కె సలీం, గోవిందరాజులు, సత్యనారాయణ ప్రసాద్ పాల్గొన్నారు.


ముత్యాలమ్మకు బోనాలు తీసుకెళ్తున్న రావిరాల ప్రజలు

రావిరాలలో ముత్యాలమ్మకు బోనాలు

జగ్గయ్యపేటరూరల్ : శ్రావణ మాసం ఆఖరి గురువారాన్ని పురస్కరించుకుని రావిరాలలో ముత్యాలమ్మ తల్లికి పాలపొంగళ్లతో బోనాలు సమర్పించారు. ముత్యాలమ్మ సహ దేవతలైన మహలక్ష్మీ, సత్యమ్మ తల్లి, బొడ్డాయిలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. భారీ వర్షాన్ని లెక్కచేయకుండా గ్రామస్తులు పాల్గొన్నారు.


రావిరాలలో బొడ్రాయికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు


కలుపుమొక్కల నిర్మూలనపై అనుమంచిపల్లిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

కలుపుమొక్కల నిర్మూలనపై అవగాహన

జగ్గయ్యపేటరూరల్ : కలుపు మొక్కల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కలుపు మొక్కలు తిన్న పశువు కూడా సేరు పాలు ఇస్తుందని, సకాలంలో ఈ కలుపుమొక్కలను గుర్తించి నిర్మూలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త జ్యోతి, బాపట్ల కళాశాల విద్యార్థులు ఏడుకొండలు, గౌతం, కాశిరావు, తదితరులు పాల్గొన్నారు.


కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అపర్ణ

కన్నెవీడులో కంటివైద్య శిబిరం

వత్సవాయి : పేదలకు సేవలందించడంలో లయన్స్‌క్లబ్ ఎప్పుడు ముందుంటుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆనం శ్రీధర్‌రెడ్డి అన్నారు. కన్నెవీడులో జగ్గయ్యపేట లయన్స్‌క్లబ్, విజయవాడ సిద్దార్ధ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 85 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 25 మందికి కంటి ఆపరేషన్ అవసరంగా గుర్తించి విజయవాడలోని సిద్దార్ధ మెడికల్ కళాశాలకు తరలించారు. సిద్దార్ధ కళాశాల వైద్యులు అపర్ణ, నీలిమ పరీక్షలు నిర్వహించారు. లయన్స్‌క్లబ్ జోనల్ చైరన్ బండారు రవికుమార్, ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి చైర్మన్‌కు ఆర్యవైశ్య సంఘం అభినందన

జగ్గయ్యపేట : పురపాలక సంఘం ఇన్‌చార్జ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ అక్బర్‌ను జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, డి గోపాలకృష్ణ ఎల్ఎస్‌సీఎస్ డైరెక్టర్ నూకల రంగా తదితరులు అభినందించారు. పలువురు ఆర్యవైశ్య నేతలు, మాజీ చైర్మన్ చలం, మైనార్టీ నేత మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.


ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్‌ను అభినందిస్తున్న నూకల రంగా తదితరులు

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం
● జయసంతోషిమాత (ఇండేన్)	12.8.17వరకు	08654 - 222359 223492	9848824365
● అన్నపూర్ణ (హెచ్‌పీ)	13.8.17 వరకు	225500, 225400	9666023456
● శ్రీరామసత్య (ఇండేన్)	14.8.17 వరకు	08654 - 225666	9848824365



అయ్యప్పనగర్, ఆర్సీఎంయూపీ స్కూల్ రోడ్లలో నిలిచిన వర్షపు నీరు

పొట్టి శ్రీరాములు చౌక్ రహదారికి మోక్షం ఎప్పుడు

జగ్గయ్యపేట : పట్టణంలో అత్యంత ప్రాధాన్యత కలిగిన పొట్టి శ్రీరాములు చౌక్ రోడ్డు అధ్వానంగా మారింది. ముఖ్యంగా ఈ రోడ్డు పాఠశాల జోన్ కావటంతో పిల్లలు, దేవాలయాలు ఉండటంతో భక్తులు, ప్రభుత్వ కార్యాలయాలు అధికంగా ఉండటంతో ప్రజల ఇబ్బందులు పడుతున్నారు.

ఈ రోడ్డులోనే ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్ల, సత్యనారాయణపురం మీదుగా షేర్‌మహ్మద్ పేట వెళ్లేందుకు దగ్గర దారి కావటంతో రద్దీగా ఉంటుంది. పట్టణంలో ప్రముఖ కాన్వెంట్లు, కార్పోరేట్ స్కూళ్లు ఉండటంతో రోజూ కనీసం నాలుగు వేల మంది విద్యార్థులు రాకపోకలు సాగిస్తున్నారు. ఆర్సీఎం యూపీ స్కూల్ నుంచి సరైన డ్రైనేజీ లేకపోవడం, రోడ్డు వెడల్పుగా లేకపోవటంతో కొద్ది పాటి వర్షానికి రోడ్డుపై నీరు నిలుస్తోంది. అయ్యప్పనగర్‌లోనూ ఇదే పరిస్థితి నెలకొంది. అక్కడ డ్రైనేజ్ ఉన్నా ఓ క్రమ పద్ధతిలో నిర్మించకపోవటంతో మురుగునీరు ప్రవాహం సక్రమంగా ఉండదు. దానికి తోడు వర్షం పడటంతో నీరు ఎటూ పోయే మార్గం లేక తటాకాన్ని తలపిస్తోంది. విద్యార్థులు ఆ వర్షపు నీరు, మురుగునీటిలోనే నడవటం, సైకిళ్లపై రాక పోకలు సాగించాల్సి వస్తోంది. దశాబ్దాల తరబడి ఉన్న సమస్యపై మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు శ్రద్ధ చూపించారు. 14వ ఆర్థికసంఘం నిధులను పొట్టి శ్రీరాములు చౌక్ రోడ్డు అభివృద్ధికి కేటాయించారు. పనులకు సాంకేతిక పరమైన ఆమోదం లభించింది. టెండర్ల ప్రకి్రయ జరగాల్సి ఉంది. రోడ్డు పనులతో పాటు ఆర్సీఎంయూపి స్కూల్ వద్ద డ్రైనేజీ నిర్మాణం చేయనున్నారు. పనులు పూర్తయితే ఈ సమస్యకు మోక్షం కలగనుంది.



విద్యార్థినికి బూట్లు అందజేస్తున్న సీఐ సత్యకిషోర్

విద్యార్థులు పట్టుదలతో చదవాలి : సీఐ

కంచికచర్ల: విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నందిగామరూరల్ సీఐ వై. సత్యకిషోర్ అన్నారు. కంచికచర్లకు చెందిన దాత కుర్రా అప్పారావు మండలంలోని కునికినపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గురువారం నాలుగు సీలింగ్ ఫ్యాన్లు, విద్యార్థులకు బూట్లు సీఐ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దయెత్తున నిధులు ఖర్చు చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు సాయపడేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.సర్పంచ్ చలంచర్ల మరియమ్మ, ఉపసర్పంచ్ బండారుపల్లి రామారావు, మాజీసర్పంచ్ బండారుపల్లి సత్యనారాయణ, కుంటముక్కల నరసింహారావు, ఎస్సై కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

రైతుబజార్ ధరలు

టమాటో (కిలో)రూ. 39, వంగ 24, వంగ (గుండ్రం)24, బెండ 18, పచ్చిమిర్చి 19, బజ్జిమిర్చి 22, కాకర 14, బీర 12, క్యాబేజి 20, క్యారెట్ 56, దొండ 16, బంగాళాదుంప 14, ఉల్లిపాయలు 23, గోరుచిక్కుళ్ళు, 19, దోస 10, సొర 6/5, పొట్ల 20, అరటి (పెద్దది/చిన్నది)7/6, చిక్కుళ్ల 24, చామదుంప 25, మునగ 5/4, ఆకుకూరలు 2.50, కంద 24, బీట్‌రూట్ 22, కీర దోస 18 ఫ్రెంచ్ బీన్స్ 56, కాప్సికం 46, బఠాణి కాయలు--, ఆకాకర 120, కూర గుమ్మడి 16, బూడిద గుమ్మడి 16, చిలకడదుంప 26, విడి గోంగూర --, నిమ్మకాయలు, (పెద్దవి/చిన్నవి) 14/12, బొప్పాయి 22, కొత్తిమీర కట్ట (పెద్దది/చిన్నది) 10/5, పొదీన (పెద్దది/చిన్నది) 7/3, స్వీట్‌కార్న్ 24, ముల్లంగిదుంప --, పచ్చిమామిడి (పెద్దది/చిన్నది) -- కోడిగుడ్డు -1 రూ.3.85

25 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

కంచికచర్లరూరల్: పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాల్సిందిగా ఎంపీపీ వేల్పుల ప్రశాంతి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కీసర గ్రామంలో గురువారం 25 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిది నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్‌ఎం, ఆశ వర్కర్లు, టీడీపీ నాయకుడు రమేష్ పాల్గొన్నారు.



అంగన్‌వాడీ కేంద్రంలో హాజరుపట్టీని పరిశీలిస్తున్న రెడ్డి

పరిటాలలో ఎంపీడీవో తనిఖీలు

కంచికచర్లరూరల్: స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీడీవో వై.పి.రెడ్డి పరిటాల గ్రామాన్ని సందర్శించారు. పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం పిల్లలకు బోజనం అందించాలన్నారు. బీసీ కాలనీలో వేస్తున్న ఎంఆర్ టీకా వ్యాక్సిన్ శిబిరాన్ని సందర్శించారు.

గ్రామసభలో 6 అర్జీలు అందజేత

కంచికచర్లరూరల్ : కీసర గ్రామంలో గురువారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. భూసమస్యలపై రైతులు ఆరు ఆర్జీలు అందజేశారు. మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం వల్ల భూసమస్యలు తక్షణమే పరిష్కారం అవుతున్నాయని ఎంపీపీ వేల్పుల ప్రశాంతి అన్నారు.

పార్కు అభివృద్ధికి రూ.20లక్షలు

ఆంధ్రజ్యోతి కథనంపై మాజీ చైర్మన్ తన్నీరు స్పందన

జగ్గయ్యపేట : పురపాలక సంఘం పార్కును అభివృద్ధి చేసేందుకు 14వ ఆర్థికసంఘం నిధులు రూ.20లక్షలు కేటాయించినట్లు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు చెప్పారు. 'పార్కులో ఆహ్లాదం ఎక్కడ' శీర్షికన ఆంధ్రజ్యోతిలో వచ్చిన కథనానికి ఆయన స్పందించారు. తన హయాంలో పార్కు అభివృద్ధికి అధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. తాత్కాలికంగా పార్కు అభివృద్ధికి ఇచ్చే నిధుల వల్ల ప్రయోజనం లేదనే ఉద్దేశంతో 14వ ఆర్థిక సంఘం నిధులు రూ.20 లక్షలు కేటాయించామని చెప్పారు. ఊర చెరువులో బోరు వేసి మోటార్ ద్వారా పార్కులో మొక్కలను సంరక్షించటం, పార్కులో వాచ్‌మెన్ గది, బిందు సేద్యంతో మొక్కలకు నిరంతరం నీరు అందించడం, విద్యుద్దీకరణ పనులు, ఫౌంటెన్లు, పిల్లల ఆటవస్తువులు ఏర్పాటుకు ఈ మొత్తం నిధులు కేటాయించామన్నారు. సాంకేతిక అనుమతులు వచ్చాయని చెప్పారు. త్వరలో టెండర్ల ప్రక్రియ ప్రారంభించి పనులు ప్రారంభించే అవకాశం ఉందని తెలిపారు. పార్కు సర్వతో ముఖాభివృద్ధి జరిగి తీరుతుందని విశ్వాసం వ్యక్తం చేశారు.

మంత్రి ఆదినారాయణ రెడ్డిని తొలగించాలి

వత్సవాయి : దళితుల ఆత్మ గౌరవాన్ని కించపరిచే విధంగా వ్యాఖ్యలు చేసిన మార్కెటింగ్ శాఖా మంత్రి ఆదినారాయణ రెడ్డిని తక్షణమే మంత్రి వర్గం నుంచి తప్పించి ఎస్సీ, ఎస్టీ, చట్టం ప్రకారం కేసులు నమోదు చేయాలని మండల కుల వివక్ష వ్యతిరేక కమిటీ నాయకులు గంటా నాంచారయ్య, మార్కపూడి స్వామి డిమాండ్ చేశారు. మంత్రి పదవి నుంచి ఆదినారాయణరెడ్డిని తొలగించి ఆయనపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల కన్వీనర్ గుర్రాల గోపి, మార్కపూడి వంశీ తదితరులు డిమాండ్ చేశారు.

జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

పెనుగంచిప్రోలు : జర్నలిస్టుల సంక్షేమానికి టీడీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ వెల్లిజ్యోతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో జరిగిన సమావేశానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. తెలుగుదేశం ప్రభుత్వం జర్నలిస్టులకు హెల్త్‌కార్డులు మంజూరు చేసిందన్నారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తనవంతు సహకారం అందిస్తామన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయం ప్రారంభం



చిల్లకలులో రూ. 53 లక్షల వ్యయంతో నిర్మించిన ఐసీడీఎస్ కార్యాలయాన్ని గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్, సీడీపీవో గ్లోరి, బాలసైద, అంగన్‌వాడి టీచర్లు తదితరులు పాల్గొన్నారు.
-(జగ్గయ్యపేటరూరల్)

కార్పొరేషన్ రుణాలకు ఇంటర్వ్యూలు 22, 23 తేదీల్లో

పెనుగంచిప్రోలు : వివిధ కారర్పొరేషన్‌ల రుణాల మంజూరుకు ఇంటర్వ్యూలు 22, 23 తేదీల్లో పెనుగంచిప్రోలు మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీవో వై.శ్రీనివాసరెడ్డి తెలిపారు. పెనుగంచిప్రోలు, కొణకంచి ఆంధ్రాబ్యాంక్ శాఖలు, కేడీసీసీ బ్యాంక్ 22వ తేదీన, 23న పెనుగంచిప్రోలు ఎస్‌బీఐ, సప్తగిరి గ్రామీణ బ్యాంక్, అనిగండ్లపాడు సిండికేట్ బ్యాంక్ అధికారులు ఇంటర్వ్యూలు నిర్వహిస్తారని తెలిపారు. వివిధ కార్పోరేషన్‌ల రుణాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారు రెండు సెట్లు దరఖాస్తులు, ఒరిజనల్ సర్టిఫికెట్‌లతో మండల పరిషత్ కార్యాలయానికి సకాలంలో హాజరు కావాలని ఎంపీడీవో ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

భూగోళశాస్త్రం

1. **'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?**
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. **భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?**
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. **ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?**
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. **భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?**
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు
5. **రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?**
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కేటర్
6. **శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?**
ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. **'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?**
ఎ) మెర్కేటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. **ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?**
ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
సి) మెర్కేటర్ డి) హెకాటియస్
9. **ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?**
ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టొగ్రఫి
సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. **సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?**
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. **రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?**
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. **కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?**
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. **డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?**
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. **వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?**
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యూయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్
15. **గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?**
ఎ) ఇమాన్యూయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్
16. **విశ్వ దీవులు అని వేటిని అంటారు?**



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని
17. **పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?**
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) అండ్రోమెడా డి) బెటిర్‌గ్లిక్స్
18. **విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?**
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ఫ్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. **విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?**
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. **ఒక కాంతి సంవత్సరం =**
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km
21. **దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?**
ఎ) ఉర్సుమెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సుమైనర్
22. **గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?**
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. **పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?**
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

24. **చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?**
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. **నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?**
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. **కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?**
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హకిన్స్ డి) ఆల్ఫ్‌వెన్
27. **కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?**
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. **నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?**
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. **నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?**
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. **గ్రహాల జాబితా నుంచి తొలగించిన ప్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?**
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. **సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?**
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. **సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?**
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. **ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?**
ఎ) ఫ్రోటోస్పియర్ బి) కరోనా
సి) క్రోమోస్పియర్ డి) ఏదీకాదు
34. **ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?**
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. **సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?**
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.
36. **సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?**
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కరోనా డి) ఏదీకాదు
37. **సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?**
ఎ) క్రోమోస్పియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు
38. **సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?**
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. **సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?**
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు
40. **ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?**
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

1) సి	7) ఎ	13) బి	20) సి	27) ఎ	34) ఎ
2) బి	8) బి	14) బి	21) డి	28) డి	35) సి
3) సి	9) సి	15) డి	22) ఎ	29) సి	36) సి
4) ఎ	10) ఎ	16) ఎ	23) బి	30) ఎ	37) బి
5) బి	11) డి	17) సి	24) సి	31) బి	38) ఎ
6) డి	12) ఎ	18) డి	25) బి	32) ఎ	39) సి
		19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్‌ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్‌ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్‌ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్‌ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

సుబాబుల్ రైతులకు ప్రతికూల జీవోలను తక్షణం ఉపసంహరించాలి

చందర్లపాడు: సుబాబుల్ రైతులకు ప్రతి కూలంగా మారిన జీవో నెంబర్ 493ను తక్షణమే రద్దు చేయాలని రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు డిమాండ్ చేశారు. ఆయన స్థానిక విలేకర్లతో గురువారం మాట్లాడుతూ సుబాబుల్, జమాయిల్ కొనుగోళ్లలో ప్రయివేటు ట్రేడర్లకు అనుమతినిస్తూ జారీ చేసిన జీవోను, జిల్లాకో ధర నిర్ణయించుకునే అవకాశం కల్పిస్తూ జారీ చేసిన 143 జీవోను వెంకటనే రద్దు చేయాలని కోరారు. రైతుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన జీవోలను ప్రభుత్వం తీసుకురావడం సరైన పద్ధతి కాదన్నారు. రైతులకు బకాయిలు చెల్లించని కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రాంబాబు డిమాండ్ చేశారు.

గ్రామీణ వికాసానికి సహకరించండి

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

నందిగామరూరల్: గ్రామీణ వికాసానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. తొర్రగుడిపాడులో గురువారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. సర్పంచ్ చెరుకూరి హైమారావు తన తండ్రి పుల్లారావు జ్ఞాపకార్థం గ్రామంలో ఏర్పాటు చేసిన కేఎల్‌రావు సృజల స్రవంతితో పాటు ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య నిధుల నుంచి ఐదు లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ భవనం, సీసీ రోడ్లును ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తుర్రగుడిపాడు గ్రామం అభివృద్ధిలో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. సర్పంచ్‌కి గ్రామస్థుల సహకారం బాగా ఉందన్నారు. తన వంతు సహకారం కూడా అందిస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకూరి సాంబశివరావు, మాజీ ఎంపీపీ మన్నె కళావతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.



కేఎల్‌రావ్ సుజల స్రవంతిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

మీఇంటికి మీ భూమిని సద్వినియోగం చేసుకోండి

రైతుల దీర్ఘకాలిక భూసమస్యలను పరిష్కారం చేసుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన మీ ఇంటికి మీ భూమి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. తొర్రగుడిపాడులో గురువారం జరిగిన గ్రామసభలో మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారన్నారు. తొర్రగుడిపాడులో భూ సమస్యలపై 17, సోమవరంలో జరిగిన గ్రామసభలో ఏడు అర్జీలు వచ్చాయని తహసీల్దార్ ఎస్.శ్రీరామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చెరుకూరి హైమారావు, బెల్లం శివరాజేశ్వరి, ఆర్ఐ వెంకటేశ్వరరావు, బెల్లం కోటేశ్వరరావు, చెరుకూరి సాంబశివరావు, జంగాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

● డీఎస్పీ ఉమామహేశ్వరరావు

వీరులపాడు : ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటివారైన ఉపేక్షించేది లేదని నందిగామ డీఎస్పీ ఉమామహేశ్వరరావు అన్నారు. వెల్లంకిలో టాస్క్‌పోర్స్ సిబ్బందితో కలసి గురువారం గ్రామంలో ఇసుక నిల్వలను పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ నందిగామ డివిజన్ పరిధిలో ఏ గ్రామంలో ఇసుక అక్రమ రవాణా చేసినట్లు తెలిస్తే సహించమన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు, అభివృద్ధి పనులకు మినహా వారు ఇసుకను డంప్ చేసిన కేసులు నమోదు చేస్తామన్నారు. పలు ప్రాంతాల్లో ఇసుక నిల్వలు గుర్తించి కేసులు నమోదు చేశారు. తహసీల్దార్ రాజకుమారి, నందిగామరూరల్ సీఐ వై.సత్యకిషోర్, టాస్క్‌పోర్స్ బృందం సభ్యులు, నందిగామ ఎస్సై తులసీరామకృష్ణ, తిరువూరు పీడీఎస్ డీటీ రాజు, గరికపాడు చెక్‌పోస్టు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వరికుమార్ ఉన్నారు.



వెల్లంకిలో ఇసుక నిల్వలను పరిశీలిస్తున్న డీఎస్పీ తదితరులు

సమస్యలు తెలుసుకునేందుకు పల్లెనిద్ర దోహదం

● తహీసల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపీడీవో సుమమాలిని

నందిగామరూరల్ : గ్రామాల్లోని సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేసుకునేందుకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తహీసల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపీడీవో సుమమాలిని తెలిపారు. చందాపురంలో గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాల్లో పర్యటించారు. సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతోపాటు అభివృద్ధిపై నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారి పెంటోజిరావు, సీడీపీవో కె.లక్ష్మీభార్గవి, వ్యవసాయ శాఖ ఏవో సాయిసింధు తదితరులు పాల్గొన్నారు.



పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాల కంట్రోల్ యూనిట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

భద్రతపై ప్రత్యేక దృష్టి సారించండి

పోలీసులకు ఎమ్మెల్యే సౌమ్య సూచన

నందిగామ: పట్టణంలో ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. పోలీసు స్టేషన్‌లో గురువారం ఇటీవల పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. గాంధీ సెంటర్, పోలీసు స్టేషన్ ఆవరణలో సీసీ కెమెరాల కంట్రోల్‌ను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుని పట్టణంలోని కీలకమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అపార్ట్‌మెంట్ యజమానులు విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీఐ పి.వి.రమణ, ఎస్సైలు తులసీరామకృష్ణ, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి ఆలయ పునఃపత్రిష్ఠా కార్యక్రమం నిర్వహిస్తున్న వేద పండితులు

దేవాలయం జీర్ణోద్ధరణ భూమి పూజ

నందిగామ: రథం బజార్‌లో వేంచేసి యున్న ఆంజనేయ స్వామి దేవాలయం జీర్ణోద్ధరణ సందర్భంగా గురువారం వైఖానస సంప్రదాయంలో భూమి పూజ జరి గింది. ఆలయ అర్చకుడు దివి మంగనాథా చార్యులు సొంత నిధులతో రెండు వందల సంవత్సరాల చరిత్రగల ఆంజనేయస్వామి ఆలయాన్ని పునఃనిర్మాణం చేపట్టారు. వేద పండితులు యోగానందా చార్యులు, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోశ్చరణ, గర్భాలయం భూమిలో శంకుస్థాపన చేశారు. సుమారు నలభై లక్షల వ్యయంతో రాతితో ఈ ఆలయ నిర్మాణం చేపడుతున్నారు.

గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

నందిగామరూరల్: గ్రామాభివృద్ధి ప్రజలు భాగస్వాములు కావాలని సర్పంచ్ లగడపాటి పుష్పరేణి అన్నారు. జొన్నలగడ్డ పంచాయతీ కార్యాలయ పునఃనిర్మాణ పనులకు గురువారం ఆమె భూమి పూజ చేశారు. కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎన్ఆర్‌జీఎస్ నిధులు రూ.15లక్షలతో కార్యాలయాన్ని పునఃనిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులతో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు లగడపాటి సుర్చల, ఉప సర్పంచ్ వేముల శ్రీనివాసరావు, తెలుగుయువత అధ్యక్షుడు లగడపాటి బాబి, లగడపాటి పుల్లారావు, వాసిరెడ్డి జవహర్‌బాబు, మాజీ ఎంపీపీ మన్నె కళావతి, తేళ్ల సత్యనారాయణ, గుర్రం పుల్లారావు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న సర్పంచ్ పుష్పరేణి

పాఠశాలలో సైకిల్ స్టాండ్ నిర్మాణానికి దాత విరాళం

చందర్లపాడు: ముప్పాళ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో సైకిల్‌స్టాండ్ నిర్మాణానికి గ్రామానికి చెందిన రావూరి రవి, బేబీరాణి దంపతులు రెండు లక్షల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం భూమిపూజ చేశారు. దాతలను పాఠశాల సిబ్బంది అభినందించారు. సర్పంచ్ పంది సత్యావతి, ఉప సర్పంచ్ రాయిడి పోలయ్య, ఎంపీటీసీ సభ్యుడు నల్లాని రవిబాబు, సొసైటీ అధ్యక్షుడు నల్లాని శ్రీనివాసరావు, స్కీము అధ్యక్షుడు రాయిడి ప్రభాకరరావు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి : ఆర్టీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్టీవో మూర్తి

నందిగామ: రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్టీవో డి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. గౌతమమోడల్ స్కూల్‌లో గురువారం రోడ్డు భద్రతపై అగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రత, ట్రాఫిక్‌పై అవగాహన కలిగియుండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మలినేని జయప్రకాష్, ప్రధానోపాధ్యాయురాలు దుర్గా భవాని, ఎంవీఐ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

సుబాబుల్ రైతులకు ప్రతికూల జీవోలను తక్షణం ఉపసంహరించాలి

చందర్లపాడు: సుబాబుల్ రైతులకు ప్రతి కూలంగా మారిన జీవో నెంబర్ 493ను తక్షణమే రద్దు చేయాలని రైతు కూలీ సంఘం జిల్లా అధ్యక్షుడు ఎం.రాంబాబు డిమాండ్ చేశారు. ఆయన స్థానిక విలేకర్లతో గురువారం మాట్లాడుతూ సుబాబుల్, జమాయిల్ కొనుగోళ్లలో ప్రయివేటు ట్రేడర్లకు అనుమతినిస్తూ జారీ చేసిన జీవోను, జిల్లాకో ధర నిర్ణయించుకునే అవకాశం కల్పిస్తూ జారీ చేసిన 143 జీవోను వెంకటనే రద్దు చేయాలని కోరారు. రైతుల మనుగడకు ప్రశ్నార్థకంగా మారిన జీవోలను ప్రభుత్వం తీసుకురావడం సరైన పద్ధతి కాదన్నారు. రైతులకు బకాయిలు చెల్లించని కంపెనీలపై చర్యలు తీసుకోవాలని రాంబాబు డిమాండ్ చేశారు.

గ్రామీణ వికాసానికి సహకరించండి

పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

నందిగామరూరల్: గ్రామీణ వికాసానికి ప్రతిఒక్కరూ ముందుకు రావాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు. తొర్రగుడిపాడులో గురువారం పలు అభివృద్ధి పనులను ప్రారంభించారు. సర్పంచ్ చెరుకూరి హైమారావు తన తండ్రి పుల్లారావు జ్ఞాపకార్థం గ్రామంలో ఏర్పాటు చేసిన కేఎల్‌రావు సృజల స్రవంతితో పాటు ఎమ్మెల్సీ ఐలాపురం వెంకయ్య నిధుల నుంచి ఐదు లక్షలతో నిర్మించిన బీసీ కమ్యూనిటీ భవనం, సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ తుర్రగుడిపాడు గ్రామం అభివృద్ధిలో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. సర్పంచ్‌కి గ్రామస్థుల సహకారం బాగా ఉందన్నారు. తన వంతు సహకారం కూడా అందిస్తానన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చెరుకూరి సాంబశివరావు, మాజీ ఎంపీపీ మన్నె కళావతి, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

మీఇంటికి మీ భూమిని సద్వినియోగం చేసుకోండి

రైతుల దీర్ఘకాలిక భూసమస్యలను పరిష్కారం చేసుకునేందుకు ప్రభుత్వం చేపట్టిన మీ ఇంటికి మీ భూమి గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలని జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అన్నారు. తొర్రగుడిపాడులో గురువారం జరిగిన గ్రామసభలో మాట్లాడుతూ రైతు సంక్షేమానికి ముఖ్యమంత్రి చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారన్నారు. తొర్రగుడిపాడులో భూ సమస్యలపై 17, సోమవరంలో జరిగిన గ్రామసభలో ఏడు అర్జీలు వచ్చాయని తహసీల్దార్ ఎస్.శ్రీరామకృష్ణ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు చెరుకూరి హైమారావు, బెల్లం శివరాజేశ్వరి, ఆర్ఐ వెంకటేశ్వరరావు, బెల్లం కోటేశ్వరరావు, చెరుకూరి సాంబశివరావు, జంగాల శ్రీనివాసరావు పాల్గొన్నారు.



కేఎల్‌రావ్ సుజల స్రవంతిని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్

ఇసుక అక్రమ రవాణా చేస్తే చర్యలు

● డీఎస్పీ ఉమామహేశ్వరరావు

వీరులపాడు : ఇసుక అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటివారైన ఉపేక్షించేది లేదని నందిగామ డీఎస్పీ ఉమామహేశ్వరరావు అన్నారు. వెల్లంకిలో టాస్క్‌ఫోర్స్ సిబ్బందితో కలసి గురువారం గ్రామంలో ఇసుక నిల్వలను పరిశీలించారు. డీఎస్పీ మాట్లాడుతూ నందిగామ డివిజన్ పరిధిలో ఏ గ్రామంలో ఇసుక అక్రమ రవాణా చేసినట్లు తెలిస్తే సహించమన్నారు. ఎన్టీఆర్ గృహ నిర్మాణాలు, అభివృద్ధి పనులకు మినహా వారు ఇసుకను డంప్ చేసిన కేసులు నమోదు చేస్తామన్నారు. పలు ప్రాంతాల్లో ఇసుక నిల్వలు గుర్తించి కేసులు నమోదు చేశారు. తహసీల్దార్ రాజకుమారి, నందిగామరూరల్ సీఐ వై.సత్యకిషోర్, టాస్క్‌ఫోర్స్ బృందం సభ్యులు, నందిగామ ఎస్సై తులసీరామకృష్ణ, తిరువూరు పీడీఎస్ డీటీ రాజు, గరికపాడు చెక్‌పోస్టు మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ వరికుమార్ ఉన్నారు.



వెల్లంకిలో ఇసుక నిల్వలను పరిశీలిస్తున్న డీఎస్పీ తదితరులు



పోలీస్ స్టేషన్‌లో సీసీ కెమెరాల కంట్రోల్ యూనిట్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సౌమ్య

భద్రతపై ప్రత్యేక దృష్టి సారించండి

పోలీసులకు ఎమ్మెల్యే సౌమ్య సూచన

నందిగామ: పట్టణంలో ప్రజల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య కోరారు. పోలీసు స్టేషన్‌లో గురువారం ఇటీవల పట్టణంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాలను పరిశీలించారు. గాంధీ సెంటర్, పోలీసు స్టేషన్ ఆవరణలో సీసీ కెమెరాల కంట్రోల్‌ను పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధుల సహకారం తీసుకుని పట్టణంలోని కీలకమైన ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని సూచించారు. అపార్ట్‌మెంట్ యజమాలను విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సీఐ పి.వి.రమణ, ఎస్సైలు తులసీరామకృష్ణ, ఏసోబు తదితరులు పాల్గొన్నారు.



ఆంజనేయస్వామి ఆలయ పునఃపత్రిష్ఠా కార్యక్రమం నిర్వహిస్తున్న వేద పండితులు

దేవాలయం జీర్ణోద్ధరణ భూమి పూజ

నందిగామ: రథం బజార్‌లో వేంచేసి యున్న ఆంజనేయ స్వామి దేవాలయం జీర్ణోద్ధరణ సందర్భంగా గురువారం వైఖానస సంప్రదాయంలో భూమి పూజ జరి గింది. ఆలయ అర్చకుడు దివి మంగనాథా చార్యులు సొంత నిధులతో రెండు వందల సంవత్సరాల చరిత్రగల ఆంజనేయస్వామి ఆలయాన్ని పునఃనిర్మాణం చేపట్టారు. వేద పండితులు యోగానందా చార్యులు, కృష్ణమాచార్యుల ఆధ్వర్యంలో వేద మంత్రోశ్చరణ, గర్భాలయం భూమిలో శంకుస్థాపన చేశారు. సుమారు నలభై లక్షల వ్యయంతో రాతితో ఈ ఆలయ నిర్మాణం చేపడుతున్నారు.

సమస్యలు తెలుసుకునేందుకు పల్లెనిద్ర దోహదం

● తహీసల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపీడీవో సుమమాలిని

నందిగామరూరల్ : గ్రామాల్లోని సమస్యలను త్వరితగతిన పరిష్కారం చేసుకునేందుకు పల్లెనిద్ర కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని తహీసల్దార్ శ్రీరామకృష్ణ, ఎంపీడీవో సుమమాలిని తెలిపారు. చందాపురంలో గురువారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ఎస్సీ, ఎస్టీ కాలనీలతోపాటు అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామాల్లో పర్యటించారు. సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయడంతోపాటు అభివృద్ధిపై నివేదికను ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళతామన్నారు. కార్యక్రమంలో మండల ప్రత్యేకఅధికారి పెంటోజిరావు, సీడీపీవో కె.లక్ష్మీభార్గవి, వ్యవసాయ శాఖ ఏవో సాయిసింధు తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధిలో ప్రజలు భాగస్వాములు కావాలి

నందిగామరూరల్: గ్రామాభివృద్ధి ప్రజలు భాగస్వాములు కావాలని సర్పంచ్ లగడపాటి పుష్పరేణి అన్నారు. జొన్నలగడ్డ పంచాయతీ కార్యాలయ పునఃనిర్మాణ పనులకు గురువారం ఆమె భూమి పూజ చేశారు. కార్యాలయం శిథిలావస్థకు చేరుకోవడంతో ఎన్‌ఆర్‌జీఎస్ నిధులు రూ.15లక్షలతో కార్యాలయాన్ని పునఃనిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు సొంత నిధులతో మోడల్ గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీటీసీ సభ్యురాలు లగడపాటి సుర్చల, ఉప సర్పంచ్ వేముల శ్రీనివాసరావు, తెలుగుయువత అధ్యక్షుడు లగడపాటి బాబి, లగడపాటి పుల్లారావు, వాసిరెడ్డి జవహర్‌బాబు, మాజీ ఎంపీపీ మన్నె కళావతి, తేళ్ల సత్యనారాయణ, గుర్రం పుల్లారావు పాల్గొన్నారు.



భూమి పూజలో పాల్గొన్న సర్పంచ్ పుష్పరేణి

పాఠశాలలో సైకిల్ స్టాండ్ నిర్మాణానికి దాత విరాళం

చందర్లపాడు: ముప్పాళ్ల జిల్లా పరిషత్ పాఠశాలలో సైకిల్‌స్టాండ్ నిర్మాణానికి గ్రామానికి చెందిన రావూరి రవి, బేబీరాణి దంపతులు రెండు లక్షల రూపాయల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా గురువారం భూమిపూజ చేశారు. దాతలను పాఠశాల సిబ్బంది అభినందించారు. సర్పంచ్ పంది సత్యావతి, ఉప సర్పంచ్ రాయిడి పోలయ్య, ఎంపీటీసీ సభ్యుడు నల్లాని రవిబాబు, సొసైటీ అధ్యక్షుడు నల్లాని శ్రీనివాసరావు, స్కీము అధ్యక్షుడు రాయిడి ప్రభాకరరావు పాల్గొన్నారు.

రోడ్డు భద్రతపై ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి : ఆర్డీవో



సమావేశంలో మాట్లాడుతున్న ఆర్డీవో మూర్తి

నందిగామ: రోడ్డు భద్రత పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని ఆర్డీవో డి.ఎస్.ఎన్.మూర్తి తెలిపారు. గౌతమమోడల్ స్కూల్‌లో గురువారం రోడ్డు భద్రతపై అగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా మూర్తి మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే రోడ్డు భద్రత, ట్రాఫిక్‌పై అవగాహన కలిగియుండాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మలినేని జయప్రకాష్, ప్రధానోపాధ్యాయురాలు దుర్గా భవాని, ఎంవీఐ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నందిగామలో సినిమాలు
లక్ష్మీప్రసన్న : నేనేరాజు.. నేనే మంత్రి
విజయ : లై
మయూరి : జయ జానకి
● కంచికచర్ల..
వీవీఆర్ సినీప్లెక్స్ స్క్రీన్ 1 : నేనేరాజు నేనే మంత్రి స్క్రీన్ 2 : జయజానకి
శ్రీనివాస ఏసీ : లై

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ బుకింగ్ నెం.
హెచ్‌పీ గ్యాస్ (కంచికచర్ల)	16 వరకు	273234	9666023456
ఇండేన్ గ్యాస్(నందిగామ)	16 వరకు	275238	9848824365

జుజ్జూరులో డీఆర్‌డీఏ పీడీ పల్లెనిద్ర

వీరులపాడు : కలెక్టర్ ఆదేశానుసారం మండలంలోని జుజ్జూరులో గురువారం రాత్రి డీఆర్‌డీఏ పీడీ చంద్రశేఖర్‌రాజు పల్లెనిద్ర చేపట్టారు. గ్రామంలో ఉన్న డ్వాక్రా మహిళా వర్తక సంఘ మాల్‌ను ఆయన సందర్శించారు. మహిళలతో మాట్లాడుతూ డ్వాక్రా మహిళలు అన్ని రంగాల్లో రాణించి ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం మాల్స్‌ను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఎంపీడీవో కె.రామకృష్ణ, ఏపీవో రమాదేవి, పంచాయతీ కార్యదర్శి ఇమామ్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

● పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే సౌమ్య

నందిగామరూరల్: పల్లగిరిలో పలు అభివృద్ధి పనులను ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య ప్రారంభించారు. గ్రామంలో గురువారం ఆర్థిక సంఘం, ఎన్ఆర్ఈజీఎస్ నిధులు నలభై లక్షల రూపాయలతో సీసీ రోడ్లు పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పంచాయతీరాజ్ మంత్రి నారా లోకేష్ గ్రామాల అభివృద్ధి కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ చిరుమామిళ్ల శ్రీనివాస రావు, సర్పంచ్ వేల్పుల బిక్షాలు, షేక్ షాబ్జాన్, సూర్యదేవర సూర్యనారాయణ, ప్రతాపరెడ్డి, చిట్లూరి మౌళేశ్వరరావు, టాటా ట్రస్టు సభ్యులు పాల్గొన్నారు.


రోడ్డు పనులు ప్రారంభిస్తున్న సౌమ్య

లబ్ధిదారుల ఎంపికకు ఇంటర్వ్యూలు

నందిగామ: ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, కాపు కార్పొరేషన్ల ద్వారా అభ్యర్థులకు గురువారం ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఎంపీడీవో కార్యాలయంలో రామిరెడ్డిపల్లి, తుర్లగుడిపాడు, దాములూరు, జొన్నలగడ్డ, కొణతమాత్మకూరు, కొండూరు గ్రామాలకు చెందిన వారికి ఇంటర్వ్యూలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎంపీడీవో సుమమాలిని, బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.


ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్న అధికారులు


విద్యార్థినికి బూట్లు అందజేస్తున్న సీఐ సత్యకిషోర్

విద్యార్థులు పట్టుదలతో చదవాలి : సీఐ

కంచికచర్ల: విద్యార్థులు పట్టుదలతో కష్టపడి చదువుకుని ఉన్నత స్థానాలకు చేరుకోవాలని నందిగామరూరల్ సీఐ వై. సత్యకిషోర్ అన్నారు. కంచికచర్లకు చెందిన దాత కుర్రా అప్పారావు మండలంలోని కునికినపాడు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలకు గురువారం నాలుగు సీలింగ్ ఫ్యాన్లు, విద్యార్థులకు బూట్లు సీఐ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రభుత్వం పెద్దయెత్తున నిధులు ఖర్చు చేస్తుందన్నారు. పేద విద్యార్థులకు సాయపడేందుకు దాతలు ముందుకు రావాలని కోరారు.సర్పంచ్ వెలంచర్ల మరియమ్మ, ఉపసర్పంచ్ బండారుపల్లి రామారావు, మాజీసర్పంచ్ బండారుపల్లి సత్యనారాయణ, కుంటముక్కల నరసింహారావు, ఎస్సై కె.ఈశ్వరరావు పాల్గొన్నారు.

25 మందికి ఎంఆర్ వ్యాక్సిన్

కంచికచర్లరూరల్: పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిన్ వేయించాల్సిందిగా ఎంపీపీ వేల్పుల ప్రశాంతి తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. కీసర గ్రామంలో గురువారం 25 మంది పిల్లలకు వ్యాక్సిన్ వేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తొమ్మిది నెలల వయస్సు నుంచి 15 సంవత్సరాల లోపు పిల్లలకు తప్పనిసరిగా వ్యాక్సిన్ వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎన్ఎం, ఆశ వర్కర్లు, టీడీపీ నాయకుడు రమేష్ పాల్గొన్నారు.


అంగన్‌వాడీ కేంద్రంలో హాజరుపట్టీని పరిశీలిస్తున్న రెడ్డి

పరిటాలలో ఎంపీడీవో తనిఖీలు

కంచికచర్లరూరల్: స్మార్ట్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం ఎంపీడీవో వై.పి.రెడ్డి పరిటాల గ్రామాన్ని సందర్శించారు. పాఠశాలలను, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. మెనూ ప్రకారం పిల్లలకు భోజనం అందించాలన్నారు. బీసీ కాలనీలో వేస్తున్న ఎంఆర్ టీకా వ్యాక్సిన్ శిబిరాన్ని సందర్శించారు. శ్మశానవాటికలో జరుగుతున్న అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు.

క్రీడాభివృద్ధికి కృషి చేయాలి

● హెచ్ఎంలకు వాసిరెడ్డి సూచన

చందర్లపాడు: క్రీడల అభివృద్ధికి ప్రధానోపాధ్యాయులు కృషి చేయాలని జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్ కోరారు. ఎంఈఓ కార్యాలయంలో గురువారం ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిగింది. పాఠశాలలకు స్పోర్ట్స్ మెటీరియల్, మధ్యాహ్న భోజన ప్లేట్లు పంపిణీ చేశారు. వాసిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో క్రీడల పట్ల విద్యార్థులకు ఆసక్తిని పెంచాలన్నారు. పలు పాఠశాలలకు మైదానాల అభివృద్ధికి, క్రీడాపరికరాల కొనుగోలుకు ప్రభుత్వం పెద్దయెత్తున నిధులు వెచ్చిస్తుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విద్యార్థులను క్రీడల్లో నైపుణ్యం సాధించాలని కోరారు. కార్యక్రమంలో ఎంఈవో చిట్టిబాబు, సీఆర్‌పీలు సుధాకర్, బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.


క్రీడా సామగ్రిని అందజేస్తున్న జడ్పీటీసీ సభ్యుడు వాసిరెడ్డి ప్రసాద్

గ్రామసభలో 6 అర్జీలు అందజేత

కంచికచర్లరూరల్ : కీసర గ్రామంలో గురువారం రెవెన్యూ గ్రామ సభ నిర్వహించారు. భూసమస్యలపై రైతులు ఆరు అర్జీలు అందజేశారు. మీ ఇంటికి మీ భూమి కార్యక్రమం వల్ల భూసమస్యలు తక్షణమే పరిష్కారం అవుతున్నాయని ఎంపీపీ వేల్పుల ప్రశాంతి అన్నారు. గ్రామసభలో సర్పంచ్ పరిటాల దివ్య, ఆర్ఐ నాగుల్‌మీరా, వేల్పుల రమేష్, పరిటాల రాము పాల్గొన్నారు.

రైతుబజార్ల ధరలు

	నందిగామ	కంచికచర్ల			
టమాటో	39	39	ఉల్లిపాయలు	21	21
వంగ	24	25	గోరు చిక్కుళ్లు	18	22
బెండ	18	18	దోస	12	12
పచ్చిమిర్చి	19	19	సొరకాయ	6	7
బజ్జీ మిర్చి	20	23	అరటికాయ	8	8
కాకర	12	13	చామ దుంప	26	25
బీర	12	12	మునగకాయ	5	5
కాలిఫ్లవర్	18	17	కంద	24	26
క్యాబేజ్	19	18	బీట్‌రూట్	22	22
క్యారెట్	57	57	కీరదోస	18	18
దొండ	16	16	బీన్స్	56	58
బంగాళ దుంప	14	14	కాప్సికం	46	44
			చిలకడ దుంప	22	25

బీజేపీలో చేరిన 'ముక్కపాటి'

నందిగామ: సీనియర్ కాంగ్రెస్ నాయకుడు ముక్కపాటి నరసింహారావు బీజేపీలో చేరారు. కేతవీరునిపాడుకు చెందిన ఆయన బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జమ్ముల శ్యామ్ కిషోర్, జిల్లా అధ్యక్షుడు చిగురుపాటి కుమార్ స్వామి, పట్టణ అధ్యక్షుడు బండారు కేదార్‌నాథ్ శర్మల ఆధ్వర్యంలో గురువారం పార్టీ చేరారు. నరేంద్రమోదీ చేపడుతున్న పథకాలకు ఆకర్షితుడినై బీజేపీలో చేరినట్లు ముక్కపాటి నరసింహారావు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు రమణ, చేకూరి మోహన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.


బీజేపీ కండువాకప్పి ఆహ్వానిస్తున్న నాయకులు

ముందస్తుగా వైద్యశిబిరాలు : డాక్టర్ దుర్గాభవాని

వీరులపాడు : ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తున్నట్లు డాక్టర్ దుర్గాభవాని అన్నారు. చట్టన్నవరం గ్రామంలో గురువారం సీజనల్ వ్యాధులను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్తగా వైద్యశిబిరాన్ని నిర్వహించారు. దుర్గాభవాని మాట్లాడుతూ పేదలకు మెరుగైన వైద్యసేవలు అందించడమే లక్ష్యమన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కలిగి ఉంటే రోగాలు దరిచేరవన్నారు. ఆరోగ్య సిబ్బంది, పంచాయతీ అధికారుల సమన్వయంతో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలన్నారు. కార్యక్రమంలో ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.


వైద్య పరీక్షలు చేస్తున్న దుర్గాభవాని

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్
2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్
3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి
4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్టన్ డి) ఎవరూ కాదు
5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కెటర్
6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్
7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్
8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్ఇద్రిసి
సి) మెర్కెటర్ డి) హెకాటియస్
9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కార్టోగ్రఫి
సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు
10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్
11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు
12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం
13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్
14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యూయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్
15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యూయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్
16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని
17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) అండ్రొమెడా డి) బెటిర్‌గ్లిక్స్
18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ఫ్రాక్సిమా సెంటావరి డి) బెటిల్‌గ్లక్స్
19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు
20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సామెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సామైనర్
22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%
23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం
జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు
25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం
26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హాకిన్స్ డి) ఆల్ఫ్‌వెన్
27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు
28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్
29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు
30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ఫ్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342
31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు
32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు
33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ఫ్రోటోస్ఫియర్ బి) కరోనా
సి) క్రోమోస్ఫియర్ డి) ఏదీకాదు
34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం
35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.
36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
సి) కరోనా డి) ఏదీకాదు
37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్ఫియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు
38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు
39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్ఫియర్ బి) క్రోమోస్ఫియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు
40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

1) సి	7) ఎ	13) బి	20) సి	27) ఎ	34) ఎ
2) బి	8) బి	14) బి	21) డి	28) డి	35) సి
3) సి	9) సి	15) డి	22) ఎ	29) సి	36) సి
4) ఎ	10) ఎ	16) ఎ	23) బి	30) ఎ	37) బి
5) బి	11) డి	17) సి	24) సి	31) బి	38) ఎ
6) డి	12) ఎ	18) డి	25) బి	32) ఎ	39) సి
		19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur- 613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & ఛైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

సినిమాలు

కమల	: జయ జానకీ నాయక
నటరాజ్ ఏసీ	: లై
సాయికృప	: నేనే రాజు నేనే మంత్రి

జగ్గయ్యపేట బులియన్ మార్కెట్

బంగారం	: రూ. 29,950 (24 క్యారెట్లు-10గ్రా)
	: రూ. 27,554 (22 క్యారెట్లు-10గ్రా)
వెండి	: రూ.40,200 (కేజీ)

స్నేహం ఆహ్వానించేదిగా ఉండాలి

యాంటీర్యాగింగ్‌పై అవగాహన సదస్సులో సీఐ నాయుడు

జగ్గయ్యపేట : చట్ట ప్రకారం ర్యాగింగ్ నేరమని, కఠిన శిక్షలు ఉన్నాయని జగ్గయ్యపేట శాంతిభద్రతల సీఐ వి.వి.వి. ఎల్.నాయుడు అన్నారు. స్నేహం కోసం చేసే ఆట వికృత రూపం దాల్చ కూడదన్నారు. ధనంబోడులోని మండవ ఇంజనీరింగ్ కళాశాల ఆవరణలో విద్యార్థులకు యాంటీర్యాగింగ్‌పై అవగాహన సదస్సు నిర్వహించారు. సీఐ మాట్లాడుతూ స్నేహాన్ని ఆహ్వానించేలా సీనియర్లు, జూనియర్ల బంధం ఉండాలని భయపడేస్థితిలో ఉండకూడదన్నారు. ఇళ్ల రక్షణ కోసం ఏర్పాటు చేసిన ఎల్‌హెచ్‌ఎంఎస్ యాప్ విశేషాలను వివరించారు. పట్టణ ఎస్సై వెంకటేశ్వరరావు, ప్రిన్సిపాల్ జి.శ్రీనివాసులు తదితరులు పాల్గొని ప్రసంగించారు.



ధనంబోడులోని మైట్ ఇంజనీరింగ్ కళాశాలలో యాంటీర్యాగింగ్‌పై అవగాహన సదస్సులో విద్యార్థుల నుద్దేశించి మాట్లాడుతున్న సీఐ నాయుడు



బాధితులకు చెక్కులను అందజేస్తున్న శ్రీరాం చినబాబు

ఇద్దరికి సీఎం సహాయనిధి చెక్కులు

వత్సవాయి: మంగొల్లు గ్రామానికి చెందిన ఇద్దరు బాధితులకు ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ సోదరుడు, ప్రముఖ వ్యాపార వేత్త చినబాబు గురువారం అందజేశారు. గ్రామానికి చెందిన అనుమోలు కోటేశ్వరరావుకు రూ.25వేలు, ఎస్‌కె దర్గాబికి 20వేల రూపాయలు మంజూరు అయ్యాయి. గ్రామాభివృద్ధి కమిటీ చైర్మన్ మన్నె నారాయణ, బొల్లం పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



విద్యార్థులకు వాటర్ బాటిల్స్ అందిస్తున్న కె.వై.ఎన్ శర్మ

విద్యార్థులకు వాటర్ బాటిల్స్ వితరణ

వత్సవాయి : మక్కపేట ఎంపీయూపీ పాఠశాలకు చెందిన 210 మంది విద్యార్థులకు గ్రామానికి చెందిన ఆంధ్ర రాష్ట్రీయ ఆది శైవ అర్చక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొల్లిపర యజ్ఞనారాయణ శర్మ గురువారం వాటర్ బాటిల్స్, గ్లాసులను పంపిణీ చేశారు. శర్మ మా ట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా విద్యాభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడు అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం జి. కృష్ణయ్య, ఉపాధ్యాయులు ఎస్‌కె సలీం, గోవిందరాజులు, సత్యనారాయణ ప్రసాద్ పాల్గొన్నారు.



కంటి పరీక్షలు నిర్వహిస్తున్న డాక్టర్ అపర్ణ

కన్నెవీడులో కంటివైద్య శిబిరం

వత్సవాయి : పేదలకు సేవలందించడంలో లయన్స్‌క్లబ్ ఎప్పుడు ముందుంటుందని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు ఆనం శ్రీధర్‌రెడ్డి అన్నారు. కన్నెవీడులో జగ్గయ్యపేట లయన్స్‌క్లబ్, విజయవాడ సిద్ధార్థ మెడికల్ కళాశాల ఆధ్వర్యంలో గురువారం ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో 85 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 25 మందికి కంటి అపరేషన్ అవసరంగా గుర్తించి విజయవాడలోని సిద్ధార్థ మెడికల్ కళాశాలకు తరలించారు. సిద్ధార్థ కళాశాల వైద్యులు అపర్ణ, నీలిమ పరీక్షలు నిర్వహించారు. లయన్స్‌క్లబ్ జోనల్ చైరన్ బండారు రవికుమార్, ప్రేమ్‌చంద్ తదితరులు పాల్గొన్నారు.

ఏపీయూడబ్ల్యూజే వ్యవస్థాపక దినోత్సవం

ఏపీయుడబ్ల్యుజే వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని పెనుగంచిప్రోలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో యూనియన్ నాయకులు పేదలకు పండ్లు, బ్రెడ్‌లు పంపిణీ చేశారు. జిల్లా కార్యవర్గ సభ్యులు వై.జి.ఎస్. నాయుడు, పులికొండ సాంబశివరావు, ప్రెస్‌క్లబ్ సభ్యులు రామిశెట్టి గోపాలరావు తదితరులు పాల్గొన్నారు.
(పెనుగంచిప్రోలు)



ఫొటోగ్రఫీ దినోత్సవం రేపు

జగ్గయ్యపేట : ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జగ్గయ్యపేటలోని ముక్త్యాల రోడ్డులో 19వ తేదీన నిర్వహిస్తున్న జగ్గయ్యపేట ఫొటోగ్రాఫర్స్ అసోసియేషన్ కార్యదర్శి కోట రాజా తెలిపారు.

ఫొటోగ్రఫీ పితామహుడు లూయిస్ జయంతిని కూడా నిర్వహిస్తామన్నారు. ఫొటోగ్రాఫర్స్ అంతా పాల్గొనాలని విజయవంతం చేయాలని కోరారు.



ముత్యాలమ్మకు బోనాలు తీసుకెళ్తున్న రావిరాల ప్రజలు

రావిరాలలో ముత్యాలమ్మకు బోనాలు

జగ్గయ్యపేటరూరల్ : శ్రావణ మాసం ఆఖరి గురువారాన్ని పురస్కరించుకుని రావిరాలలో ముత్యాలమ్మ తల్లికి పాలపొంగళ్లతో బోనాలు సమర్పించారు. ముత్యాలమ్మ సహ దేవతలైన మహాలక్ష్మి, సత్యమ్మ తల్లి, బొడ్రాయిలకు ప్రత్యేక పూజలు నిర్వహించి బోనాలు సమర్పించారు. భారీ వర్షాన్ని లెక్కచేయకుండా గ్రామస్తులు పాల్గొన్నారు.



రావిరాలలో బొడ్రాయికి పూజలు నిర్వహిస్తున్న గ్రామస్థులు



కలుపుమొక్కల నిర్మూలనపై అనుమంచిపల్లిలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న వ్యవసాయ కళాశాల విద్యార్థులు

కలుపుమొక్కల నిర్మూలనపై అవగాహన

జగ్గయ్యపేటరూరల్ : కలుపు మొక్కల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు మండలంలోని అనుమంచిపల్లి గ్రామంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. కలుపు మొక్కలు తిన్న పశువు కూడా సేరు పాలు ఇస్తుందని, సకాలంలో ఈ కలుపుమొక్కలను గుర్తించి నిర్మూలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కేవీకే శాస్త్రవేత్త జ్యోతి, బాపట్ల కళాశాల విద్యార్థులు ఏడుకొండలు, గౌతం, కాశిరావు, తదితరులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జి చైర్మన్‌కు ఆర్యవైశ్య సంఘం అభినందన

జగ్గయ్యపేట : పురపాలక సంఘం ఇన్‌చార్జ్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన మహ్మద్ అక్బర్‌ను జిల్లా ఆర్యవైశ్య సంఘం మాజీ అధ్యక్షుడు, ది గోపాలకృష్ణ ఎల్‌ఎస్‌సీఎస్ డైరెక్టర్ నూకల రంగా తదితరులు అభినందించారు. పలువురు ఆర్యవైశ్య నేతలు, మాజీ చైర్మన్ చలం, మైనార్టీ నేత మదార్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.



ఇన్‌చార్జి చైర్మన్ అక్బర్‌ను అభినందిస్తున్న నూకల రంగా తదితరులు

గ్యాస్ సమాచారం

లక్ష్మిగ్యాస్ ఏజన్సీ: 17వ తేదీ వరకు గ్యాస్ బుక్ చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ అందిస్తారు.

వైష్ణవి గ్యాస్ ఏజన్సీ: 17వ తేదీవరకు గ్యాస్ బుక్‌చేసుకున్న వినియోగదారులకు నేడు గ్యాస్ ఇస్తారు.

సినిమాలు

ద్వారకా - నేనేరాజు-నేనేమంత్రి
తిరుమల -లై
సత్యనారాయణ - జైజానకినాయక
మినీసత్యనారాయణ - ఫిదా



ర్యాగింగ్ బారిన పడవద్దు

యువతకు ఎస్సై హెచ్చరిక

నూజివీడు టౌన్: యువతర్యాగింగ్ బారినపడి తమ అమూల్యమైన జీవితాన్ని నాశనం చేసుకోవద్దని నూజివీడు పట్టణ ఎస్సై వెంకట్‌కుమార్ హెచ్చరించారు. గురువారం నూజివీడు శారదా జూనియర్ కళాశాలలో ఏఐఎస్ఎఫ్ఐ వార్షికోత్సవం సందర్భంగా విద్యాసంస్థల్లో ర్యాగింగ్, సోషల్‌మీడియా ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకట్‌కుమార్ మాట్లాడుతూ ర్యాగింగ్ పాల్పడటం వల్ల విద్యార్థులు తమ అమూల్యమైన జీవితాన్ని కోల్పోవాల్సి వస్తోందని, ర్యాగింగ్‌చేసిన వారు ఆరునుంచి 14 సంవత్సరాల పాటు జైలుశిక్ష అనుభవించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుచూరి రాజేంద్రబాబు, జిల్లా అధ్యక్షుడు ఉన్నం అనిల్‌కుమార్, శారదా కళాశాల ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ ఏ.సంగీతవరావు, ఉన్నం రాజేష్, జి.అఖిల్, శ్రీను, సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.



డాక్‌సేవకుల రిలే దీక్షలు

నూజివీడు టౌన్: గ్రామీణడాక్‌సేవక్ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ డాక్‌సేవకులు చేపట్టిన సమ్మె 2వ రోజుకు చేరుకుంది. డాక్‌సేవకులు రిలేనిరాహారదీక్షలను చేప ట్టారు. గ్రామీణడాక్‌సేవక్‌ల న్యాయబద్ధమైన డిమాండ్‌లు సాధనకు సీఐటీయూ మద్దతు అందిస్తున్నట్లు సీఐటీయూ పట్టణ కార్యదర్శి జి.రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాప్రతినిధిగా ఎన్నికై పదిరోజులు పదవిలోవున్న ఎమ్మెల్యేలకు, ఎంపీలకు జీవితాంతం పింఛన్ ఇస్తున్నారని, అదే జీవితాంతం ఉద్యోగంచేసిన ప్రభుత్వఉద్యోగస్తులకు మొండి చేయిచూపటం శోచనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జి.డి.ఎస్ రాష్ట్రఅధ్యక్షుడు టి.రఘుబాబు, నూజివీడుశాఖ అధ్యక్షులు జగన్నాధంవాకిలయ్య, ప్రతిపాటి చిన్నప్ప, వేల్పుల వెంకటేశ్వర్లు, జి.పి సారధి, నాగేశ్వరరావు పాల్గొన్నారు.



రేషన్ డీలర్ల రాత పరీక్షలు తనిఖీ

నూజివీడు: నూజివీడుడివిజన్‌పరిధిలోని 14 మండలాల్లో ఖాళీగావున్న రేషన్‌డీలర్ల నియామకానికి ఉద్దేశించి రాతపరీక్షను నూజివీడు సారధి ఇంజినీరింగ్ కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. రాతపరీక్షను నూజివీడు ఆర్డీవో సిహెచ్‌రంగయ్య ఆకస్మికంగా తనిఖీచేయగా, పరీక్షనిర్వహణను నూజివీడు తహసీల్దార్ డి.వనజాక్షి, సివిల్ సప్లై డి.టి ప్రసాద్, జి.వెంకటేశ్వరరావు తదితరులు పర్యవేక్షించారు.

నిరుపయోగంగా చెక్‌డ్యామ్‌లు

- ప్రకటనల్లోనే జలసంరక్షణకు ప్రాధాన్యం ■ ఆచరణలో విఫలం
- చిత్తశుద్ధిలేని అధికార యంత్రాంగం
- కొద్దిపాటి మరమ్మతులకు నోచుకోక పూడిపోయిన డ్యామ్‌లు
- రూ. లక్షల్లో ప్రజాధనం దుర్వినియోగం
- చాట్రాయి మండలంలో 150 చెక్‌డ్యామ్‌ల దుస్థితి


చాట్రాయి ఫారెస్టులో పూడిపోయిన చెక్‌డ్యామ్

(చాట్రాయి)

చాట్రాయి మండలంలోని అటవీభూముల్లోవున్న చెక్‌డ్యామ్‌లు ఇసుక, మట్టిమేటవేసి నిరుపయోగంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదు. మండలంలోని చాట్రాయి, బూరగ్గూడెం, పర్వతాపురం, చీపురుగూడెం, పోలవరం, సోమవరం గ్రామాల్లోవున్న అటవీభూముల్లో ప్రభుత్వం 8ఏళ్ళక్రితం 130చెక్‌డ్యామ్‌లు నిర్మించింది. వర్షాకాలంలో ఈ చెక్‌డ్యామ్‌లలో నీరునిలిచి పశువులు, వన్యప్రాణుల దాహార్తితీరటమే కాక అడవిలో చెట్లకు కూడా నీరుఅంది, పచ్చగా కళకళలాడుతుండేవి. భూగర్భజలాల మట్టంపెరిగి, వృక్షాలకు మేలు జరిగింది. అధికారుల నిర్లక్ష్యం కారణంగా చెక్‌డ్యామ్‌లన్ని నిరుపయోగంగా మారాయి. ప్రభుత్వం జలసంరక్షణ పథకాలకు అధికప్రాధాన్యత ఇస్తూ నీటికుంటలు, ఇంకుడుగుంతలు, చెరువులపూడికతీత, మొదలైన పనులకు కోట్లాదిరూపాయలు ఖర్చుచేస్తున్నప్పటికి అటవీభూముల్లోని చెక్‌డ్యామ్‌ల గురించి పట్టించుకోకపోవడం విడ్డూరం. వర్షపునీటిని వడిసిపట్టాలని అన్నిశాఖల అధికారులు ప్రకటనలు చేయటమే కాని ఆచరణలో చిత్తశుద్ధికనిపించటం లేదని పలువురు వాపోతున్నారు. వెంటనే ఉన్నతాధికారులు స్పందించి ఈ చెక్‌డ్యామ్‌లకు పూడికతీసి కొద్దిపాటి మరమ్మతుచేస్తే అన్నిచెక్‌డ్యామ్‌లు ఉపయోగంలోకి వస్తాయి. ప్రభుత్వం చెక్‌డ్యామ్‌ల్లో పూడికతీత కు వెంటనే చర్యలు తీసుకోవాలనిప్రజలు కోరుతున్నారు.

పల్లె నిద్రలో సమస్యలు పరిశీలన


ఎంపీడీవోకు వసతిగృహంలో సమస్యలు వివరిస్తున్న విద్యార్థులు

ముసునూరు: పల్లెనిద్ర కార్యక్రమంలో భాగంగా ముసునూరు, గోపవరం గ్రామాల్లో అధికారులు గురువారం రాత్రి పర్యటించి, పలుసమస్యలను గుర్తించే కార్యక్రమం చేపట్టారు. ఎంపీడీవో కె.పార్థసారథి ఆధ్వర్యంలో ముసునూరులోని బాలికల, బాలురవసతి గృహాల్లో పరిశీలించగా బాలుర వసతిగృహంలో తాగునీరు, మరుగుదొడ్లు తదితర సమస్యలను విద్యార్థులు ఎంపీడీవోకు వివరించగా, ఆయన స్వయంగా పరిశీలించారు. అలాగే ఎస్సీ,ఎస్టీ కాలనీవాసులతో సమావేశమై ప్రభుత్వపథకాలపై అవగాహన, వాటి పని తీరు, కాలనీలోని సమస్యలు గురించి తెలుసుకున్నారు. అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి అంగన్‌వాడీ సిబ్బందితో సమావేశాన్ని నిర్వహించడంతో పాటు చిన్నా రులకు, గర్భవతులకు, బాలింతలకు అందిస్తున్న పౌష్టి కాహార స్థితిగతులను పరిశీలించారు. అలాగే గోపవరంలో తహసీల్దార్ కె.బిసీతారామ్ ఆధ్వర్యంలో గ్రామంలోని పలుకాలనీల్లో ప్రజలతో సమావేశాలు ఏర్పాటుచేసి మరుగుదొడ్ల నిర్మాణాలు, వాటిఆవశ్యకత పై అవగాహన కల్పించడంతో పాటు సమస్యలను గుర్తించారు. ఈ క్రమంలో రెండుగ్రామాల్లోని పలుకాలనీల్లో సమస్యలు తాండవం చేస్తున్నాయని, డ్రెయినేజీ వ్యవస్థ, పారిశుధ్యం అస్తవ్యస్తం, దోమలు విజృంభణ తదితర సమస్యల పై అధికారులను నిలదీశారు. తహసీల్దార్, ఎంపీడీవో గ్రామాల్లోని సమస్యలను నమోదుచేసే కార్యక్రమాన్ని చేపట్టి తుదినివేదికను జిల్లా కలెక్టర్‌కు పంపనున్నట్లు తెలిపారు. గురువారం రాత్రి అధికారులు గ్రామాల్లోనే నిద్రచేశారు. జిల్లాకలెక్టర్ చేపట్టిన పల్లెనిద్ర కార్యక్రమాల గ్రామాల్లో పలుసమస్యలు సత్వరమేపరిష్కారమవు తాయని ఆయా గ్రామాల ప్రజలు తమఅభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు.

సంపద తయారీ కేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేక చర్యలు


మీర్జాపురం సర్పంచ్‌తో మాట్లాడుతున్న డీఎల్‌పీవో బాలయోగి

నూజివీడు రూరల్: గ్రామాల్లో తప్పనిసరిగా సాలిడ్‌వేస్ట్‌మేనేజ్‌మెంట్లు యూనిట్లు ఏర్పాటుచేసి పారిశుధ్య నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డీఎల్‌పివో ఎంఎస్ బాయోగి అన్నారు. గురువారం మీర్జాపురం గ్రామాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామసర్పంచ్ కలపాల నాగమణితో సాలిడ్‌వేస్ట్‌మేనేజ్‌మెంట్ యూనిట్ ఏర్పాటు పై ఆయన చర్చించారు. గ్రామంలో యూనిట్ ఏర్పాటుకు స్థలాన్ని గుర్తించి పంచాయతీలో తీర్మానంచేసి ఎంపీడీవోకు పంపాలన్నారు. సర్పంచ్‌లు, గ్రామంలోవున్న అన్నిసమస్యల పై అవగాహన కలిగి ఉండటంతో పాటు వాటి పరిష్కారానికి కూడా చర్యలు తీసుకోవాలన్నారు. సెప్టెంబర్ నెలాఖరులోగా అన్ని గ్రామాల్లోని చెత్తనుంచి సంపద తయారీకేంద్రాల ఏర్పాటుకు ప్రత్యేకచర్యలు తీసుకుంటున్నామన్నారు. డివిజన్‌పరిధిలో ముసునూరు, ఉంగుటూరు పంచాయతీల్లో ఈ యూనిట్లు నిర్మాణం పూర్తి అయిందన్నారు. లక్షలాదిరూపాయలతో గ్రామాల్లో సీసీరోడ్లనిర్మాణం చేస్తుంటే, గ్రామస్థులు మాత్రం చెత్త, వ్యర్థాలను రోడ్డుపక్కనే వేస్తూ రోగాలను కొనితెచ్చుకుంటున్నారన్నారు. దీని పై పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిదులు అవగాహన కల్పించాలన్నారు. నూజివీడు డివిజన్‌పరిధిలో 148మంది క్లష్టర్‌లకు 102మంది మాత్రమే పంచాయతీకార్యదర్శులు ఉండటంతో పాలన కొంత మేర కుంటుపడుతోందని ఆంధ్రజ్యోతికి తెలిపారు. గురువారం మొర్సపూడి గ్రామపంచాయతీ నూతన కార్యాలయ నిర్మాణ స్థలాన్ని ఆయన పరిశీలించారు.

ఇంటర్వ్యూ

లింకేజీ రుణాల రికవరీ 96శాతం

వెలుగు ఏపీఎం శివయ్య

(ముసునూరు)



ప్రశ్న: మండలంలో ఎన్నిగ్రామైక్యసంఘాలు ఉన్నాయి? బ్యాంకు లింకేజీ రుణాలు, ఎంత ఇచ్చారు? రికవరీ ఎంత?

జ: మండలంలో 49గ్రామసమాఖ్య సంఘాలు ఉండగా, 158 గ్రూపు లకు ఉన్నాయి. మూడునెలల్లో రూ.5కోట్ల 67లక్షల బ్యాంకు లింకేజీరుణాలు ఇచ్చాం రుణాల రికవరీ 96శాతం ఉంది.

లింకేజీ రుణాలు ఇచ్చేప్రక్రియ కొన సాగుతూనే ఉంది. బ్యాంకులింకేజీ రుణాల్లో జిల్లాలో ముసునూరు ప్రథమస్థానంలో ఉంది.

ప్రశ్న: స్త్రీనిధి ద్వారా ఎన్నిగ్రూపులకు లబ్ధి చేకూరింది? రుణాలవసూళ్ళు ఏ మేరకు జరుగుతోంది?

జ: స్త్రీనిధిద్వారా ఈ ఏడాదిలో రూ.2కోట్ల 70లక్షల రుణాలు ఇవ్వాల్సి ఉండగా, ఇప్పటివరకు 82గ్రూపులకు రూ.94లక్షలు ఇచ్చాం. ఒకగ్రూపుకు గతంలో రూ.1,50,000 మాత్రమే ఇవ్వగా, ప్రస్తుతం రూ.2.50 లక్షలు ఇస్తున్నాం. రుణాల రికవరీ 95శాతంగా ఉంది.

ప్రశ్న: డ్వాక్రామహిళాసంఘాల ద్వారా ఊరూరాపశుగ్రాసక్షేత్రాలు ఎన్నిచోట్ల ఏర్పాటు చేశారు? ఎకరానికి లబ్ధిదారునికి ఎంత నగదు ఇస్తున్నారు?

జ: మండలంలో 10గ్రామాల్లో 110 ఎకరాల్లో పశుగ్రాసక్షేత్రాలు ఏర్పాటు చేశాం. ఎకరానికి రూ.28వేలు లబ్ధిదారునికి ఇస్తున్నాం.

ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం 80 ఎకరాలుకాగా, 110 ఎకరాల్లో ఈ పశుగ్రాసక్షేత్రాలు ఏర్పాటుచేసి జిల్లాలో ప్రథమస్థానంలో వున్నాం.

రైతుబజార్ ధరలు

వంగ - రూ. 19	పచ్చిమిర్చి - రూ.21	కంద - రూ.28
బెండ - రూ.15	బంగాళదుంప - రూ.16	క్యారెట్ - రూ.28
బీర - రూ.13	చామదుంప - రూ.29	దొండ - రూ.18
కాకర - రూ.13	ఉల్లిపాయలు - రూ.22	ఆకుకూర కట్టలు - రూ.2
టమాట - రూ.40	దోస - రూ.15	చిక్కుడు - రూ.24
		బీట్‌రూట్ -25
		బీన్స్ - రూ.60

బోరు ఏర్పాటు

విస్సన్నపేట: విస్సన్నపేట 3వ వార్డులో వార్డుసభ్యుడు వాసాగిరిరెడ్డి ఆధ్వర్యంలో రూ.2లక్షలతో బోరువేసి మోటారు ఏర్పాటు చేశారు.సర్పంచ్ పి.లక్ష్మయ్య, మాజీ ఎంపీపీ కృష్ణమోహన్ పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై సత్వర చర్యలు



మీఇంటికి మీభూమిలో అర్జీలను పరిశీలిస్తున్న తహసీల్దార్ డి.వనజాక్షి

నూజివీడు రూరల్: రైతుసమస్యలను పరిష్కరించేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని నూజివీడు తహసీల్దార్ వనజాక్షి అన్నారు. గురువారం రామన్నగూడెం, పల్లెర్లమూడి గ్రామాల్లో మీఇంటికి మీభూమి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రామన్నగూడెంలో అడంగల్‌సవరణ కోసం రెండుఅర్జీలు, పల్లెర్లమూడి గ్రామంలో పట్టాదార్‌పాస్‌పుస్తకాల కోసం 23అర్జీలు, అడంగల్ సవరణకోసం 15అర్జీలు వచ్చినట్లు తహసీల్దార్ వనజాక్షి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామసర్పంచ్ యనమదల ఉషారాణి, టీడీపీ నాయకులు అట్లూరిరమేష్, యనమదల దాసు, పొలిమెట్ల శివ పాల్గొన్నారు.

చింతలవల్లిలో

ముసునూరు: చింతలవల్లిలో సర్పంచ్ పల్లెపాముల కుటుంబరావు అధ్యక్షతన గురువారం మీఇంటికి మీభూమి గ్రామసభలు నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు, గ్రామస్థులు పలుసమస్యలను తహసీల్దార్ కె.బిసీతారామ్ దృష్టికి తీసుకురాగా సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. పట్టాదార్‌పాస్‌పుస్తకాల మంజూరుకు 8 అర్జీలు, అడంగల్ సవరణకు 16 అర్జీలు, ఆధార్‌అనుసంధానానికి ఐదుఅర్జీలు వచ్చాయని తహసీల్దార్ తెలిపారు. ఎంపీటీసీ సభ్యుడు గంగులపంగిడయ్యతదితరులు పాల్గొన్నారు.

పర్వతాపురంలో

చాట్రాయి: పర్వతాపురంలో గురువారం మీఇంటికి మీభూమి గ్రామసభ జరిగింది. 20మంది రైతులు తమ భూముల రికార్డుల్లో తప్పులు సరిదిద్దాలని తహసీల్దార్ షాకీర్‌ఉన్నీసాబేగంకు దరఖాస్తులు అందజేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ కళ్ళేపల్లి చెన్నారావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

తోటపల్లిలో ఆరు దరఖాస్తులు

ఆగిరిపల్లి: మూడోవిడత మీఇంటికి మీభూమి కార్యక్రమంలో భాగంగా గురువారం తోటపల్లి గ్రామంలో జరిగిన గ్రామసభలో ఆరుదరఖాస్తులు అందాయి. రైతులు వివిధ సమస్యలపై ఈ దరఖాస్తులు అందజేయగాడిప్యూటీ తహసీల్దార్ ఏ.లక్ష్మి, ఐదుగురు కౌలురైతులకు రుణఅర్హత కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐ పి.విజయలక్ష్మి, వీఆర్వో లివింగ్‌స్టన్ పాల్గొన్నారు.

ప్రతిభా అవార్డులు అందజేత

నూజివీడు రూరల్: స్థానిక ఎంఈవో కార్యాలయం ఎదుట గురువారం ఎంపీపీ తొమ్మండ్రుశ్రీనివారావు, ఎంపీడీవో పి.అనురాధ, మండలప్రత్యేక అధికారి కె.వి.వి సత్యనారాయణ, ఎంఈవో ఆర్.ఎస్.వి ప్రసాద్, విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో విద్యార్థులకు ప్రతిభాఅవార్డులను అందజేశారు. ఈ సందర్భంగా ట్యాబ్‌లను విద్యార్థులకు అందజేశారు.

అంగన్‌వాడీ కేంద్రాన్ని తనిఖీచేసిన ఎమ్డీవో

చాట్రాయి: చాట్రాయి తహసీల్దార్ కార్యాలయం రోడ్డులోని అంగన్‌వాడీ కేంద్రాన్ని గురువారం ఎమ్డీవోనాగేశ్వరరావు ఆకస్మికంగా తనిఖీ చేశారు.చిన్నారులు, గర్భిణిలు, బాలింతల హాజరు రికార్డులను పరిశీలించారు. అన్నఅమృతహస్తపథకం క్రింద గర్భిణిలు, బాలింతల కోసం తయారుచేసిన భోజనాన్ని ఎమ్డీవో పరిశీలించి, అంగన్‌వాడీ కార్యకర్తకు సూచన చేశారు.

ఆగిరిపల్లి మండలంలో

స్మార్ట్‌విలేజ్ కార్యక్రమంలో భాగంగా గురువారం నూగొండపల్లి, ఈదర గ్రామాల్లో మండలప్రత్యేక అధికారి కె.సుబ్రహ్మణ్యేశ్వరరావు తనిఖీలు నిర్వహించారు. గ్రామాల్లో ప్రభుత్వ పాఠశాలలు, అంగన్‌వాడీకేంద్రాలు తనిఖీచేసి పనితీరు పై సమీక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో గౌసియాబేగం, ఏపివో రాజు, ఈవోపీఆర్డీ జి.వెంకటరత్నం తదితరులు పాల్గొన్నారు.

ముసునూరులో: ముసునూరు ఎంపీయూపీ పాఠశాలను గురువారం ఎంపీడీవో కె.పార్థసారథి ఆకస్మిక తనిఖీచేశారు. నిరుపయోగంగావున్న మంచినీటి సరఫరాట్యాంకును సత్వరమే ఉపయోగించేవిధంగా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే మధ్యాహ్నం భోజనపథకాన్ని పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. కాట్రేనిపాడులో ఈవోపీఆర్డీ శంకర్‌రావు పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, సబ్‌సెంటర్లను పరిశీలించారు.

బాల్య వివాహాన్ని అడ్డుకున్న ఐసీడీఎస్ సిబ్బంది



బాలిక తల్లిదండ్రులతో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సిబ్బంది, అధికారులు

ముసునూరు: కాట్రేనిపాడు ఉప్పరగూడెంలో గురువారంజరుగుతున్న బాల్యవివాహాన్ని ఐసీడీఎస్ సిబ్బంది అడ్డుకున్నారు. జూట్రువెంకన్న, వెంకటేశ్వరమ్మల కుమార్తె అయిన జూట్రునాగప్రసన్న (14) కు గురువారం రాత్రి ద్వారకాతిరుమలలో వివాహం చేసేందుకు సన్నాహాలు చేశారు. ఈ విషయాన్ని తెలుసుకున్న సూపర్‌వైజర్ మజీదాబేగం, గ్రామప్రత్యేక అధికారి, ఈవోపీఆర్డీ పి.శంకర్‌రావు, ఎంపీటీసీసభ్యుడు పిన్నిబోయిన సుజాత, పోలీసులతో కలిసి ఆమె ఈ వివాహాన్ని అడ్డుకున్నారు. ఈ సందర్భంగా బాల్యవివాహాల అనర్థాలను వివరించి నాగప్రసన్న తల్లిదండ్రులతో బాల్యవివాహాన్ని చేయమని హామీపత్రాన్ని రాయించారు.

సీసీ రోడ్డును పరిశీలించిన ముద్దరబోయిన



నూజివీడు టౌన్: 25వ వార్డులో సీసీరోడ్డును నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో వార్డుకౌన్సిలర్లు పాదం సత్యనారాయణ, వాకారాజ్‌కుమార్, పట్టణ బీసీసెల్ అధ్యక్షుడు తలపంటిరాజశేఖర్, జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షులు బాణావతుభద్రు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఒత్తిడితోనే వాస్తవాలకు సమాధి

ఆగిరిపల్లి: రోహిత్‌వేముల ఆత్మహత్యపై ప్రభుత్వం ఒత్తిడితోనే అశోక్ రూపన్‌వాలా వాస్తవాలను సమాధిచేసి దుర్మార్గపు నివేదిక ఇచ్చారని పీసీసీ కార్యదర్శి బి.డి.రవికుమార్ ఆరోపించారు. కేంద్రప్రభుత్వం అనుసరిస్తున్న దళిత, వ్యతిరేక చర్యలే రోహిత్‌ఆత్మహత్యకు కారణమయ్యాయన్న విషయం బహిరంగ రహస్యమే అయినప్పటికి కేంద్రమంత్రులు స్మృతిఇరానీ, బండారుదత్తాత్రేయ, వి.సి అప్పారావులను ఈ కేసునుంచి తప్పించేందుకు రూపన్‌వాలా చిల్లరనివేదిక సమర్పించారని దుయ్యబట్టారు. ఈ నివేదిక దేశంలోని దళితులు అందర్ని అవమానపరిచేవిధంగా ఉందని, దీనికి ప్రధాని మోదీ బాధ్యత వహించాలన్నారు. రోహిత్‌కులాన్ని నిర్ధారించాల్సిన జిల్లాకలెక్టర్ మేజిస్ట్రేట్ ఏనాడో రోహిత్ దళితుడు అని నిర్ధారించగా, రూపన్‌వాలా నేడు రోహిత్ దళి తుడు కాదని ప్రకటించటం ఆయన వక్రబుద్ధికి నిదర్శన మన్నారు. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు రోహిత్ మృతిపై నిష్పక్షపాతంగా విచారణ జరిపించి, దోషులైనకేం ద్రమంత్రులు, వీసీ పైకఠినచర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో జరగబోయే పరిణామాలకు ప్రభుత్వం బాధ్యతవహించాలని హెచ్చరించారు.

మంత్రి ఆదినారాయణ దళితులకు క్షమాపణ చెప్పాలి

ఆగిరిపల్లి: తెలుగుదేశంపార్టీ మంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలను వెనక్కితీసుకుని వారికి క్షమాపణ చెప్పాలని, ఆగిరిపల్లిమండల వైసీపీ ఎస్సీసెల్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం వారు ఇక్కడ విలేకర్లతో మాట్లాడుతూ దళితులను కించపరుస్తూ నంద్యాలలో మంత్రిచేసిన వ్యాఖ్యల ను తీవ్రంగా ఖండించారు. ఎస్సీలు అపరిశుభ్రంగా ఉంటారని, చదువుఉండదని ఆయనదళితులను కించపర్చటం దారుణమన్నారు. మీవల్లే దళితులు అనాఉన్నారనే విషయాన్ని మర్చి తలపొగరెక్కిన మాటలు మాట్లాడితే రేపు నంద్యాలలో ఎస్సీలు తగినబుద్ధిచెప్తారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీసెల్ నాయకులు పోతర్లంక లక్ష్మణరావు, నల్లమోతు కాంచనరావు, వైసీపీ కన్వీనర్ పలగాని నరసింహారావు, మాజీ ఎంపీపీ నెరుసుపుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

పాలబోనస్ అందజేత

ముసునూరు: చింతలవల్లి కోఆపరేటివ్ సొసైటీ సభ్యులకు 4లక్షల64వేల బోనస్ చెక్కులను సొసైటీ అధ్యక్షులు నిమ్మగడ్డపాండురంగారావు, ఉపాధ్యక్షులు బి.శేషగిరి, మాజీ సొసైటీ అధ్యక్షులు పాలడుగునాగేంద్రబాబులు గురువారం అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.డి.సి.సి బ్యాంకుమేనేజరు పి.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్యశిబిరం

ముసునూరు: కొర్లకుంటలో ఆగిరిపల్లి, నూజివీడు, జనరిక్ మెడికల్ స్టోర్స్ ఆధ్వర్యంలో ఉచితవైద్యశిబిరాన్ని నిర్వహించారు. రోగులకు వైద్యపరీక్షలు నిర్వహించి ఉచి తంగా మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కొర్లకుంట సర్పంచ్ ఎం.మనోజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.



చాట్రాయిలో మండల తెలుగుదేశం సమావేశం

ముద్దరబోయిన సిఫార్సులను పరిగణనలోకి తీసుకోవాలి

చాట్రాయి: నూజివీడుఏఎంసీ చైర్మన్, ఇతర అంశాలపై నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు సిఫార్సులను అదిష్ఠానరం పరిగణలోకి తీసుకోవాలని గురువారం చాట్రాయిలో మండల అధ్యక్షుడు బొడ్డురామచంద్రావు అధ్యక్షతన జరిగిన మండల పార్టీ సమావేశం తీర్మానించింది. నాయకులు మాట్లాడుతూ ఇన్‌ఛార్జ్‌గా ముద్దరబోయిన నిత్యం ప్రజలకు, కార్యకర్తలకు అందుమాటులో ఉంటూ ప్రభుత్వ అభివృద్ధిసంక్షేమ పథకాలు విజయవంతం కావడానికి చిత్తశుద్ధితో పాటుపడు తుండగా అదిష్ఠానం ముద్దరబోయినకు తెలియకుండా కీలక నిర్ణయం తీసుకోవడం బాధాకరన్నారు. గ్రామశాఖలుపార్టీని బలోపేతం చేయ టానికి కృషిచేయాలని కోరారు. టీడీపీ నేతలు మందపాటిబసవారడ్డి, పుచ్చకాయల నోబుల్‌రెడ్డి, కందుల కృష్ణ, నక్కారాము, మంచిన పూర్ణచంద్రరావు, దేశిరెడ్డింరనాగిరెడ్డి, సర్పంచ్‌లు కోటజోషి. పేరం బసవయ్య, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు పాల్గన్నారు.



నాగేశ్వరరావును సత్కరిస్తున్న సీడీపీవో ఇందిరాకుమారి

ఉత్తమ అవార్డుగ్రహీతకు ఘన సన్మానం

విస్సన్నపేట: ఉత్తమప్రతిభఅవార్డును అందుకున్న విస్సన్నపేట ఐసీడీఎస్‌శాఖలో సీనియర్ అసిస్టెంట్ టి.నాగేశ్వరరావును గురువారం విస్సన్నపేట ఐసీడీఎస్ కార్యాలయంలో సీడీపీవో కె.ఇందిరాకుమారి, సూపర్‌వైజర్లు ఘనంగా సత్కరించారు. విస్సన్నపేట ఏపీ ఎన్జీవో యూనిట్‌అధ్యక్షులు రవికుమార్, కార్యదర్శి అక్కారావు కూడానాగేశ్వరరావును ఘనంగా సత్కరించారు.

బదిలీ అయిన ఉపాధ్యాయులకు సన్మానం



చాట్రాయి: చిత్తపూరు జడ్పీ హైస్కూల్‌నుంచి వేరు వేరు పాఠశాలలకు బదిలీ అయిన ఉపాధ్యాయులు చక్రవర్తి, శ్రీనివాసరెడ్డి, ఆలీఖాన్, నాగరాజు, కోటేశ్వరమ్మ, శివలక్ష్మిలను గురువారం పాఠశాలలో హెచ్.ఎం రవికుమార్, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఘనంగా సన్మానించి వీడ్కోలు పలికారు. బదిలీ అయిన ఉపాధ్యాయులను రూ. 10వేలు విలువైన 200 మధ్యాహ్నం భోజనం ప్లేట్లను అందజేశారు.

సిద్ధార్థనగర్ ఎంపీయూపీ పాఠశాలలో



నూజివీడు రూరల్: సిద్ధార్థనగర్ ఎంపీయూపీ పాఠశా లలో 8సంవత్సరాలు ఉపాధ్యా యులుగా పనిచేసి, పాఠశాల అభివృద్ధికి ఎంతో కృషిచేసి బదిలీపై వెళ్ళిన ఉపాధ్యాయులు బి.అనురాధ, కె.గాంగేయుడు, ఎం. శ్రీనివాసరావులు సేవలు మరువలేనివని హెచ్.ఎం సి.హెచ్.నాగేంద్ర రావు అన్నారు. గురువారం పాఠశాలలో బదిలీపైవెళ్ళిన ఉపాధ్యాయులను విద్యార్థులు, ఉపాధ్యాయులు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు పాఠశాలకు ఇనుపబీరువాను బహుకరించారు.

భర్త వేధింపులపై ఫిర్యాదు

నూజివీడు రూరల్: అదనపుకట్నం కోసం మానసికంగా, శారీరకంగా వేధిస్తున్నాడని తుక్కులూరు గ్రామానికి చెందిన సావిత్రి బాపులపాడు మండలం వేలేరుగ్రామానికి చెందిన భర్త వీరవల్లి తాతబాబుపై ఫిర్యాదు చేసినట్లు రూరల్ ఎస్సై వి.సతీష్ తెలిపారు.

భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?

భూగోళశాస్త్రం

1. 'జాగ్రఫీ' పదాన్ని మొదట ఉపయోగించిన శాస్త్రవేత్త?
ఎ) హెకాటియస్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) ఎరటోస్థనీస్ డి) అరిస్టాటిల్

2. భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) రాట్జెల్ బి) హెకాటియస్
సి) అరిస్టాటిల్ డి) అనాగ్జిమెండర్

3. ఆధునిక భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) ఎరటోస్థనీస్ బి) అల్‌ఇద్రిసి
సి) అలెగ్జాండర్ వాన్ హంబోల్ట్ డి) టాలమి

4. భారతదేశ భూగోళశాస్త్ర పితామహుడు ఎవరు?
ఎ) జెమ్స్ రన్నెల్ బి) సర్‌జాన్ ఎవరెస్ట్
సి) విలియం లాంబ్డన్ డి) ఎవరూ కాదు

5. రాజకీయ భూగోళశాస్త్ర వ్యవస్థాపకుడు ఎవరు?
ఎ) అరిస్టాటిల్ బి) ఫ్రెడరిక్ రాట్జెల్
సి) హెకాటియస్ డి) మెర్కెటర్

6. శాస్త్రీయంగా మొదటి ప్రపంచ పటం తయారు చేసింది?
ఎ) హెకాటియస్ బి) అల్‌ఇద్రిసి
సి) టాలమి డి) అనాగ్జిమెండర్

7. 'అట్లాస్' పదాన్ని తొలిసారి ఉపయోగించింది ఎవరు?
ఎ) మెర్కెటర్ బి) చైనీయులు
సి) రాట్జెల్ డి) కార్ల్ రిట్టర్

8. ప్రపంచ పటంలో దక్షిణాన్ని పైభాగంలో చూపింది ఎవరు?
ఎ) టాలమి బి) అల్‌ఇద్రిసి
సి) మెర్కెటర్ డి) హెకాటియస్

9. ఖగోళశాస్త్ర బైబిల్ అని ఏ గ్రంథాన్ని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రాలజి బి) కాల్టొగ్రఫి
సి) ఆల్మజిస్ట్ డి) ఏదీకాదు

10. సూర్యకేంద్రక సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కోపర్నికస్ ఏ దేశస్థుడు?
ఎ) పోలెండ్ బి) గ్రీక్ సి) స్పెయిన్ డి) హాలెండ్

11. రోదసీ యాత్రికుడికి బయట ఉన్న ఆకారం ఏ రంగులో కనిపిస్తుంది?
ఎ) నీలం బి) ఎరుపు సి) తెలుపు డి) నలుపు

12. కింది వాటిలో విశ్వ ఆవిర్భావ సిద్ధాంతం కానిది ఏది?
ఎ) భూకేంద్రక సిద్ధాంతం బి) బిగ్ బ్యాంగ్ సిద్ధాంతం
సి) డోలనా సిద్ధాంతం
డి) నిరంతరసృష్టి సిద్ధాంతం

13. డోలనా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) జార్జ్ అబ్జెలియోటర్
బి) అలెన్‌శాండెజ్
సి) హెర్మన్ బాండీ డి) థామస్ గోల్డ్

14. వాయు పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) లాప్లాస్ బి) ఇమాన్యుయెల్ కాంట్
సి) చాంబర్లీన్ & మౌల్టాన్
డి) రస్సెల్స్

15. గ్రహాల పరికల్పన సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు?
ఎ) ఇమాన్యుయెల్ కాంట్ బి) లాప్లాస్
సి) జీన్స్ & జెఫ్రిన్ డి) చాంబర్లీన్ & మౌల్టన్



పర్వతం నాగార్జున
సీనియర్ ఫ్యాకల్టీ

16. విశ్వ దీవులు అని వేటిని అంటారు?



ఎ) గెలాక్సీలను బి) నిహారికలను
సి) దుమ్ముధూళి కణాలను
డి) శూన్య ప్రదేశాన్ని

17. పాలపుంతకు సమీపంలో ఉన్న గెలాక్సీ ఏది?
ఎ) హైడ్రా బి) క్లెస్టర్
సి) అండ్రోమెడా డి) బెటిర్‌గ్లిక్స్

18. విశ్వంలో అతి పెద్ద నక్షత్రం ఏది?
ఎ) సూర్యుడు బి) సిరియాస్
సి) ప్రాక్సిమాసెంటావరి డి) బెటిల్‌గ్లక్స్

19. విశ్వంలో దూరాలను కొలవడానికి ఉపయోగించే అతి పెద్ద ప్రమాణం ఏది?
ఎ) కాంతి సంవత్సరం బి) అస్ట్రానామికల్ యూనిట్
సి) పార్‌సెక్ డి) ఏదీకాదు

20. ఒక కాంతి సంవత్సరం =
ఎ) 9.3×8^{10} km బి) 9.8×10^{12} km
సి) 9.3×10^{12} km డి) 9.4×10^{12} km

21. దక్షిణ ధృవం వద్ద నుంచి ఆకాశంలో కనిపించే నక్షత్ర సమూహాన్ని ఏమంటారు?
ఎ) ఉర్సామెజర్ బి) గ్రెట్‌బేర్
సి) సప్తర్షి మండలం డి) ఉర్సామైనర్

22. గెలాక్సీలకు, నిహారికలకు మధ్య గల ఖాళీ ప్రదేశ శాతం ఎంత?
ఎ) 97% బి) 98% సి) 99% డి) 96%

23. పాలపుంత అనే గెలాక్సీని 'స్వర్గానికి దారులు' అని ఏ దేశస్థులు పిలుస్తారు?
ఎ) చైనా బి) గ్రీక్
సి) హిబ్రూ డి) ఎస్కిమోలు

పోటీ పరీక్షల ప్రత్యేకం

జనరల్ స్టడీస్

24. చైనా అంతరిక్ష నావికులను ఏమని పిలుస్తారు?
ఎ) ఆస్ట్రోనాట్స్ బి) కాస్మోనాట్స్
సి) టైకొనాట్స్ డి) ఏదీకాదు

25. నక్షత్రాలకు జన్మస్థానాలు అని వేటిని అంటారు?
ఎ) గెలాక్సీలు బి) నిహారికలు
సి) పాలపుంత డి) శూన్యప్రదేశం

26. కృష్ణబిలాలను కనుగొన్న శాస్త్రవేత్త ఎవరు?
ఎ) ఐన్‌స్టీన్ బి) రాస్‌గన్
సి) స్టీఫెన్ హకిన్స్ డి) ఆల్ఫ్‌వెస్

27. కృష్ణబిలాలపై పరిశోధన చేసిన భారతీయుడు ఎవరు?
ఎ) సుబ్రమణ్యం చంద్రశేఖర్
సి) వెంకట్రామన్ రాధాకృష్ణన్
సి) హరగోవింద్ ఖొరానా డి) ఎవరూ కాదు

28. నక్షత్రాల్లో అధిక శాతం గల వాయువు?
ఎ) హీలియం బి) నైట్రోజన్
సి) ఆక్సిజన్ డి) హైడ్రోజన్

29. నక్షత్రాల్లో ఉష్ణోగ్రతను కొలిచే పరికరం?
ఎ) క్రైమోమీటర్ బి) కాస్మోక్రొనా
సి) పైరోమీటర్ డి) ఏదీకాదు

30. గ్రహాల జాబితా నుంచి తొలగించిన ఫ్లూటో గ్రహానికి ఏ నంబర్ కేటాయించారు?
ఎ) 134340 బి) 144240 సి) 134240 డి) 134342

31. సూర్యుని పరిభ్రమణ కాలం ఎంత?
ఎ) 250 కాంతి సంవత్సరాలు
బి) 250 మిలియన్ సంవత్సరాలు
సి) 27 మిలియన్ సంవత్సరాలు డి) ఏదీకాదు

32. సూర్యుని కాంతి భూమిని చేరడానికి పట్టే కాలం?
ఎ) 500 సెకన్లు బి) 600 సెకన్లు
సి) 450 సెకన్లు డి) 550 సెకన్లు

33. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే భాగం ఏది?
ఎ) ప్రోటోస్పియర్ బి) కరోనా
సి) క్రోమోస్పియర్ డి) ఏదీకాదు

34. ఆకాశంలో ఇంద్రధనస్సు ఏర్పడటానికి కారణం?
ఎ) కాంతి విక్షేపణం బి) కాంతి పరిక్షేపణం
సి) కాంతి అవక్షేపణం డి) కాంతి వివర్తనం

35. సూర్యునికి, భూమికి మధ్య ఉండే గరిష్ఠ దూరం?
ఎ) 147 మిలియన్ కి.మీ.
బి) 149.5 మిలియన్ కి.మీ.
సి) 152 మిలియన్ కి.మీ.
డి) 153 మిలియన్ కి.మీ.

36. సూర్యగ్రహణ సమయంలో సూర్యునిలో కనిపించే భాగం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కరోనా డి) ఏదీకాదు

37. సూర్యునిలో అతి చల్లని ప్రాంతం?
ఎ) క్రోమోస్పియర్ బి) సూర్యాంకాలు
సి) కరోనా డి) ఏదీకాదు

38. సూర్యుని గురుత్వాకర్షణశక్తి భూమి కంటే ఎన్ని రెట్లు ఎక్కువ?
ఎ) 28 రెట్లు బి) 27 రెట్లు సి) 13 రెట్లు డి) 29 రెట్లు

39. సూర్యునిలో అత్యంత వేడిగా ఉండే ప్రాంతం?
ఎ) ఫొటోస్పియర్ బి) క్రోమోస్పియర్
సి) కేంద్రం డి) ఏదీకాదు

40. ఉదయం, సాయంత్రం సమయాల్లో సూర్యునిలో కనిపించే రంగులు?
ఎ) ఎరుపు, నారింజ బి) ఎరుపు, ఆకుపచ్చ
సి) ఎరుపు, తెలుపు డి) ఎరుపు - పసుపు

సమాధానాలు

1) సి	7) ఎ	13) బి	20) సి	27) ఎ	34) ఎ
2) బి	8) బి	14) బి	21) డి	28) డి	35) సి
3) సి	9) సి	15) డి	22) ఎ	29) సి	36) సి
4) ఎ	10) ఎ	16) ఎ	23) బి	30) ఎ	37) బి
5) బి	11) డి	17) సి	24) సి	31) బి	38) ఎ
6) డి	12) ఎ	18) డి	25) బి	32) ఎ	39) సి
		19) సి	26) సి	33) సి	40) ఎ

ఉద్యోగాలు

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - రెగ్యులర్ & కాంట్రాక్ట్ స్పెషలిస్ట్ ఆఫీసర్స్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 21
రెగ్యులర్ పోస్టులు: డిజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, ఎజిఎం(సైబర్ సెక్యూరిటి) 1, డిఎం(ఐఎస్ ఆడిట్) 5
కాంట్రాక్ట్ పోస్టులు: వైస్ ప్రెసిడెంట్- కస్టమర్ అనలిటిక్స్(ఎసెట్ ప్రోడక్ట్స్) 1, సీనియర్ మేనేజర్(ప్రోడక్ట్ స్పెషలిస్ట్) 2, వైస్ ప్రెసిడెంట్ - కంప్లయింట్స్ మేనేజ్‌మెంట్ 1, అసిస్టెంట్ వైస్ ప్రెసిడెంట్ (ఐఎస్ ఆడిట్) 5, సీనియర్ మేనేజర్ (ఐఎస్ ఆడిట్) 5
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 22
దరఖాస్తు హార్డు కాపీ చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.sbi.co.in

సిసిఆర్‌హెచ్

సెంట్రల్ కౌన్సెల్ ఫర్ రీసెర్చ్ ఇన్ హోమియోపతి (సిసిఆర్‌హెచ్)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన **జూనియర్ రీసెర్చ్ ఫెలో**ల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
క్యాంపస్‌లు: రీజనల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్, గుడివాడ క్లినికల్ రీసెర్చ్ యూనిట్, తిరుపతి
వేతనం: నెలకు రూ.25,000 + హెచ్‌ఆర్‌ఏ
ఎంపిక: టెస్ట్/ ఇంటర్వ్యూ ద్వారా
ఇంటర్వ్యూ: ఆగస్టు 26న
వెబ్‌సైట్: www.ccrhindia.nic.in

ఐఐఎఫ్‌పిటి

ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ ప్రాసెసింగ్ టెక్నాలజీ (ఐఐఎఫ్‌పిటి)- కింది పోస్టుల భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
పోస్టులు - ఖాళీలు: రీసెర్చ్ అసోసియేట్ 1, సీనియర్ రీసెర్చ్ ఫెలో 2, జూనియర్ రీసెర్చ్ ఫెలో 4, ప్రాజెక్ట్ అసిస్టెంట్ 2
దరఖాస్తు ఫీజు: 500 **ఇంటర్వ్యూ:** ఆగస్టు 22న
వేదిక: Indian institute of food processing Technology, pudukkottai road, Thanjavur-613005, Tamilnadu.
వెబ్‌సైట్: www.iifpt.edu.in

ఎన్‌ఐపిసిసిడి

న్యూఢిల్లీలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ పబ్లిక్ కో ఆపరేషన్ & చైల్డ్ డెవలప్‌మెంట్ (ఎన్‌ఐపిసిసిడి)- కన్సల్టెంట్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 25
అర్హత: కనీసం 55 శాతం మార్కులతో పీజీ(సైన్స్/ కామర్స్/ సోషల్ సైన్స్) లేదా తత్సమాన అర్హత ఉన్నవారు అర్హులు. పిహెచ్‌డి/ ఎంఫిల్ + ప్రొఫెషనల్ / టెక్నికల్ నాలెడ్జ్ ఉన్నవారికి ప్రాధాన్యం ఉంటుంది.
వయసు: 65 ఏళ్లకు మించరాదు
వేతనం: నెలకు రూ.45,000
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 31
వెబ్‌సైట్: www.nipccd.nic.in/vac.html

సిఎస్ఐఆర్ - ఐఎంఎంటి

సిఎస్ఐఆర్ ఆధ్వర్యంలోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మినరల్స్ అండ్ మెటీరియల్స్ టెక్నాలజీ (ఐఎంఎంటి)- **ప్రాజెక్ట్ స్టాఫ్** భర్తీకోసం ఇంటర్వ్యూలు నిర్వహిస్తోంది.
ఖాళీలు: 13
అర్హత: బిఎస్సీ(మినరల్ ప్రాసెసింగ్/కెమిస్ట్రీ)/ ఎమ్మెస్సీ (కెమిస్ట్రీ) / ఎంటెక్(ఎన్విరాన్‌మెంటల్ ఇంజనీరింగ్/ సైన్స్/ మినరల్ ప్రాసెసింగ్/ కెమికల్ ఇంజనీరింగ్/ బయో టెక్నాలజీ)/ (బిఇ/ బిటెక్)(మెటలర్జీ/ కెమికల్/ మెకానికల్/ ఎలక్ట్రానిక్స్/ ఇన్‌స్ట్రుమెంటేషన్)/ డిప్లొమా (మెటలర్జీ/ మెకానికల్/ కెమికల్) పూర్తిచేసి ఉండాలి.
ఇంటర్వ్యూలు: ఆగస్టు 29, 30
వెబ్‌సైట్: www.immt.res.in

బిఆర్ఎయు

డా. బి.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ - ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 5
విభాగాలు: లా 1, సోషల్ వర్క్ 1, బయో టెక్నాలజీ 1, మేథమెటిక్స్ 1, ఆర్గానిక్ కెమిస్ట్రీ 1
దరఖాస్తు ఫీజు: రూ.2000
పోస్ట్ ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: ఆగస్టు 29 **వెబ్‌సైట్:** www.brau.edu.in

ఐడబ్ల్యుఎస్‌టి

బెంగళూరులోని ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఉడ్ సైన్స్ & టెక్నాలజీ (ఐడబ్ల్యుఎస్‌టి)- కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 6
పోస్టులు: స్టెనోగ్రాఫర్ (గ్రేడ్ 2)1, ఎల్‌డిసి 3, ఫారెస్ట్ గార్డ్ 2. అభ్యర్థులు తమ దరఖాస్తును కింది చిరునామాకు పంపుకోవాలి
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
చిరునామా: Director, Institute of Wood Science & Technology, 18 th Cross, PO Malleswaram, Bengaluru- 560003
వెబ్‌సైట్: http://iwst.icfre.gov.in

గ్యాస్ సమాచారం

ఏజెన్సీ	సరఫరా తేదీ	ఫోన్ నెం.	ఆన్‌లైన్ నెం.
శ్రీ రఘు గ్యాస్ ఏజెన్సీ	ఏరోజుకారోజు	252208	9848824365
శ్రీసాయి వెంకరాఘవ ఏజెన్సీ	ఏరోజుకారోజు	251644	9966552447

(నూతన గ్యాస్ కనెక్షన్ల మంజూరు కోసం దరఖాస్తులు స్వీకరిస్తున్నారు)

సినిమాలు

వెంకటేశ్వర-నేనేరాజు నేనే మంత్రి
న్యూప్యాలెస్ - ఫిదా
శ్రీకృష్ణ - లై
వెంకట్రామా - జయ జానకి నాయక

విద్యార్థులకు ఎన్నాళ్లీ కష్టాలు?

- పాఠశాలకు వెళ్లేందుకు కర్రల వంతెనే దిక్కు
- తిరువూరు నడిబొడ్డులోని ఎంపీపీ పాఠశాల విద్యార్థుల పాట్లు
- ఎదురుగా ఉన్న స్కూల్‌కు 4కిలో మీటర్లు చుట్టూ తిరిగి రావాల్సిన దుస్థితి
- రాకట్టు చానల్‌పై కల్వర్టు నిర్మాణంలో నిర్లక్ష్యం
- భయం గుప్పెట్లో రాకపోకలు



కర్రల వంతెన దాటుతున్న చిన్నారులు

(తిరువూరు)

ఎక్కడో మారుమూల గ్రామం కాదు పట్టణం నడిబొడ్డులోని జగన్నాథపురం కాలనీలోని మండల పరిషత్ పాఠశాలకు వెళ్ళాలంటే చిన్నారులు కర్రల వంతెనపై సర్కస్‌ఫీట్లు చెయ్యాల్సి వస్తోంది. ఈ కర్రల వంతెన చుట్టూ చెట్లు పెరిగి అడవిని తలపించడంతో గురువారం ఉదయం స్కూల్ ఉపాధ్యాయులే పిచ్చి చెట్లు తొలగించి చిన్నారుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా చేశారు. ఈ కాలనీకి సమీపంలోని ఎన్టీఆర్ కాలనీ(తంగేళ్ళబీడు) నుంచి చిన్నారులు జగన్నాథపురం కాలనీలోని మండల పరిషత్ పాఠశాలకు రావాలంటే రాకట్టుసప్లయి చానల్ కాలువ దాటి రావల్సి వస్తుంది. కాలనీకి కనుచూపు మేర ఉండే పాఠశాలకు సుమారు నాలుగు కిలో మీటర్లు చుట్టూ తిరిగి రావాల్సి వస్తుంది. రాకట్టు చానల్‌పై కల్వర్టు నిర్మిస్తే స్కూలుకు విద్యార్థుల రాకపోకలకు సౌకర్యవంతంగా ఉంటుందని విద్యార్థుల తల్లిదండ్రులు అధికారులకు విజ్ఞప్తులు చేస్తున్నా వాటిని అధికారులు పెడచెవిన పెడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. గతంలో ఒక దాత రాకట్టు కాలువపై కర్రలతో వంతెన నిర్మించారు. ఈ వంతెనపైన విద్యార్థులు రాకపోకలు సాగిస్తుండగా ఇటీవల కురిసిన వర్షాలకు ఈ ప్రాంతంలో పిచ్చిచెట్లు ఏపుగా కర్రల వంతన కనిపించని విధంగా పెరిగాయి. ఈ వంతెనపై చిన్నారులు రాకపోకల సందర్భంలో అజాగ్రత్తగా ఉంటే ఏంప్రమాదానికి గురవుతారో అనే భయం తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో పట్టణంలోని సుగాలీ కాలనీలో చిన్నారులు సాగర్‌కాలువ దాటి స్కూల్‌కు వెళ్లాల్సి వచ్చేది ఈ సమస్యపై కాలనీవాసుల విజ్ఞప్తి మేరకు కాలువపై కల్వర్టు నిర్మించారు. ఎన్టీఆర్ కాలనీ వాసులు రాకట్టు కాలవపై కల్వర్టు నిర్మించమని ఎన్ని పర్యాయాలు విజ్ఞప్తి చేసినా అధికారులు ఎందుకు తమ కాలనీ చిన్నారులపట్ల వివక్షత చూపిస్తున్నారో అంతుచిక్కటం లేదని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ప్రసంగిస్తున్న ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు

గ్రామీణప్రాంతాల్లో సమస్యలు గుర్తించాలి

తిరువూరు: వివిధ శాఖల అధికారులు గ్రామాల్లో పల్లెనిద్ర చెయ్యటం వల్ల ఆయా గ్రామాల ప్రజలకు మనం మరింత చేరువ అవుతామని, వివిధ సమస్యల పరిష్కారంలో వారు తమవంతు పూర్తి సహకారం అందిస్తారని ఎంపీపీ గద్దె వెంకటేశ్వరరావు అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలో నిర్వహించే పల్లెనిద్ర కార్యక్రమంపై పాఠశాలల హెచ్.ఎంలకు అవగాహన సదస్సు నిర్వహించారు. అధికారులు గ్రామంలో పర్యటించి ఆయా ప్రాంతాల్లో సమస్యలు గుర్తించిన అనంతరం గ్రామస్తులతో చర్చించి వాటిని పరిష్కరించేందుకు తగు చర్యలు తీసుకుంటారని అన్నారు. ఈ సమావేశంలో ఎమ్డీవో వీరమాచనేని వరప్రసాదు, ఎంఈవో సి.హెచ్.రామకృష్ణ, ఇన్‌చార్జి ఈవోఆర్డీ చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

పరిసరాల పరిశుభ్రతపై జాగ్రత్త వహించాలి

తిరువూరు: ప్రతి ఒక్కరు పరిసరాల పరిశుభ్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, ప్రస్తుత సీజన్‌లో అంటువ్యాధులు ప్రబలే అవకాశం ఉందని మన పరిసరాల్లో మురుగునీరు లేకుండా జాగ్రత్త పడాలని తహసీల్దార్ జి.బాలకృష్ణారెడ్డి సూచించారు. గురువారం జి.కొత్తూరు గ్రామంలో మీఇంటికి మీభూమి గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా స్కూల్ పరిసరాలు అపరిశుభ్రంగా ఉండటం, మురుగునీరు నిల్వ ఉండటం గమనించిన ఆయన యుద్ధప్రాతిపధికన పరిసరాలు శుభ్రంచేయించే పనులు చేయించారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రత పట్ల తగు సూచనలు ఇవ్వడంతో పాటు పాఠశాల పరిసరాల్లో తహసీల్దార్ స్వయంగా దోమలమందు పిచికారీ చేశారు. అధికారే దోమలమందు పిచికారి చెయ్యటంతో గ్రామస్తులు తమతమ ప్రాంతాల్లో పరిసరాలు శుభ్రం చేయించే పనులు చేపట్టడం విశేషం.

హుండీ లెక్కింపు

గంపలగూడెం: నెమలి వేణుగోపాలస్వామి ఆలయ హుండీకి గురువారం జరిగిన లెక్కింపులో రూ.11,72,538లు వచ్చాయి. ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ వడ్లమూడి రాజశేఖర్, అసిస్టెంట్ కమీషనర్ శివరామయ్య, ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

పత్తిచేలు పరిశీలించిన శాస్త్ర వేత్తలు



తిరువూరు: మచిలీపట్నం ఏరువాక కేంద్రం శాస్త్రవేత్తలు డా.మహేశ్వరప్రసాదు,డా.వసంతభానులు పీటీకొత్తూరు ప్రాంతంలోని పత్తిచేలు పరిశీలించారు. ప్రస్తుతం పంటపై గులాబిరంగు కాయతొలుచు పురుగు లేకపోయినా రైతులు పత్తిచేలో ఎకరాకు 4లేదా 8 లింగాకర్షక బుట్టలు పెట్టుకోవల్సిందిగా సూచించారు. ప్రస్తుతం పంటపై రసంపీల్చు పురుగులు, పేనుబంక, పచ్చదోమ, తెల్లదోమ తెగుళ్ల స్వల్పస్థాయిలో ఆశించినట్లు గుర్తించారు. వీటి నిరోధానికి పెగాసిస్ 1.5గ్రా లీటరునీటికి కలిపి పిచికారీ చెయ్యాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఈవో మురళీకృష్ణ, రైతులు పాల్గొన్నారు.

గంపలగూడెం మండలంలో

సత్యాలపాడు, పెనుగొలను గ్రామాల్లో సాగుచేస్తున్న పత్తిపంటను వ్యవసాయ శాఖ శాస్త్రవేత్తలు మహేశ్వరప్రసాద్, వసంతభానులు గురువారం పరిశీలించారు. ఈసందర్భంగా పత్తిలో గులాబీ రంగు గల కాయతొలుచు పురుగు ఉనికి పెద్దగా లేదని, రసం పీల్చే పురుగులు, పిండినల్లి, పేనుబంక ఆశించినట్లు గుర్తించారు. వీటి నివారణకు గాను పెగాసస్ 1.5 గ్రాము లీటరునీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. ఈకార్యక్రమంలో ఏఓ వల్లభనేని హరీష్‌కుమార్, ఏఈఓ నాగార్జున, ఎంపీఇఓలు, రైతులు పాల్గొన్నారు.

కాయతొలుచు పురుగు నివారణకు అప్రమత్తంగా ఉండాలి

ఎ.కొండూరు: పత్తిలో కాయతొలుచు పురుగు నివారణకు రైతులు అప్రమత్తంగా ఉండాలని వ్యవసాయ శాస్త్రవేత్తలు పిలుపునిచ్చారు. చీమలపాడు పెదతండా సమీపంలో ప్రత్తిపంటను ఏరువాక మచిలీపట్నం శాస్త్రవేత్తలు డా.వి. మహేశ్వరప్రసాద్, వసంతభానులు పైరును పరిశీలించి గులాబీరంగు, కాయతొలుచు పురుగు ఉధృతిని గమనించారు.

విజేతలకు బహుమతులు అందజేత

తిరువూరు: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన పోటీలో గెలుపొందిన వారికి గురువారం బహుమతులు అందించారు. ఆంగ్ల ఉపాధ్యాయుల సంఘం కన్వీనర్ ఎం. రాంప్రదీప్ విజేతలైన జ్యోతి, ముత్యాల రాణి,పుష్పలతకు ప్రథమ ద్వితీయ, తృతీయ బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు బి,వెంకటేశ్వరరావు, సత్యనారాయణ, నరసింహారావు, హర్షకిరణ్మయి, తదితరులు పాల్గొన్నారు.

దళితుల మనోభావాలు దెబ్బతీసిన మంత్రి వ్యాఖ్యలు

గంపలగూడెం: ఎస్సీ, ఎస్టీలు శుభ్రంగా ఉండరు, వారు స్నానాలు చేయరు, చదువుకోరు అని రాష్ట్ర మంత్రి ఆదినారాయణరెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతిశాయని దళిత హక్కుల పోరాట సమితి జిల్లా నాయకుడు మేకల డేవిడ్, వ్యవసాయ కార్మికసంఘం తిరువూరు నియోజకవర్గ అధ్యక్షుడు షేక్ నాగుల్‌మీరా అన్నారు. వారు గంపలగూడెంలో విలేకర్లతో మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీలకు మంత్రి బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఒక రాజకీయ పార్టీ ఎన్నికల గుర్తుపై గెలిచి డబ్బుకోసం అమ్ముడుపోయి, దొడ్డిదారిన మంత్రి పదవి వెలగబడుతున్న ఆదినారాణరెడ్డి నోరు అదుపులో పెట్టుకోవాలన్నారు. రాజ్యాంగాన్ని గౌరవిస్తానని ప్రమాణం చేసిన మంత్రి రాజ్యాంగాన్ని, అంబేద్కర్‌ను అవమానిం చాడన్నారు. ఎస్సీ, ఎస్టీల ఆగ్రహానికి మంత్రి గురవ్వక తప్పదన్నారు. ముఖ్యమంత్రి వెంటనే ఆదినారాయణరెడ్డిని బర్తరఫ్ చేయాలన్నారు. హైకోర్టు వెంటనే జోక్యం చేసుకుని సుమోటోగా స్వీకరించి మంత్రిపై కేసు నమోదుచేయాలన్నారు.

ఎ.కొండూరులో నల్ల రిబ్బన్లతో నిరసన

రాష్ట్రమంత్రి ఆదినారాయణరెడ్డి దళితులపై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా ఎ.కొండూరు అంబేద్కర్ విగ్రహం వద్ద దళితసంఘాల నాయకులు నల్లరిబ్బన్లతో నిరసన వ్యక్తం చేశారు. దేశంలో ఎందరో మేధావులుగా ఉన్నత పదవులు, ఉద్యోగాల్లో రాణిస్తున్న దళితులను కించపర్చే విధంగా మంత్రి నారాయణరెడ్డి మాట్లాడటం హేయమైన చర్యన్నారు. దీనిని దళితసంఘాలు తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు ఎలియబాబు, డేవిడ్, శౌరీ, చైతన్య, కోటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.



గోడౌన్‌కు శంకుస్థాపన

గంపలగూడెం: గంపలగూడెం ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం భవనాలకు సంబంధించి రూ.16.50 లక్షలతో నూతనంగా నిర్మిస్తున్న అదనపు గోడౌన్‌లకు సొసైటీ అధ్యక్షుడు యాసరపు ముత్యాలరావు గురువారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల డివిడెండ్లు రూ.4లక్షల వరకు ఉన్నాయని, వారు అనుమతిస్తే ఆడబ్బుతో సొసైటీకి సరిహద్దులో ఉన్న స్థలాన్ని కొనుగోలు చేస్తామని లేనిపక్షంలో సహకార బ్యాంక్‌లో రుణంగా తీసుకోవాల్సి ఉందన్నారు. ఈకార్యక్రమంలో కార్యదర్శి శ్రీనివాసరావు, డైరెక్టర్, తదితరులు పాల్గొన్నారు.



సిమెంట్ రోడ్డు పనులు ప్రారంభం

ఎ.కొండూరు: గొల్లమందల గ్రామంలో నిర్వహిస్తున్న సీసీ రోడ్డు పనులను నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి నల్లగట్ల స్వామిదాసు ప్రారంభించారు. ఎంపీ నాని మొదట్లో ఈ గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ప్రకటించి తరువాత టాటా ట్రస్టు సహకారంతో విజయవాడ పార్లమెంట్ పరిధిలోని అన్ని గ్రామాలను దత్త గ్రామాలుగా ప్రకటించారన్నారు. కానీ గొల్లమందల గ్రామాన్ని మోడల్‌గా తయారు చేయాలనే లక్ష్యంతో నిధులు పెద్దఎత్తున ఖర్చుచేస్తున్నట్లు తెలిపారు. కాగా విలేకరులతో స్వామిదాసు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలుపరుస్తున్న పలు అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి తెలియజేసే ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, శ్రేణులు విజయవంతం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ వాసం మునియ్య, అలవాల రమేష్‌రెడ్డి, సర్పంచ్ రమాదేవిపాల్గొన్నారు.